ఆంధ్రజ్యోతి
ప్రచురణ
www.navyaweekly.com
mohan
PUBLICATIONS
నవ్య
వీక్లీ
12-10-2016
₹:20
ఆధ్యాత్మిక, జ్యోతిష,
వాస్తు, ఆరోగ్యాది అనేక
విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం
Granthanidhi.
blogspot.in

నా పెళ్ళికి థీమ్‌ని నేనే ఎంచుకున్నాను.

మీ కోసం, మా సొంత తయారీ కేంద్రాలలో రూపొందించబడిన అధునాతన డిజైన్లు.

KHAZANA JEWELLERY

The bridal collection '16

భారత దేశమంతటా మరియు మిడిల్ ఈస్ట్‌లో: హైదరాబాద్ - అబిడ్స్ రోడ్ | సోమాజిగూడ | కూకట్‌పల్లి | A.S. రావు నగర్ | దిల్‌సుఖ్‌నగర్ | చందానగర్ కరీంనగర్ • వైజాగ్ - ద్వారకా నగర్ 1 | ద్వారకా నగర్ 2 గాజువాక • విజయవాడ • గుంటూరు • కాకినాడ • రాజమండ్రి • భీమవరం • తిరుపతి • నెల్లూరు • వరంగల్ • శ్రీకాకుళం • ఒంగోలు • ఖమ్మం • అనంతపురం • విజయనగరం • కడప • చెన్నై - టీ. నగర్ | కథెడ్రల్ రోడ్ | అన్నానగర్ పురసైవాక్కం | వేలచేరి • కోయంబత్తూరు • సేలం • వెల్లూర్ • కాంచీపురం • పుదుచ్చేరి • తిరునెల్వేలి • తిరుచి • మదురై • తూత్తుక్కుడి • నాగర్‌కోయిల్ • బెంగళూరు - డికన్‌సన్ రోడ్ | జయనగర్ | మారతహళ్ళి కోరమంగళ | మల్లేశ్వరం • మంగళూరు • బళ్ళారి • ఢిల్లీ - ప్రీత్ విహార్ • గుర్గాన్ • నోయిడా • దుబాయ్ - కరామా సెంటర్ | మీనా బజార్ | గోల్డ్ సూక్ | షార్జా | త్వరలో అబుదాబిలో ప్రారంభోత్సవం. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును.) www.khazanajewellery.com

సరదాగా....

మంత్రం

శేఖర్, రాజు ఇద్దరూ ఆఫీసు నుంచి బయలుదేరి, బస్టాప్‌కి నడక మొదలెట్టారు. ఇద్దరూ తమ భార్యల గురించి మాట్లాడుకుంటున్నారు.

"ఈ మధ్య మీ ఆవిడ నువ్వు ఏమన్నా సరే దించిన తల ఎత్తడం లేదా? వాట్ ఎ వండర్! ఏం మంత్రం వేశావ్?" ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"ఏంలేదు. నువ్వు తల ఎత్తినప్పుడు అరవై ఏళ్ళ బామ్మలా, తల దించినప్పుడు ఇరవై ఏళ్ళ అప్సరసలా ఉన్నావన్నాను. అంతే!" చెప్పాడు రాజు.

ఒక ప్రశ్న?

పల్లవి ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ తీసుకుంటోంది. ఒక ఆదివారం క్లాసులు లేవు. చదువుదామంటే ఎందుకనో ఏకాగ్రత కుదరడం లేదు. పుస్తకాలు పక్కన పెట్టేసి, ఎటైనా తిరిగొద్దామనిపించింది. ఆమెకు ఎప్పటినుంచో తాజ్‌మహల్ చూడాలని కోరిక. అది గుర్తుకు వచ్చింది. మళ్ళీ ఎప్పుడు కుదురుతుందో కదా! ఈరోజే ఎందుకు వెళ్ళకూడదు? అనుకుని, వెంటనే క్యాబ్ బుక్ చేసుకుంది, ఆగ్రా వెళ్ళడానికి. పల్లవిని క్యాబ్ ఆగ్రాచేర్చింది. తాజ్‌మహల్ లోపలికి వెళ్ళి, తనివితీరా ఆ కళానైపుణ్యం ఆస్వాదించింది. మనసుకి కూడా ప్రశాంతంగా అనిపించింది. రెండు గంటలు అక్కడే గడిపి, బయటికొచ్చి, దగ్గరలో ఉన్న షాపులవైపు నడిచింది. 'బర్డ్ హెవెన్' షాపు ఆమెను ఆకర్షించింది. లోపలికి వెళ్ళి చూస్తే, పంజరాల్లో చిలుకలు, పావురాలు, పిచ్చుకలు, రకరకాల పక్షులు కొలువుదీరి ఉన్నాయి, అమ్మకానికి సిద్ధంగా.

వాటిని చూస్తోంటే, పల్లవికి కూడా ఒక పక్షిని కొనుక్కోవాలనిపించింది. అన్నిటినీ చూస్తూ వెళుతోంది. సడన్‌గా ఒక పంజరం దగ్గర ఆగింది. ఆ పంజరంపై ఒక సైన్ బోర్డు వేలాడుతోంది. దానిపై "మీరు ఏం మాట్లాడినా సరే, ఈ చిలుక తిరిగి వాటినే పలుకుతుంది" అని ఉంది. అది చూసి ఆశ్చర్యపోయి, వెంటనే షాపు యజమాని దగ్గరకు వెళ్ళి, నిజంగా ఈ చిలుక ఏది వింటే అది మాట్లాడుతుందా? అని అడిగింది. నిజమేనన్నాడతడు. వెంటనే ధర చెల్లించి పంజరంతో సహా చిలుకను ఢిల్లీకి పట్టుకుపోయింది పల్లవి. రోజూ దాని ముందు అదేపనిగా మాట్లాడసాగింది. కానీ ఆ చిలుక నుంచి ఎటువంటి రెస్పాన్స్ లేదు. షాపు వాడు నన్ను మోసం చేశాడు అనుకుంది. రెండువారాలు గడిచాయి. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష అవటంతో, స్నేహితులంతా కలిసి, మళ్ళీ ఆగ్రా ట్రిప్ వేసుకున్నారు. ఈసారి పల్లవి నేరుగా బర్డ్ హెవెన్‌కు వెళ్ళి, నువ్వు నన్ను మోసం చేశావంటూ నిలదీసింది. అయితే ఆ షాపువాడు మాత్రం 'నేను చెప్పేది నిజం. మీరు ఏం మాట్లాడితే ఆ చిలుక అదే పలుకుతుంది. నేనేం మోసం చేయలేదు' అంటూ చిలుకను వెనక్కు తీసుకోలేదు. పల్లవి కన్స్యూమర్ కోర్టులో కేసువేసింది.

షాపు యజమాని చేసిన వాదనలో నిజముందని కోర్టు కూడా అంగీకరించింది. ఇంతకీ షాపు యజమాని కోర్టులో ఏం వాదన వినిపించాడు? చిన్న లాజిక్! సాల్వ్ చేయండి.

-యండమూరి వీరేంద్రనాథ్

సమాధానం

'అది చెవిటి చిలుక! లేకపోతే మనమేం మాట్లాడితే అది కూడాఆ మాటల్నే రిపీట్ చేస్తుంది' అని తన వాదన వినిపించాడు షాపు యజమాని.



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు

8

శక్తిస్వరూపిణి వైభవమే దసరా

దసరాను విజయదశమి అని పిలుస్తారు. ఆ రోజు శమీపూజ చేస్తారు. శమీవృక్షం పాపనాశని, శత్రునాశని. నాడు అర్జునుని ధనువును కాపాడిందీ, శ్రీరాముడికి ప్రియం కలిగించిందీ ఈ వృక్షమే. ప్రాంతాలవారీగా భిన్న సంప్రదాయాల్లో ఈ నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తారు.

16

జీవితమే ఒక ప్రతిఘటన
(కొత్త శీర్షిక ప్రారంభం)

సినిమాలంటేనే నాకు భయం. ఆ ఊహే నాకు లేదు. కానీ సినిమా నన్ను పిలిచింది అంటున్నారు ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు. ఆయన జీవిత కథాకథనం వారం వారం మీ కోసం..

72

ఇంటర్వ్యూ

అక్షరశిల్పిగా సేవలు అందించిన కళాప్రియుడు, సినీ విజ్ఞానఖని పెమ్మరాజు రవికిషోర్. భాష ఉన్నంతకాలం అక్షరశిల్పుల వైభవం తగ్గదంటున్న ఆయన ఇంటర్వ్యూ.....

సీరియల్స్

మహానంది (కొత్త సీరియల్ ప్రారంభం) 10
వెట్టి 30
Dr. మాధురి IAS 46
హవేలీ 60

కథలు

చేదు నిజం 18
పురూరవ కల్యాణం 38
అన్నదాతా దుఃఖీభవ 52

ఫీచర్స్

గేమ్ ఆఫ్ లైఫ్-24
సురభి-26 ఆరోగ్యమే మహాభాగ్యం-28
లలితా వైభవం-35, రివ్యూ-36, పుస్తకసమీక్ష-43
కదిలే కళ బాడీ ఆర్ట్-44, వంటలు-51
మాంత్రిక బావి-57, క్రైమ్-58, మనమీదేనర్రోయ్-63
మిట్టమధ్యాహ్నం కునుకు తప్పేదెలా?-65
రామాయణం-66 సౌభాగ్యచక్రం-68
నవ్యసినిమా-69, ప్లీజ్ అలా అనొద్దు-70
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: జయ జయహే మహిషాసురమర్దని

రచనలు, కథలు పంపవలసిన చిరునామా

నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. email: navyaweekly@andhrajyothy.com

మార్నింగ్ కాఫీ

డాడీ

కొడుకు దగ్గరకు వచ్చాడు తండ్రి. అడిగాడు.

"ఒరేయ్! నీ ఫోనోసారివ్వరా?

"ఇస్తున్నాను డాడీ! ఒక్క క్షణం, స్విచ్ఛాన్ చేసి ఇస్తా" అన్నాడు కొడుకు. అని గబగబా గర్ల్‌ఫ్రెండ్ ఫోటో డిలీట్ చేశాడు. అలాగే అమ్మాయిల ఫోన్ నెంబర్లు డిలీట్ చేశాడు. దాంతో ఫోన్‌కాల్ రిసీవ్ చేసుకోవడాన్ని కూడా డిలీట్ చేశాడు. ఇంకా చాలా డిలీట్ డిలీట్ డిలీట్ చేశాడు. చేసి ధైర్యంగా ఫోనిచ్చాడు తండ్రికి. అడిగాడు.

"ఫోనెందుకు డాడీ?"

"టైమెంతయ్యిందో చూద్దామని."

"డాడీ" గొల్లుమన్నాడు కొడుకు.

లేదే

ఎంగేజ్‌మెంట్ జరిగింది. అబ్బాయితో అమ్మాయి అన్నదిలా.

"ఇంక నువ్వు అమ్మాయిల్ని చూడ్డానికి వీల్లేదు. నాతో కమిట్ అయిపోయావు."

"అయితే? నేను డైట్‌లో ఉన్నాను, ఉన్నంత మాత్రాన మెనూ చూడకూడదని ఎక్కడా రాసి లేదే"

చెప్పలేను

లావుగా, అందంగా ఉన్న ఓ యువతి డాక్టర్‌ని కలిసింది.

డాక్టర్: బరువు ఎన్ని కిలోలు ఉన్నారు?

యువతి: కళ్ళద్దాలసహా 120 కిలోలు.

డాక్టర్: కళ్ళద్దాలు తీసేస్తే ఎంత ఉన్నారు?

యువతి: చెప్పలేను, కళ్ళద్దాలు తీసేస్తే నాకేమీ కనిపించదు సార్.

ఇల్లాలికి చిట్కాలు

- తాలింపు పెట్టేటప్పుడు నాలుగు చుక్కలు విస్కీ వేస్తే, పదార్థాలు మాడకుండా ఉంటాయి.
- బీరుతో గోధుమపిండి కలిపి చపాతీలు చేస్తే బంగారురంగులో మెరిసిపోతూ ఉంటాయి.
- పన్నీరుపై ఓడ్కా జల్లి మూతపెడితే మండు టెండలో కూడా కరిగిపోకుండా ఉంటాయి.
- పప్పులో రెడ్‌వైన్ కలిపితే బాగా రుచిగా ఉంటుంది.

ఇవన్నీ మావల్ల కాదు, మేము చెయ్యలేం అంటే...ఓ పని చెయ్యండి. ఎంచక్కా నాలుగు పెగ్గుల మందు మీవారి ముందు ఉంచి, ఆయన చేత తాగించి, తర్వాత మీరు వండింది ఆయనకి పెట్టండి, అద్భుతః అని ఆయన అనకపోతే చూస్కోండి.

-వైనతేయ

w m w

పుస్తక పఠనం ఎంతటి
బాధనయినా మరపిస్తుంది.

నవ్య

సంపుటి: 13 సంచిక: 32
12-10-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎన్.జగన్నాథశర్మ

మొదటి పేజీ

చిన్ని చిన్ని చిట్కాలు

సోమవారం పొద్దున బాగానే ఉంది. బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ తెగ జోకులేసింది. ఎప్పటిలాగానే ముద్దుపెట్టుకుని ఆఫీసుకి వెళ్ళింది. సాయంత్రం ఇంటికొచ్చింది. అప్పుడే మార్పు గమనించింది తను. పొద్దుటి హుషారూ, ఉత్సాహమూ అర్చనలో లేవు. అదే శారదకి బాధగా ఉంది. శారదకి అర్చన మనవరాలవుతుంది. కొడుకు కూతురు. చిన్నప్పుడే తల్లిదండ్రులు పోవడంతో అన్నీ తానే అయి అర్చనను పెంచుకొచ్చిందామె.

ఆదివారం అదేదో సినిమా రిలీజన్నావు. టిక్కెట్స్ బుక్ చేస్తాను, వెళ్దామన్నావు. బుక్ చేశావా? అడిగింది శారద. టిక్కెట్లు దొరకవు నాన్నమ్మా! ప్రయత్నించడం వేస్ట్ అంది అర్చన. నిరుత్సాహంలో నిండా మునిగినట్టుగా మోకాళ్ళ మీద తలపెట్టుకుని కూర్చుంది. సెల్‌ఫోన్ విడిచి క్షణం కూడా ఉండలేదు, అలాంటిది ఫోన్ టీపాయ్‌మీద పడేసింది. ఫోన్ రింగవుతోన్నా పట్టించుకోలేదు. ఏమైంది? ఎందుకిలా ప్రవర్తిస్తోంది? ఆలోచించసాగింది శారద.

మంచి పాఠకురాలు శారద. అప్పుడూ ఇప్పుడూ చదివినవన్నీ గుర్తు చేసుకుంది. శుక్రవారం సాయంత్రానికి ఓ కొలిక్కి వచ్చింది. ఆఫీసునుంచి అర్చన రాగానే ముందు ఆ పిల్లను గోరువెచ్చని నీళ్ళతో స్నానం చెయ్యమంది. తర్వాత మంచి పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసిన డ్రస్ ఇచ్చి వేసుకోమన్నది. వేసుకుని మెచ్చుకోలుగా చూసింది అర్చన. సన్నగా నవ్వింది. ఎందుకిదంతా? సినిమాకి టిక్కెట్స్ బుక్ చెయ్యమనా? అడిగింది. కాదన్నట్టుగా తలూపింది శారద. రా! కూర్చో అంది. కూర్చుంది అర్చన. అలాక్కాదు, నిటారుగా కూర్చో, వెన్నెముక బిగదియ్యాలి అంది. అలాగే చేసింది అర్చన. కాసేపు కళ్ళు మూసుకుని కూర్చో అంది శారద. కూర్చుంది అర్చన. అలా కూర్చుంటే ఏదో స్పష్టతా, సాంత్వన కలిగినట్టనిపించింది. అంతలో స్నేహితురాలు సమీర వచ్చింది. గోల చేయసాగింది. కళ్ళు తెరవక తప్పలేదు.

హైదరాబాద్ నుండి నువ్వెప్పుడు ఊడిపడ్డావు? నవ్వుతూ అడిగింది అర్చన. ఇప్పుడే అంది సమీర. రమ్మని మొన్నటి నుంచీ నాన్నమ్మ ఒకటే గొడవ చేస్తోంటే...కాదంటానా? వచ్చేశాను అంది. ఏడాది తర్వాత కలుసుకున్నారిద్దరూ. కబుర్లకు లోటు లేకుండాపోయింది. ఆ కబుర్లలో సోమవారం ఆఫీసులో జరిగిన గొడవలూ, అల్లరీ అంతా చెప్పుకొచ్చింది అర్చన. చిన్నపొరపాటు జరిగిందే! ఆ పొరపాటుకే పనికిరావన్నాడు మేనేజర్. ఉత్సాహాన్నంతా నీరుగార్చేసి, నీకు చేతకాదు, నువ్వు ఈ పని చెయ్యలేవన్నాడు. నిజమేనేమో అనిపించింది. దాంతో సినిమాటిక్కెట్స్‌కు కూడా ప్రయత్నించడం వేస్ట్ అనిపించింది. పాపం! నాన్నమ్మ సరదాని కాలరాశాను.

అర్చన మాటలు పూర్తికానేలేదు. సెల్ఫీలు తీయసాగింది సమీర. రకరకాలుగా సెల్ఫీలు తీసుకున్నారిద్దరూ. తీసినవన్నీ అప్పటికప్పుడే ఫేస్‌బుక్‌లో పెట్టారు. కాసేపటికే కామెంట్సూ, లైక్సూ... రాత్రి తొమ్మిది దాకా బిజీబిజీగా గడచిపోయింది. డిన్నర్ చేస్తూ అర్చన ఎప్పటిలా కలివిడిగా ఉండడాన్ని గమనించి, ఊపిరి పీల్చుకుంది శారద. గుడ్‌నైట్ నాన్నమ్మా అని పడుకునేందుకు వెళ్తోంటే చిన్నమాట అంది శారద. అర్చనను దగ్గరగా తీసుకుంది. పడుకునే ముందు ఏదైనా సాధించినట్టుగా ఊహించుకోవే! నీకే మంచిది. నువ్వు కొంచెం లావుగా ఉన్నావు కదా, సన్నబడ్డట్టుగా ఊహించుకో! సరదాగా ఉంటుంది. సరదాగా ఉండడమే కాదు, అన్నిటిపట్లా, అందరిపట్లా సానుకూలంగా కూడా స్పందిస్తావు. మీ మేనేజర్ని క్షమిస్తావు అన్నది శారద. నచ్చిన పెర్‌ఫ్యూమ్‌వాసన, నిటారుగా కూర్చోడం, స్నేహితురాలితో సంభాషణ, సెల్ఫీ, సరదా సరదా ఊహలు అన్నీ ఉత్సాహాన్నీ ఉత్తేజాన్నీ ఇవ్వడమే కాదే, నీలో ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచి నిన్ను అంతెత్తున నిలబెడతాయి అంది.

అవునా? అన్నట్టుగా చూసింది అర్చన. కృతజ్ఞతగా శారదను గట్టిగా కౌగిలించుకుంది. నీ స్క్రీన్‌ప్లే సూపర్ నాన్నమ్మా! సినిమాకు టిక్కెట్లు తప్పకుండా దొరుకుతాయి. ట్రై చేస్తాను అని సమీరసహా పరుగుదీసింది అక్కణ్ణుంచి.

నవ్య

WOW

వినదగు నెవ్వరు చెప్పిన...

మొక్కలు పెంచాలి, కాలుష్యం తగ్గించాలి, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి అంటూ పర్యావరణ రక్షణపై ఉపన్యాసాలు చెబితే ఎవరైనా వింటారా? టీవీలో ప్రోగ్రాములు చేస్తే మాత్రం చూస్తారా? మహా అయితే ఛానల్ మార్చేస్తారు! ఒకవేళ చూసినా కాసేపటికే మర్చిపోతారు. కానీ మెరిడిత్ మాత్రం అలా చేయలేదు. పర్యావరణ పరిరక్షణపై టీవీలో వస్తున్న ఓ ప్రోగ్రాంచూసి, మరిన్ని వివరాలు తెలుసుకుని పెద్ద ఉద్యమమే చేపట్టింది.

బ్రిటన్‌లోని బెడ్‌పోర్ట్‌షైర్‌లో ఉంటోన్న మెరిడిత్ మాస్ వయసెంతో తెలుసా? ఏడేళ్ళు! పర్యావరణంపై టీవీలో వచ్చిన ఓ కార్యక్రమం అంత చిన్న పాపను కూడా ఆలోచించేలా చేసింది. ఇంతకీ కార్యక్రమం దేనిపైన అనుకుంటున్నారు? మనం రోజూ కూల్‌డ్రింకులు, కొబ్బరినీళ్ళు తాగిపడేసే స్ట్రాల మీద! అవి పర్యావరణానికి ఎంతటి హాని చేస్తాయో ఇంటర్‌నెట్లో వెతికి మరీ తెలుసుకుని స్ట్రాల వినియోగంపై పెద్ద పోరాటమే చేపట్టింది.

మరి ఆ పాప తెలుసుకున్న వివరాలేంటో తెలిస్తే మీరూ షాకవుతారు. అవేంటో చూద్దామా!

మనమంతా వాడి పారేసే స్ట్రాల వల్ల పెద్ద పెద్ద సముద్రాలు కూడా కలుషితం అవుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా రోజూ 50 కోట్ల స్ట్రాలు వాడి పడేస్తున్నారు.

సముద్రాల్ని కలుషితం చేస్తున్న తొలి పది వ్యర్థాల్లో స్ట్రా కూడా ఒకటి.

స్ట్రా తయారీలో ఉపయోగించే పాలీ ప్రొపలీన్ పదార్థం భూమిలో కలిసిపోదు. సూర్యరశ్మి తగిలి స్ట్రాలు చిన్న ముక్కలుగా మారి చివరకి సముద్రం అట్టడుక్కిచేరి అక్కడ పేరుకుపోతున్నాయి.

సముద్రజీవులు వీటిని తిని పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

ఇన్ని వివరాలు తెలుసుకున్న ఆ పాప చాలా బాధపడింది. నాకెందుకులే అని ఊరుకోకుండా ఆన్‌లైన్‌లో ప్రచారం, సంతకాల సేకరణ మొదలు పెట్టింది. ఆమె చెబుతున్న వివరాలు విని పెద్దలంతా మద్దతు పలుకుతున్నారు. అంతటితో వదిలి పెట్టలేదా చిన్నారి. ఓ వెబ్‌సైట్ ద్వారా పిటీషన్ కూడా వేసింది. ఇంతకీ ఆ పాప కోరుతున్నదేమిటో తెలుసా? స్ట్రాలు తయారుచేసే పెద్ద పెద్ద కంపెనీలన్నీ ఇకమీదట కాగితపు స్ట్రాలను మాత్రమే తయారుచేయాలని! చూశారా, పట్టుమని ఏడేళ్ళు లేని పాప ఇప్పుడు పెద్దవాళ్ళను సైతం ఆలోచించేలా చేస్తోంది. అందరినీ చైతన్యవంతుల్ని చేస్తోంది.

నవ్య

మెయిల్ బాక్స్

వావ్ అనిపించిన ట్వీట్

ఒక్క ట్వీట్‌తో లంచగొండి టిటిఇ ఆట కట్టించడం వావ్ అనిపించింది. సామాజిక మాధ్యమాన్నే కాక రైల్వే సిబ్బందినీ మెచ్చుకోవాలి. నిజానికి రైల్వే సేవలు మెరుగుపడుతున్నాయని చెప్పడానికి మరో ఉదాహరణ దొరికింది. తమ కోచ్‌లో ఫ్యాన్ తిరగడంలేదని ఎస్సెమ్మెస్ చేయగానే పక్క స్టేషన్‌లో సిబ్బంది వచ్చి బాగుచేశారట. అందంగా, ఆదర్శవంతంగా జీవించడం ఒక ఆర్ట్, ఒక సైన్స్ కూడా అని చెబుతూ లైఫ్‌సైన్స్‌ని ఆర్ట్ ఆఫ్ లైఫ్‌లో చక్కగా వివరించారు. 31 భాషల్లో వెయ్యి ప్రేమ వ్యక్తీకరణ పదాలు శాశ్వతంగా ఉండేట్టు రాసి పెట్టిన సురభి ఐ లవ్ యూ పార్క్ గోడ ఆకట్టుకుంది.

-కె.లక్ష్మీప్రసన్న, పేరాజుపేట

ఉత్కంఠభరిత రామాయణం

యుద్ధంలో ఇంద్రజిత్తు మరణిస్తాడని తెలుసు. కానీ టెంపో చెడకుండా తెలిసిన విషయాలను ఉత్కంఠభరితంగా యుద్ధ సన్నివేశాలు చిత్రించడం అనితరసాధ్యం. రచయితను మెచ్చుకోవాల్సిందే. అనువాద కథ హృదయవిదారకంగా ఉంది. ఆనాటి మతవిశ్వాసాలు, మఠాధిపతుల దౌష్ట్యం నివ్వెరపరిచాయి. విదేశీ కథలు వస్తు వైవిధ్యంతో అలరిస్తున్నాయి. నూతన విషయాలను ఆవిష్కరిస్తున్నాయి.

-శుభ, కాకినాడ

సందేశాత్మక కథ పిచ్చక్క

పిచ్చక్క కథ సందేశాత్మకంగా ఉంది. తన వారి బాగుకోసం సర్వం త్యాగం చేసినవాళ్ళు సమాజంలో అరుదు. అఖిల్, అన్వేక్ష కూడా సంఘసేవ చేయడం నేటి సమాజానికి మేలుకొలుపు కావాలి. ఆరోగ్యమే మహాభాగ్యంలో క్రమం తప్పని వ్యాయామం, పిల్లల లంచ్‌బాక్స్ విశేషాలు, గేమ్ ఆఫ్ లైఫ్‌లో నిర్ణయాత్మక శక్తి గురించి బాగా చెప్పారు.

-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

సినిమా సంగతులు ఆసక్తికరం

హీరోయిన్ల విలాసజీవితంలో ఒత్తిడెక్కువ మనశ్శాంతి తక్కువ అన్న నర్గీస్‌ఫక్రి ఇంటర్వ్యూ ఆసక్తిగొలిపింది. తీన్‌మార్ కార్టూన్లు బాగా నవ్వించాయి. సంయమనంవల్ల మనోవికాసం పెరిగి సమస్యలు వేగంగా నివృత్తి అవుతాయని మొదటి పేజీలో చెప్పింది అక్షరసత్యం. చీర్స్ గురించి ఎన్నో సంగతులు తెలిశాయి. బేబీమూన్ యాత్ర మంచిదే. లైఫ్‌సైన్స్ గురించి, నిర్ణయాలు తీసుకోవడం గురించి అర్థమయ్యేట్టు చెప్పారు. సురభి వింతలు, ఆరోగ్య సంగతులు ఆకట్టుకున్నాయి. ముకుందమాల విశిష్టత తెలిసింది. సాహిత్య సంగీత సమాఖ్యసభ విశేషాలు ఆసాంతం రంజింపజేశాయి. కొత్త పుస్తకాల క్లుప్త సమీక్ష బాగుంది. ఇంద్రజిత్ మరణం, దిగాలుపడిన రావణుడి పుత్రశోకం, సీతాదేవిసంహారాన్ని అడ్డుకోవడం ఘట్టాలతో రామాయణం రంజింపజేసింది. నవ్య సినిమా సంగతులు, ఇంటర్వ్యూ అలరించాయి. ఇవన్నీ నిజాలే విజ్ఞానాన్ని పెంచే శీర్షికగా ఉపయోగపడుతున్నది.

-మాధవరపు కృష్ణ, కాకినాడ

ఆర్టికల్స్ అదుర్స్

నవ్య వీక్లీలో వ్యాసాలు మమ్మల్ని ప్రతివారం అలరిస్తున్నాయి. బేబీమూన్ స్వాగత యాత్ర ఈనాటి తల్లులకు ఎంతో అవసరం. అమ్మకు ఆ బొమ్మే ప్రాణం వ్యాసం హృదయాన్ని కదిలించింది. మునిగిపోయిన నౌకలు తిరిగి సముద్రంలో సంచరించడం, అందులో పార్టీలు జరగడం హారర్ సినిమాను తలపించింది. భయంగొలిపింది. తడాఖా చూపిస్తున్న తాతమ్మలు వృద్ధుల సత్తాను చాటిచెప్పింది. వరల్డ్ ఓల్డెస్ట్ మదర్, 181 దేశాలు చుట్టేసిన సాహసబామ్మ, 97 ఏళ్ళ యోగా గురువు విశేషాలు ఆశ్చర్యపరిచాయి. సురభి వింతలు, సినిమా ఇంటర్వ్యూలు బాగుంటున్నాయి.

-వల్లీపద్మావతి, హైదరాబాద్

తడాఖా బామ్మలు

నిజమే. బామ్మలు తడాఖా చూపిస్తున్నారు. సంతోషిలక్ష్మి వ్యాసంలో బామ్మల సాహసాలు చదివి ఆశ్చర్యపోయాం. దెయ్యాల నౌకలు భయపెట్టాయి. వీరి వీరి గుమ్మడిపండు వీరిపేరేమి అంటూ కొత్త కొత్త పేర్లు పెట్టుకుంటున్న అడవి వాసుల వ్యాసం వింతగా ఉంది. కథలు, రామాయణం, ఇవన్నీ నిజాలే, మొదటిపేజీ, సినిమా వార్తలు, సురభి అన్నీ బాగుంటున్నాయి.

-టి.ప్రకాష్, చినముషిడివాడ,విశాఖపట్నం

ఆకట్టుకున్న ఎమ్మెస్ జీవిత కథ

మార్నింగ్ కాఫీ మెస్ హాస్యపు తునక నవ్వులు రువ్వింది. మొదటిపేజీ ఎన్ని సంస్కారాలను, మంచి అలవాట్లను పాఠకులకు గుర్తు చేసిందో విదితమవుతోంది. కామేష్‌గారి కార్టూన్లు ఆకట్టుకున్నాయి. 'పాప ఏమీ తినలేదు' కవిత గత జ్ఞాపకాలు గుర్తుతెచ్చింది. బి.సరోజ ఇంటర్వ్యూ బాగుంది. 35 భాగాల సినీ నారాయణీయం విశేషరీతిలో పాఠకులను ఆకట్టుకుంది. కూనప రాజుకుమార్‌గారి ప్రయత్నం అభినందనీయం. సరసి కార్టూన్ తన హవా కొనసాగించింది. తీన్‌మార్ బాచి కార్టూన్లు, పినిశెట్టి, బాలి, చంద్రల చిత్రాలు సజీవంగా ఉంటున్నాయి.

-నేమాన సుభాష్‌చంద్రబోస్, విశాఖపట్నం

ప్రైమ్ హాస్పిటల్స్
హైదరాబాద్

డా॥ జి. సతీష్ రెడ్డి
MS. M.Ch. (Ortho) (UK)
Orthopedics & Joint Replacement Specialist
ప్రైమ్ హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్. 98495 63360 / 040-4959 4959

తక్కువ కోతతో మోకాలి సర్జరీ
పాక్షిక మోకాలి మార్పిడితో అనేక ప్రయోజనాలు

మన దేశంలో ఎక్కువ మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో మోకాళ్ళ నొప్పులు ఒకటి. ఈ వ్యాధితో బాధపడుతున్నవారు క్రమంగా పెరుగుతున్నారు. ఈ సమస్యకు పూర్తి మోకాలు మార్పిడి గురించే చాలామందికి తెలుసు. కానీ మరో రకమైన ప్రక్రియ అందుబాటులో ఉంది. అదే పాక్షిక మోకాలు కీలు మార్పిడి లేదా యూని కంపార్ట్‌మెంటల్ నీ రీప్లేస్‌మెంట్. ఈ ప్రక్రియలో మోకాలులో దెబ్బతిన్న కార్టిలేజ్ ప్రభావిత భాగాన్ని మాత్రమే తొలగించి అక్కడ మాత్రమే కృత్రిమ కీలును అమరుస్తారు.

ఎవరికి పాక్షిక మోకాలు మార్పిడి..?

మోకాలి మధ్యలో ఉండే కార్టిలేజ్ అరిగిపోయి రెండు ఎముకలు రాసుకున్నప్పుడు మోకాళ్ళ నొప్పులు పుడతాయి. కార్టిలేజ్ పూర్తిగా అరిగిపోయి మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి పూర్తి మోకాలి మార్పిడి (టోటల్ నీ రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్స అవసరమవుతుంది. మోకాలులో ఒక పక్క కింది భాగం, పైన భాగంలో కార్టిలేజ్ అరిగిపోయిన వారికి పాక్షిక మోకాలు మార్పిడి సరిపోతుంది. గతంలో మోకాలులో ఒక పక్క భాగంలో కార్టిలేజ్ అరిగిపోయినా పూర్తి మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స చేసేవారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన పాక్షిక మోకాలు మార్పిడి ప్రక్రియ మోకాలులో ఒక పక్క భాగంలో కార్టిలేజ్ అరిగిపోయిన వారికి ఒక వరం లాంటిదని చెప్పవచ్చును. పాశ్చాత్య దేశాలలో ఈ రకమైన సర్జరీలు ఎక్కువగా జరుగుతాయి. మన దేశంలో ఈ ప్రక్రియ గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ రకమైన సర్జరీలు అంతగా జరగడం లేదు.

ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

- మోకాళ్ళ నొప్పులతో రోజువారి పనులు చేసుకోలేకపోతున్న వారు.
- నొప్పి నివారణ మందులు వాడుతున్నా అంతగా ఫలితం లేనివారు.
- విశ్రాంతి సమయంలో కూడా నొప్పి ఎక్కువగా ఉండడం

వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఒకవేళ రోగి మోకాలులో ఒక పక్క భాగంలో మాత్రమే కార్టిలేజ్ అరుగుదల ఉన్నట్లు నిర్ధారణ అయితే పాక్షిక మోకాలు మార్పిడి సర్జరీ నిర్వహిస్తారు.

నిర్ధారణ పరీక్షలు

ఎక్స్-రే, ఎంఆర్ఐ పరీక్షలతో మోకాలులో కార్టిలేజ్ అరుగుదలను నిర్ధారిస్తారు.

తక్కువ కోతతో సర్జరీ

పాక్షిక మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను తక్కువ కోతతో నిర్వహిస్తారు. మోకాలులో ఒకపక్క భాగంలో ఎంత వరకు కార్టిలేజ్ అరిగిపోయిందో అంతవరకే కృత్రిమ కీలు (నీ ఇంప్లాంట్స్) అమరుస్తారు. ఈ విధానంలో కోత తక్కువగా ఉంటుంది కాబట్టి రక్తస్రావం తక్కువగా ఉంటుంది. నొప్పి కూడా తక్కువగా ఉంటుంది. ఎక్కువ రోజుల విశ్రాంతి అవసరముండదు. ఒకటి లేదా రెండు రోజుల్లోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తారు. జనరల్ అనస్థీషియా ఇచ్చి ఈ సర్జరీ నిర్వహిస్తారు. శస్త్ర చికిత్స తర్వాత వచ్చే సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ఈ సర్జరీ ఫలితాలు సాధారణంగా 20 సంవత్సరాల పాటు ఉంటాయి.

పాక్షిక మోకాలు మార్పిడితో ఎన్నో ప్రయోజనాలు

- ఈ విధానంలో రోగి త్వరగా కోలుకుంటారు
- సర్జరీ తర్వాత సహజ సిద్ధమైన మోకాలి కదలికలకు దగ్గరగా ఉంటాయి.
- మోకాలులో ఒక వైపు కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలో మాత్రమే కృత్రిమ పరికరాలు అమరుస్తారు. సహజ సిద్ధమైన చాలా భాగం అలాగే ఉంచేందుకు అవకాశం ఉంటుంది.
- శస్త్ర చికిత్స జరిగిన రోజే నడవడానికి వీలుంటుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో రోగిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తారు.
- ఈ విధానంలో ప్రభావితమైన కార్టిలేజ్ భాగాన్ని మాత్రమే తొలగించి మిగతా ఆరోగ్యకరమైన ఎముకను లిగమెంట్లతో సహా అలాగే ఉంచుతారు కాబట్టి మోకాలి కదలికలు చాలా సహజ సిద్ధంగా అనిపిస్తాయి.

శక్తిస్వరూపిణి వైభవమే దసరా

యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః

ప్రతి ప్రాణిలోనూ ఆ జగన్మాత ఇచ్ఛాశక్తిగా, భౌతికశక్తిగా, జ్ఞానశక్తిగా, క్రియాశక్తిగా లోపల దాగి ఉంటుంది. ఆ కారణంగానే ప్రతిప్రాణీ తన బుద్ధితో ఓ పనిని చేయాలని సంకల్పించి, దానికి తన భౌతిక శక్తిని వినియోగించి, జ్ఞానశక్తిగా మార్చుకుంటుంది. ఆ జ్ఞానశక్తినే క్రియాశక్తి రూపంలో ఆచరించగలుగుతున్నది. సృష్టిలోని సకలచరాచరాల్లో శక్తి రూపంలో దాగి ఉన్న ఆ తల్లికి వేలవేల నమస్కారాలు. సృష్టిలోని సకల జీవులు ఆ అమ్మనే ఆశ్రయిస్తాయి. కనుకనే ఆమె అమ్మలగన్న అమ్మ అయింది.

శ్రీదేవి లీలా విగ్రహ స్వరూప మహత్త్వం అనిర్వచనీయం. వర్ణించడం ఎవరి తరమూ కాదు. ఆదిపరాశక్తి.. అమ్మలగన్న అమ్మ.. శరణన్న వారిని రక్షించి అభయమిచ్చే లోకపావని ఆ జగన్మాత. లోకకల్యాణార్థం రాక్షస సంహారం గావించింది. ఒక్కొక్క రోజు ఒక్కో రూపం ధరించి తొమ్మిది రోజుల పాటు తొమ్మిది మంది రాక్షసులను సంహరించింది. ఆమె సాధించిన విజయానికి గుర్తుగా తొమ్మిది రోజులపాటు నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాం. శరదృతువులో వస్తాయి కాబట్టి వీటిని శరన్నవ రాత్రులు అంటారు. ఈ దేవీ నవరాత్రులు అమ్మవారి అనుగ్రహసాధనకు చాలా విశిష్టమైన రోజులు.

శక్తి స్వరూపమంటే?

సకల జీవులనూ సృష్టించే ఆ బ్రహ్మలో సగ భాగం సరస్వతీదేవి. విష్ణుపత్ని లక్ష్మి. శివుని అర్ధాంగి పార్వతి. ఈ ముగ్గురూ కలిసిన స్వరూపమే త్రిశక్తి స్వరూపం అంటారు. ఈ ముివ్వురు దేవతామూర్తులు ఒక్కచోటజేరిన త్రిశక్తి ఆలయానికి విశేష ప్రాముఖ్యం ఉంది.

బ్రహ్మని వీడి సరస్వతి ఉండదు, శ్రీమహావిష్ణువు వక్షస్థల ఆవాసం లక్ష్మీదేవి వీడదు. ఇక శంకరుడంటే అర్ధనారీశ్వరుడేకదా! అతడిలో సగ భాగం పార్వతీదేవి. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, భార్యాభర్తల అన్యోన్యతకు చిహ్నమే శక్తిస్వరూపం. వారి ఐకమత్యరూపమే శక్తిస్వరూపమన్నమాట.

తొమ్మిది రోజులే ఎందుకు?

దేవి అంటే ఎవరో కాదు. శక్తి స్వరూపిణి. లోకమాత. సామాన్యభాషలో అర్థం వివరించి చెప్పాలంటే స్త్రీకి ప్రాతినిధ్య రూపమే ఆ మహాశక్తి.

ఒక స్త్రీ తాను గర్భవతిగా ఉన్న తొమ్మిది నెలల కాలంలో అనేక వ్యాధులు, బాధలు, మానసిక భయాలను ఎలా భరించి పదవ నెలలో పండంటి బిడ్డని కని విజయాన్ని సాధిస్తుందో అదే తీరుగా అమ్మవారు కూడా రాక్షసులతో తొమ్మిది రోజులు పోరాడి పదవ రోజు విజయం సాధించింది. ఆ రోజునే విజయదశమి అని పండిత భాష్యం. అందుకే అమ్మవారి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారు. పదవరోజు ముగింపు ఉత్సవం.

ప్రథమా శైలపుత్రీచ ద్వితీయా బ్రహ్మచారిణీ
తృతీయా చంద్రఘంటేతి కూష్మాండేతి చతుర్థికీ
పంచమా స్కందమాతేతి షష్ఠా కాత్యాయనేతిచ
సప్తమా కాళరాత్రీచ అష్టమాచేతి భైరవీ
నవమా సర్వసిద్ధిశ్చాత్ నవదుర్గా ప్రకీర్తితా

నవరాత్రులలో ఈ తొమ్మిది రూపాలలో అమ్మవారిని పూజించాలి. ప్రాంతీయ ఆచారాలను బట్టి నవరాత్రులలో దేవీ అలంకారాలు చేస్తారు. కొన్ని చోట్ల శైలపుత్రీ, బ్రహ్మచారిణీ, చంద్రఘంటా, కూష్మాండా, స్కంధమాత, కాత్యాయనీ, కాళరాత్రీ, భైరవీ, సిద్ధిధాత్రీ రూపాలలో పూజిస్తే, బాలా త్రిపురసుందరి, గాయత్రీ, అన్నపూర్ణా, లలితా త్రిపుర సుందరి, శ్రీమహాలక్ష్మీ, సరస్వతీ, దుర్గా, మహిషాసుర మర్దిని, శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా మరికొన్ని చోట్ల అమ్మవారికి అలంకారాలుచేసి

నవరాత్రుల నైవేద్యాలు

మొదటిరోజు: కట్టెపొంగలి

రెండవరోజు: పులిహోర

మూడవరోజు: కొబ్బరి అన్నం, కొబ్బరిపాయసం

నాలుగవరోజు: మినపగారెలు లేదా మొక్కజొన్నగారెలు లేదా పెసరగారెలు

ఐదవరోజు: పెరుగన్నం

ఆరవరోజు: కేసరి

ఏడవరోజు: శాకాన్నం లేదా కలగూర పులుసు

ఎనిమిదవరోజు: చక్రపొంగలి

తొమ్మిదవరోజు: పాయసం లేదా పరమాన్నం

పూజలు నిర్వహిస్తారు.

శరన్నవరాత్రుల విశిష్టత

అమ్మవారికి సంవత్సరంలో నాలుగుసార్లు నవ రాత్రులు నిర్వహిస్తారు. అవి వసంత నవ రాత్రులు, ఆషాఢ నవరాత్రులు, ఆశ్వయుజ నవ రాత్రులు, మాఘ నవరాత్రులు. చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరిగేవి వసంత నవ రాత్రులు, ఆషాఢ శుక్లపక్షంలో జరిపే నవ రాత్రులు ఆషాఢ నవరాత్రులు, వీటినే శాకంభరీ నవరాత్రులు అంటారు. ఆశ్వయుజ నవరాత్రులు శరదృతువులో వస్తాయి. వీటిని శరన్నవరాత్రులు అంటారు. మాఘమాసాన శుక్లపక్షాన జరిపే నవరాత్రులను మాఘనవరాత్రులు లేక గుప్త నవరాత్రులు అంటారు. మిగిలిన మూడు నవ రాత్రులను దేశమంతటా నిర్వహించకపోయినా దసరా నవరాత్రులను మాత్రం అంతటా జరుపు తారు కాబట్టే ఈ నవరాత్రులకు అంత ప్రాముఖ్యం ఏర్పడింది.

కుమారీ పూజ

శరన్నవరాత్రులలో దేవీపూజతోపాటు కొన్ని చోట్ల కుమారీపూజ కూడా నిర్వహిస్తారు. ఈ కుమారీ పూజ గురించి దేవీభాగవతంలో చెప్ప బడింది. కుమారీ పూజలో రెండు సంవత్సరాల నుంచి పది సంవత్సరాల వయసున్న బాలికలను ఆ జగన్మాత ప్రతిరూపంగా పరిగణించి పూజిస్తారు. వారిని వస్త్రాదులతో సత్కరిస్తారు. ఒక్కొక్క రోజు ఒక్కో వయసున్న బాలికకు పూజలు చేస్తారు. రెండు సంవత్సరాల వయసున్న బాలికను కుమారీ అంటారు. కుమా రీని పూజించడంవల్ల దారిద్ర్య దుఃఖాలు నశిస్తాయి. మూడు సంవత్సరాల వయసున్న బాలికను త్రిమూర్తి అంటారు. ఈమెను పూజిం చడం వల్ల ధనధాన్య, పుత్రపౌత్రాభివృద్ధి జరుగు తుంది. నాలుగు సంవత్సరాల వయసున్న బాలి కను కల్యాణి అంటారు. కల్యాణిని పూజించడం వల్ల రాజ్యాభివృద్ధి, విద్యాభివృద్ధి కలుగుతుంది. ఐదేళ్ల వయసుగల బాలికను రోహిణి అంటారు. రోహిణిని పూజించడం వల్ల ఆరోగ్యం చేకూరు తుంది. ఆరు సంవత్సరాలున్న బాలికను కాళిక అంటారు. ఈమెను పూజిస్తే శత్రునాశనం జరుగు తుంది. ఏడు సంవత్సరాల వయసున్న బాలికను చండిక అంటారు. ఈ పూజ ఐశ్వర్యాన్నిస్తుంది. ఎని మిది సంవత్సరాల వయసున్న బాలికను శాంభవి అని పిలుస్తారు. ఈ పూజవల్ల అధి కారులు మనకు అనుగుణంగా ఉంటారు. తొమ్మిది సంవత్సరాల వయసున్న బాలికను దుర్గ అంటారు. ఈమెను పూజిస్తే సర్వసుఖాలు లభి స్తాయి. పదిసంవత్సరాల వయసు గల బాలికను సుభద్ర అంటారు. ఈపూజ వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయి.

విజయాలు చేకూర్చే విజయదశమి

దసరానే విజయదశమి అని కూడా పిలుస్తారు. ఆశ్వయుజ శుక్ల దశమినాటి సంధ్యా కాలాన్నే విజయకాలం అంటాం. అది సర్వ కార్యసాధక సమయం. ఆ దశమీ దినాన శ్రవణా నక్షత్రం కలిసి ఉండాలన్నది పెద్దల నిర్ణయం. ఈ విజయదశమి పుణ్యదినాన ప్రజలంతా చేరి ఊరి ఈశాన్య దిశలో శమీవృక్ష ప్రదేశానికి చేరుకుంటారు.

శమీ శమీయతే పాపం శమీశత్రు వినాశనం
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో!

తెలంగాణా ప్రాంతంలో అమావాస్య నుంచి తొమ్మిదిరోజుల పాటు బతుకమ్మ పండుగ జరుపుతారు. బతుకమ్మను గౌరీదేవికి ప్రతి రూపంగా భావిస్తారు. చిన్న పళ్ళెంలో రకరకాల పూలతో అందంగా బతుకమ్మను తయారు చేసి సాయంకాల సమయంలో మగువలు ఒకచోట గుమి గూడతారు. గౌరీదేవిని పూజిస్తూ రకరకాల పాటలతో బతుకమ్మ ఆటలు ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మకు తొమ్మిది పేర్లు ఉన్నాయి. ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, శానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ అనే పేర్లతో పూజిస్తారు. ఆరవ రోజు బతుకమ్మ అలిగిందని ఆరోజు ఆట ఆడరు. చివరి రోజైన సద్దుల రోజు రకరకాల పిండివంటలు నైవేద్యం పెట్టి బతుకమ్మను చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేస్తారు.

అంటే శమీవృక్షము పాపాన్ని పరిహ రిస్తుంది. శత్రువులను నాశనం చేస్తుందని అర్థం. ఇది నాడు అర్జునుని ధనువును కాపాడింది. శ్రీరాముడికి ప్రియం కలిగించింది. అలాంటి శమీ వృక్షాన్ని పూజించి పెద్దల ఆశీర్వాదం తీసు కుంటారు.

ఈరోజున కొన్నిచోట్ల సీమోల్లంఘనం కూడా చేస్తారు. అంటే ఊరిపొలిమేరలు దాటి తిరిగి వెనక్కి రావడం అన్నమాట. ఇందులో అంత రార్థం ఏంటంటే సాధారణంగా శత్రువులూ, మిత్రులూ అనే అంశం వచ్చినపుడు వారిరువురి మధ్య కొన్ని హద్దులేర్పడతాయి. వాటిని తుడి చేసి, శత్రువులు సైతం పాతకక్షలు మరిచిపోయి మిత్రులుగా ఉండాలనేది ఈ సీమోల్లంఘన భావన. మరికొన్ని చోట్ల ఈ విజయదశమి రోజున పాలపిట్ట కనపడితే మంచిదనే భావన కూడా ఉంది.

రావణాసురుడిని సంహరించిన రాముడి విజయానికి సంకేతంగా దేశమంతటా దసరా రోజు రామలీలా ఉత్సవం జరుపుకుంటారు. రావణా సురుడి నిలువెత్తు బొమ్మలను దగ్ధం చేసి ఆనందం వ్యక్తపరుస్తారు.

తిరువీధుల్లో దేవదేవుడు

దసరా అనగానే కేవలం అమ్మవారి నవ రాత్రులు మాత్రమే ఉంటాయనుకునేరు. ఈ శరన్నవరాత్రుల్లో అమ్మవారికి నవరాత్రులు నిర్వ హించిన విధంగానే వేంకటేశ్వర స్వామికి కూడా ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. మొదటి రోజు ధ్వజస్తంభానికి శంకుస్థాపన చేస్తారు. ఆతర్వాత నాగశేష, సింహ, కల్పవృక్ష వాహనం, మోహినీ అవతారం, గరుడవాహనం, గజవాహనం, సూర్యప్రభవాహనం, హంసవాహనం, అశ్వవాహనం, ముత్యపు పందిరి లాంటి వాహనాలపై తొమ్మిది రోజులూ ఆ వైకుంఠవాసుణ్ణి తిరువీధులలో ఊరేగిస్తారు.

-ఆచార్య హరికృష్ణ శర్మ నాకల

సూర్యుడు తన వెచ్చటి కిరణాలతో తామరలకు గిలిగింతలు పెడుతూ, అద్దంలా మెరుస్తున్న విశాలమైన తటాకంలో తన అందాన్ని చూసుకుంటూ మురిసిపోతున్నాడు.

గంటసేపటి నుంచీ, ఆగకుండా చెరువు అంచు చుట్టూ ఈదుతున్న నంది యాభయ్యో ప్రదక్షిణ పూర్తి చేసి వెల్లకిలా తిరిగాడు. నీలాకాశంలో నెమ్మదిగా కదులుతున్న తెల్లటి మబ్బులు ఎండలో వెండి ముద్దల్లా మెరుస్తున్నాయి.

గంటసేపు లయబద్ధంగా కదిలించిన కాళ్ళనీ, చేతుల్నీ కదలకుండా ఉంచి, నీటి మీద తేలుతున్నాడు నంది విశ్రాంతిగా. అతనికి తాతయ్యా, తండ్రీ ఇద్దరూ గుర్తొస్తున్నారు. తాతయ్య చిన్నప్పటి నుంచీ తనకు నేల వ్యాయామం నేర్పించాడు! తండ్రి జల వ్యాయామం నేర్పించాడు! తాతయ్య నేర్పింది చెమటలు కక్కించే వ్యాయామం. తండ్రి నేర్పింది చెమటల్ని కడిగి, శరీరాన్ని శుభ్రం చేసే వ్యాయామం!



"చేతులకూ, భుజాలకూ, మెదడుకూ, తొడలకూ, పిక్కలకూ, పాదాలకూ, శరీరంలోని కండరాలన్నింటికీ చక్కటి శక్తిని ఇచ్చేది ఈతే!" అంటాడు తన తండ్రి రుద్రాక్షుడు! కామరూపరాజ్య సర్వసైన్యాధ్యక్షుడైన తన తండ్రి నిత్యమూ జల వ్యాయామానికి వస్తాడు. సూర్యోదయంతో ఈత ముగించి వెళ్తాడు. నిత్య జల వ్యాయామం ఆయన ఆరుపదుల వార్ధక్యాన్ని ఆమడ దూరంలో ఉంచింది! ఆయన మాట నిజమే. ఎండనూ, వాననూ పట్టించుకోకుండా తను చేసే జల వ్యాయామం తన కండరాలను ఇనుప కడ్డీల్లా మార్చివేసింది.

'భవిష్యత్తులో నీకు లభించబోయే రాజోద్యోగానికి శరీర దారుఢ్యం చాలా ముఖ్యం! శారీరక బలం సామర్థ్యాన్ని ఇస్తుంది. సామర్థ్యం ధైర్యాన్ని ఇస్తుంది. ధైర్యం స్థైర్యాన్నిస్తుంది. స్థైర్యం సాహసాన్నిస్తుంది. పుట్టి పెరిగిన దేశాన్ని సేవించడానికి ఇవన్నీ అవసరం!' అంటాడు నాన్న. జన్మనిచ్చిన తల్లికీ, జన్మించిన భూమికీ తేడా చూడడు నాన్న. ఆయన దేశాభిమానం, దేశభక్తీ మహారాజు కుబేరవర్మ అభిమానాన్ని సంపాదించుకున్నాయి. చిన్న వయసులోనే నాన్న సర్వసైన్యాధ్యక్షుడయ్యాడు. రథ, గజ, తురగ, పదాతి దళాలకు ఆధిపత్యం వహించే నలుగురు సేనాపతులకు తన తండ్రి అధినేత. నలుగురూ ఆయన కనుసన్నల్లో మెలగాల్సిందే. ఒక్కగానొక్క కొడుకు తనంతవాడై దేశాన్ని సేవించాలన్న ఆశయం ఆయనది!

మహానంది

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

(కొత్త సీరియల్ ప్రారంభం)

నంది చిరునవ్వు నవ్వుకుంటూ నీటి మీద వేసిన శవాసనాన్ని చాలించి, నిలుచున్నాడు. తడిసిన శరీరానికి హాయిగా, వెచ్చదనాన్ని అందిస్తున్న సూర్యుడికి నమస్కరించి, తటాకంలోంచి గట్టు వైపు నడిచాడు. చెరువుగట్టు పైకొచ్చి నంది తన అశ్వాన్ని సమీపించినప్పుడు, వేగంగా పరిగెడుతున్న గుర్రం గిట్టల శబ్దం 'నంది'ని ఆకర్షించింది. మిత్రుడు మానితుడు గుర్రం మీద చాలా వేగంగా వస్తున్నాడు. గుర్రం మీద బాగా ముందుకు వంగిన అతని శరీరం అతని రాకలోని ఆత్రుతను సూచిస్తోంది.

క్షణంలో నందికి దగ్గరగా వచ్చిన మానితుడు గుర్రాన్ని ఆపాడు. నంది వైపు ఆందోళనగా చూశాడు. "నందీ...నువ్వు త్వరగా...త్వరగా రావాలి.."

భయం ప్రతిఫలిస్తున్న మిత్రుడి ముఖంలోకి నంది ఆశ్చర్యంగా, ప్రశ్నార్థకంగా చూశాడు. "ఏం జరిగింది మానితా? ఎందుకా కంగారు?"

"రాజభటులు మన దీపాంకురను బంధించి తీసుకెళ్ళడానికి వచ్చారు..."

"చెల్లాయిని బంధించా?!" నంది ఆశ్చర్యంగా అన్నాడు. "నీకు పిచ్చి పట్టలేదుగా?"

"నిజం నందీ! చెల్లాయి ఇంట్లోకెళ్ళి తలుపు మూసేసుకుంది..." నంది కళ్ళు చిట్లించాడు. "నాన్న..."

"మీ నాన్నగారిని భటులు నేరస్థుడిని తీసుకెళ్ళినట్టు నడిపిస్తూ తీసుకెళ్ళారు..." మానితుడు ఒగరుస్తూ అన్నాడు.

నంది అయోమయంగా చూశాడు. రెండు రోజులుగా తన తండ్రి జ్వరంతో పడుకుని ఉన్నాడు. సర్వసైన్యాధ్యక్షుడిని అపరాధిలాగా నడిపించి తీసుకెళ్ళారా?

"మిత్రమా, నువ్వు త్వరగా రావాలి... చెల్లాయి..." మానితుడు వణికే కంఠంతో అన్నాడు. "రాజభటులు నీ కోసం కూడా చూస్తున్నారు."

నంది ఒక్క ఉదుటున గుర్రం మీదికి లంఘించాడు. రెండు గుర్రాలు ఒకదాని వెంట ఒకటి వేగంగా పరిగెడుతున్నాయి.

•••

మహారాజు కుబేరవర్మ సమీపంలో నిలుచున్న సర్వసైన్యాధ్యక్షుడు రుద్రాక్షుడిని ఎర్రటి కళ్ళతో తదేకంగా చూస్తూ ఉండిపోయాడు కాసేపు.

"సాగరమాత్యా, మన సర్వ-సైన్య-అధ్యక్షుల వారికి విషయం విన్నవించండి!" కుబేరవర్మ కంఠంలో ఎగతాళి జేగంటలా ధ్వనించింది.

రుద్రాక్షుడు మహారాజువైపు ఆశ్చర్యంగా చూశాడు. అడుగు అడుగునా ఆశ్చర్యం తనమీద దండ



కామరూపరాజ్య సర్వసైన్యాధ్యక్షుడు రుద్రాక్షుడు. అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆకస్మికంగా భటులు అతని ఇంటిని చుట్టుముట్టారు. తీసుకెళ్ళి మహారాజు ఎదుట నిలబెట్టారు. దిగ్భ్రాంతికి గురయ్యాడు రుద్రాక్షుడు. జరుగుతున్నదేమిటో అర్థం కాలేదతనికి. అంతలోనే విచారణ మొదలైంది. మహామంత్రి ఒక లేఖ తీసి చూపించాడు. ఏమిటా లేఖ? అందులో ఏం ఉంది? సైర్వసైన్యాధ్యక్షుడు ఏదైనా నేరం చేశాడా?

యాత్ర చేస్తోంది ఇవాళ ఉదయం నుంచీ! జ్వరంతో పడుకున్న తనను భటులు లేవగొట్టారు. వాళ్ళ ప్రవర్తనలో, మాటలలో ఏదో నిర్లక్ష్యం లీలగా తనకు గోచరిస్తూనే ఉంది. "మహారాజుగారు ఉన్నపళాన తీసుకు రమ్మన్నారు!" అన్నారు. సాధారణంగా తన ముందు నిల్చోవడానికే జంకే భటులు 'ఆర్యా' అని కూడా అనలేదు. జ్వర భారంతో మెల్లగా నడుస్తూ, భవనం ముందున్న అశ్వశాలవైపు వెళ్ళబోయే తనను చేతులు అడ్డుగా పెట్టి ఆపారు. "నడిపిస్తూ తీసుకు రమ్మని ప్రభువుల ఆజ్ఞ" అన్నాడొక భటుడు.

భవనం ప్రవేశ ద్వారం వద్ద మరో ఎనమండుగురు భటులున్నారు. ద్వారం దాటగానే తన చుట్టూ, తనకు రెండుపక్కలా ఉన్న ఇద్దరు భటుల చుట్టూ ఆ ఎనమండుగురూ వలయంలా ఏర్పడ్డారు. పట్టుబడిన వ్యక్తి తప్పించుకు పారిపోకుండా అనుసరించే వ్యూహం అది. ఏం జరిగింది? ఎందుకిలా జరుగుతోంది? తాను ఏ అపరాధమూ చేయలేదు. అనారోగ్యంతో మంచంపట్టి, వర్తమానం పంపించాడు. అది నేరమనుకున్నారా మహారాజు?

"రుద్రాక్షా..." అన్న సాగరమాత్యుడి పిలుపు రుద్రాక్షుడి ఆలోచనా ప్రవాహానికి ఆనకట్ట వేసింది. అతని చూపులను మహామంత్రి వైపు మళ్ళించాడు.

"బర్బర దేశ మహారాజుకు నువ్వు చారుడి ద్వారా పంపించిన లేఖ, నగర రక్షకులైన వేగుల చేతికి చిక్కింది....."

"క్షమించాలి... నేను బర్బర మహారాజుకు లేఖ రాయలేదు..." రుద్రాక్షుడు అడ్డు తగులుతూ అన్నాడు. "నా కుమార్తెను చూడటానికి ఆహ్వానిస్తూ బర్బర సేనాపతికి ఆహ్వాన పత్రం..."

"ఒక్క క్షణం..." సాగరమాత్యుడు చెయ్యెత్తి వారించాడు. "ఆ లేఖ ఎవరు లిఖించారు?"

"మన ఆస్థాన లేఖరి నందకుడు లిఖించాడు. అనారోగ్యం మూలంగా అతని సహాయం తీసుకున్నాను..."

"లేఖలో చేవ్రాలు చేశావా? నందకుడు నీ పేరు లిఖించాడా?" సాగరమాత్యుడు ప్రశ్నించాడు.

"నేనే చేవ్రాలు చేశాను మహామంత్రిగారూ..."

సాగరమాత్యుడు లేచి, రుద్రాక్షుడి దగ్గరగా నడిచాడు. అతని చేతిలో లేఖను ఉంచే గొట్టం ఉంది. గొట్టంలో ఉన్న లేఖను వెలికి తీశాడు. లేఖ అడుగు భాగంలో ఉన్న చేవ్రాలు కనిపించేలా, లేఖలోని అంశాలు కనిపించకుండా దానిని వెనక్కి చుట్టాడు. రుద్రాక్షుడికి ఆ చేవ్రాలు కనిపించేలా పట్టుకున్నాడు.

"చేవ్రాలు నీదేనా?"

రుద్రాక్షుడు క్షణకాలం చూసి, చూపుల్ని మహామంత్రి వైపు తిప్పాడు. "నాదే".

సాగరమాత్యుడు మౌనంగా తన ఆసనం వైపు తిరిగి వెళ్ళాడు. కుబేరవర్మ వైపు వినయంగా చూశాడు. "ప్రభువుల అనుమతితో లేఖలోని అంశాలను ధ్రువీకరించుకోవడానికి లేఖకుడు నందకుడిని ప్రశ్నిస్తాను..."

"అనుమతిస్తున్నాం.." కుబేరవర్మ గంభీరంగా అన్నాడు.

"నందకా..." సాగరమాత్యుడు పిలిచాడు.

నందకుడు లేచి, ముందుకు వచ్చి మంత్రి దగ్గరగా వినయంగా నిలుచున్నాడు.

సాగరమాత్యుడు లేఖను విడదీసి, అతనికి చూపించాడు. నందకుడు పరిశీలనగా చూశాడు.

"లేఖలోని అక్షరాలు నీవేనా? ఇది నీవు లిఖించిన లేఖేనా?" సాగరమాత్యుడు ప్రశ్నించాడు.

"చిత్తం వ్రాత నాదే. వ్రాసిందీ నేనే ఆర్యా..." నందకుడు స్పష్టంగా అన్నాడు.

"ఈ లేఖ విషయంలో అసత్యం పలికేవాడికి కఠినాతి కఠినమైన శిక్ష విధించాలని ప్రభువులు నిర్ణయించారు. అది గుర్తుంచుకుని సమాధానం చెప్పు!"

"చిత్తం..." నందకుడు వినయంగా అన్నాడు. "నేను సత్యవాదిని అన్న విశ్వాసంతో మహాప్రభువులు నన్ను లేఖకుడిగా నియమించారు. లేఖలలో లిఖించే రహస్య విషయాలను జీవితంలో బహిర్గతం చేయని సత్యసంధత నాది..." నందకుడు వివరంగా చెప్పుకుపోతున్నాడు.

"నీ గురించి ఇతరులు చెప్పాలి, నందకా!" సాగరమాత్యుడు నవ్వుతూ అన్నాడు.

"చిత్తం.. సంపూర్ణ సత్యాలే మనవి చేసుకుంటాను..."

"ఈ లేఖలో నువ్వు వ్రాసిన విషయం గుర్తుందా?"

"చిత్తం..."

"సర్వసైన్యాధ్యక్షుడి కుమార్తె వివాహ ప్రస్తావనేనా ఇందులోని అంశం?"

సభలో నిశ్శబ్దం తాండవిస్తోంది. రుద్రాక్షుడు నందకుడి వైపు ఆశగా చూస్తున్నాడు.

"కాదు.." నందకుడు బిగ్గరగా, స్పష్టంగా అన్నాడు.

రుద్రాక్షుడు నిర్ఘాంతపోతూ చూశాడు. నందకుడు అసత్యం పలుకుతున్నాడు. "నందకా..." రుద్రాక్షుడు అప్రయత్నంగా అరిచాడు.

"మౌనంగా ఉండమని రుద్రాక్షుడిని ఆజ్ఞాపిస్తున్నాం!" మహారాజు కుబేరవర్మ హుంకరించాడు.

"నందకా, ఈ లేఖ ఎవరిని ఉద్దేశించి లిఖించబడింది? బర్బర దేశ సైన్యాధికారికేనా?" సాగరమాత్యుడు విచారణ కొనసాగిస్తూ అన్నాడు.

"బర్బర మహారాజు హితేంద్రుల వారికి లిఖించబడింది" నందకుడు సమాధానం చెప్పాడు.

రుద్రాక్షుడి పాదాలకింద నేల కదులుతున్నట్టనిపించింది. కళ్ళు తిరుగుతున్నట్టనిపించింది. అరచేతుల్ని పిడికిళ్ళుగా బిగించి, తన ముందు నటిస్తున్న నందకుడిని రెప్పవాల్చకుండా చూస్తూ ఉండిపోయాడు.

"ముఖ్యమైన ప్రశ్న, నందకా...క్లుప్తంగా ఒక్క మాటలో చెప్పు" సాగరమాత్యుడు అన్నాడు. "లేఖాంశాలు దేనికి సంబంధించినవి?"

"మన సామ్రాజ్య చతురంగ బలాల వివరాలకు సంబంధించినవి..."

రుద్రాక్షుడి శరీరం ఒక్కసారిగా జలదరించింది. ఎర్రజీర వ్యాపిస్తున్న కళ్ళతో నందకుడిని చూస్తూ ఉండిపోయాడు.

"ఇది చాలా చాలా ప్రమాదకరమైన అంశం. రుద్రాక్షుడు చెప్పిన అంశాలను నువ్వు మార్చి లిఖించలేదు కదా?" సాగరమాత్యుడు నందకుడి కళ్ళల్లోకి చూస్తూ ప్రశ్నించాడు.

"శివశివా! ఈ సేవకుడు తన ఉద్యోగ జీవితంలో అలాంటి అభ్యంతరకరమైన వ్రాతపని చేయలేదు. సర్వసైన్యాధ్యక్షుల వారు పలికిన అక్షరాలను అలాగే లిఖించాను. వారు ఒక్కొక్కసారి మహాప్రాణాక్షరాలను అల్ప ప్రాణాక్షరాలుగా అంటే అక్షరాల ఒత్తులు పలకకుండా తేలికగా ఉచ్చరిస్తారు. ఉదాహరణకి ఆయన 'రాజధాని'ని 'రాజదాని' అంటారు. ఆయన పలికిన అక్షరాల్ని పలికినట్టు లిఖించాను" నందకుడు వినయంగా అన్నాడు. "పరిశీలిస్తే తమకే తెలుస్తుంది."

"ఊ" సాగరమాత్యుడు సాలోచనగా అన్నాడు. "లేఖలోని అంశాలను పఠిస్తాను. జాగ్రత్తగా విని, ప్రమాణ పూర్వకంగా ధ్రువీకరించాలి నువ్వు..."

"చిత్తం..."

"ప్రభువుల అనుమతితో..." సాగరమాత్యుడు మహారాజువైపు చూస్తూ అన్నాడు.

"పఠించండి బిగ్గరగా! సభలో అందరూ ఆల



కించాలి" కుబేరవర్మ ఆజ్ఞాపించాడు.

సాగరమాత్యుడు కంఠం సవరించుకుని, లేఖను చదవడం ప్రారంభించాడు.

"శ్రీశ్రీశ్రీ బర్బర కులశేఖరులూ, అరిభయంకరులూ, బర్బర సామ్రాజ్య మహాప్రభువులూ అయిన హితేంద్ర సార్వభౌముల వారి సమ్ముఖానికి... కామరూప సామ్రాజ్య సర్వసైన్యాధ్యక్షుడు రుద్రాక్షుడు చేయు విన్నపాలు...

తమ గూఢచారి నివేదించిన విషయాలను పరిగణనలోనికి తీసుకుని కామరూప సామ్రాజ్య చతురంగ బలాల వివరాలను, ఆయా బలాల శక్తి సామర్థ్యాలను లేఖలో పొందుపరుస్తున్నాను. అతి రహస్యమైన ఈ వివరాలను అందజేస్తూ, నేను చేస్తున్న సాహసానికి 'ప్రతిపలం'గా తమరు విజయం 'సాదించిన' అనంతరం నన్ను కామరూప రాజుగా, తమ సామంతరాజుగా నియమించగలరని విశ్వసిస్తున్నాను. వివరాలు చిత్తగించండి..."

చదవడం ఆపి, సాగరమాత్యుడు కుబేరవర్మ వైపు చూశాడు. "ప్రభువులు చిత్తగించాలి. పఠించిన లేఖలో రెండు పదాలలో వచ్చిన ఒత్తు అక్షరాలు తేలికగా, అల్ప ప్రాణాక్షరాలతో లిఖించబడి ఉన్నాయి. 'ప్రతిఫలం', 'సాధించిన' అనే పదాలు రెండూ 'ప్రతిపలం', 'సాదించిన' అని తేలికగా వ్రాయబడ్డాయి. లేఖరి నందకుడి వాంగ్మూలం సత్యమే అని నిరూపిస్తున్నాయి. లేఖ చివర మన చతురంగ బలాల వివరాలూ, ఇతర రహస్యాలూ ఉన్నాయి. వాటిని ప్రభువులే ఏకాంతంలో పఠించవచ్చు..."

"సరే!" కుబేరవర్మ తల ఆడిస్తూ అన్నాడు. అతని కళ్ళు చింతనిప్పుల్లా ఉన్నాయి. ముఖం జేవురించింది. సభాంగణంలో శ్మశాన నిశ్శబ్దం తాండవిస్తోంది. అందరి చూపులూ రుద్రాక్షుడి మీదే ఉన్నాయి. రుద్రాక్షుడిలో ఆలోచనలు సంకుల సమరం సాగిస్తున్నాయి. లేఖలోని అంశాలు అతి ప్రమాదకరమైనవి, ప్రాణాంతకమైనవి, అతి రహస్యమైనవి. ఇలాంటి మహా ప్రమాదకరమైన రహస్య లేఖను ఎవడైనా స్వయంగా లిఖిస్తాడు! ఇతరుల చేత లిఖింపజేస్తాడా? ఈ మాత్రం ఆలోచన మహామంత్రికిగానీ, మహారాజుకుగానీ స్ఫురించదా?

రుద్రాక్షుడి ఆలోచనలను స్పష్టంగా ఆలకించిన వాడిలాగా, మహామంత్రి నందకుడిని ప్రశ్నించాడు.

"నందకా, ఇది అత్యంత గోప్యమైన లేఖ. ఎవ్వరైనా స్వయంగా, గుట్టుగా వ్రాసే లేఖ. వెల్లడి అయితే మహా ప్రమాదాన్ని కొని తెచ్చే లేఖ! రుద్రాక్షుడు నీచేత ఎందుకు వ్రాయించాడు? అతను నిరక్షరాస్యుడు కాదే!"

"చిత్తం. ఆయన స్వహస్తాలతో ఎందుకు లిఖించలేదో, నన్ను ఎందుకు లిఖించమన్నారో నాకు తెలీదు..." అంటూ నందకుడు తన నడుం చుట్టూ చుట్టిన వస్త్రంలోంచి ఒక వజ్రాలహారం తీసి, కిందికి వేలాడేలా పట్టుకున్నాడు. "ప్రభువులు చిత్తగించాలి. లేఖను లిఖించినందుకు రుద్రాక్షుల వారు నాకు ఈ వజ్రాలహారం బహుమతిగా ఇచ్చారు. లేఖ విషయాన్ని గోప్యంగా ఉంచమన్నారు. అనుకున్నది అనుకున్న విధంగా విజయవంతంగా జరిగితే నాకు...నాకు ఉన్నత పదవి లభిస్తుందన్నారు..."

"నందకా!" రుద్రాక్షుడు బిగ్గరగా అరిచాడు. అతని అరుపు సింహగర్జనలా సభలో ప్రతిధ్వనించింది.

"రుద్రాక్షా! మౌనంగా ఉండమని ప్రభువులు నిన్ను ఇందాకే ఆజ్ఞాపించారు!" సాగరమాత్యుడు కోపంగా అన్నాడు. "నీ మనవిని కూడా ప్రభువులు ఆలకిస్తారు, తగు సమయంలో!"

రుద్రాక్షుడు ఆగ్రహాన్ని నిగ్రహించుకుంటూ, తల పంకించాడు. ఆవేశంతో, ఆగ్రహంతో, ఆందోళనతో అతని గుండె ఎగిరెగిరి పడుతోంది.

సాగరమాత్యుడు నందకుడి చేతిలోంచి వజ్రాలహారం తీసుకున్నాడు. రుద్రాక్షుడిని సమీపించి, హారాన్ని అతని ముందుకు జాపాడు. "ఈ వజ్రాలహారం నీదేనా?"

రుద్రాక్షుడు బరువుగా, వేడిగా నిట్టూర్పు విడుస్తూ హారాన్ని క్షణకాలం పాటు చూశాడు. అతని చూపులు నందకుడి వైపు తిరిగాయి. తన ఇంట్లో ఉన్న వజ్రాలహారాన్ని నందకుడు ఎప్పుడు కాజేశాడు?

"రుద్రాక్షా! హారం నీదేనా?" సాగరమాత్యుడు హూంకరించాడు.

రుద్రాక్షుడు మహామంత్రి ముఖంలోకి చూశాడు. అతని పెదవులు అదురుతూ స్పందించాయి. "నాదే..."

సభలో ఒక్కసారిగా కలకలం. కుబేరవర్మ చెయ్యెత్తి మౌనంగా హెచ్చరిక చేశాడు. వెంటనే నిశ్శబ్దం కలకలాన్ని మింగివేసింది.

"ప్రభూ..." సాగరమాత్యుడు సాభిప్రాయంగా అన్నాడు.

"రుద్రాక్షుడిని అపరాధిగా నిర్ణయిస్తున్నాం. అతను ఏదైనా విన్నవించదలచుకుంటే విన్నవించుకోవచ్చు!" కుబేరవర్మ రుద్రాక్షుడిని ఎర్రగా చూస్తూ అన్నాడు.

రుద్రాక్షుడు రెండడుగులు ముందుకు నడిచి, కుబేరవర్మకు చేతులు జోడించాడు. "ప్రభువులు చిత్తగించాలి. నాకు వ్యతిరేకంగా ఏదో భయంకరమైన కుట్ర జరుగుతోంది. మన సామ్రాజ్యాధిదేవత కామరూప జనని మీద ప్రమాణం చేసి విన్నవిస్తున్నాను. నేను ప్రభువుల సేవకుణ్ణి. నా సర్వస్వాన్నీ ప్రభువుల క్షేమానికీ, రాజ్య రక్షణకూ అంకితం చేసినవాణ్ణి. నన్ను నమ్మండి. ఈ లేఖను నేను వ్రాయించలేదు! బర్బర మహారాజుతో నాకు పరిచయమే లేదు! మళ్ళీ విన్నవించుకుంటున్నాను ప్రభూ! నా కుమార్తె వివాహ ప్రయత్నంలో బర్బర సేనాపతికి లేఖ వ్రాయించాను..."

"చాలు!" కుబేరవర్మ హూంకరించాడు. "రుద్రాక్షా, మరోసారి విన్నవించుకో. లేఖలో ఉన్న చేవ్రాలు ఎవరిది? రుద్రాక్షుడు చేతులు నలుపుకుంటూ చూశాడు. "నాదే ప్రభూ..కానీ..."

"ఆ వజ్రాల హారం ఎవరిది?" కుబేరవర్మ గర్జించాడు.

"నాదే...ప్రభూ..." రుద్రాక్షుడు అన్నాడు. "కానీ...ఆ హారాన్ని!"

"మౌనం!" కుబేరవర్మ చూపుడు వేలు చూపిస్తూ

గీత దాటదట!

గ్లామర్ విషయంలో తానొక గీత గీసుకున్నాననీ, ఆ గీతను ఎప్పుడూ దాటననీ చెబుతోంది రకుల్. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న రకుల్ చేతిలో ఇప్పటికే నాలుగైదు సినిమాలు ఉండగా, మరికొన్ని ప్రాజెక్టులు ఆమె గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూస్తున్నాయి. తన విజయానికి కారణమైన సక్సెస్ రహస్యం ఇటీవలే చెప్పుకొచ్చింది. తెర మీద తాను ఎంత గ్లామర్‌గా కనిపించాలో నిర్ణయించుకున్నాకే ఈ రంగంలోకి అడుగు పెట్టిందట! తన సినిమాలను సగటు ప్రేక్షకులతో పాటు తన కుటుంబం కూడా చూస్తుంది కనుక తను గ్లామర్ పేరుతో అసభ్యంగా కనిపిస్తే వారు అవమానంగా ఫీలవుతారని అంటోంది. ఇక ముందు కూడా కొంచెం పద్ధతిగా, మరికొంచెం గ్లామర్‌గా కనిపిస్తానని స్పష్టం చేస్తోంది.

హెచ్చరించాడు. "మాది అంధ పరిపాలన కాదు. అంధ న్యాయ నిర్ణయ విధానం కాదు. నీ ఆలోచన మాకు తెలుసు! నీ వజ్రాల హారాన్ని నందకుడో, మరొకడో తస్కరించి ఉండవచ్చు. అంగీకరిస్తాం..."

"ప్రభువులకు ధన్యవాదాలు.." రుద్రాక్షుడు చేతులు జోడిస్తూ అన్నాడు.

"మౌనం!"

కుబేరవర్మ హుంకరించాడు. "వజ్రాల హారం తస్కరించిన నందకుడు నీ చేవ్రాలును దొంగిలించాడంటావా?"

రుద్రాక్షుడు నిస్సహాయంగా, మౌనంగా చూశాడు.

"చెప్పు! నందకుడు నీ చేవ్రాలును తస్కరించాడా?"

"చిత్తం. ఏదో కుట్ర...కుతంత్రం..."

"చాలు!" కుబేరవర్మ అరిచాడు. అతని చూపులు సాగరమాత్యుడి వైపు తిరిగాయి. "మహామంత్రీ, మా సామ్రాజ్యానికీ, మా ప్రాణాలకూ మరణ శాసనం లాంటి లేఖను లిఖించి, ఆ అకార్యాన్ని చిత్త శుద్ధితో మనకు వెల్లడించి, తన రాజభక్తిని ప్రకటించుకున్న నందకుడిని మెచ్చుకుంటున్నాం. మన నగర రక్షకులను అప్రమత్తం చేసిన నందకుడు మాకు విశ్వాసపాత్రుడైనాడు. అపరాధి బహూకరించిన



వజ్రాల హారం నందకుడికే చెందాలని ఆజ్ఞాపిస్తున్నాం. ఆ హారానికి తోడుగా మా కంఠసీమను అలంకరించిన రత్నహారాన్ని స్వయంగా నందకుడికి బహూకరిస్తున్నాం...."

"ప్రభువులది ఆదర్శవంతమైన ఉదారం!" సాగరమాత్యుడు అన్నాడు.

"నందకా!" కుబేరవర్మ కంఠంలోని రత్నహారం తీసి, పిలిచాడు.

నందకుడు వినయంగా, పూర్తిగా వంగి రాజును సమీపించి, రెండు చేతులూ చాపాడు. కుబేరవర్మ రత్నహారాన్ని అతని దోసిట్లోకి జారవిడిచాడు. నందకుడు వంగి దండాలుపెడుతూ వెనుకపాటుగా అడుగులు వేస్తూ సింహాసనం ముందున్న సోపానాలు దిగాడు.

రుద్రాక్షుడు రెప్పపాటులేని కళ్ళతో చూస్తున్నాడు. తనపై అపరాధి ముద్ర పడింది. కాసేపట్లో శిక్ష పడుతుంది. తన దశాబ్దాల సేవ మరుగున పడిపోయింది. నందకుడు ఎవరికోసం ఈ నాటకం ఆడుతున్నాడు? ఎవరు, ఎందుకు ఆడిస్తున్నారు? కళ్ళు తిరుగుతున్నట్టు, ఒళ్ళు తూలుతున్నట్టు అనిపిస్తోందతనికి. ఊపిరితిత్తుల నిండా గాలి పీల్చుకొని, శరీరాన్ని నిలదొక్కుకున్నాడు రుద్రాక్షుడు. జరుగుతున్నదంతా ఏదో కలలా ఉంది. ఏం జరిగింది? ఏం జరుగుతోంది? ఏం జరగబోతోంది? సమాధానాలు దొరకని ప్రశ్నలు తేలు కొండీల్లా అతనిలో లేస్తున్నాయి. కుబేరవర్మ కంఠం ఖంగుమంది.

"ఇప్పటిదాకా సర్వసైన్యాధ్యక్షుడిగా ఉన్న రుద్రాక్షుడిని ఆ పదవి నుండి తొలగిస్తున్నాం. అతని అపరాధం నిరూపించబడింది. అపరాధిని రాజద్రోహిగా పరిగణిస్తున్నాం..."

ఉన్నట్టుండి సభలో కలకలం మొదలైంది. "రుద్రాక్షుడు రాజద్రోహి! రాజద్రోహి!" అంటూ బొబ్బలెడుతున్నాయి వందలాది కంఠాలు.

రుద్రాక్షుడు తల విదిలిస్తూ, అసంకల్పితంగా రెండు చెవుల్నీ అరచేతుల్తో మూసుకున్నాడు. అతని ముఖంమీద చెమట బిందువులు కాలిన చిన్న చిన్న బొబ్బల్లా పొటమరిస్తున్నాయి. అతను తూలి పడబోయాడు. భటుల చేతులు అతన్ని పట్టుకున్నాయి.

"రాజద్రోహిని బంధించండి!" కుబేరవర్మ ఆజ్ఞాపించాడు. క్షణంలో భటులు రుద్రాక్షుడి చేతులకు సంకెళ్ళు వేశారు.

కుబేరవర్మ గంభీర కంఠం సభలో మళ్ళీ మారుమ్రోగింది. "న్యాయకోవిదులతో చర్చించి, రాజద్రోహికి శిక్ష నిర్ణయిస్తాం. అతని కుటుంబాన్ని కూడా రాజద్రోహ పరివారంగా గుర్తిస్తున్నాం. అపరాధికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్టు మాకు విన్నవించారు. ఆ ఇద్దర్నీ బంధించి మా ముందు ప్రవేశపెట్టండి!"

●●●

నంది అధిరోహించిన గుర్రం రెండు ఉపవీధులను దాటి, రాజవీధిలోకి ప్రవేశించింది. నంది అశ్వాన్ని తమ భవంతి ఉన్న దిశకు మళ్ళించాడు. కొంచెం దూరంలో వీధికి ఇరువైపులా జనం గుంపులుగా కదులుతున్నారు. కొన్ని క్షణాల్లో రాజవీధిలో జనం దృష్టిని ఆకర్షిస్తున్న దృశ్యాన్ని చూడగలిగాడు. ఆ దృశ్యం అతని నరాల్లో ప్రవహిస్తున్న రక్తాన్ని ఒక్కసారిగా తెర్లించింది. అతని రెప్పపాటు స్తంభించింది.

ఇద్దరు దృఢకాయులైన భటులు తన చెల్లెలు దీపాంకురను రెండు చేతులూ పట్టుకుని బరబరా లాక్కొస్తున్నారు. ఆమె పైట స్థానభ్రంశం చెంది కిందికి వేలాడుతూ ఆమె కాళ్ళకు అడ్డుపడుతోంది. ఎవరో వయసు మళ్ళిన స్త్రీ ఆదరాబాదరా చేతులు ఊపుతూ దీపాంకుర ముందుకు వెళ్ళింది పైటను సర్దే ఉద్దేశంతో. ఒక భటుడు ఆమెను దూరంగా నెట్టివేశాడు. ఆమె పడబోతూ నిలదొక్కుకుంది.

నంది ఒక్కసారిగా అశ్వం వేగం పెంచాడు. రాజవీధిలో నంది అశ్వం గిట్టల చప్పుడు మృదంగ ధ్వనిలా వినిపిస్తోంది. రెండు క్షణాల్లో గుర్రం భటులను సమీపించింది. నంది కళ్ళేన్ని ఒక్కసారి లాగి, వదిలాడు. ఆ సైగను అర్థం చేసుకున్న గుర్రం తటాలున ముందరి కాళ్ళు పైకెత్తి తన ముందున్న భటుడి రొమ్ము మీద తన్నింది. ఆ తాకిడి జంట సమ్మెట పోటుల్లా తగిలాయి భటుడికి. భటుడు నేలమీద వెల్లకిలా పడిపోయాడు. నంది మెరుపులా కిందికి దూకాడు. పైకి లేచే ప్రయత్నం చేస్తున్న భటుడి చేతిని పట్టుకుని పైకి లాగాడు.

నంది వేళ్ళు పట్టకారు కాడల్లా భటుడి మణికట్టుని చుట్టుకున్నాయి. భటుడి చేతిని మెలిపెట్టి, ఒక్క ఉదుటున ముందుకు లాగాడు నంది. భటుడి చేతి ఎముక విరుగుతూ ఫట్‌మంది. భటుడు కెవ్వున అరిచాడు. నంది నిర్దాక్షిణ్యంగా భటుడి చేతిని మెలిపెడుతూనే ఉన్నాడు. భటుడు భీకరంగా అరుస్తూనే ఉన్నాడు. నంది ఒక్క తన్ను తన్ని అతని చేతిని వదిలేశాడు. నేలమీద విసురుగా పడిన భటుడు ఎడమచేతి సహాయంతో లేచే ప్రయత్నం చేస్తున్నాడు.

నంది రెండవ భటుడివైపు తిరిగాడు. అంతసేపూ తన సహచరుడిని చూస్తూ నివ్వెరపాటుకు గురైన రెండవ భటుడు తేరుకుని, ఒరలోంచి కత్తి లాగుతున్నాడు. నంది నిర్భయంగా ముందుకు దూకి కత్తిపిడిని పట్టుకున్న భటుడి కుడిచేతి మణికట్టుని పట్టుకున్నాడు. మణికట్టు దగ్గర ఎముకలు కరకరలాడాయి. భటుడు కెవ్వుమన్నాడు. అతని వేళ్ళు కత్తిపిడిని వదిలేశాయి. నంది కాలు కొద్దిగా పైకి లేచింది. భటుడి మోకాలు మీద సమ్మెటలా మోదింది. మోకాలి చిప్ప ప్రాంతంలో ఎముక విరుగుతూ చప్పుడు చేసింది. భటుడు భీకరంగా అరిచాడు. నంది అతడిని విసురుగా తోశాడు. నేలమీద వెల్లకిలా పడి అతను గిలగిలా కొట్టుకుంటున్నాడు. ఒకడికి చెయ్యీ, ఒకడికి కాలూ విరిగాయని నందికి తెలుసు. వాళ్ళ మూలుగుల్ని నిర్లక్ష్యం చేస్తూ నంది చెల్లెలి వైపు తిరిగాడు.

దీపాంకుర దోసిట్లో మొహం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. నంది దగ్గరగా వెళ్ళి ఆమెను పొదివి పట్టుకున్నాడు. దీపాంకుర చేతులు నందిని తీగల్లా చుట్టేశాయి. ఆమె శరీరం అదురుతోంది. నంది చెయ్యి చెల్లెలి వీపుని నిమురుతూ తన మౌన భాషలో ధైర్యం చెబుతోంది. నంది దీపాంకురను గుర్రం వద్దకు తీసుకెళ్ళాడు. ఆమెను నిలబెట్టి, గుర్రాన్ని అధిరోహించాడు. కుడిచేత్తో ఆమెను బొమ్మను ఎత్తినట్టు అవలీలగా ఎత్తి, తన ముందు కూర్చో బెట్టుకున్నాడు. గుర్రం ముందుకు కదిలింది. మానితుడు నోరు వెళ్ళబెట్టి నేలమీద దొర్లుతున్న భటుల్ని చూస్తున్నాడు.

(ఇంకావుంది)

భయపెట్టే వ్యాధులకు నమ్మకమైన వైద్యం

హెచ్ఐవి... ప్రాణాలు తీసే వ్యాధి. హెచ్ఐవి ఉందని తెలిస్తే ఇక మరణం తప్పదనే నిర్ణయానికి కూడా వస్తుంటారు. నిజానికి హెచ్ఐవి ఉందని తెలిసాక మందులు వాడకుండా ఉంటే మరణం తప్పదు. రోగనిరోధక శక్తి తగ్గిపోయి అవకాశ వ్యాధులు విజృంభిస్తాయి. అయితే హోమియో మందులు వాడటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గకుండా చూసుకోవచ్చు. ఫలితంగా అవకాశ వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. హోమియో మందులు వాడితే ఎన్నేళ్లయినా హెచ్ఐవి వ్యాధి ఏమీ చేయలేకపోతుంది. చేయాల్సిందల్లా అనుభవజ్ఞుడైన హోమియో వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులు వాడటమే. హెచ్ఐవి అంటే మరణం తప్పదనే నిర్ణయానికి రాకుండా హోమియో వైద్యంపై నమ్మకం ఉంచితే అదే మీ జీవితాన్ని నిలబెడుతుంది.

హెర్పిస్ సింప్లెక్స్

సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే శృంగారం తాలూకు సంతృప్తి లభిస్తుంది. సుఖవ్యాధులతో బాధపడుతుంటే ఇక సంతృప్తి ఎక్కడుంటుంది. హెర్పిస్‌తో బాధపడే వారిలో ఇదే పరిస్థితి ఉంటుంది. వీరిలో పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమిస్తుంది.

హోమియో చికిత్స :

హోమియో మందులతో రోగనిరోధక శక్తి బలపడుతుంది. తద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. వైరల్‌లోడ్ బాగా తగ్గిపోతుంది. హెర్పిస్ నివారణకు కూడా హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది.

Dr. K Ravikirane

M.D.,M.sc(psych), P.G(virology)LONDON

గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్

మాస్టర్స్ హోమియోపతి

అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి

ఫోన్ : 7842 106 106, 9032 106 106

సీజన్ మారితే తుమ్ములా?

సీజన్ మారినప్పుడల్లా కొందరిలో విపరీతంగా తుమ్ములు వస్తుంటాయి. ఇది మామూలే అని మిన్నకుంటారు. కానీ అదే సమస్య సైనసైటిస్‌గా మారే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఆస్తమాగా కూడా మారవచ్చు.

సైనసైటిస్ ప్రారంభంలో ముక్కులో నుంచి నీరు కారడం, ముక్కు దిబ్బడ, తలనొప్పి, తరువాత దశలో ముక్కులో దుర్వాసన, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలుంటాయి. ప్రారంభంలో తుమ్ములు క్రమంగా ఆస్తమాగా మారడం జరుగుతుంది.

కారణాలు : సైనస్‌లో ఉండే డిఫెన్స్ మెకానిజం చాలా వరకు సూక్ష్మక్రిములు శరీరంలోకి రాకుండా అడ్డుకుంటుంది. కానీ 5 మైక్రాన్ల కన్నా తక్కువ ఉండే పార్టికల్స్ సైనస్‌లో ఆగకుండా నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతాయి. వీటిని బయటకు పంపించడానికి శరీరం ప్రయత్నిస్తుంది. ఫలితంగానే తుమ్ములు వస్తుంటాయి. అంతేకాకుండా ప్రిజర్వేటివ్స్ వాడిన ఆహారపదార్థాలు తినడం, వాతావరణ కాలుష్యం, ఇంట్లో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటం వంటివి ఆస్తమాకు కారణమవుతాయి.

లక్షణాలు : ఆస్తమాలో కనిపించే ప్రధాన లక్షణాలు దగ్గు, ఆయాసం. పిల్లికూతలు కూడా ఉంటాయి. కొంత మందిలో దగ్గు మాత్రమే ఉంటుంది. దీంతోపాటు ఛాతీ పట్టేసినట్లుగా ఉంటుంది. పిల్లి కూతలు ఉన్నంత మాత్రాన ఆస్తమాగా నిర్ధారణకు రాకూడదు.

హోమియోతో దూరం :

సైనసైటిస్, ఆస్తమా సమస్యలు హోమియోతో శాశ్వతంగా పోతాయి. మళ్లీ తిరగబెట్టడం అంటూ జరగదు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్‌లు ఉండవు.

తలనొప్పితో ఎన్నాళ్లు బతుకీడుస్తారు?

ఒకరోజు తలనొప్పి ఉంటేనే ఏ పనిచేసుకోలేకపోతాం. అలాంటిది రోజుల తరబడి తలనొప్పి వేధిస్తుంటే ఇక ఎలా బతుకీడుస్తారు? ఏ పనీ చేసుకోలేక, ఉద్యోగానికి సెలవులు పెట్టలేక నానా ఇబ్బందులు పడతారు. ఈ సమస్యలన్నీ మైగ్రేన్ తలనొప్పితో బాధపడే వారిలో కనిపిస్తుంటాయి. వీరిలో తలనొప్పితో పాటు వాంతులు, తలతిరగడం వంటి లక్షణాలుంటాయి. ఏ పని చేసుకోలేకపోతారు. నెలలో 10 రోజులు ఆఫీసుకు సెలవు పెట్టాల్సి వస్తుంది. ఏదైనా పనిచేస్తున్నప్పుడు తలనొప్పి మరింత తీవ్రమవుతుంది. తీవ్రమైన తలనొప్పి వల్ల ఏ పనీ చేసుకోలేకపోతాను. వికారం, వాంతులు, వెలుతురు చూడలేకపోవడం, శబ్దాలను వినలేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

కారణాలెన్నో...: సైనసైటిస్, తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే వారిలో తలనొప్పి ఉంటుంది. కాబట్టి ముందుగా కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.. మెదడులో కొన్ని రకాల కెమికల్స్ విడుదల కావడం, రక్తనాళం ఎన్‌లార్జ్‌మెంట్ కావడం వంటివి తలనొప్పికి కారణమవుతుంది. అలర్జీ, లైట్, పెర్ఫ్యూమ్, స్ట్రెస్, స్మోకింగ్, ఆల్కహాల్, సమయానికి తినకపోవడం వంటి కారణాలు అందులో ఉంటాయి.

హోమియోతో మాయం : మైగ్రేన్ సమస్యకు ఇతర చికిత్సా విధానాల్లో పరిష్కారం లేదనే చెప్పవచ్చు. ఇతర చికిత్సల్లో లక్షణాలు తగ్గించేందుకు చికిత్స ఇస్తారే తప్ప మూలకారణాన్ని తొలగించేలా చికిత్స ఉండదు. నాలుగు రోజుల తరువాత మళ్లీ మామూలే అవుతుంది. కానీ హోమియో చికిత్స అలా కాదు. మూలకారణాన్ని తొలగిస్తుంది. మైగ్రేన్‌కు కారణమవుతున్న నరాలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. కెమికల్స్ విడుదలను అడ్డుకుంటుది. ఫలితంగా మైగ్రేన్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతుంది. సమస్య మళ్లీ పునరావృతం కావడం అంటూ ఉండదు.

హెపటైటిస్ వైరస్‌తో సహజీవనమా?

హెపటైటిస్ అంటే కాలేయంలో కణాలు వాచిపోయి ఫైబ్రోసిస్, సిర్రోసిస్‌కు దారితీస్తుంది. దీంతో కాలేయ పనితీరు మెల్లగా తగ్గి ప్రాణాంతకంగా మారుతుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత శాశ్వత పరిష్కారాన్ని చూపే చికిత్స ఇతర వైద్యవిధానాలలో లేదు. కానీ హోమియో వైద్యంలో అద్భుతమైన చికిత్స ఉంది.

ఇవీ కారణాలు : ఎక్కువ మందితో సెక్సువల్ కాంటాక్ట్స్ పెట్టుకోవడం, అపరిచితుల నుంచి సేకరించిన రక్తం అంటే హెపటైటిస్ వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం, స్వలింగ సంపర్కం, ఒకరు వాడిన సిరంజీలు మరొకరు వాడటం వల్ల కూడా హెపటైటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. తల్లి గర్భవతిగా ఉన్నపుడు ఈ వ్యాధి సోకినట్లయితే కడుపులోని బిడ్డకు కూడా సంక్రమించే అవకాశం ఉంటుంది.

లక్షణాలు :

ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. తరువాత నెమ్మదిగా కామెర్లు మొదలవుతాయి. దీంతో పాటు చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. హెపటైటిస్ బి వ్యాధి చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత బయటపడవచ్చు. దీన్ని క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ ఆఫ్ లివర్ లేదా క్రానిక్ హెపటైటిస్ అంటారు. వీరిలో కామెర్ల వ్యాధి తగ్గకుండా అలాగే ఉంటుంది.

హోమియో చికిత్స :

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయంలో మల్టిపుల్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీన్ని రెప్లికేషన్ అంటారు. ఈ రెప్లికేషన్ అయ్యే పద్ధతిని హోమియోపతి మందుల ద్వారా అడ్డుకోవచ్చు. అంతేకాకుండా పెరిగిన వైరల్ లోడ్‌ను రోగనిరోధక వ్యవస్థ ద్వారా సమర్థంగా అడ్డుకోవచ్చు.

ADVT

జీవితమే ఒక ప్రతిఘటన

(కోట శ్రీనివాసరావు కథాకథనం)

(కొత్త శీర్షిక ప్రారంభం)

నవరసాలూ పండించేవాడే నటుడు.

ఆ కోవలో తెలుగు తెరకు లభించిన గొప్ప వరం కోట శ్రీనివాసరావు.

రౌద్రం, రాజకీయ కపటత్వం, ఆవేదన, హాస్యం, మధ్యతరగతి మందహాసం, మూర్తీభవించిన మానవత్వం, పెద్దరికం, పేథస్, నవరసాలూ పలికించే కంఠస్వరం...ఇలా తెరపై ఎన్ని వందల సజీవ పాత్రలో! మధ్యతరగతి వినోదంలో ఆయనే మూలపాత్రధారి!

కోట పేరు వినగానే మన ఇంట్లో మనిషిలానే కనిపిస్తారు. సమాజంలో నిత్యం ఎదురయ్యే మనిషి స్వభావాలకు తెరపై ప్రాణంపోసిన నటుడు.

నిజమే... పేదింటి బాబాయ్, కరుడు గట్టిన మావయ్య, స్వచ్ఛమైన రాజకీయ నాయకుడు, మాయల మరాఠీ మాంత్రికుడు, పిసినిగొట్టు, నలుగురికీ ఆదర్శంగా నిలిచిన పెద్దమనిషి, ఆదరించే తాతయ్య, అందరికీ నచ్చిన ఇంటి పెద్ద...పాత్ర ఏదైనా ఇట్టే ఒదిగిపోయారు కోట.

నలభైయేళ్ళ సినీ కెరీర్‌ని నల్లేరు మీద బండిలా

అబ్బా! కోట ఏం చేశాడ్రా అంటుంది లోకం! ఐతే...

నడిపించేశారు. ఇప్పటికీ అగ్ర దర్శకులు కాల్షీట్ల కోసం ఆయనకు ఫోన్ కాల్స్ చేస్తూనే ఉన్నారు. వ్యక్తిగత జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కెరీర్ బ్యాలన్స్ చేసుకుంటూ వెరైటీ పాత్రలు పోషించారాయన. ఒక్కమాటలో చెప్పాలంటే కోట శ్రీనివాసరావు జీవితమే ఒక ప్రతిఘటన. అందుకే అదే టైటిల్‌తో ఈ శీర్షిక నిర్వహించాలనిపించింది. ఆ విషయమే ఆయనతో చెప్పాం. అదిగో, ఇదిగో అంటూ ఒకరోజు ఇంటికి ఆహ్వానించారు.

అందమైన కళాకుటీరం

ఓ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయం.

ఫిల్మ్‌నగర్‌లో కోట శ్రీనివాసరావు ఇల్లు.

'ఎవరు కావాలండీ' గేటు ముందున్న వ్యక్తి పలకరింపు.

ఫలానా అని చెప్పగానే లోపలికివెళ్ళి వెంటనే సందేశం తెచ్చాడు.

'సార్.. మిమ్మల్ని రమ్మన్నారండీ, రండి' అంటూ వినయంగా లోపలికి దారి చూపించారో పెద్దాయన. గేటు లోపల అడుగుపెట్టగానే ఎడమ వైపు పువ్వుల కుండీలు ఆహ్వానం పలికాయి. రంగురంగుల గులాబీ మొక్కలు, చామంతులు...ఎన్నో వెరైటీ గుబాళింపులు. ఆహ్లాదకర వాతావరణం.

అక్కడినుంచి ముందు గదిలోకి ప్రవేశించాం. నిజంగా అదో కళానిలయమే! ఎడమ వైపు గోడమీద నిండైన పెద్ద పోస్టర్. రావణాసురుడు, మాంత్రికుడు, 'అహనా పెళ్లంట' పిసినారి, 'రెండిళ్లపూజారి'లో లేడీ డాన్, రాక్షస రాజు... ఇలా పలు చిత్రాల్లో ఆయన ప్రాణం పోసిన భిన్న పాత్రల భంగిమలు. రెప్పవేయనీయలేదు. అలాగే చూస్తూ ఉండిపోయా.

'నువ్వు నటించకపోవడమే పెద్ద నటన' అని బాపు తన దగ్గరకొచ్చే నటీనటులతో అంటుండేవారట! అలా నటించకుండానే పాత్రల్లో సహజంగా జీవించిన నటుడు కోట శ్రీనివాసరావు. అబ్బో! కెరీర్‌లో ఎన్ని పాత్రలు చేశారో?! ఆ ఫోటోలు చూస్తూ మనసులో అనుకున్నాను.

'సార్ వస్తున్నారు. పది నిమిషాలు కూర్చోండి' గొంతు విని అటు చూస్తే ఇందాకటి పెద్దాయనే.

సరేనన్నట్టు తలూపా. ఎదురుగా ఆయన జీవన సాఫల్యానికి ప్రతిబింబాలుగా నిలిచిన ఎన్నో పురస్కారాల షీల్డ్‌లు. చాలానే ఉన్నాయి.

టీ తో పలకరింపు

'మీరేనా నవ్యవీక్లి నుంచి వచ్చింది. మీ గురించే మాట్లాడుకుంటున్నాం' అంటూ బయటకు వచ్చారు కోట శంకర్రావు. చాలా చిత్రాల్లో, ఇటీవల సీరియల్స్‌లో నటిస్తున్నారీయన. కోట శ్రీనివాసరావుగారి తమ్ముడే.

'వస్తానన్నాయ్. నువ్వు వీళ్ళతో మాట్లాడు' అని చెప్పి 'వస్తానండీ' అని సెలవు తీసుకున్నారు శంకర్రావుగారు.

'రండి. కూర్చోండి. ఇందాక మీరు ఫోన్ చేసినప్పుడు మా

శంకరం (కోట శంకర్రావు) పక్కనే ఉన్నాడు.' అంటూ హాల్లోకి వచ్చి కూర్చున్నారు కోట శ్రీనివాసరావు.

"నవ్యవీక్లీ వాళ్ళు సీరియల్ రాస్తానని అంటున్నార్రా.. నేనేమో ఇవాళా.. రేపూ అని సాగదీస్తున్నాను. ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి? అని ఒకటే ఆలోచన. వాళ్ళకి ఏదీ తెగేసి చెప్పలేకపోతున్నా' అని అతనితో చెప్పా. 'వాళ్లంతట వాళ్లే రాస్తామంటే ఎందుకు ఆలోచిస్తావు. సుదీర్ఘమైన కెరీర్ ఉన్న వాడివి. నువ్వు చెప్తే బావుంటుందన్నాయ్. సీరియల్ మొదలుపెట్టు. రమ్మనమని చెప్పు' అని శంకరం అన్నాడు.

అప్పుడే మీకు కబురు చేశా.

పాతవన్నీ గుర్తుకుతెచ్చుకోవాలి.. అదే ఆలోచనలో ఉన్నా" అంటూ నవ్వారు. కాలు కాస్త దగ్గరికి తీసుకున్నారు.

'అబ్బా... కాలు కొంచెం నొప్పిగా ఉందండీ. అలాగని మోకాలి నొప్పి కాదు. కాసేపు కూర్చున్న తర్వాత వెంటనే లేచి నిలబడాలంటే కాస్త ఇబ్బంది. కొన్ని సెకన్లు టైమ్ తీసుకుని నిలబడుతున్నా. అదీ సంగతి...' అని తనకున్న ఇబ్బంది చెప్పారు.

అటుగా తిరిగి లోపలికి చూశారు.

'రాజూ.. అమ్మగారేం చేస్తున్నార్రా' పిలిచారు.

సమాధానం రాలేదు. ఆ లోపే-

'ఏవండీ... మీరు టీ తాగుతారా? కాఫీ తీసుకుంటారా?' హాల్లోకి వచ్చి పలకరించారు కోట శ్రీనివాసరావు గారి సతీమణి.

'ఏదైనా పర్వాలేదండీ'

'టీ తీసుకు వస్తాను... పంచదార కలపమంటారా? ఈక్వల్ వేయనా?' అడిగారు.

'ఈక్వల్ వేసి పట్రా. పంచదార ఎందుకు' కోట శ్రీనివాసరావు కలగజేసుకున్నారు.

ఆమె లోపలికి వెళ్ళారు.

ఒక్కరోజులోనే మూడు రాష్ట్రాల్లో షూటింగ్!

'మా ఆవిడ. తనకే ఆరోగ్యం పెద్దగా బావుండదు. కానీ మా పిల్లలు వజ్రాలు. వాళ్ళ చదువులు వాళ్ళు చదువుకున్నారు. సినిమా వాళ్ళ పిల్లలంటే ఎలాగెలాగో ఉంటారని అనుకుంటారు కదా. కానీ మా పిల్లలు.. బుద్ధిమంతులు. నేనేమో ఇల్లు వాకిలి అనుకోకుండా ఉదయం చెన్నైలో, మధ్యాహ్నం హైదరాబాద్‌లో, సాయంత్రం కర్ణాటకలో షూటింగ్ చేసిన రోజులున్నాయి. విమానాశ్రయాల్లోనే స్నానాలు కానిచ్చేసే వాణ్ణి. నేను, బాబూమోహన్, బ్రహ్మానందం కలిసి ఇలా ఒకే రోజు మూడు రాష్ట్రాల్లో షూటింగ్స్‌లో పాల్గొన్న రోజులు కోకొల్లలు. అంతటి బిజీగా ఉన్న నాకు, మా పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకునే తీరిక ఉండేది కాదు. కానీ పిల్లలు అర్థం చేసుకున్నారు. వాళ్ళంతట వాళ్ళు ఉన్నత చదువులు చదువు కున్నారు. కుదురుగా ఉన్నారు.' చెప్పారాయన.

'టీ తీసుకోండి' అంటూ వచ్చిందా ఇల్లాలు.

కడుపుకోత

గోడమీద గెటప్పులకేసి చూస్తున్న నన్ను ఉద్దేశించి అన్నారిలా కోట.

'ఏంటి ఆ పోస్టర్ చూస్తున్నారా? మా అబ్బాయి చేయించాడు. ఇల్లు ఎలా ఉండాలి? అందులో నా షీల్డ్‌లు ఎలా ఉండాలి? ఎక్కడుండాలి? అంతా దగ్గరుండి డిజైన్ చేయించింది అబ్బాయే. నేను నటించిన సినిమాల్లోని ఫొటోలన్నీ వెతికి పట్టుకుని అలా వినైల్ లాగా చేయించి ఈ గోడకి పెట్టించాడు. ప్చ్... భగవంతుడి లీలలు అర్థం కావు. లేకుంటే అప్పుడే పోవాల్సిన వయసా వాడిది? అసలు ఆ కడుపుకోత ఎలా తట్టుకున్నానో? మా ఆవిడ పరిస్థితి ఏంటి? కోడలుపిల్ల గంపెడు దుఃఖం కడుపులోనే దాచుకుంది. దేవుడు మామూలు పరీక్షలు పెట్టలేదు. ఒకటి పొయ్యేసరికి ఇంకొకటి.. ఎలా తట్టుకున్నానో, ఎలా ఈదానో.. భగవంతుడికే తెలియాలి.. ఒకటా రెండా? మా రెండో అమ్మాయి పెళ్లీడు కొచ్చిన పిల్ల...యాక్సిడెంట్ అయింది. కాలు తీసేశారు. మూడు పూటలా నాలుగు వేళ్ళ నోట్లోకి వెళ్లగలిగేలా తిండి పెట్టగలం. జీవితాన్ని ఇవ్వలేం. అది మహా క్షోభ.

నవరసాలొలికించే నటుడు కోట శ్రీనివాసరావు. పైకి నవ్వుతూ, ప్రేక్షకుల్ని నిరంతరం నవ్విస్తూ ఉండేవాడే అసలైన నటుడు. తన వ్యక్తిగత జీవితంలోని వ్యథలు, వేదనలను లోకంతో పంచుకోడు. అలాంటివారే మన కోట. అబ్బ! కోట ఏం చేశాడ్రా అంటుంది లోకం! కానీ ఆయన మనసులో అసలేముంది?

సరే. తనకి మంచి సంబంధం చూసి పెళ్లి చేశాం. బంగారంలాంటి అల్లుడొచ్చాడు. అంతా బావుంది, జీవితం గాడినపడింది అనుకుంటున్నప్పుడు చెట్టంత కొడుకుపోతే అసలు మనిషనేవాడు ఎలా తట్టుకోగలడు?.. ప్చ్..."

కాసేపు మౌనం. అంత పెద్దాయన్ని ఏమని ఓదార్చాలి.. అందరూ తేలిగ్గా 'సారీ' అంటారు. కానీ నాకు ఆ క్షణంలో 'సారీ' అనే పదం వాడాలని పించలేదు. ఎదుటివారిని ఓదార్చే శక్తి 'సారీ'కుందా

కాసేపటికి ఆయనే తేరుకున్నారు.

ఈ వయసులోనూ షూటింగ్ ఆఫర్లు...

"రేయ్ రాజూ... ఈ కప్పులు తీసెయ్" అని మళ్ళీ కాసేపు మౌనంగా కూర్చున్నారు కోట.

అంతలో ఫోన్ మోగింది...

' కాల్షీట్ కోసం అడుగుతున్నారు సార్..' రాజు వినయంగా ముందు నిల్చున్నాడు.

'ఎక్కడంట షూటింగ్.'

'కనుక్కుంటాను సర్ రాజు సమాధానం.

'ఎన్ని రోజులు కావాలి? వివరాలు తెలుసుకో. నేను ఈ మీటింగ్ తర్వాత మాట్లాడతానని చెప్పు' రాజుకు చెప్పారు.

కుటుంబ విషయాలు పక్కవాళ్ళకి చెప్పుకోలేదు

'నాకు 70 ఏళ్లు దాటాయి. నటుడుగా ఇంకా బిజీగా ఉండటమంటే అదృష్టం కాక మరేమిటి? నా పెళ్లైన కొన్నాళ్లకి మా ఆవిడకి అనారోగ్యం చేసింది.. ఆ విషయం ఎవరికీ చెప్పేవాణ్ణి కాదు. సెట్‌కి వెళ్తే నటుడిగానే ఉండేవాణ్ణి. ఏ రోజూ కుటుంబ విషయాలు పక్క వాళ్లకి చెప్పుకోలేదు. తోటి నటీమణులను, మిగిలిన వాళ్లని గానీ పర్సనల్ విషయాలు ఎప్పుడూ అడగలేదు. అందుకే నా కుటుంబం గురించి

ఏ విషయాలూ బయట తెలిసేవి కావు. ఒకవైపు జనాల్లో పేరు, ప్రతిష్ఠ, 'అబ్బా, కోట ఏం చేశాడు' అనే ప్రశంసలు, వరుస సినిమాలు, మరోవైపు ఇంట్లో మా ఆవిడకి అనారోగ్యం, మా పాపకి యాక్సిడెంట్, కన్నకొడుకు కనుమరుగైపోవడం... బయటిలోకానికేం 'అబ్బా కోట' అనే అంటుంది. లోపల ఇబ్బందులు నా మనసుకే తెలుసు. అయినా రెండు వైపుల్నీ బ్యాలన్స్ చేసు కుని రాగలిగానంటే అది నా గొప్పతనం కానే కాదు. ఇంతటి ఆత్మవిశ్వాసం ఆ భగవంతుడిచ్చిందే. దీన్ని అదృష్టం కాక మరేమనాలి?

జీవితం ఎవరికైనా జీవితమే! నేనొక్కటే నమ్ముతా. బతకాలి... బతకనివ్వాలి. ఎదుటివాడికి జీవించే అవకాశం కల్పించాలి. ఇందాక మిమ్మల్ని లోపల కూర్చోబెట్టాడే రాజు..వాళ్ళంతా నన్ను నమ్ముకుని ఉంటున్నారు. ఉన్నపళాన వారిని 'వద్దుపో' అంటే ఎలా? వీటినే ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

'కోట'గట్టుకున్న కీర్తి

'కోట శ్రీనివాసరావు మనసులో కల్మషం ఏమీ ఉండదు. ఏమున్నా పైకే అంటారు' అని పరిశ్రమ అర్థం చేసుకోబట్టే ఇన్నాళ్ళుగా ఇండస్ట్రీలో ఉంటూ వచ్చాను. ఆ మాటకొస్తే నేను సినిమాల్లోకి వస్తానని గానీ, ఇన్నేళ్ళుంటానని గానీ అనుకోలేదు. అసలు నాకు సినిమాలంటేనే భయం. అలా ఊహించుకున్నవాణ్ణి కాదు. కానీ సినిమా నన్ను పిలిచింది. అక్కున చేర్చుకుంది. నెలలు, ఏళ్ళు దాటి పోయాయి. 'కోట' అనే కీర్తి మాత్రం 'కోట'గట్టుకుని కూర్చుంది" అని గ్లాసులో నీళ్ళందుకున్నారు.

'అన్నట్టు ఇంతకీ సినిమాలు అంటే నాకెందుకు భయమో, సినిమాల్లోకి రావాలని ఎందుకు అనుకోలేదో, నాటకాలు వేసుకుంటూ ఉంటేచాలని ఎందుకు భావించానో, నాటకాల నుంచి సినిమాల్లోకి ఎలా అడుగుపెట్టానో చెప్పనేలేదు కదూ... ఆ వివరాలు వచ్చే వారం చెప్తా' అంటూ నమస్కారం చేశారాయన. లేచి నిల్చున్నారు. పాపం కాళ్ళు నొప్పేమో! బాధ అణచుకుని, నవ్వుతూ చూశారు.

(ఇంకా వుంది)

-డా. చల్లా భాగ్యలక్ష్మి

సెల్:88850 55528

చేదునిజం

పుట్టగంటి గోపీకృష్ణ



హత్య జరిగిన పన్నెండు గంటల తరువాత కానీ ఆ సంగతి పోలీసులకు తెలియలేదు.

కొత్తగా సర్వీసులో చేరి ఇంకా మొదటి నెల జీతం తీసుకోని ఇన్‌స్పెక్టర్ రాజారాం హుటాహుటిన ఘటనాస్థలానికి బయలుదేరాడు. అతనితో పాటు ఎస్సై ధనుష్కోటి ఉన్నాడు. రాజారాం ఇప్పుడే తన సర్వీసు మొదలు పెట్టాడు, ధనుష్కోటి మూడు పదుల సర్వీసు పూర్తిచేసి, రిటైర్మెంటుకు దగ్గరవుతున్నాడు.

పోలీస్ జీపు పోష్ లొకాలిటీలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్ బిల్డింగ్ దగ్గరకు చేరింది. జీపు దిగి చుట్టూ చూశాడు రాజారాం. కార్లలో తప్ప కాలి నడకన మనుషులు తిరగని ప్రాంతం అది.

జీపు చూసి సెక్యూరిటీ గార్డు గేటు తీయటంతో వాళ్ళు లోపలకు నడిచారు.

పోలీసులను చూడగానే ఎదురొచ్చాడు ఒక బట్టతల వ్యక్తి. తెల్లటి లాల్చీ, అడ్డ చారల కాటన్ లుంగీ కట్టుకుని ఉన్నాడు. నుదుటి మీద పెద్ద అడ్డ బొట్టు ఒకటి పెట్టాడు. వాలకం చూస్తోంటే ఏదో పెద్ద పోస్టులో చేసి రిటైర్ అయినట్లున్నాడు. అతని మొహంలో ఎగ్జైట్‌మెంట్ కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది తప్ప ఏ కోశానా బాధ లేదు. "వెల్‌కమ్ ఇన్‌స్పెక్టర్..." అన్నాడు షేక్‌హ్యాండ్ కోసం చేయి ముందుకు జాస్తూ..

రాజారాం షేక్‌హ్యాండ్ ఇచ్చి, "మీరేనా ఫోన్ చేసింది?" అని అడిగాడు.

"అవును. అయామ్ అవధాని. రిటైర్డ్ తహసిల్దార్. యూ సీ.. సోషల్ రెస్పాన్సిబిలిటీ ఒకటి ఏడ్చిందిగా. ఎవడూ పట్టనట్లు కూర్చుంటే పనులెలా జరుగుతాయి. అదీకాక ఇక్కడి అసోసియేషన్ సెక్రటరీగా, వద్దన్నా వినకుండా నన్నే పెట్టారు. దాంతో ఎవరికి తప్పినా నాకు తప్పలేదు. ఏమంటారు?.." అన్నాడు.

అసలే రాజారాంకి జంకుగా ఉంది. అతని కెరీర్‌లో మొట్టమొదటి హత్య కేసు... ట్రైనింగ్‌లో నేర్చుకున్న పాఠాలు ఎంతవరకు పనికివస్తాయో తెలియదు. అతని తటపటాయింపు కనిపెట్టిన ఎస్సై ధనుష్కోటి, తనే లీడ్ తీసుకుని "శవం ఎక్కడ ఉంది?" అని అడిగాడు.

"506లో ఉంది. యూ సీ.. ఐ నో వాట్చుడూ. అందుకే పనమ్మాయి అక్కడ శవం ఉందని చెప్పగానే 100 నెంబరుకు ఫోన్ చేశాను" ఆ ఫ్లాటుకు దారి చూపిస్తూ అన్నాడు.

లిఫ్టు దిగి 506 ఫ్లాటు ముందుకు వచ్చారు. రాజారాం డోర్ హ్యాండిల్ పట్టుకుని నెట్టడంతో తలుపు తెరుచుకుంది. హాలులో ఒకామె నేల మీద బోర్లా పడి ఉంది. తల దగ్గర రక్తం మడుగు కట్టి ఉంది.

"తలుపు లాక్ చేసి లేదు. పనిమనిషి ఇలానే తలుపు తెరచి కిందపడి ఉన్న ఆమెని చూసి భయపడి నాకొచ్చి చెప్పి వెళ్లిపోయింది." చెప్పాడు అవధాని.

"మీరు లోపలకు రాకూడదు. ఎవిడెన్స్ పాడయ్యే అవకాశం ఉంది. మీ ఫ్లాట్లోనే ఉండండి. ఇక్కడ పనయ్యాక వచ్చి మీ స్టేట్‌మెంట్ తీసుకుంటాం.." చెప్పాడు రాజారాం.

అయిష్టంగా వెళ్లిపోయాడు అవధాని.

మిగిలిన ఫ్లాట్ల వాళ్లయితే లోపల ఉన్నారో లేదో కానీ తలుపులు కూడా తెరవలేదు.

క్లూస్ టీమ్‌కు కబురు పెట్టి, వాళ్ళు వచ్చేలోపు పరిసరాలు గమనించసాగారు ఇద్దరూ.

హతురాలు మంచి చీర కట్టుకుని ఉంది. చనిపోయి చాలాసేపైన సూచనగా తల నుంచి స్రవించిన రక్తం నల్లగా మారి ఉంది. ఆమె చనిపోయింది ప్రమాదవశాత్తు కాదనటానికి ఆధారంగా ఆమె తల మీద మోదిన ఫ్లవర్ వాజ్ నేల మీద పడి ఉంది.

"ఇది దొంగాడి పనే.." తేల్చి చెప్పాడు ధనుష్కోటి ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా.

"ఎలా చెప్తున్నావ్?"

"ఆమె చేతులకి గాజులూ, మెడలో గొలుసూ లేవు, చూశారా! ఇంత ఖరీదైన ఫ్లాట్లో ఉండే ఆమె, చేతులకి గాజుల్లేకుండా





ఉండదు. ఎవడో ఒక్క పీకు పీకి దొరికిన నగలు తీసుకుని ఉడాయించాడు."

ధనుష్కోటి ఎనాలిసిస్ మీద కామెంట్ చేయలేదు రాజారాం. బైటకు వచ్చి కారిడార్లో సి.సి. టి.వి. ఏమైనా ఉందేమో అని చూశాడు. లేదు.

ఇంతలో క్లూస్ టీం వచ్చారు. వారికి హత్యాస్థలాన్ని అప్పచెప్పి వీళ్లు కిందికి వచ్చారు. కుతూహలం చావక అవధాని ఇంకా అక్కడే నిలబడి ఉన్నాడు.

"ఇప్పుడు చెప్పండి చనిపోయినామె సంగతులు?" అడిగాడు రాజారాం.

"ఆమె పేరు హనుమాయమ్మ. ఒక్కడే కొడుకు. యూ సీ.. అతనిది పెద్ద వ్యాపారం లెండి. బాగా సంపాదించాడు. కొడుకు తన కుటుంబంతో హైదరాబాద్‌లో ఉంటాడు. పెద్దావిడకి అక్కడ వాతావరణం నచ్చదు. అందుకే ఒక్కత్తే ఇక్కడ ఉంటుంది. కొడుక్కి నేను ఫోన్ చేశాను. మరో రెండు మూడు గంటల్లో వచ్చేస్తాడు. ఏమంటారు?" అన్నాడు అవధాని.

"అతను వస్తే కానీ ఇంట్లో ఇంకేం పోయాయో తెలియదు.." చెప్పాడు ధనుష్కోటి.

"ఇది దొంగ పనే అని నువ్వు గట్టిగా ఫిక్సయిపోయినట్లున్నావే......" అన్నాడు రాజారాం.

ఆశ్చర్యపోవటం ధనుష్కోటి వంతయింది. "అదేంటి సార్! అలా కళ్లకి కట్టినట్లు ఆధారాలు కనిపిస్తుంటే ఇంకో రకంగా ఎలా అనుకుంటాం?" అన్నాడు.

ఏమీ మాట్లాడలేదు రాజారాం. "సి.సి. కెమేరాలు ఎక్కడెక్కడ ఉన్నాయి?" అడిగాడు సెక్యూరిటీ గార్డుని పిలిచి.

"సి.సి. కెమేరా సెల్లార్ వరకు మాత్రమే ఉంది సార్?"

"బిల్డింగ్ లోపల కారిడార్లో ఎందుకు లేదు?"

సెక్యూరిటీ గార్డు కంటే ముందు తను కల్పించుకున్నాడు అవధాని. "నేనూ అదే మాట అన్నాను ఇన్‌స్పెక్టర్. ప్రతి ఇంటి గుమ్మం కవరయ్యేలా కారిడార్లో సి.సి. కెమేరాలు బిగిద్దామని చెప్పాను. వింటేనా? యూ సీ... అదేదో నా బాగు కోసం పెట్టించుకుంటున్నట్లు ఆడిపోసుకున్నారు ఈ ఫ్లాటుల్లోని వాళ్ళు. కారిడార్లలో పెట్టించటానికి కుదరదంటే కుదరదన్నారు."

"ఇంటికి వచ్చిపోయే వాళ్ళ వివరాలన్నీ రికార్డయితే, ఇక్కడ సగం మంది కాపురాలు బుగ్గిపాలవుతాయి లెండి అవధానిగారూ.." సముదాయించాడు ధనుష్కోటి.

"బిల్డింగులోకి ఎవరు వచ్చినా వివరాలు నోట్ చేసుకుంటావా?" ఆ మాటలు పట్టించుకోకుండా అడిగాడు రాజారాం.

తలూపి ఒక రిజిస్టర్ తెచ్చి చూపించాడు అతను. అందులో నిన్నటి నుండి ఫ్లాట్ నెంబర్ 506కి ఎవరెవరు వచ్చారో చూశాడు. ఏ ఎంట్రీ లేదు అక్కడ. "నిన్న ఆ ఫ్లాటుకు ఎవరూ రాలేదా? పాల ప్యాకెట్లు ఇవ్వటానికి, పేపర్ వెయ్యటానికి, గ్యాస్ సిలిండర్ మార్చటానికి, కేబుల్ టి.వి. పేమెంట్ కోసం.. ఎవ్వరూ రాలేదా?"

"పాలవాళ్ళూ, పేపర్‌వాళ్ళూ పైకి వెళ్ళరు సార్! ఇక్కడే పెట్టి వెళ్తారు. మేమే ఎవరివి వారికి ఇస్తాం. మిగిలిన వాళ్ళు ఎవరూ రాలేదు."

"ఆమె కొడుకూ, కోడలూ వచ్చాక స్టేషన్ దగ్గరకు రమ్మనండి..." అని చెప్పి వెను తిరిగారు రాజారాం, ధనుష్కోటి.

"ఇలా ఇళ్ళలోకి దూరి దోపిడీలు చేసే దొంగల లిస్టు మన దగ్గర ఉంది సార్. వాళ్ళను మన పోలీసు పద్ధతుల్లో ఎంక్వయిరీ చేద్దాం. హంతకుడు వాడే దొరుకుతాడు."

"ఇన్వెస్టిగేషన్ అంటే దొరికిన వాడిని ఇరగ

బాదటం కాదు..” అన్నాడు రాజారాం తన ట్రైనింగ్ గుర్తు చేసుకుంటూ.

“నేను మాత్రం అలా ఎక్కడన్నాను?” ఆశ్చర్యపోతూ అన్నాడు ధనుష్కోటి. “అలా చెయ్యదలచుకుంటే, ఆ సెక్యూరిటీ గార్డుని నాకు గంట అప్పచెప్పండి. హత్య చేశానని వాడిచేతే ఒప్పిస్తాను..”

“నీ దెబ్బలకి భయపడి ఇప్పుడు ఒప్పుకుంటాడు. రేపు కోర్టులో కేసు నిలబడొద్దూ..”

“ప్రజలకీ, ప్రెస్ వాళ్లకీ, అధికారులకీ.. అందరికీ కావలసింది హంతకుడు వెంటనే దొరకటం. అంతే తప్ప ఆ కేసు కోర్టులో ప్రూవ్ అయ్యిందా, లేదా అని ఎవడూ పట్టించుకోడు.”

“అలాంటి పనులు వద్దులే ధనుష్కోటీ! ఇంత సింపుల్ కేసులో హంతకుణ్ణి పట్టుకోలేకపోతే, ఇక మన డిపార్టుమెంటు ఎందుకు?”

“హంతకుడు దొరికేదాకా ఏదీ సింపుల్ కేసు కాదు సార్..” తేల్చి చెప్పాడు ధనుష్కోటి.

నీవు

ఆ నవ్వుకు
గులాబీ విరబూసినట్లైంది

ఆ నడకకు
సన్నజాజి పాకినట్లైంది

చీకట్లో చందమామలా
వాకిట్లో రంగవల్లిలా
ఆకాశంలో తీర్చిదిద్దిన
హరివిల్లులా
సన్నని పిల్లగాలుల్లో
తేలివస్తున్న
తెల్లని మేఘంలా
తియ్యని సువాసనలను
మోసుకొస్తున్న నీతలపు
జీవితంలో నాకొక
అందమైన మలుపు

-గొట్టిపర్తి యాదగిరిరావు
సెల్: 82972 77795

“సరే! నీ ప్రయత్నం నువ్వు చెయ్యి. నా ప్రయత్నం నేను చేస్తాను.” అన్నాడు రాజారాం.

మధ్యాహ్నానికి చనిపోయినామె కొడుకూ, కోడలూ వచ్చారు. ఆమె ఒంటి మీద నగలే కాక ఇంట్లో బీరువాలోని మరికొన్ని నగలు కూడా కనపడటం లేదని చెప్పారు. ఆమె మీద కక్ష పెంచుకునే అవసరం కానీ, అవకాశం కానీ ఎవరికీ లేదనీ, ఇది నగల కోసం చేసిన హత్యే అయి ఉండవచ్చునీ చెప్పారు.

ఆ రాత్రికి పోస్టుమార్టం పూర్తయి శవం ఇంటికి వచ్చింది.

మరుసటి రోజు ఉదయాన్నే దహనానికి ఏర్పాట్లు చేశామని చెప్పాడు ఆమె కొడుకు. ఆ సమయానికి ఏదో పనిమీద అటు వెళ్ళి మరోసారి అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్ళాడు రాజారాం.

అప్పుడే శవాన్ని తీసుకు వెళ్తున్నారు. శవం ముందు ముసలామె కొడుకు నడుస్తున్నాడు. వెనుక కోడలు కన్నీళ్ళ పర్యంతం అయి నిలబడి ఉంది. పక్కన వారి కొడుకూ, కూతురూ ఉన్నారు.

“ఏం చదువుతున్నావ్?” బిక్క మొహం పెట్టి ఉన్న పిల్లాడిని పలకరించాడు రాజారాం.

“నైన్త్ స్టాండర్డ్..”

“మరి నువ్వు.” కొద్దిగా పెద్దగా ఉన్న అమ్మాయి వైపు తిరిగి అడిగాడు.

“ఇంటర్ రెండో సంవత్సరం..” చెప్పింది ఆ అమ్మాయి.

“అబ్బాయి మా దగ్గరే ఉంటాడు. అమ్మాయిని ఇక్కడ మంచి రెసిడెన్షియల్ కాలేజీలో చేర్పించాం. షి ఈజ్ ట్రైయింగ్ ఫర్ మెడిసిన్. ఈ క్రూషియల్ టైంలో రిస్క్ తీసుకోలేం కదా..” చెప్పింది కోడలు.

“నువ్వు ఈ ఊర్లోనే ఉంటావా?” కొత్త విషయం విన్నట్టు ఆశ్చర్యంగా అడిగాడు రాజారాం.

అవునన్నట్లు తల ఊపింది ఆ అమ్మాయి.

“నాయనమ్మని ఆఖరిసారి ఎప్పుడు చూశావు?”

“మొన్న సండే వచ్చాను. టూ అవర్స్ ఉన్నాను. అప్పుడు బానే ఉంది.”

“ఎన్నింటికి వెళ్లిపోయావు?”

“సాయంత్రం నాలుగింటికి.”

‘ఆమె వెళ్ళిపోయిన తరువాత ఒకటి రెండు గంటల్లో హత్య జరిగి ఉంటుంది...’ అనుకున్నాడతను. సుమారుగా హత్య ఏ సమయంలో జరిగి ఉంటుందో తెలిసినందుకు అతను ఆనందించాడు. కానీ మనవరాలు వచ్చిందని సెక్యూరిటీ గార్డు ఎందుకు చెప్పలేదు? అతని రిజిస్టర్లో ఈ అమ్మాయి గురించిన ఎంట్రీ ఎందుకు లేదు? అనుమానం నివృత్తి చేసుకోవటానికి అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డును పిలిచాడు. తన అనుమానాన్ని అడిగాడు. ఇంట్లో వాళ్ళని రిజిస్టర్లో నమోదు చేసే పద్ధతి లేదని అతను చెప్పాడు.

అదీ కరెక్టే కదా అనిపించింది రాజారాంకి.

ఇంతలో ఏదో ఆలోచన వచ్చి, “మీ అత్తగారి దగ్గర పోయిన నగల ఫోటోలు ఉన్నాయా?” అని అడిగాడు.

ఆమె అయోమయంగా చూసి, “నగల

అతడు ఆరోజే ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిరోజే హత్యకేసు. సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. ఒక వృద్ధురాలి మృతదేహం ఇంట్లో పడిఉంది. ఇల్లు దోపిడీకి గురైందని కాకలుతీరిన ఎస్సై గుర్తించాడు. ఇన్‌స్పెక్టర్‌లో జంకు మొదలైంది. నిజంగా దోపిడీ దొంగలు వచ్చారని నువ్వెలా నిర్ధారణకు వస్తావు? అనుమానంగా అడిగాడు కొత్త ఇన్‌స్పెక్టర్. ఇంతకీ ఇతగాడు ఈ కేసును పరిష్కరించగలిగాడా? లేదా?

ఫోటోలు ఎందుకు ఉంటాయండి?” అంది.

“ఇంట్లో ఏదైనా పెళ్ళి ఫోటోల ఆల్బమ్ ఉంటే అందులో దొరకచ్చు.” తనే సూచన ఇచ్చాడు.

“మా అత్తగారికి ఫోటోల పిచ్చి ఉంది. చాలా ఆల్బమ్‌లు పోగేసి ఉంచింది. చూద్దాం రండి...” అంటూ ఆమె ఇంట్లోకి దారి తీసింది. పావుగంట వెతికాక ఒక ఆల్బమ్‌లో వాళ్ళకి కావలసిన ఫోటో దొరికింది. చనిపోయినామె హుందాగా కూర్చుని ఉంటే చుట్టూ కుటుంబ సభ్యులు నిలబడి ఉన్నారు. అందులో ఆమె పెట్టుకున్న నగలను ఉత్సాహంగా చూపించింది కోడలు. ఆ నగలు తన సెల్‌ఫోన్లో ఫోటో తీసుకుని ఆ ఆల్బమ్ వెనక్కి ఇచ్చాడు. అక్కడ నుండి స్టేషన్ చేరుకున్నాడు. స్టేషన్ వాతావరణం హడావిడిగా ఉంది. కొంతమంది కానిస్టేబుళ్ళు చెమటలు కారుస్తున్నారు. కొంతమంది మనుషులు నోట్లో గుడ్డలు కుక్కబడి దారుణంగా మూలుగుతున్నారు.

“ఏం జరుగుతోంది ధనుష్కోటీ?” ఆదుర్దాగా అడిగాడు రాజారాం.

“ఏం లేదు సార్! నేను ముందే చెప్పినట్లు ఈ ఏరియాలో ఉన్న దొంగల బ్యాచ్‌లో, జైళ్లలో కాకుండా బయట ఉన్న వాళ్ళను రప్పించాను. కొద్దిగా నా పద్ధతిలో ఇంటరాగేషన్ చేస్తున్నాను..” చెప్పాడు ధనుష్కోటి.

“వాళ్ళలో ఎవడన్నా పుటుక్కుమంటే మనం ఇరుక్కుంటామయ్యా...” భయంగా అన్నాడు రాజారాం.

“ఊరుకోండి సార్! ఇలాంటి విషయాల్లో మాకున్న అనుభవం మీకెక్కడిది! మీరు చూస్తూ ఉండండి. హంతకుడి వివరాలు వాటంతటవే బైటకు వస్తాయి.”

రాజారాం జరుగుతున్న దానితో తనకు సంబంధం లేదన్నట్లు తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఈ ప్రక్రియలో పాలు పంచుకోకుండా ఖాళీగా ఉన్న కానిస్టేబుళ్ళను పిలిచి తన సెల్‌ఫోన్లో ఉన్న నగల ఫోటోలను ప్రింటు తీయించి ఊళ్ళో ఉన్న అన్ని నగల షాపుల్లోనూ ఇవ్వమన్నాడు. వాటిని అమ్మటానికి ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు తెలియచేయమని చెప్పమన్నాడు. అలానే ఆ ఫోటోలను ప్రైవేటుగా బంగారం కరిగించే కార్మికులకు కూడా చూపించి హెచ్చరించమన్నాడు.

మరుసటి రోజు అపార్ట్‌మెంట్లోని అన్ని ఫ్లాటుల వాళ్ళని సమావేశపరచి, హత్య జరిగిందనుకున్న సమయానికి ఒక గంట అటూ ఇటూ సి.సి. కెమేరా ఫుటేజ్ అందరికీ చూపించాడు.

అక్కడ కనిపిస్తున్న ప్రతి మనిషినీ ఎవరో ఒకరు గుర్తు పట్టారు. వారెవరూ హత్య చేసే అవకాశం లేదని కూడా తేలిపోయింది.

హంతకుడు ఎవరి కంటా పడకుండా ఫ్లాట్లోకి ఎలా వచ్చాడో, తిరిగి ఎలా వెళ్ళాడో రాజారాంకి అర్థం కావటం లేదు.

"ఒక అనుమానం సార్..." అన్నాడు ధనుష్కోటి. బీరువాలో నగలతో సహా ఒంటి మీద నగలు కూడా ఒలుచుకున్న హంతకుడు ముక్కుకున్న కమ్మలూ, చెవి పోగులూ ఎందుకు తీసుకోలేదు?"

మరోసారి శవం ఫోటో చూశాడు రాజారాం. నిజమే, అవి పోలేదు. "అవి తీస్తే వేలి ముద్రలు పడతాయని వాటి జోలికి పోలేదంటావా?"

"అంతకంటే మరో కారణం కనపడటం లేదు." అన్నాడు ధనుష్కోటి కూడా తీవ్రంగా ఆలోచించి.

రెండు రోజులు గడిచినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదు.

పోస్టుమార్టం రిపోర్టు, క్లూస్ టీమ్ రిపోర్టు వచ్చాయి.

తల వెనుక ఫ్లవర్‌వాజ్‌తో కొట్టటంతో తగిలిన బలమైన దెబ్బ వల్ల మరణం సంభవించిందని పోస్టుమార్టంలో తెలిసింది.

ఇల్లంతా జల్లెడపట్టినా కుటుంబ సభ్యుల వేలిముద్రలు తప్ప మరెవరి వేలిముద్రలూ దొరకలేదు. ఫ్లవర్‌వాజ్ మీద ఏ వేలిముద్రలూ లేవు.

వాటన్నిటినీ ఎనలైజ్ చేసి, హంతకులెవరైనా కానీ మంచి అనుభవజ్ఞులని నిర్ధారించుకున్నారు ధనుష్కోటి, రాజారాం.

ముసలమ్మ కొడుకు తన కుటుంబంతో సహా తిరిగి తన ఊరు వెళ్ళిపోయాడు. వెళ్ళేముందు రాజారాంని కలిసి, ఎలాగయినా హంతకుణ్ణి పట్టుకుని తన తల్లి ఆత్మకి శాంతి కలుగజేయాలని రిక్వెస్ట్ చేసుకుని వెళ్ళాడు.

ముసలమ్మ కొడుకు గురించి కూడా ఎంక్వయిరీ చేశాడు రాజారాం. అతని ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉందనీ, నగల కోసం తల్లిని హత్య చేసే అవసరం లేదనీ తెలుసుకున్నాడు.

రోజులు వారాలుగా మారినా కేసు ముందుకు కదలలేదు. రెండు నెలలు గడిచాయి.

ఎస్పీ రాజారాంని పిలిపించి కేసులో ప్రోగ్రెస్ ఎందుకులేదని గదమాయించాడు.

త్వరలో తేలుస్తానని చెప్పటం తప్ప ఏ సమాధానమూ చెప్పలేకపోయాడు రాజారాం.

కేసు మాత్రం ఒక కొలిక్కి రాలేదు.

"ప్రతి మనిషికీ మొదటి రాత్రి గుర్తున్నట్లు, ప్రతి పోలీసుకూ మొదటి కేసు కూడా బాగా గుర్తుంటుంది. నా జీవితంలో ఫెయిల్యూరే రాసి ఉందేమో?" మందుకొట్టి మరీ బాధపడ్డాడు రాజారాం.

అతని బాధ చూడలేక ఆవేశంగా లేచాడు ధనుష్కోటి. "సార్! రేపట్లోగా ఈ కేసు ఎలా అయినా సాల్వ్ చేద్దాం. మీరు బాధ పడకండి.." అని రాజారాంని ఓదార్చి బయటకు వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు స్టేషన్‌కి బయలుదేరుతుంటే ఫోన్ వచ్చింది రాజారాంకి. ఆన్ చేశాడు. "సార్! మీరు చెప్పినటువంటి నగల్లానే ఉన్నాయి. కరగబెట్టటానికి వచ్చాయి." లోగొంతుతో చెప్పాడు ఒక కుర్రాడు.

"ఎక్కడ ఉన్నావ్?" అని అడిగి అతని అడ్రస్ తీసుకున్నాడు రాజారాం.

"త్వరగా రండి సార్! కరగబెట్టకుండా ఎక్కువ సేపు ఆలస్యం చెయ్యలేను. అతనికి అనుమానం వస్తే నగలు తీసుకుని వెళ్ళిపోతాడు.." అన్నాడు ఆ కుర్రాడు.

అన్ని రకాల ట్రాఫిక్ వయలేషన్సూ ఒక్క రోజులోనే చేస్తూ ఆ కుర్రాడు చెప్పిన అడ్రస్‌కి చేరుకున్నాడు.

అతన్ని చూడగానే నగలు కరగబెట్టించుకోవటానికి వచ్చినవాళ్ళు పారిపోబోయారు.

వెంబడించి మరీ ఒకడిని పట్టుకున్నాడు రాజారాం. "ఎక్కడివీ నగలు నీకు?" అడిగాడతన్ని.

"దొరికాయి" చెప్పాడతను.

ఫెడీమని మూతి మీద కొట్టాడు రాజారాం. ఇంటరాగేషన్ అంటే కొట్టటం కాదని ధనుష్కోటికి తనిచ్చిన ఉపన్యాసాలన్నీ మరచిపోయాడతను. వెంటవెంటనే మరో రెండు దెబ్బలు తగిలించటంతో, "చెప్తాను సార్! చెప్తాను..." అన్నాడతను. "వీటితో నాకేం సంబంధం లేదు సార్! మా సేటు కరగబెట్టుకు రమ్మనటంతో ఇక్కడకు వచ్చాను" అని చెప్పాడు.

"అయితే మీ సేటుని చూపించు?" అని అతన్ని తీసుకుని బయలుదేరాడు రాజారాం.

ఈలోపు స్టేషన్ నుండి కానిస్టేబుళ్ళు కూడా వచ్చారు.

ఆ కుర్రాడు చోర్ బజార్ వైపు దారి తీశాడు. అది దొంగవస్తువులు అమ్మి, కొనే బజారు. ఒక సందులో ఉంది వీడు చూపించిన దుకాణం. అక్కడ ఉన్న వ్యక్తి రాజారాంని చూడగానే పోలీస్ ఆఫీసరని అర్థం చేసుకున్నాడు. ఇట్లాంటి వ్యవహారాలు బాగా అలవాటేమో ఏమాత్రం తత్తరపడలేదు.

"ఈ నగలు నీ దగ్గరికి ఎలా వచ్చాయి?" తీవ్రంగా చూస్తూ అడిగాడు రాజారాం.

"ఎవరో తాకట్టు పెట్టుకుని వెళ్ళారు సాబ్. వడ్డీ కట్టకపోవటంతో అమ్ముకోవటానికి కరిగిస్తున్నాను." చెప్పాడు ఆ బంగారం కుదువ పెట్టుకుని వడ్డీకి డబ్బులు ఇచ్చే వ్యాపారి.

అతన్ని ఏమీ చేయలేమని రాజారాంకి తెలుసు. లైసెన్సు తీసుకుని మరీ తాకట్టు వ్యాపారం చేస్తున్నాడతను. దొంగ సొమ్ము తాకట్టు కింద చూపిస్తాడు. కొన్నాళ్ళు పోయాక కరిగిస్తాడు. వాడి

కరీనా ప్రెగ్నెంట్ కాదట!

నిజమనుకోకండి. ప్రస్తుతం కరీనా గర్భవతే! తాజాగా 'వీర్ డి వెడింగ్' అనే సినిమా అంగీకరించింది. గర్భవతి అయ్యాకే ఈ సినిమా ఒప్పుకుంది. దాంతో కరీనా ఈ సినిమాలో గర్భవతి పాత్ర పోషిస్తుందేమో అనుకున్నారు అందరూ. ఇలాంటి ఊహాగానాలకు కరీనా తాజాగా చెక్ పెట్టేసింది. ఆ సినిమా చేస్తున్న సంగతి నిజమే కానీ అందులో గర్భవతి కాదట! వచ్చేనెల కొన్ని సన్నివేశాలలో పాల్గొని బ్రేక్ తీసుకుంటుందట! తిరిగి డెలివరీ అయిన తరువాత మిగతా భాగం పూర్తి చేస్తుందట!

దురదృష్టమో, తన అదృష్టమో ఈసారి పట్టు బడ్డాడు.

"సరే, ఆ తాకట్టు పెట్టిన వాడి అడ్రస్ చెప్పు.."

ముందు మొరాయించాడతను. అయితే నగలు హత్య కేసుకు సంబంధించినవని తెలియ టంతో అతను బెట్టు వదిలి తనకు నగలు అమ్మిన వాడి పేరు చెప్పాడు. వాడు ఒక పోష్ లొకా లిటీలో ఉన్న పబ్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నాడు.

లీడ్ దొరుకుతున్నందుకు ఆనందిస్తూ రాజారాం పబ్‌వైపు దారి తీశాడు.

ఇంకా పబ్‌లో రష్ అవర్ మొదలు కాలేదు. ఆ క్యాషియర్ ఖాళీగా ఉన్నాడు. నగలు తీసుకెళ్ళి అతని ముందు ఉంచాడు రాజారాం. "ఇవి నీకు ఎలా వచ్చాయి?" అడిగాడు.

"పబ్‌లో పార్టీ ఇచ్చిన వారి దగ్గర డబ్బు లేక పోవటంతో బిల్లుకు బదులు ఈ నగలు ఇచ్చి వెళ్ళారు.." చెప్పాడతను.

"నగలు ఇచ్చినవారిని గుర్తుపడతావా?"

"పడతాను సార్.."

సెల్‌ఫోన్లో ఫోటో ఒకటి చూపించాడు రాజారాం. అవునన్నట్లు తల ఊపాడు అతడు.

"వీళ్ళని జాగ్రత్తగా స్టేషన్‌కి తీసుకు వెళ్లండి. నేను హత్య చేసిన వాళ్ళని తీసుకుని వస్తాను.." అన్నాడు రాజారాం.

అందర్నీ తీసుకుని స్టేషన్‌వైపు బయలుదేరారు పోలీసులు.

తన పనిమీద బయలుదేరే ముందు ధను ష్కోటికి ఫోన్ చేశాడు రాజారాం. "హంతకుడు దొరికాడు ధనుష్కోటీ..."

"నేను కూడా అదే చెప్దాం అనుకుంటున్నాను సార్. నాకు కూడా ఒక హంతకుడు దొరికాడు."

"ఎవడు? నీ దెబ్బలు భరించలేక ఒప్పు కున్నవాడేనా?"

"అవును సార్.." గుసగుసగా చెప్పాడు.

"అక్కర్లేదు. అసలు హత్య చేసిన వారిని మీడియా ముందు ప్రొడ్యూస్ చేద్దాం. మీడియాని పిలిపించు."

"మీరు కూడా ఎవరినైనా కొట్టి ఒప్పించారా సార్?"

నవ్వేసి, "వెయిట్ అండ్ సీ..." అన్నాడు రాజారాం.

కాసేపటి తరువాత మీడియా సమావేశం మొదలయింది. ఒక టేబుల్ వెనుక ఎస్పీగారి పక్కన రాజారాం, ధనుష్కోటి కూర్చున్నారు. కేసే బాగా మీడియా అటెన్షన్‌లో ఉన్నది కావటంతో ఎస్పీగారే స్వయంగా విలేకర్లతో మాట్లాడటం మొదలుపెట్టారు.

"ఈ కేసు సాల్వ్ చెయ్యటంలో మా అధి కారులు చాలా కృషి చేశారు. ముఖ్యంగా ఇన్ స్పెక్టర్ రాజారాం చూపిన చొరవ కారణంగా దోషి ఎవరో తెలిసింది. మొదటి కేసు సాల్వ్ చేయ టంలో అతను చూపిన పరిణతికి అభినందనలు. ఏ కేసైనా త్వరగా పరిష్కరింపబడితే కొండంత భారం తీరినట్టు ఫీలవుతారు పోలీసులు. ఎందు కంటే.. ఒక కేసు అపరిష్కృతంగా ఉందంటే అది పోలీసుల చేతకానితనంగా మీరందరూ భావి స్తారు కాబట్టి. కానీ కొన్ని కేసులు ఉంటాయి... అవి పరిష్కరించకుండా ఉంటేనే బాగుండేది అని పించే కేసులు. ఇది కూడా అందులో ఒకటి.."

అతను చెప్తున్న మాటలకు అడ్డుపడుతూ ఒక విలేకరి, "సార్! ఎప్పుడూ హంతకుడిని మీడియా ముందుకు తీసుకువచ్చి మాకు ఫోటోలు తీసుకునే అవకాశం కల్పించేవారు కదా.. ఈసారేంటి సార్, హంతకుడు లేకుండా మీరే కూర్చుని చెప్తున్నారు. ఇలా అయితే మా ప్రేక్షకులకి ఇంట్రెస్ట్ ఏముం టుంది సార్?.." అన్నాడు.

"నేరస్థులు మైనర్లయినపుడు వాళ్ల పేర్లూ, ఫోటోలూ పేపర్లలో వెయ్యకూడదని రూలుంది కదా! అందుకని ఆ అమ్మాయిని ఇక్కడకు తేలేదు."

"అమ్మాయా?.."

"మైనరా?"

విలేకర్లందరూ ఆశ్చర్యపోతూ అన్నారు.

"అవును. ఆ రోజు హనుమాయమ్మగారిని చంపింది ఆమె మనవరాలే! ఈ ఊర్లోనే ఇంటర్ సెకండియర్ చదువుతూ హాస్టల్లో ఉన్న పది హేడేళ్ల మనవరాలు. ఆ అమ్మాయి మైనర్ కాబట్టి ఆ అమ్మాయిని మీ ముందుకు తేలేను. కానీ ఆ అమ్మాయి ఆ పని చెయ్యటానికి చెప్పిన కారణం ఏమిటంటే, హాస్టల్లో పిల్లలంతా కలిసి వీకెండ్స్ పబ్‌కి వెళ్ళటం కామన్ అంట. ఒక్కొక్కసారి ఒక్కొక్కరు బిల్ పే చేస్తారు. ఈసారి వంతు ఈ అమ్మాయిది. బిల్లంటే వెయ్యో రెండువేలో కాదు, యాభై వేలు అవుతుందట. అంత మొత్తం అడి గితే ఏ కారణానో తల్లిదండ్రులు ఇవ్వలేదు. వెంటనే నాయనమ్మని అడగటానికి ఇక్కడకు వచ్చింది. అడగ్గానే ఆమె ఇవ్వలేదు. అంత డబ్బు నీకెం దుకు? అని ప్రశ్నించింది. మీ నాన్నని అడగకుండా అంత డబ్బు ఇవ్వనంది. ఫోన్ కూడా చెయ్య బోయింది. అసలు సమస్య కంటే కొసరు సమస్య ఎక్కువైంది. ఫోన్ చెయ్యబోతున్న నాయనమ్మని ఆపటానికి మరో మార్గం కనపడక టేబుల్‌మీద ఉన్న ఫ్లవర్‌వాజ్‌తో నెత్తిమీద కొట్టింది. ఆ దెబ్బ అనుకోని విధంగా ఆయువు పట్టుమీద తగలటంతో అక్కడికక్కడే ఆమె చనిపోయింది."

ఎవరూ ఏమీ మాట్లాడకపోవటంతో అక్క డంతా నిశ్శబ్దం అలముకుంది.

"..ఇప్పటివరకు నేను చెప్పింది నాణేనికి ఒక పార్శ్వం. పై సంఘటనని విశ్లేషిస్తే.. చిన్నపిల్ల ఆవేశంలో తెలియక తప్పు చేసింది అనుకోవచ్చు. ఆ అమ్మాయి అలా కొట్టటంలో నానమ్మని చంపా లన్న ఉద్దేశం కంటే, తన సమస్య నుండి బైట పడాలన్న భయం ఉందనుకోవచ్చు. కానీ ఆ తర్వాత ఏం జరిగిందో వినండి. నానమ్మ కిందపడి ఇక లేవలేదు. తలలో నుండి ధారగా రక్తం కారిపోతోంది. అయినా మనవరాలు ఏ మాత్రం బాధ లేకుండా ఆమె మెడలో గొలుసు తీసుకుంది. బీరువాలోని మరికొన్ని నగలు సర్దుకుంది. వాటిని పబ్‌లో బిల్లుకు బదులుగా చెల్లించి ఆ రాత్రి గంతులేసింది. తెల్లారి నాయనమ్మ మరణవార్త అప్పుడే తెలిసినట్లు చక్కగా నటించింది. ఈ విషయాలన్నీ వింటే ఆ అమ్మాయి దారుణమైన మనసు కలిగిన కఠిన హృదయురాలు అని మీకు అనిపించవచ్చు. కానీ... పిల్లలను చిన్న వయసు నుండే తమకు వందల కిలోమీటర్ల దూరంలోని హాస్టళ్ళలో ఉండేట్లు చేయటానికి తల్లితండ్రులు వారి మనసును ఎంతగా చంపేస్తున్నారంటే, ఆ తరువాత వారు నిజంగా మనుషులను చంపటానికి కూడా వెనుకాడటం లేదు. ఇదంతా విని మీరు జాలిపడవలసింది ఆ అమ్మాయి మీద కాదు, వారిని అలా తయారుచేస్తున్న తల్లిదండ్రుల మీద! చట్ట ప్రకారం ఆ అమ్మాయికి శిక్ష పడు తుంది సరే! కానీ వారి తల్లిదండ్రులకు ఎవరు శిక్ష విధిస్తారు? అసలు నేరస్థులను వదిలి బినామీ నేరస్థులను బోనెక్కిస్తున్నందుకు నాకు సిగ్గేస్తోంది. అందుకే ఈ కేసు సాల్వ్ కాకుండా ఉండి ఉంటే బాగుండేదని అనిపిస్తోంది." అని లేచి వెళ్ళి పోయాడు ఆ ఎస్పీ.

సెల్:94901 58002

సినిమారంగం అంటేనే
అమావాస్యరాత్రి.
ఆ రాత్రివేళ కనిపించే
చంద్రవంకే ఆశాజ్యోతి.
ఆ ఆశలు, ఆశయాలు, కల్పనలు
కన్నీళ్ళు కలగలసిన సినిమాపై
సంధించిన అక్షరాస్త్రమే
ప్రభాకర్ జైని
సినీవాలి
బాలి బొమ్మలతో
వచ్చేవారమే ప్రారంభం
• ఈ సీరియల్ చదివి, వారం వారం ఫ్యాన్సీచీర గెలుచుకోండి!

గే.మ్.ఆ.ఫ్.లై.ఫ్

-కంఠంనేని రాధాకృష్ణమూర్తి

15

మనలో చాలామంది విమర్శలు తట్టుకోలేరు. చిన్నపాటి విమర్శ ఎదురైతే అసహనంగా ఫీలవుతారు.

అలాగే కొందరు ప్రశంసలను కూడా తట్టుకోలేరు. “నువ్వు ఫలానా పని భేషుగ్గా చేశావు” అనగానే గర్వంతో కాలర్ ఎగ రేయనన్నా ఎగరేస్తారు లేదా సిగ్గుతో మెలికలు తిరిగి పోతారు.

విమర్శలు, ప్రశంసలు ఈ రెంటినీ సక్రమంగా స్వీకరించటం కూడా ఒక సామాజిక నైపుణ్యం Social Skill.

విమర్శలను ఎలా స్వీకరించాలి?

వాటిని స్వీకరించే విధానం మన మనో స్థైర్యం మీద, మనలోని సెల్ఫ్-ఎస్టీమ్ (మనమీద మనకుండే గౌరవం) మీద ఆధారపడి ఉంటుంది. ఇతరులతో సంబంధబాంధవ్యాల విషయంలో బాల్యంలో మనం అలవరచుకున్న విధానాన్ని బట్టి, మిగతా జీవితంలో ఎదురైన అనుభవాలను బట్టి కూడా ఉంటుంది.

విమర్శలు

విమర్శల్లో రెండు రకాలుంటాయి. పాజిటివ్ విమర్శ, నెగెటివ్ విమర్శ.

నెగెటివ్ విమర్శ మనలోని ఆత్మవిశ్వాసం - కాన్ఫిడెన్స్‌ను దెబ్బ తీస్తుంది.

పాజిటివ్ విమర్శ నిర్మాణాత్మకంగా ఉండి మనలో కాన్ఫిడెన్సు బలోపేతం కావటానికి దోహద పడుతుంది.

ఒక మనిషి మనల్ని విమర్శిస్తున్నప్పుడు ఆ విమర్శ సహృదయంతో చేస్తున్నాడో దురుద్దేశంతో చేస్తున్నాడో మొదట తెలుసుకోవాలి.

దీనిని తెలుసుకోవాలంటే సహృదయంతో చేస్తున్న విమర్శ ఎలా ఉంటుందో, దురుద్దేశంతో చేస్తున్న విమర్శ ఎలా ఉంటుందో మనకు తెలిసి ఉండాలి.

పాజిటివ్ విమర్శ

అవతలి మనిషి చేస్తున్న విమర్శలో వాస్తవం, పస ఉంటే దానిని సద్విమర్శగా తీసుకోవచ్చు. ఉదాహరణకు: మీరు రోజూ ఆఫీసుకు లేటుగా వెళ తున్నారు. “నువ్వీమధ్య రోజూ ఆఫీసుకు ఆలస్యంగా వస్తున్నావు, సరిదిద్దుకో” అని మీ బాస్ అనవచ్చు.

ఉన్న వాస్తవాన్ని తెలియజెప్పాడు బాస్. అంటే అది సద్విమర్శ. దానిని అంగీకరించాలి. మన ప్రవ ర్తన మార్చుకోవాలి. అలాంటి ప్రయత్నం చేయడం వివేకమవుతుంది.

అలాగే మీరీ మధ్య మాటిమాటికీ అనవసరంగా చికాకుపడి పోతుంటారు. మీ మిత్రుడొకతను

“ఏమిటి, ఈ మధ్య మాటిమాటికీ అనవసరంగా చికాకు పడుతున్నావు? ఎనీ ప్రాబ్లమ్?” అంటాడు.

ఇది సద్విమర్శే. అప్పుడు మీ చికాకుకు మూల కారణం ఏమిటో తెలుసుకోవాలి.

వ్యక్తి మొత్తంగా మీ వైపు కాకుండా, మీ ప్రవ ర్తన వైపు మాత్రమే గురిపెట్టి విమర్శలు గుప్పిస్తే, వాటిని సద్విమర్శగా భావించి అంగీకరించటం మంచిది. వీటిని వాస్తవబద్ధమైన విమర్శలుగా భావించవచ్చు.

ఇలాంటి విమర్శల్ని తిరస్కరించటం కాకుండా వాటిల్లో వాస్తవం గ్రహించాలి. ఓపెన్‌గా అంగీక రించటం అలవరచు కోవాలి.

తప్పులు లేక పొరపాట్లకు సంబంధించిన విమర్శలు ఎదురైతే, మొహం చాటేయటం లేదా ఓట్రించడమో చేయకూడదు. అలాగే మన తప్పులకు క్షమాపణ, సంజాయిషీ లాంటివి కూడా చెప్పకూడదు.

ప్రవర్తన సరిచేసుకునే ప్రయత్నం చేయాలి.

మన ప్రవర్తన సరిదిద్దుకోవటానికి ఉపకరించే ఇలాంటి వాస్తవికమైన విమర్శలను నేరుగా సింపుల్‌గా అంగీకరించాలి.

సద్విమర్శల విషయంలో మన సమాధానాలు ఈ రకంగా ఉండాలి:

“అవును, ఆలస్యంగానే వస్తున్నాను. సరిదిద్దు కుంటాను”

“సారీ, నిజంగానే లేటుగా వస్తున్నాను”.

అలాగే మీ మిత్రుడి మాటలకు సంబంధించి:

“నిజమే, నాకూ అలాగే అనిపిస్తోంది. ఈ మధ్య నిజంగానే అనవసరంగా చికాకు పడి పోతున్నా”.

“మనస్తాపం కలిగించి ఉంటే సారీ”

విమర్శను అంగీకరిస్తున్నప్పుడు పైన చెప్పిన విమర్శల తాలూకు ‘ఆలస్యం’, ‘చికాకు’ అన్న పదాలు తప్పకుండా పలకాలి.

ఆ పదాల్ని తిరిగి పలకటం ద్వారా మీరు వాటి ప్రాముఖ్యతను తగ్గిస్తున్నవాళ్ళవుతారు. అదేదో భయంకరమైన విషయం అన్నట్లు కాకుండా తేలి కగా అంగీకరించే విషయమన్నట్లుగా చెప్పిన వాళ్ళ మవుతాం.

అయితే ఆ తాలూకు ప్రవర్తన మాత్రం తప్ప కుండా సరిదిద్దుకోవాలి.

నెగెటివ్ విమర్శ

నిజం కానిది, వాస్తవం ఏ మాత్రం లేనిది,

మిమ్మల్ని కించపరిచేందుకు ఉద్దేశించిన విమర్శను 'నెగెటివ్ విమర్శ' లేక 'దుర్విమర్శ'గా తీసుకోవచ్చు.

ఉదాహరణకు మీ బాస్ మిమ్మల్ని:

"నువ్వీ మధ్య లేట్‌గా వస్తున్నావు. సరిగ్గా పని చేయటం లేదు" అన్నాడనుకోండి:

అప్పుడు మీరు ఆలోచించాలి.

మీరు రోజూ సమయానికి సరిగ్గానే వస్తున్నారు. సహజంగా రెగ్యులర్‌గా కష్టపడి పని చేస్తుంటారు. ఆ ఒక్కరోజు మాత్రమే ఏ కారణం వల్లో మనస్సు బాగోక సరిగ్గా పనిచేయలేదు.

అలాంటప్పుడు అది నెగెటివ్ విమర్శ.

"మీరనేది సరికాదు. రెగ్యులర్‌గా నేను కష్టపడే పని చేస్తున్నాను. ఇవాళ ఒక్కరోజు మాత్రం మనస్సు బాగోక సరిగ్గా పని చేయలేక పోయాను" అనొచ్చు మీరు.

కాకపోతే ఆ చేయలేకపోయిన పని ఆ సాయంత్రం ఎక్కువ సేపు కూర్చునైనా పూర్తిచేసేందుకు ప్రయత్నించాలి.

మీరు చెప్పే సమాధానం హుందాతో కూడుకున్న Assertive సమాధానం అవుతుంది.

గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే:

'పాజిటివ్ విమర్శ' మీ ప్రవర్తనలో ఒక భాగానికి మాత్రమే ఉద్దేశించి ఉంటుంది 'నెగెటివ్ విమర్శ' మొత్తం వ్యక్తిమీద గురిపెట్టి ఉంటుంది.

ఎవరైనా మనల్ని విమర్శిస్తున్నప్పుడు ఆ విమర్శలో మూడు విషయాలు గమనించాలి.

1. విమర్శలోని 'విషయం'
2. విమర్శిస్తున్న వ్యక్తి 'ప్రవర్తన'
3. దానికి మీ ప్రతిస్పందన

మొదటిదైన విమర్శలోని 'విషయం' గురించి చూసినప్పుడు:

విమర్శలోని 'విషయం'

మొదట విమర్శను జాగ్రత్తగా వినాలి.

దాని గురించి ఆలోచించాలి.

ఏ కారణంవల్ల విమర్శిస్తున్నారో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి.

అర్థం కాకపోతే వివరణకోసం అడగొచ్చు. ఉదాహరణకు "నువ్వు సరిగ్గా పనిచేయటంలేదు" అన్న విమర్శనే తీసుకుంటే.

"నేను ఏ రోజు ఏ పని చేయలేదు, కొంచెం చెబుతారా?" అనొచ్చు.

విమర్శలో 'వాస్తవం'

తర్వాత విమర్శలో వాస్తవం ఎంత ఉందో తెలుసుకోవటానికి ప్రయత్నించాలి.

ఆ విమర్శ పూర్తిగా నిజమైనదేనా?

అందులో కొంత మాత్రమన్నా నిజం ఉందా?

అసలు ఏ మాత్రమూ నిజం లేదా?

మీరు సరైన నిర్ణయానికి రాలేకపోతే దగ్గరి మిత్రుణ్ణి అడిగి సందేహ నివృత్తి చేసుకోవచ్చు.

ఆ విమర్శ సరైనదీ, వాస్తవంతో కూడుకున్నదే అయినపుడు ప్రవర్తన మార్చుకోవటానికి ప్రయత్నించాలి.

ఇప్పుడు రెండోది, 'విమర్శిస్తున్న వ్యక్తి ప్రవర్తన' గురించి చూడాలి.

విమర్శించే వ్యక్తి 'బాడీ లాంగ్వేజ్' గమనించాలి.

అతను కోపంతో చెబుతున్నాడా లేక తాపీగా అంటున్నాడా?

అతని కళ్ళు ఎలా ఉన్నాయి?

కోపంతో క్రూరంగా ఉన్నాయా? లేక చీదరించుకుంటున్నట్టు చూస్తున్నాడా?

ఈ రెండూ అతడికి మీ మీదున్న నెగెటివ్ భావాల్ని సూచిస్తాయి. అలాంటి సందర్భంలో మీరెంతగా ప్రవర్తన మార్చుకున్నా లాభంలేదు. అతడు మిమ్మల్ని వేటాడుతూనే ఉంటాడు.

మీరు వేరే చోటుకు మారటం లేక అతడు అక్కడి నుంచి మారిపోయే దాకా వేచి చూడటంతప్ప గత్యంతరం లేదు. (నిజానికి ఉద్యోగాలు అంత కఠినతరంగా ఇరుకుగా ఉండకూడదు. నరకాన్ని తలపిస్తాయవి..)

మూడవది 'మీ ప్రతిస్పందన' ఎలా ఉండాలంటే:

విమర్శలో పూర్తిగా నిజం ఉంటే...

- విమర్శను అంగీకరించాలి.
- అందుకు మీరు ఎలా ఫీలవుతున్నారో వివరించాలి.
- "ఇక నుంచి సరిగ్గా పనిచేస్తా" అనాలి. అనటమే కాదు, సరిగ్గా పని చేయటానికి ప్రయత్నించాలి కూడా.

విమర్శలో కొంత మాత్రమే నిజం ఉంటే

- నిజం ఉన్నంతమేరకు ఒప్పుకోవాలి.
- అందుకు మీ ఫీలింగ్ తెలియజేయాలి.
- నిజం లేని భాగాన్ని స్పష్టంగా నిర్మొహమాటంగా చెప్పేయాలి.

"రెగ్యులర్‌గా కష్టపడే పనిచేస్తున్నాను. రెండ్రోజుల నుంచీ కొన్ని వ్యక్తిగతకారణాలవల్ల సరిగ్గా పని చేయలేకపోతున్నాను. దీనిని సరిదిద్దుకుంటాను".

ఇలా ఒప్పుకోవటం మీ ప్రవర్తనలో 'డిగ్నిటీ'ని తెలియజేస్తుంది. పైగా అతను మరింత విమర్శ చేయటానికి వీలు లేకుండా కట్టి పడేసినట్లవుతుంది.

విమర్శలో ఏ మాత్రం నిజం లేనప్పుడు

అలాంటి సందర్భంలో ఆ విమర్శను Out Right గా తిరస్కరించేయాలి.

"నేను కష్టపడే పని చేస్తున్నాను. మీరు మనస్సులో ఏదో ఉంచుకుని అంటున్నట్లున్నారు. మీరు అంటున్నదానిలో ఏ మాత్రం నిజం లేదు".

ఒకోసారి కొందరు వికెడ్ మనస్కులు మన

మనల్ని ఎవరైనా విమర్శిస్తే తట్టుకోలేం. కానీ ఎందుకు విమర్శిస్తున్నారో, దేనికి విమర్శిస్తున్నారో మనం ఆలోచించాలి. విమర్శ మన ప్రవర్తన మీద గురిపెట్టారా లేక మన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు విమర్శిస్తున్నారో గ్రహించాలి. ఎదుటి వ్యక్తి చేసే విమర్శలో నిజం ఉందా లేక దుర్బుద్ధితో పదే పదే మనల్ని విమర్శిస్తున్నారా? అనే విషయాన్ని ముందు మనం గుర్తించాలి. అలా గుర్తించాలంటే మనం ఏం చేయాలి?

సెన్సిటివ్ పాయింట్స్ మీద విమర్శలు చేయటానికి ప్రయత్నిస్తారు.

ఉదాహరణకు మీది మరీ స్థూలదేహం కావచ్చు లేక ఎత్తుపళ్ళు ఉండవచ్చు. బండముక్కు ఉండవచ్చు. లేక ఒక కన్ను గుడ్డి ఉండవచ్చు. లేక నత్తి ఉండవచ్చు. ఇలాంటివాటి గురించి చేసే విమర్శలు చాలా దారుణంగా ఉంటాయి.

అలాంటి వాటికి ఉక్రోషం తెచ్చుకోవటంకంటే పైన చెప్పిన విధంగా వాటిని అంగీకరించబోతూ అందులోని సెన్సిటివ్‌నెస్‌ని తగ్గించటం మేలు.

"అవును నాకు నత్తి ఉంది. ఏం చేద్దామంటావు?"

మనల్ని బాధపెట్టాలని దుర్బుద్ధితో పదేపదే ఆ విమర్శ మాటిమాటికీ చేస్తోంటే:

"నా నత్తి మూలంగా నీకేమన్నా బాధగా ఉంటే మనం మాట్లాడు కోవటం మానేద్దాం" అనవచ్చు.

ఇలాంటి విమర్శలకు ఉక్రోషం చెందటంకంటే ఒప్పుకోవటం ద్వారానే విమర్శిస్తున్న వాళ్ళ వికృతానందాన్ని చంపగలుగుతాం.

విమర్శల విషయంలో ఎలాంటి సమాధానాలు ఇవ్వాలనేది సందర్భాన్నిబట్టి, విమర్శలోని విషయాన్నిబట్టి, తీవ్రతనుబట్టి, విమర్శిస్తున్న మనిషి వ్యక్తిత్వం, హోదా, మనస్తత్వంబట్టి, సమయానుకూలంగా, సందర్భోచితంగా సమాధానాలు ఇవ్వాలి, ప్రవర్తించాలి.

ఇతరుల్ని విమర్శించటం

ఒక్కోసారి మనం ఇతరులకు సలహాలు ఇవ్వాల్సి రావచ్చు. వాళ్ళను సరిదిద్దటంకోసం విమర్శించాల్సి రావచ్చు. అలాంటి సందర్భాలలో ఈ కింది విషయం గుర్తుంచుకోవాలి.

- మీరు ఏ విషయంలో విమర్శించాలనుకుంటున్నారో, ఎందుకు విమర్శించాలనుకుంటున్నారో మీకు స్పష్టంగా తెలిసి ఉండాలి.
- సమయం, సందర్భం చూసి విమర్శించాలి తప్ప ఎప్పుడు పడితే అప్పుడు ఎవరిముందు పడితే వాళ్ళను విమర్శించ కూడదు.
- డొంక తిరుగుడుగా, వ్యంగ్యంగా కాకుండా మీ విమర్శ స్పష్టంగా సూటిగా ఉండాలి.
- వ్యక్తిగా అతని మీద కాకుండా అతని ప్రవర్తన గురించి మీ విమర్శ ఉండాలి.
- మీరు ఎలా ఫీలవుతున్నారో తెలియజేయాలి.
- అతనిలో మీరు ఎలాంటిమార్పు కోరుకుంటున్నారో తెలియజేయాలి.
- మీ విమర్శ అతను అంగీకరించటానికి లేక తిరస్కరించటానికి అతనికి హక్కున్నదన్న సంగతిని ఒప్పుకోవటానికి మీరు సిద్ధంగా ఉండాలి.
- ఆ విషయమై అతను కోరితే మీరు మరింత వివరంగా చర్చించటానికి సిద్ధపడి ఉండాలి.

(ఇంకా వుంది)

సురభి

'వాట్ ఫ్రా దమకయా'

బౌద్ధంలో ఎన్నో శాఖలు ఉన్నాయి. ఒక్కో శాఖ వారు ఒక్కో మార్గం అనుసరిస్తారు. ప్రపంచవ్యాప్తంగా బుద్ధుడికి సంబంధించి ఎన్నో చిహ్నాలు, దేవాలయాలు ఉన్నాయి. థాయ్‌లాండ్‌లో కూడా ఇలాగే మోక్షం ప్రధానంగా బౌద్ధ దేవాలయం నిర్మించారు. అది ఆషామాషీ దేవాలయం కాదు. వెయ్యి ఎకరాల స్థలంలో నిర్మించారంటే అది ఎంత పెద్దదో ఒక్కసారి ఊహించుకోండి. మరి దానిగురించి తెలుసుకోవాలంటే థాయ్‌లాండ్ వెళ్ళాల్సిందే!

"వాట్ ఫ్రా దమకయా" అని పిలువబడే ఈ భారీ బౌద్ధ దేవాలయం, థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న క్లాంగ్ లువాన్ మండలంలో ఉంది. నియమాలతో పనిలేకుండా, ఒక బిలియన్ డాలర్ల ఖర్చుతో దీన్ని నిర్మించారు. చూడటానికి అంతరిక్ష నౌకలాగా, క్రీడాస్థలంలా, ఒక యు.ఎఫ్.వో లాగా ఉంటుంది.

ఈ దేవాలయ మధ్యభాగంలో గుండ్రని గోపురం ఉంటుంది. దీనినే మోక్ష ప్రదేశం అని చెబుతున్నారు. ఆ గుండ్రని గోపురం చుట్టూ బయట బంగారుపూత పూసిన మూడు లక్షల బుద్ధుని కంచు విగ్రహాలు, లోపల ఏడు లక్షల విగ్రహాలు అమర్చారు. ఈ గోపురం చుట్టూ గుండ్రని కాంక్రీటు వేదిక అమర్చారు. అక్కడ కూర్చుని ధ్యానం చేయవచ్చు. ఇక్కడ ప్రతిరోజు సామూహిక ప్రార్థనలూ, ధ్యానాలూ జరుగుతాయి. స్వచ్ఛంద సేవకులు దీనికి సహాయపడతారు. ఆదివారాలతోపాటు బౌద్ధమత పండుగలప్పుడు ఒక లక్షమంది భక్తులు ఇక్కడ సమావేశమవుతారు. థాయ్‌లాండ్‌లో ఎక్కువ భక్తులు వచ్చే దేవాలయంగా ఇది ప్రసిద్ధి చెందింది.

ఇంత గొప్ప దేవాలయం గురించి 2010 వరకు బయటి ప్రపంచానికి తెలియదు. ఆ ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఉత్సవాల సందర్భంగా ఇది వెలుగులోకి వచ్చింది.

ఈ దేవాలయాన్ని కట్టిన తీరు, అక్కడి ధ్యాన వేదిక, ఇంకా 10 లక్షల విగ్రహాల కూర్పు అన్నీ ఈ దేవాలయానికి ఒక ఇంజనీరింగ్ వండర్‌గా పేరు తెచ్చిపెట్టాయి.

తిరగబడిన ప్రకృతి ధర్మం

ధృవ ప్రాంతాల్లోనూ, చలి విపరీతంగా ఉండే ప్రదేశాల్లోనూ నీళ్ళు గడ్డకడతాయి. కాస్త ఎండ రాగానే మళ్ళీ మంచు కరిగి నీరవుతుంది. కానీ అమెరికాలోని ఓ గుహలో మాత్రం ఎండ తగిలితే చాలు నీరు మంచుగా మారుతుంది. విడ్డూరంగా ఉంది కదూ! అసలు అక్కడి రహస్యం ఏమిటో ఇప్పటివరకూ ఎవ్వరికీ అంతుపట్టలేదట! ప్రస్తుతం పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందింది.

అమెరికా పెన్సిల్వేనియాలో అపలేచియన్ పర్వతాల్లో ఉన్న ఐస్‌మైన్‌లో ఈవిధంగా జరుగుతుందట. కౌడర్‌స్పోర్ట్ అనే ఈ ఐస్‌మైన్‌ను 1894లో కనుగొన్నారు. అప్పట్లో ఈ గుహను మాంసం నిల్వ చేసేందుకు ఉపయోగించేవారట. ఎండాకాలంలో ఈ గుహలోని నీరు మంచుగా మారుతుంది. చలికాలంలో ఈ గుహలోకి ప్రవేశించిన గాలి శిలాజంగా మారుతుంది. అయితే ఇలా ఎందుకు జరుగుతుందో మాత్రం కనిపెట్టలేక పోయారు.

'మృగరాజు' పెళ్ళి విందు

పెళ్ళంటే ఆషామాషీగా జరిగే వ్యవహారం కాదు. పందిళ్ళు వేయాలి. తప్పట్లు, తాళాలు, బాజాభజంత్రీలు మోగాలి. అతిథులతో మండపం కళకళలాడాలి. ఇవన్నీ ఏర్పాటుచేసి ఇటీవల బంగ్లాదేశ్ జంతు ప్రదర్శనశాల నిర్వాహకులు నోవా, నబాలకు పెళ్ళి జరిపించారు. ఇంతకీ ఎవరీ నోవా, నబా అనుకుంటున్నారా? అవి రెండూ ఆ జూపార్క్‌లోని సింహాలండీ!

బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ జూపార్క్‌లోని నోవా(ఆడ సింహం), నబా(మగ సింహం) అనే రెండు సింహాలకు పెళ్ళి జరిపించాలని మంచి ముహూర్తం నిర్ణయించారు. అనుకున్న ముహూర్తానికి శుభకార్యం కాస్తా జరిపించేశారు. అదీ తూతూమంత్రంగా జరిపించలేదండోయ్. ఆ పెళ్ళికి దాదాపు 400మంది అతిథులు హాజరయ్యారు. వారికి పసందైన విందు కూడా ఏర్పాటుచేశారు.

అంతేకాదండోయ్, ఆ నూతన జంటకోసం లవ్ సింబల్ ఆకారంలో ఓ పసందైన కేకును కూడా తయారుచేయించారు. అది కూడా మాంసంతో! మరి కొత్త జీవితాన్ని మొదలుపెట్టబోయే జంట కదా!



స్మార్ట్ కొవ్వొత్తులు

స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌టీవీలు, స్మార్ట్ టెక్నాలజీ... అంతా స్మార్ట్‌మయమే! ఇప్పుడు కొత్తగా స్మార్ట్ కొవ్వొత్తులు కూడా వచ్చేస్తున్నాయి. సాధారణ కొవ్వొత్తుల మాదిరిగానే వెలుగుతాయివి. కానీ వాటిని వెలిగించడం, ఆర్పడం మాత్రం ఫోన్‌ద్వారానే చేయాలట. కొత్తగా ఉంది కదూ! ఈ వింత స్మార్ట్ కొవ్వొత్తులని అమెరికాకు చెందిన లుడెలా సంస్థ తయారుచేస్తోంది. మామూలు కొవ్వొత్తుల లాగా ఈ స్మార్ట్ కొవ్వొత్తుల నుంచి పొగ అస్సలు రాదట. ఎవరైనా తాకినప్పుడు, కిందపడినప్పుడు ఈ స్మార్ట్ కొవ్వొత్తి దానంతట అదే ఆరిపోతుంది. అంతేకాదు, వెలుగు తీవ్రతను కూడా ఈ యాప్‌తో నియంత్రించవచ్చు. మైనం, బ్యాటరీలతో పనిచేస్తాయివి. దీనికోసం వైఫైర్ టెక్నాలజీని ఈ కొవ్వొత్తులు వాడుకుంటాయి. వీటిని ఈ ఏడాది చివరికల్లా మార్కెట్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

-నర్మద వాసిరెడ్డి

ఇస్నోఫిలియా

ఇస్నోఫిల్స్ అనేవి ఒక రకమైన తెల్లరక్తకణాలు. అవి ఎముక మూలగలో ఉత్పత్తి అయి అవి సాధారణంగా రక్తప్రవాహంతో మరియు ప్రేగు ఊపలితలంలో ఉంటాయి. ఇస్నోఫిల్స్ ప్రోటీన్స్ కలిగిఉండి, అవి శరీరంలోని అంటువ్యాధులకు సహాయపడతాయి. కొన్ని వ్యాధుల విషయంలో.. ఇసినోఫిల్స్‌లో ఉండే ప్రోటీన్లు శరీరాన్ని దెబ్బ తిస్తాయి. ఇసినోఫిల్స్ అనేది సాధారణంగా అధిక తెల్లరక్తకణాలు రక్తం లేదా శరీర కణజాలంలో అధిక మొత్తంలో ఉంటాయి. హైపర్ ఇసినోఫిలిక్ సిండ్రోమ్ ఇది గుండే వైఫల్యానికి దారితీస్తుంది. అది ఊపిరి మరియు టీలమండ వాపు కలిగించి గుండె వైఫల్యానికి దారితీస్తాయి. కాలేయం మరియు ఫ్లీహమను విస్తరిస్తాయి. అవి ఉదరం మరియు చర్మ దద్దురులు వాపుకు దారి తీస్తాయి. ఇసినోఫిల్స్ సాధారణంగా వాడక కణములు కంటే 7% తక్కువ. ఇసినోఫిల్స్ రెండు రకాలు బాహ్య ఇసినోఫిల్స్, లోపలి ఇస్నోఫిల్స్. బాహ్య ఇసినోఫిల్స్ టీనిలో కారం ఇసినోఫిల్ కణ వారసత్వం బయట పడుతుంది. ఇన్ట్రిన్‌సిక్ ఇసినోఫిల్ ఇది ఇసినోఫిల్ సెల్‌లైన్ లోపల కారణాలలో సహదిస్తుంది. ఇసినోఫిల్స్ అని ప్రత్యేక తరహా తెల్లరక్తకణాలు ఊపిరితిత్తుల పై దాడి చేసినప్పుడు ఇస్నోఫిలిక్ న్యూమోనియా ఏర్పడుతుంది. ఇది తరచూ కొన్ని రకాల వాతావరణ కారకాలకు బహిర్గతం కావడం వలన సంభవిస్తుంది.

కారణాలు: అలర్జీల వల్ల వస్తుంది. చర్మ వ్యాధుల వల్ల వచ్చే అవకాశం వుంది. ఊపిరితిత్తుల వ్యాధుల వల్ల వస్తుంది. ఆస్తమా వల్ల వచ్చే అవకాశం ఉంది. కొన్ని రకాల మందులు వాడడం వల్ల వస్తుంది. శ్వాస తీసుకోవడం ఇబ్బందిని కలిగిస్తుంది.

లక్షణాలు: గురక, జ్వరం, జలుబు. కడుపులో నొప్పి విరేచనాలు, దగ్గు, దద్దుర్లు, ఎముకల నొప్పి, బరువు తగ్గడం, చెమటలు పోయుటం, కాళ్ళుచేతులు తిమ్మిర్లు రావడం. చర్మం దద్దుర్లు రావడం. కండరాల నొప్పులు, గొంతు బొంగురుపోవడం.

వ్యాధి నిర్ధారణ: రక్త పరీక్షలు, బయోప్సి, ఇఎస్ఆర్, సిటీస్కాన్, బ్రాన్‌కోస్కోపి, టి3, టి4, బిలిరుబిన్, సిబిపిడి.

హోమియో చికిత్స: హోమియోపతి మందుల ద్వార శరీరంలో ఇసినోఫిల్స్ స్థాయిని నియంత్రిస్తుంది.

హోమియోపతి చికిత్సలో రోగి యొక్క మానసిక, శారీరక లక్షణాలను పరిగణలోకి తీసుకొని మంచి మందులు హోమియో వైద్యులు సూచిస్తుంటారు.

ఇస్నోఫిల్స్ తగిన మోతాదులో వుంచడం వ్యాధి నిరోధక శక్తి పెంచటంలో హోమియోపతి ఎంతగానో ఉపయోగపడుతుంది. హోమియోపతి లో ఆర్‌సెనిక్ ఆల్బ్, పోతాస్, హెట్రాజెన్, నక్స్‌వామిక, మాగ్‌ఫస్,లాకెసిస్, ఆగ్రఫస్ మొదలగు మందులు అనుభవజ్ఞులైన డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.

డా. మురళి అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

www.starhomeo.com

సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । గచ్చిబౌలి । హన్మకొండ
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక

© 90300 64224

నడుంనొప్పికి ఆయుర్వేద చికిత్స

ప్రస్తుత పరిస్థితుల్లో మానవుని జీవనం ప్రకృతి సహజ విధానాలకు విరుద్ధంగా ఉంటోంది. పెరిగి పోతున్న పని ఒత్తిడి. పోషకాహారం సరిగా తీసుకోక పోవడం వల్ల ఈ రోజుల్లో 40 ఏళ్లకే నడుంనడప్పి వస్తోంది. శారీరకంగా, మానసికంగా సమస్యలు కలిగించే నడుంనొప్పిని దూరం చేయాలంటే ఆయుర్వేద చికిత్సే ఉత్తమమైన మార్గం అంటున్నారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మనోహర్.

నేటి జీవన విధానంలో ఆహార లోపాలు, అస్తవ్యస్తమైన దినచర్యలు, స్వప్న విపర్యం అంటే రాత్రివేళ నిద్రపోక పోవడం, పగటిపూటనిద్రపోవడం వంటి అలవాట్లు శరీర వ్యవస్థను బాగా దెబ్బ తీస్తున్నాయి. ఆందోళన, మానసిక ఒత్తిడికూడా అనేక అనారోగ్యాలకు కారణ మవుతున్నాయి. వీటిలో అతిముఖ్యమైనది నడుంనొప్పి. ఆయుర్వేదశాస్త్రం నడుం నొప్పికి 'గృధ్రసీవాతం' గా నామకరణం చేసింది. తొంభైశాతం మంది తమ జీవిత కాలంలో ఎప్పుడో ఒక్కసారి నడుంనొప్పి బారినపడతారని కొన్నిఅధ్యయనాల్లో స్పష్టమయింది. **కారణాలు:** ఎక్కువసమయం ఒకే భంగిమ లో కూర్చోవటం, స్థూలకాయం, ఎక్కువగంటలు విపరితం గా శ్రమించడం, అతిగా బరువులు మోయడం, ద్విచక్ర వాహనం మీద ఎక్కువ దూర ప్రయాణం చేయడం, రోడ్డు ప్రమాదాలు,దీర్ఘకాలికరుగ్మతలు, వంశపారంపర్యవ్యాధులు ఇవన్నీ నడుంనొప్పికి కారణాలు. ఈ కారణాలవల్ల వాత ప్రకోపం జరుగుతుంది. ఫలితంగా ముందుగా పిరుదుల పై భాగాన స్తబ్ధతను, నొప్పిని కలిగించి ఆ తరువాత నడుం భాగం, ప్రత్యేకించి ఎల్-4, ఎల్-5 వెన్నుపూసల మధ్య ఉండే సయాటికా నరం మీద ఒత్తిడి పడటం వల్ల నడుం నొప్పి వస్తుంది. డిస్కు లో వచ్చే మార్పులు. వెన్నుపూసల మధ్యఉండే డిస్కుల్లో కొన్ని మార్పులు జరిగినప్పుడుడిస్కుల మీద ఒత్తిడి పెరుగుతుంది. వాపు రావడం, డిస్కుకి రక్త ప్రసరణ సరిగా లేకపోవడం, డిస్కు అరిగి పోవడం వంటి సమస్యల వల్ల ఈ నొప్పి వస్తుంది. డిస్కులో వాపువస్తే అందులోనుంచి ద్రవం బయటకు వచ్చి మేరుదండం నుంచి వచ్చే నరాలపైన ఒత్తిడి పెరుగు తుంది. దీనివల్ల వెన్ను నొప్పి వస్తుంది. **లక్షణాలు:** నడుం నొప్పి, వాపు, కాస్త శ్రమించినా సూదులతో గుచ్చినట్లుగా నొప్పి తీవ్రంకావడం, కాళ్ళలో తిమ్మిర్లు, మంటలు ఉంటాయి. సకాలంలో చికిత్స అందకపోతే స్పర్శజ్ఞానం కోల్పోతారు.సమస్య తీవ్రమైతే మలమూత్రాల మీద నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. పెయిన్‌కిల్లర్స్ వాడకూడదు. పెయిన్ కిల్లర్స్‌తో మలబద్ధకం, జీర్ణాశయం సమస్యలు వస్తాయి. వెన్నుసంబంధిత సమస్యలను వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఈ వ్యాధిరాకుండా ఉంటుంది.

ఆయుర్వేద చికిత్స: నడుంనొప్పిసమస్యకు ఆయుర్వేద శాస్త్రం సూచించి న సమగ్రమైన చికిత్సా పద్ధతుల్లో నిదాన పరి వర్జనము, శమనచికిత్స, శోధనచికిత్స అని మూడు ప్రధానమైనవి ఉన్నాయి. **నిదానపరివర్జనము:** వ్యాధికి కారణమయిన విషయాలను పాటించక పోవడం. ఉదా॥ విరుద్ధ ఆహార, విహార సేవన (రాత్రి మేల్కొవటం, పగలు నిద్రపోవటం). **శమనచికిత్సలు:** వ్యాధి తాలూకు దోషాలను శమింప చేయటానికి తెచ్చే ఔషదాలు. ఇందులో రోగ బలాన్ని బట్టి, రోగిబలాన్నిబట్టి చూర్ణాలు, గటికలు, కషాయాలు, లేహ్యాలు, తైలాలు వంటి ఔషదాలు రోగికి ఇవ్వడం జరుగుతుంది. కానీఈ శమన చికిత్సవల్ల ఒక్కోసారి ప్రకోపించిన దోషాలు మళ్ళీ తిరగబడవచ్చు. అందుకే వ్యాధి తీవ్రతను బట్టి శమన చికిత్సలతో పాటు కొందరికి పంచకర్మ (శోధన చికిత్స) కూడా అవసరం. ప్రకోపించిన దోషాలను(వాత, పిత్త, కఫ) దీనిద్వారాసమంగా చేసి శరీర శుద్ధిని, అగ్ని బలాన్ని పొందవచ్చు. ఆయుర్వేదంలోని స్వేద కర్మ ద్వారా వెన్నుపూసలమధ్య స్థిర్ధత్వాన్ని పెంపొందించి కీళ్లకదలికలను సులభతరం చేయవచ్చు. బిగుసుకుపోయి న కీళ్లను స్వేదకర్మద్వారా వదులుగా, మృదువుగా మార్చవచ్చు. **కటివస్తి:** ఇది ఆయుర్వేదంలోని ఒక విశిష్ట ప్రక్రియ. అరిగిపోయిన మృదలాస్థి (కార్టిలేజ్)కి రక్తప్రసరణ పెంచినొప్పి తీవ్రతను తగ్గించడంలో ఈ ప్రక్రియఎంతగానో ఉపయోగపడు తుంది. ఇదే క్రమంలో సర్వాంగధార చికిత్స కూడా వీరికి బాగా ఉపయోగపడుతుంది. వస్తికర్మ, ఆయుర్వేదశాస్త్రంలో వస్తికర్మచికిత్స అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించు కుంది. ఈ వస్తికర్మ చిన్నపేగులు, పెద్దపేగుల లోని ఎంటరిక్ నర్వస్ సిస్టమ్‌పై ప్రభావం చూపుతుంది. తద్వారా నాడీ కణాలలో ఏర్పడిన లోపాలను సరిచేసి బలంచేకూర్చవచ్చు. అలాగే పక్వాశయ వాతస్థానంకాబట్టి ప్రకోపించినవాతాన్నికూడాసహజస్థితికి తీసుకురావచ్చు. **జాగ్రత్తలు:** అవసరమైనపోషకాహారం తీసుకుంటూ వైద్యులు సూచించిన విధానాలను అనుసరించడం చాలాముఖ్యం. ఔషదచికిత్సలతరువాత క్రమం తప్పకుండా వ్యాయామం కూడా చేస్తే నడుంనొప్పి సమస్యనుంచిశాశ్వతంగా విముక్తి కలుగుతుంది.

డా. లక్ష్మి.. M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT

© 90300 85456

సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । గచ్చిబౌలి । హన్మకొండ
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక

www.starayurveda.com

ఆరోగ్యమే మహాభాగ్యం

పావు గంట చాలు

కడివెడు పాలల్లో చిటికెడు ఉప్పు చాలు, ఆ పాలను విరగ్గొట్టడానికి. అలాగే పిల్లల్లో సృజనాత్మక శక్తి, తెలివితేటలు నశించడానికి ఒక రోజులో పావుగంట టీవీ వీక్షణం చాలు అంటున్నారు లండన్ పరిశోధకులు. పావుగంట పాటు టీవి చూసే పిల్లల్లో సృజనాత్మకశక్తి తగ్గిపోతుందన్న విషయం వీరి పరిశోధనల్లో వెల్లడైంది. యాభై మంది స్కూలు పిల్లలను రెండు గ్రూపులుగా విభజించి, ఒక గ్రూపు వారిని పావుగంట పాటు టీవీ చూడనిచ్చారు. రెండవ గ్రూపు వారిని టీవీ చూడనివ్వలేదు. అనంతరం వీరి ఐక్యూ, సృజనాత్మక శక్తి పరిశీలించారు.

టీవి చూడని పిల్లల మెదడు చురుకుగా పనిచేయగా, చూసిన పిల్లల్లో సృజనాత్మకశక్తి బాగా తగ్గిపోవడం వీరు గుర్తించారు. ఐక్యూ తగ్గటం కూడా వీరు గమనించారు. పిల్లలు చదువుకునే సమయంలో మాత్రం టీవీని చూడ నివ్వకూడదని వారు సూచిస్తున్నారు.

అల్లం, మిర్చితో కేన్సర్ పరార్

పై రెండింటిని తింటే కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్న సంగతి గతంలో నిర్వహించిన కొన్ని పరిశోధనలు రుజువు చేశాయి. అయితే అవి పూర్తిగా నిజం కావు అంటున్నారు అమెరికా పరిశోధకులు. ప్రతిరోజూ అల్లం, పచ్చిమిరపకాయలను ఆహారం ద్వారా తీసుకున్నట్టయితే కొన్ని రకాల కేన్సర్లు దూరం చేసుకోవచ్చన్న విషయం తాజాగా నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది. ఎలుకల మీద నిర్వహించిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. కొన్ని నెలల పాటు ఎలుకలకు అల్లం, పచ్చిమిరపకాయలు ఉన్న ఆహారం ఇచ్చి అనంతరం వాటిని పరిశీలించారు. క్యాన్సర్ వచ్చే అవకాశం 20 శాతం తగ్గినట్టు వీరు గమనించారు. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకోవడం వలన పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చని పరిశోధకులు అంటున్నారు.

పసుపు సూపర్ మెడిసిన్

ముత్యమంత పసుపు మేనిఛాయను మెరిపించడమే కాదు సర్వరోగ నివారణిగా కూడా పని చేస్తుంది అంటున్నారు అమెరికా పరిశోధకులు. ఆహారపదార్థాల తయారీలో టేబుల్ స్పూను పసుపు జత చేసుకోవడం ద్వారా మహిళల్లో ఎక్కువగా కనిపించే రొమ్ము కేన్సర్

నుంచి తప్పించుకోవచ్చన్న విషయం పరిశోధనల్లో వెల్లడైంది. కొన్ని ఎలుకల మీద నిర్వహించిన పరిశోధనల్లో ఈ విషయం స్పష్టం అయింది. అంతేకాకుండా అల్జీమర్స్‌కి కారణమయ్యే వ్యాధి కారకాలను కూడా నాశనం చేసే శక్తి పసుపులో ఉందని చెబుతున్నారు. పసుపు వాడే వారిలో బౌల్ కేన్సర్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయన్న విషయం మరొక పరిశోధనలో వెల్లడైంది.

అతి నిద్రతో షుగర్ వ్యాధి?

రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటలు నిద్ర అవసరం. అంతకుమించి పోతే అది అనారోగ్యానికి దారితీస్తుంది అంటున్నారు జర్మన్ పరిశోధకులు. రోజు మొత్తం మీద పోవలసిన నిద్ర కన్నా గంట ఎక్కువ సేపు పడుకునే వారిలో టైప్-2 డయాబెటీస్ వచ్చే అవకాశాలు ఎక్కువ అన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. గంట అధికంగా పడుకోవడం వలన అధిక బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయనీ, ఇదే టైప్-2 డయాబెటీస్ రావడానికి కారణం అవుతుందని వారు అంటున్నారు. కొంతమంది మీద వీరు పరిశోధనలు నిర్వహించారు. వీరి రోజువారీ కార్యకలాపాలతో పాటు, వ్యాయామం, తీసుకునే ఆహారం, నిద్రపోయే సమయం అన్నింటినీ పరిశీలించారు. పోషకాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్న వారిలో కూడా టైప్-2 డయాబెటీస్ ఉన్నట్టు గుర్తించారు. దీనికి కారణం వీరు నిద్ర పోయే సమయమే అని స్పష్టం చేస్తున్నారు. వీరందరూ రోజులో నిద్ర పోవలసిన దానికన్నా గంట ఎక్కువ నిద్రపోవడమే టైప్-2 డయాబెటీస్ రావడానికి కారణమని చెబుతున్నారు. టైప్-2 డయాబెటీస్ రావడానికి నిద్ర ఒక్కటే కారణమా? లేక ఇతర కారణాలు ఉన్నాయా? అన్న విషయం మీద వీరు పరిశోధనలు నిర్వహిస్తున్నారు.

-అవినాష్

హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో
అటోపిక్ డెర్మటైటిస్‌కు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్

ప్రస్తుత అభివృద్ధి చెందిన దేశాలలో మరియు పట్టణ ప్రాంతాలలో నివసించే జనాభా పరంగా - ఎక్కువ మందిలో కనిపించే చర్మసమస్య ఎగ్జిమా. ఎగ్జిమాలో ఎన్నో రకాలు ఉన్నప్పటికీ, వాటిలో సర్వసాధారణంగా ఎక్కువ మందిని వేధించే వ్యాధి అటోపిక్ డెర్మటైటిస్. ఇది ఏ వయస్సు వారిలోనైనా ఏర్పడుతుంది. ముఖ్యంగా శిశువులలో 65% మరియు 5 సం॥ల వయస్సులోపు చిన్న పిల్లలలో 85% వరకు కనిపిస్తుంది. కొంతమందిలో చిన్న వయస్సు వరకే పరిమితమయ్యే ఈ సమస్య మరికొందరిలో జీవితకాలం కొనసాగుతుంది. పొడి చర్మం గల వారిలో మరియు చల్లని వాతావరణంలో ఇది మరింత అధికంగా కనిపించే అవకాశం ఉంటుంది.

అటోపిక్ డెర్మటైటిస్ అనేది దీర్ఘకాలికంగా కొనసాగే ఒక చర్మసమస్య. దీని వలన చర్మపు వెలుపలి పొరలు శోథమునకు గురికావడం జరుగుతుంది. తద్వారా ఆ ప్రాంతమంతా ఎర్రగా మారి, దురద-వాపుతో కూడిన విధంగా పొక్కులు రావటం, అవి నీటి బుడగల మాదిరిగా మారి రసికారడం, తదుపరి మచ్చలా ఏర్పడటం ఒకదాని వెంట ఒకటిగా జరుగుతాయి.

సహజంగా శరీరంలో ఎక్కడైనా ఏర్పడే దీని లక్షణాలు - ఎక్కువగా మోకాలు వెనుక భాగం, మోచేయి, మణికట్టు మడతల ప్రాంతం, మెడపై, కాలి మడమలు మరియు పాదాలపై కనిపిస్తాయి.

కారణాలు: అటోపిక్ డెర్మటైటిస్ వ్యాధికి గల ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు. కానీ శరీర రోగనిరోధక వ్యవస్థ సాధారణ స్థితికి మించిన ప్రతిక్రియ జరపడంతో డెర్మటైటిస్ లక్షణాలు ఏర్పడతాయి. వ్యక్తిగత చరిత్ర మేరకు ఉబ్బసం, తీవ్ర జ్వరానికి గురి కావటం మరియు శ్వాస సంబంధిత అలర్జీ, అలర్జీ కలిగించే కొన్ని ఆహారాలు, రోగనిరోధక శక్తి లోపం మరియు కుటుంబ చరిత్ర కలిగి ఉండటం మొ॥వి.

ప్రేరేపితాలు: ముఖ్యంగా పొడి చర్మం ఉన్నవారిలో ఈ వ్యాధి ఎక్కువగా కలుగుతుంది. దుమ్ము-ధూళి, పుప్పొడి రేణువులు, జంతు కేశాలు, సబ్బులు, డిటర్జెంట్‌లు, షాంపూలు, కొన్ని ఆహార పదార్థాలు (ఉదా:- పాలు, గుడ్లు, సోయా), కొన్ని రసాయనాలు, సౌందర్య సాధన సామాగ్రి, వాతావరణ మార్పులు, ఉన్ని వస్త్రాలు, కొన్ని బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్‌ల వలన మరియు మానసిక ఒత్తిడి వలన కూడా ఈ వ్యాధి ప్రేరేపించబడుతుంది.

లక్షణాలు: ఈ వ్యాధి లక్షణాలు ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి వేరుగా ఉంటాయి. ఈ వ్యాధిలో కనిపించే ముఖ్య లక్షణం దురద. ఆ తరువాత చర్మం ఎరుపు రంగులోకి మారి, వాపుతో కూడిన పొక్కులు ఏర్పడతాయి. క్రమేణా ఇవి నీటి బుడగల మాదిరిగా మారి, వాటి నుండి రసి కారడం, కొంత కాలానికి చర్మం దళసరిగా మరియు నల్లగా మారిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. • చర్మంపై ఎక్కడైనా ఏర్పడే ఈ వ్యాధి ఎక్కువగా ముఖంపైన, తలలో, మోకాలు వెనుక భాగంలో, మెడపై, మోచేయి భాగంలో, మణికట్టు చర్మపు మడతలలో, చెవి వెనుక భాగంలో, కాలి మడమలు మరియు పాదాలపై కనిపిస్తాయి. • శిశువులలో మొదట బుగ్గలపై దద్దుర్లుగా ఇది కనిపిస్తుంది. కొన్ని నెలలకు ఈ దద్దుర్లు చేతులు, కాళ్ళతో పాటు ఇతర శరీర భాగాలకు వ్యాపించటం జరుగుతుంది. 80% వరకు ఈ వ్యాధితో బాధపడే చిన్న పిల్లలు, హే ఫీవర్ లేదా ఆస్థమాకు గురయ్యే అవకాశం ఉంది.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: వ్యాధి లక్షణాలతో పాటుగా కుటుంబ ఆరోగ్య చరిత్ర మరియు వ్యక్తిగత ఆరోగ్య చరిత్ర తెలుసుకుని ఈ వ్యాధిని నిర్ధారించటం జరుగుతుంది. బాహ్యపరీక్ష, అవసరమైతే రక్త పరీక్ష (ఈ వ్యాధి ఉన్నవారిలో తెల్లరక్తకణాలు (Eosinophils), సీరమ్ IgE మరియు A.E.C స్థాయిలు ఎక్కువగా ఉంటాయి) మరియు కొన్ని సందర్భాలలో చర్మపు మచ్చల నిర్ధారణకై బయాప్సీ చేయించవలసి ఉంటుంది.

హోమియోకేర్ ఇంటర్నేషనల్ చికిత్స: కాన్స్‌టిట్యూషనల్ హోమియోపతిలో భాగంగా సూక్ష్మీకరణ పద్ధతిలో తయారైన హోమియో మందులతో, రోగి శరీర రోగనిరోధక కణాలకు పునరుజ్జీవం కల్పించి, ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా అటోపిక్ డెర్మటైటిస్‌ను పూర్తిగా నయం చేస్తారు.
ఈ పద్ధతిలో ఉబ్బసం-డెర్మటైటిస్ బాధితులకు, మొదటగా ఉబ్బసం, అనంతరం డెర్మటైటిస్ తగ్గుతుంది. ఈ విధంగా శరీర అంతర్గత అవయవాలు మొదలుకొని, బాహ్య అవయవాల వైపుకు వ్యాధి నివారణ ప్రక్రియ కొనసాగుతుంది. కేవలం హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో మాత్రమే లభించే ఈ విశిష్ట వైద్య రీతిలో, రోగి శరీర నిర్మాణంతో పాటు, వ్యాధి రీత్యా రోగి వ్యక్తిగత, మానసిక లక్షణాల పరిశీలన తదుపరి మాత్రమే అందించబడే చికిత్సతో ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు.

టోల్ ఫ్రీ 1800 108 1212 | కన్సల్టేషన్ ఉచితం 955 000 1199 | www.homeocare.in

‘వాడు.... ఆ వీరభోజుడు తన కొడుక్కి ప్రణవిని చేసుకోవాలని ప్లాను వేస్తున్నాడా?’ తలను వంచి కనుబొమల మధ్యలోంచి చూస్తూ అడిగింది ఆమె.

‘అంతేకదా తల్లీ.. కడవలో నీరు తిరిగి కడవలోనే ఉండిపోతుంది. శ్రమ లేకుండా ఎస్టేటు తనదే అయిపోతుంది’ తను కూడా సూటిగానే చెప్పాడు రమణయ్య పంతులు.

‘వాడు ఏదో పిచ్చి భ్రమలో ఉన్నాడు. నా బిడ్డను దక్కించుకోవటం వాడివల్ల కాదు. నేను ఇందుకు ఒప్పుకునేది లేదు’ నిర్మొహమాటంగా తన అభిప్రాయం చెప్పేసింది పిచ్చమ్మి.

‘తల్లీ.. ఆ సంస్థానంలో చాలాకాలం ఉన్నారు మీరు. ఆ వెధవని చాలా దగ్గర్నించి పరిశీలించి చూశారు. వాడి పట్టుదల ఎటువంటిదో మీకు తెలుసు. అయినా కూడా ఇంత తేలికగా మాట్లాడటం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది’ తను కూడా అదేమాదిరి కుండబద్దలు కొట్టాడు రమణయ్య పంతులు.

‘అది సరే పంతులుగారూ, ఒక్కవిషయం నాకు తేల్చి చెప్పండి’ అని ఉన్నట్లుండి ఆ సంభాషణలోకి తను వచ్చేసింది పెద్దమ్మ.

‘అడగండి తల్లీ. ఏం చెప్పమంటారో వెంటనే అడగండి’ అన్నాడతను.

‘ఆ ఎస్టేటు మనిషివి నువ్వు. వీరభోజుడి దయా దాక్షిణ్యాల మీద బతుకు వెళ్ళదీస్తున్న చీడ బొమ్మ డివి. అతని మీద మాకు చాడీలు ఎందుకు చెపుతున్నట్లు?’ అడిగింది ఆమె.

చిన్నగా నవ్వి, ఎదుట టీపాయ్ మీద ఉన్న రెండో గ్లాసులో మంచినీళ్ళు గటగటా తాగి, తన భుజం మీది ఉత్తరీయంతో పెదవులు తుడుచుకున్నాడు రమణయ్య పంతులు.

‘ఎస్టేట్‌లో నేను పని చేసుకుని బతుకుతున్న మాట అక్షరాల యదార్థం. కాని వీరభోజుడి దయ మీద కాదు, శివారెడ్డి తండ్రిగారి దయాధర్మభిక్షం. మీ అమ్మాయిగారికి బాగా తెలుసు, నా మొఖం చూడందే ఆ మహరాజు పడక మీది నించి కాలు కిందపెట్టేవాడు కాదు’ అని చెప్పాడు.

‘నిజమే! ఈ పంతులుగారి మాట అంటే ఆయనగారికి మహా నమ్మకం’ అంటూ ఉన్నట్లుండి కన్నీరు పెట్టుకుంది పిచ్చమ్మి.

పరిచయం అయిన క్షణం నుంచీ ఆమెకు సమీపంలో తను గడిపిన ప్రతిక్షణాన్నీ గుర్తు చేసుకున్నాడు వెట్టి. ఆమె ఏడ్చిన సందర్భం ఒక్కటంటే ఒక్కటి కూడా అతని కనులముందు మెదలలేదు. ఎప్పుడు చూసినా నవ్వుతూనో, అరుస్తూనో, పాము మాదిరి పూత్కారం చేస్తూనో ఉండింది ఆమె. కంటి వెంట చిన్నపాటి నీటిబొట్టు రాల్చలేదు.

అటువంటి మనిషి ఇప్పుడు బేల మాదిరి డిప్రెస్ అయిపోయేసరికి, తనకు తెలియకుండానే పిడికిళ్ళు బిగపట్టాడు అతను. పెదవులు బిగించి ముందుకు అడుగు వేయబోతుండగా... వెన్ను తట్టి హెచ్చరించింది వివేకం.

తెలియని ప్రదేశం. పరిచయం లేని మనుషులు. అసలే అనుమానంతో కుతకుతలాడిపోతున్నారు. ఇప్పుడు గనుక తను పిచ్చమ్మి దగ్గరికి పోయినా, సానుభూతి మాటలు ఒక్కటంటే ఒక్కటి మాట్లాడినా పరమచండాలంగా తయారైపోతుంది పరిస్థితి.

గుండెలనిండా గాలి పీల్చుకుని, తలను విదిలిస్తూ తనలోని భావాలను అతి బలవంతంగా అదుముకున్నాడు అతను.

‘జరిగిపోయిన విషయాలను తలచుకుని ఇప్పుడు బాధపడటం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు తల్లీ. జరుగవలసినదేమిటో చూడండి. వీరభోజుడి ఉపాయం ఇది. మిమ్మల్ని అక్కడికి రప్పించి, నయానోభయానో ఈ పెళ్ళికి ఒప్పిస్తారు’ మరోసారి పిచ్చమ్మికి చెప్పాడు రమణయ్య పంతులు.

ఉన్నట్లుండి పక్కకు చూసింది పిచ్చమ్మి. ‘ఇదిగో.. ఒకసారి ఇటు చూడు’ అంటూ పిలిచింది స్పష్టంగా.

ఆ పిలుపు ఎవరికోసమో, రమణయ్య పంతులికి తప్ప, పెద్దమ్మకి, శంకరరెడ్డికి చిటికెలో అర్థం అయిపోయింది.

రక్తం లేనట్టు పాలిపోయింది పెద్దమ్మ మొఖం. అదేపనిగా దారుణమైన ఎండలో తిరిగినట్టు రంగు మారిపోయింది శంకరరెడ్డి వదనం.

ఆశ్చర్యం నిండిన కనులతో ఒకరివంక ఒకరు చూసుకున్నారు ప్రణవి, ఆమె స్నేహితురాలు ప్రత్యూష.

తడుముకోలేదు వెట్టి. తడబడలేదు. తొట్రుపాటు అనేది కలికానికి కూడా తన కదలికల్లో కనిపించకుండా నాలుగు అడుగులు ముందుకు వేసి పిచ్చమ్మి సమీపంలోకి పోయాడు.

‘ప్రయాణం చేసి వచ్చిన నిన్ను అలసట తీరే వరకూ ఇబ్బంది పెట్టకూడదని అనుకున్నాను. కాని పరిస్థితులు తరుముకుంటూ వచ్చేస్తున్నాయ్.. నీ సహాయం కావాలి. చేస్తావా?’ అడిగింది పిచ్చమ్మి.

‘తల్లీ.. నువ్వు చెప్పటం.. నేను చేయటం.. అంతే! ఏం చేయాలి?’ తడుముకోకుండా సమాధానం ఇచ్చాడు అతను.

‘శివారెడ్డి కబురు పంపించిన తర్వాత ఆలస్యం చేయడానికి వీలుండదు. నా బిడ్డ అక్కడికి వెళ్ళి అతనికి కనిపించి తీరాలి. నీడ మాదిరి నువ్వు కూడా వెంటవెళ్ళి, క్షేమంగా వెనక్కి తీసుకురావాలి. పెళ్ళి గిళ్ళి అని ఆ వీరభోజుడు ఏమైనా పిచ్చి మాటలు మాట్లాడితే...’ అంటూ పళ్ళు బిగించింది ఆమె.

‘వద్దు తల్లీ. నువ్వు ఆవేశ పడవలసిన అవసరం ఎంత మాత్రము లేదు. నీ బిడ్డను క్షేమంగా ఇంటికి తీసుకువచ్చే బాధ్యత నాది, ఆ వీరభోజుడి విషయం వరకూ’ అన్నాడు అతను.

‘అదేంటి?’ అతను సగం సగం వాగ్దానం చేస్తున్నట్టుగా గమనించి అనుమానంగా అడిగింది ఆమె.

‘తల్లీ... ఈ గడ్డమీద పుట్టినదానినని నాకు చాలాసార్లు గుర్తు చేశావు. మరి ఇక్కడి కట్టుబాట్లు, పట్టింపులు మర్చిపోయి మాట్లాడితే బాగోదుకదా. ఇంటికి పెద్ద మీ శివారెడ్డి. అతని ఆరోగ్యం ఎలా ఉన్నా అతని మాట శిలాక్షరం. అతనే గనుక

వెట్టి (ది వారియర్)

12

-మధుబాబు

ఈ పెళ్ళి జరిగి తీరాలని పట్టుబడితే, కాదని అనటం నీకు కుదిరే పనికాదు. మీ అమ్మగారు కూడా ఒప్పుకుని తీరవలసిందే. నీ బిడ్డ ఈ గూటి పక్షికాదు తల్లీ. ఆ గూటి చిలక. మర్చిపోకు' ఖచ్చితమైన కంఠంతో చెప్పాడు వెట్టి.

'శభాష్... శభాష్ అబ్బయ్యా! నువ్వు ఎవరివో నాకు తెలియదు. ఉన్న విషయం ఉన్నట్టే కుండ బద్దలు కొట్టేశావ్. చిన్నోడివి కాబట్టి నమస్కారం చేయటం లేదు. ఆశీర్వదిస్తున్నా.. వందేళ్ళు హాయిగా బతుకుతావు' దక్షిణ హస్తాన్ని ఆశీర్వదిస్తున్నట్టు గాలిలోకి ఎత్తుతూ వెంటనే అన్నాడు రమణయ్య పంతులు.

గట్టిగా మెలిపెట్టి ముడిచుట్టుకుని ఉన్న తల కట్టు చెదిరిపోయి మొఖమంతా పరుచుకుంటూ ఉండగా, దారుణమైన పూత్కారం చేస్తూ, కాలనాగు మాదిరి చిందులు తొక్కుతుందని అనుకున్న పిచ్చమ్మి కనీసం కనుబొమలు కూడా కదిలించకుండా మందహాసం చేసింది.

'తెలివైనవాడివని తెలుసు. ఇంత తెలివైనవాడివని మాత్రం అనుకోలేదు. ఇప్పుడు ఏం చేస్తే బాగుంటుందో నువ్వే చెప్పు' మృదుస్వరంతో అడిగింది.

'పంతులు గారూ.... ఎప్పుడు రావాలి వాళ్ళు? తేదీలు ఖరారుచేసి ఉంచారా? లేక మిమ్మల్నే దగ్గరుండి తీసుకురమ్మని చెప్పారా?' రమణయ్య పంతులు కేసి తిరుగుతూ అడిగాడు అతను.

'కబురు అందించమని మాత్రమే చెప్పారు అబ్బయ్య. తేదీలు ఏమీ చెప్పలేదు. వెంటబెట్టుకు రమ్మనమని నన్ను ఆదేశించలేదు' చెప్పాడు రమణయ్య పంతులు.

పెద్దమ్మ వైపు చూశాడు వెట్టి.

తామందరూ అక్కడ ఉండగా, తన బిడ్డ ఉపాయం అడగటానికి అతన్ని దగ్గరికి పిలిచినందుకు ఏమైనా రోషపడి ఉంటే.. ఇప్పుడు మటుమాయం అయిపోయింది ఆ భావం, ఆమె మొఖంలో నుంచి.

'ఏమంటావు శంకరరెడ్డీ?' అంటూ శంకరయ్యను పలుకరించింది.

'తేదీలు ఖరారు కానప్పుడు కాళ్ళు తొక్కుకోవటం దేనికి? మంచిరోజు చూసుకుని మెల్లగా పంపిద్దాం' అన్నాడు అతను.

'ఇదిగో ఇప్పుడే చెపుతున్నా పెద్దమ్మ. నాకు సెలవులు వారం రోజులే. మీరు ఎక్కడికి పంపినా ఈ వారం రోజుల్లోనే జరగాలి. ఆ తర్వాత నన్ను కాలేజీ ఎగ్గొట్టమంటే బాగోదు. గుర్తుపెట్టుకోండి' ఉన్నట్లుండి పెద్దకంఠంతో ఎనౌన్స్ చేసింది, అంతవరకూ పెదవులు కూడా కదల్చకుండా మౌనంగా కూర్చుని ఉన్న ప్రణవి.

చిన్నగా నవ్వాడు రమణయ్య పంతులు. 'చిన్నమ్మ.. నీ స్థాయికి తగినట్టు మాట్లాడావు. చాలా బాగుంది' అంటూ కుర్చీలోంచి లేచి పెద్దమ్మకు నమస్కారం చేశాడు. 'సెలవిప్పిస్తే వెళ్ళి వస్తాను తల్లీ' అన్నాడు

జరిగిన కథ

తనను తిరిగి బానిసగా మార్చాలని ప్రయత్నం చేస్తున్న గూండా ముఠాలకు కనిపించకుండా తప్పించుకుతిరుగుతూ ఉంటాడు వెట్టి. నాగదేవతగా చెప్పుకుంటున్న ఒక అమ్మి వెట్టికి పరిచయమవుతుంది. గూండాల చేతికి చిక్కకుండా అతన్ని కాపాడుతుంది ఆ అమ్మి. ఆమె తెగువ, చాకచక్యాలకు అబ్బురపడతాడు వెట్టి. వెట్టిని తన కొడుకుగా భావించి తన ఇంటికి తీసుకెళుతుంది ఆ అమ్మి. వెట్టికి ప్రత్యేకమైన గది కేటాయించి మర్యాదలు చేయాలని తన కుటుంబీకులకు చెబుతుంది.

ఆ తర్వాత......

వినయంగా.

'ఇప్పుడే వచ్చి అప్పుడే వెళ్ళటం ఏమిటి? దగ్గిర్లో దాపులో ఉన్నదా ఆ కదిరి? ఏకబిగిన చక్కర్లు కొట్టటానికి నువ్వు పిల్లకాయవి కాదు. రేపు ఉదయం వెళ్ళవచ్చు' వెంటనే అన్నది ఆమె.

'లేదు తల్లి. శివారెడ్డి మరీ మరీ చెప్పాడు. ఇట్టా వెళ్ళి అట్టా వచ్చేయమని. ఆలస్యం చేస్తే నొచ్చుకుంటాడు' అంటూ భుజం మీది ఉత్తరీయం సర్దుకుని ముఖద్వారం కేసి బయలుదేరాడు.

ఉన్నట్లుండి తను కూడా కదిలాడు శంకరరెడ్డి. 'పంతులు గారూ, మీరు వచ్చింది ఈ ఒక్కపని మీదేనా, ఇంకేదయినా ఉన్నదా?' అని అడుగుతూ.

ముఖద్వారాన్ని అధిగమించి, విశాలంగా ఉన్న ఖాళీ స్థలంలో నిలబడుతూ మొఖాన్ని చేతులతో అద్దుకున్నాడు రమణయ్య పంతులు.

'జయమ్మ చెప్పాపెట్టకుండా ఇంట్లోనుంచి పారిపోయిందనే వార్త ఆ వీరభోజుడికి తెలిసింది. విషయం ఏమిటో తెలుసుకోవాలని అతనే శివారెడ్డి చెవులు కొరికాడు. శివారెడ్డి సంగతి మీకు తెలుసు. పొరపాటున కూడా అతని మాటను కాదనడు' చిన్న కంఠంతో చెప్పాడు.

'మరి ఇప్పుడు శివారెడ్డికి ఏమని చెప్పబోతున్నారు?' రెట్టించాడు శంకరరెడ్డి.

'ఆ తల్లి ఇంట్లోనే ఉన్నదని చెపుతాను. నిజం అదే కూడా. రేపు తనే స్వయంగా వచ్చి హాజరు వేయించుకుంటే ఆ తంపీలమీద చేయగలిగింది ఏమీ ఉండదు' అన్నాడు రమణయ్య పంతులు.

'ఇంట్లోనే ఉన్నదని చెపితే నమ్ముతాడా శివారెడ్డి?'

'వీరభోజుడు ఇంకెవర్నో పంపించబోతుంటే శివారెడ్డి అతన్ని కాదని నన్ను పంపించాడు. నా మాటల మీద నమ్మకం ఉండబట్టే కదా ఆ పని చేసింది? నమ్మకం లేకపోతే నన్ను కదలమని చెప్పి ఉండేవాడు కాదుగదా!'

ఆపైన ఏం మాట్లాడాలో తెలియలేదు శంకరరెడ్డికి. మౌనంగా ఉండిపోయాడు. దూరంలో ప్రహరీ గేటు దగ్గర ఆగి ఉన్న కారుకేసి చేయి ఊపబోయి ఆఖరి క్షణంలో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు రమణయ్య పంతులు.

'జయమ్మతో మాట్లాడిన అబ్బాడు ఎవరు?' అని అడిగాడు.

గట్టిగా నిట్టూర్చి, అతనిచేయి పట్టుకుని, ఆ భవంతికి పక్క భాగంలో ఉన్న ఒక పున్నాగచెట్టు కిందికి తీసుకుపోయాడు శంకరరెడ్డి.

సాయం సమయాల్లో తీరుబడిగా వచ్చి కూర్చునేందుకు వీలుగా చెట్టు మొదట్లో నిర్మించబడి ఉంది ఒక నల్లరాతి గట్టు. పంతులుగారిని ఆ గట్టుమీద కూర్చోబెట్టి, పిచ్చమ్మిని గురించిన విశేషాలన్నిటినీ వివరంగా అతనికి చెప్పాడు.

'ఏమని అనుకోవాలో, ఎలా అర్థం చేసుకోవాలో తెలియక తలలు పగల గొట్టుకుంటున్నాం. ఈ వార్త శివారెడ్డి చెవికి చేరితే పరిణామాలు ఎలా ఉంటయ్యోనని ఒకటే మధనపడిపోతున్నాం' అన్నాడు ఆఖర్లో.

'తెలిసిపోయింది శంకరయ్య' అన్నాడు రమణయ్య పంతులు.

పొలం గట్టు మీద నడుస్తుంటే.. ఒక్కసారిగా తాచుపాము పాదాల దగ్గిర ప్రత్యక్షం అయినట్టు అదిరిపడ్డాడు శంకరయ్య.

'శివారెడ్డికి కాదు... వీరభోజుడికి' చిన్నగా నవ్వుతూ అతని భుజం మీద చెయ్యివేసి చెప్పాడు రమణయ్య పంతులు.

'తనే స్వయంగా నాకు చెప్పాడు. అతనెవరో ఏమిటో వాకబు చేయమన్నాడు' అని కూడా అన్నాడు.

'అతనికి తెలిస్తే శివారెడ్డికి కూడా తెలిసిపోయినట్లే కదా' నీరసంగా అన్నాడు శంకరయ్య.

తల అడ్డం తిప్పాడు రమణయ్య పంతులు.

'ఈ వ్యవహారం వల్ల తనకు ఏదైనా ఉపయోగం ఉంటుందని వీరభోజుడు భావిస్తే శివారెడ్డి చెవులకు చేరనీయడు. తనే ఉపయోగించుకుంటాడు'.

చిరాకుగా తల విదిలించాడు శంకరయ్య. 'ఇప్పుడు మమ్మల్ని ఏం చేయమని మీ సలహా?' అని అడిగాడు.

'ఆ కదిరిస్వామి మీద నమ్మకం పెట్టుకోండి. తప్పుచేసిన వాళ్ళని ఆయన వదిలిపెట్టడు. చేయని వాళ్ళమీద ఈగ కూడా వాలనీయడు. ధైర్యంగా ఉండండి' అన్నాడు రమణయ్య పంతులు.

'ఏం ధైర్యంగా ఉండటమో ఏమిటో.. చెమటలు పట్టేస్తున్నాయి. నీడ పట్టున హాయిగా ఉండవలసిన ఆ తల్లి తలరాత ఇట్లా తయారవుతుందని ఏ మాత్రం అనుమానం వచ్చినా, అసలు మీ కదిరి సంబంధం చేసుకునే వాళ్ళమే కాదు. బండలైపోయింది బిడ్డబతుకు' స్వల్పంగా చెమర్చిన కన్నులను షర్టు భుజానికి అద్దుకుంటూ గద్గదస్వరంతో అన్నాడు శంకరరెడ్డి.

'కాయితాల మీద రాసిన రాతలు తేలికగా చెరిపేయవచ్చు శంకరయ్య. తలమీద రాసినవి చెరపటం ఎవరి తరమూ కాదు. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను' గట్టుమీది నుంచి లేస్తూ అన్నాడు రమణయ్య పంతులు.

'ఏమిటది?' ఆశగా అడిగాడు శంకరయ్య.

'ఏదో మనసులో పెట్టుకుని మా కదిరిస్వామి ఇట్టాంటి పని చేయించాడు. దానికి వెనకాల ఏదో ప్రయోజనం ఉండే ఉంటుంది. అదేమిటో స్పష్టంగా తెలిసేటంతవరకూ మనం ధైర్యంగా ఉండాలి. అంతే' అంటూ గేటువేసి తల ఊపాడు రమణయ్య పంతులు. బర్రుబర్రుమని మోతలు చేస్తూ వేగంగా వచ్చి ఆగిన కార్లో కూర్చుని శంకరయ్యకు చేయి ఊపాడు.

●●●

'హల్లో... రావచ్చా లోపలికి?' తియ్యటి కంఠం ఒకటి బిగ్గరగా పిలిచేసరికి ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు వెట్టి.

ఒక్క క్షణం పాటు తాను ఎక్కడ ఉన్నదీ తెలియలేదు అతనికి. కనిపించిన మరుక్షణం మీదపడి కాళ్ళు, చేతులు విరిచేసే పగవాళ్ళు తన వెనుక వస్తున్నారన్న మాట మరిచిపోయి.. ఒళ్ళు తెలియకుండా నిద్రపోయినందుకు తనను తను నిందించుకుంటూ గబుక్కున మంచం దిగాడు.

కటిక నేల మీదనో, కొండగట్టు మీదనో పడుకుని ఉన్నట్టు ఫీలింగ్.. మెత్తటి దూది పరుపు మీద పడుకున్న సంగతి మతిమరుపు. కాళ్ళు నిలదొక్కుకోవటం కష్టమై తూలి ముందుకు పడిపోబోయి, ఏదో తలరాత తిన్నగా ఉండటం వల్ల నిఠారుగానే ఉండిపోయాడు.

'హల్లో.. కొత్తబ్బాయ్. పొద్దుపొడిచి మూడున్నర గంటలు అయింది. ఇంకో పది నిమిషాలు ఆలస్యం చేశావంటే పెద్దమ్మకి తెలిసిపోతుంది. పెద్దమ్మకి తెలిసిందంటే నీ పని అయిపోతుంది. లేచావా? లోపలికి రావచ్చా?' తిరుపతి కొండమీది నించి కింద పడే సన్నపాటి జలపాతం మాదిరి ఆగి ఆగి వినవచ్చిందా పిలుపు, మరోసారి.

పిచ్చమ్మితో కలిసి ప్రయాణం చేసినప్పుడు ధరించి ఉన్న ప్యాంటు షర్టు వదిలి పెట్టలేదు

ఎలాగైనా సరే కదిరి ఎస్టేటును కాజెయ్యాలనుకున్నాడు గుంటనక్కలాంటి ఆ మనిషి. ఎస్టేటు యజమాని చావుబతుకుల్లో ఉన్నాడు. అతడుపోతే వారసురాలు అతడి సవతి చెల్లెలే. ఆమెను తన కొడుక్కి కట్టబెట్టాలనుకున్నాడు గుంటనక్క మనిషి. ఆమెను మభ్యపెట్టి రప్పించేందుకు రాయబారమంపాడు. ఈ ప్లాను కనిపెట్టింది పెద్దమ్మ. ఐనా భయపడకుండా కూతురును, మనవరాలిని పంపింది. కండలు తిరిగిన వెట్టి వాళ్ళకు తోడు వెళ్ళాడు!

కోడలి మీద మామ కోపం

కోడలు అంటే ఐశ్వర్యారాయ్, మామ అంటే బిగ్‌బీ అమితాబ్ బచ్చన్. కోడలు ఐశ్వర్యారాయ్ మీద బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ ఎప్పుడూ ఆంక్షలు పెట్టలేదు. పైపెచ్చు ఎంకరేజ్ కూడా చేసేవాడట! అలాంటిది ఇప్పుడు కోడలు మీద అమితాబ్ కొద్దిగా కోపంగా ఉన్నాడని బాలీవుడ్ జనాలు అంటున్నారు. దానికి ఓ కారణం ఉంది. ఐష్ ఎన్నడూ లేని విధంగా రణబీర్‌తో కొన్ని ఇంటిమేట్ సీన్లలో నటించింది. ఆ విషయం తెలుసుకున్న అమితాబ్ ఐష్ మీద కోపంగా ఉన్నాడట! కాకపోతే బహిరంగంగా కోప్పడ్డానికి పెద్దరికం అడ్డు వచ్చి మౌనంగా ఉండిపోయాడట! కొడుకు సినిమాల మీద కానీ, కోడలు సినిమాల మీద కానీ అప్పుడప్పుడు ట్వీట్లు చేస్తుంటాడు అమితాబ్. అలాంటిది ఐష్ తాజా సినిమా గురించి ఒక్క మాటంటే ఒక్క మాట కూడా మాట్లాడడం లేదట! 'కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు?' అన్న చందంగా మొగుడు అభిషేక్‌కి లేని అభ్యంతరం మామకు ఎందుకు? అని సెటైర్లు వేస్తున్నారు బాలీవుడ్ జనాలు.

సంబరంలో రాశిఖన్నా

రాశి సినిమాలేవీ ప్రస్తుతానికి సూపర్ డూపర్ హిట్ కాలేదు కదా? సంబరాలు ఎందుకు చేసుకుంటోంది? అన్న అనుమానం వస్తోందా? దానికీ ఓ కారణం ఉంది. రాశి ఈ రంగంలోకి వచ్చినప్పటి నుంచి కోలీవుడ్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అడపా తడపా వచ్చినా మంచి అవకాశాలు కాదంటూ వాటిని వదులుకుంది. ఇప్పుడు కోలీవుడ్‌లో ఓ సినిమా ఒప్పుకుందట! కథ చెప్పగానే విపరీతంగా నచ్చేసి ఓకే చెప్పేసిందట! టాలీవుడ్‌కి వచ్చి ఇక్కడ భాష నేర్చుకుని ఓ ఇల్లు కొనుక్కున్న చందంగా కోలీవుడ్‌లో కూడా చకచకా తమిళం నేర్చేసుకుని అక్కడ కూడా ఓ ఇల్లు కొనేస్తుందేమో అంటున్నారు సినీ జనాలు.

అతను. అలాగే పడుకుని నిద్ర పోయాడు. నలిగిపోయిన ఆ దుస్తుల్ని సరిచేసుకుంటూ గబగబాపోయి పెంకుటింటి తలుపులు తెరిచాడు.

'హలో, గుడ్ మార్నింగ్..' జాజిమల్లి మాదిరి స్వచ్ఛంగా నవ్వుతూ పలకరించింది, గుమ్మం అవతల నిలబడి ఉన్న ప్రణవి.

ఆమె వెనుకే ఉన్నది ప్రత్యూష. పెద్ద ఎయిర్ బ్యాగ్ నొకదాన్ని పట్టుకుని.

'రాత్రికి రాత్రి నీకు సరిపడే డ్రస్‌లు ఒక ఆరు జతలు తెప్పించాడు మా నాన్న. నీకు ఇచ్చిపోదామని వచ్చాం' బ్యాగ్ ముందుకు జాస్తూ తను కూడా తియ్యగా చెప్పింది ఆమె.

అంతకుముందు పిచ్చమ్మి, శంకరరెడ్డికి చెప్పిన మాటలు వెంటనే గుర్తుకు వచ్చి చిన్నగా నవ్వుతూ ఆ బ్యాగ్‌ని అందుకున్నాడు అతను.

'థాంక్స్ గాని, కృతజ్ఞతలు గాని చెప్పే అలవాటు లేదా నీకు? కనీసం లోపలికి రమ్మని పిలవటం కూడా చేయలేవా?' నడుము మీద చేతులు వేసుకుంటూ అడిగింది ప్రణవి.

మళ్ళీ ఇంకోసారి నవ్వాడు అతను. 'ఇది మీ పరగణా. మీ ఇల్లు. రమ్మనటానికి, వద్దని అనటానికి నాకు ఎటువంటి అధికారం లేదు. రండి' అంటూ పక్కకు జరిగి లోపలికి చేయి చూపించాడు.

చినిగిపోయిన దుస్తులతో, చెమటలు పట్టిన శరీరంతో అంతకుముందు ఒకసారి పిచ్చమ్మి అతన్ని చూసి ఎలా ముక్కు మూసుకున్నదో, ఇప్పుడు అలాగే చేసింది ఆమె.

'లోపలికి రమ్మని పిలిచే అలవాటు ఒక్కటే కాదు. మీకు స్నానం చేసి శుభ్రంగా ఉండే అలవాటు కూడా లేదు. ఇంకో రెండు నిమిషాలు ఇక్కడే ఉంటే ఊపిరి ఆడక చచ్చిపోతాం మేం' అంటూ వచ్చిన దారినే ఇంటి బయటికి పరిగెత్తలేదు. దగ్గర్లోనే కనిపించిన ఒక కుర్చీలో కూర్చుంది.

లోపలికి వచ్చిన తర్వాత ఒక్క మాట కూడా మాట్లాడలేదు ప్రత్యూష. పెద్దపెద్ద కళ్ళు ఇంకా పెద్దవి చేసి ఆ ఇంటినంతా కూలంకషంగా పరిశీలిస్తూ నిలబడింది.

'చిన్నమ్మగారు ఏం తీసుకుంటారు? కాఫీ, టీ, బోర్నవిటా, హార్లిక్సు?' ఎయిర్‌బ్యాగ్‌ని ఒక పక్కన పెడుతూ అడిగాడు అతను.

'నా పేరు ప్రణవి. చిన్నమ్మ కాదు.. కాదు.. అసలే కాదు. బాగా గుర్తుపెట్టుకో' అంటూ 'చంచలమ్మా' అని బిగ్గరగా పిలిచింది ప్రణవి.

'వస్తున్నానమ్మా.. వచ్చేస్తున్నా' అంటూ వినబడింది వెలుపలి నుంచి.

అందమైన ట్రేలో మూడు కప్పులు పెట్టుకుని ప్రత్యక్షం అయింది పనిమనిషి చంచలమ్మ.

'నీ మొఖం చూస్తే పాలు, హార్లిక్సు తాగేవాడి మాదిరిగా కనిపించటం లేదని చిన్నమ్మ చెప్పింది. కాఫీ తీసుకు వచ్చాను' అంటూ ఒక కప్పు అతని చేతికి అందించి, మిగిలిన రెండు ఆ బిడ్డలకు ఇచ్చింది ఆమె.

'ఈమెగారి పేరు చిన్నమ్మ కాదట... ప్రణవమ్మట..' సెగలు వెలువరుస్తున్న కాఫీ సిప్ చేస్తూ అన్నాడు అతను.

'అమ్మో... అలా పిలిస్తే పెద్దమ్మ నా పీక పిసికి చంపేస్తుంది. త్వరగా తాగి కప్పులు ఇచ్చేయండి. అవతల నాకు బోలెడు పనులున్నాయ్' స్పీడ్‌గా చెప్పింది చంచలమ్మ.

ప్రణవి నొసలు ముడివేసి తనవంక కోరగా చూస్తుందని అనుకున్నాడు అతను. కాని అటువంటి పనేదీ చేయలేదు.

'ఆ పిలుపు వినీవినీ బోరుకొట్టేసింది. కనీసం నువ్వయినా వేరేగా పిలుస్తావని అనుకున్నాను' అంటూ కప్పు చంచలమ్మ చేతికి ఇచ్చివేసింది.

'చూడు చంచలమ్మ, నువ్వు వెంటనే చీపురు తీసుకువచ్చి ఈ మఠాన్ని శుభ్రం చేయి.. దుమ్మే దుమ్ము ఎక్కడ చూసినా.. గొడ్లపాక మాదిరిగా ఉంది..' తన కప్పు కూడా ఆమెకు అందిస్తూ ఆర్డర్ ఇచ్చింది ప్రత్యూష.

'బాత్‌రూమ్‌లో నీళ్ళున్నాయో లేదో చూడు. ఆ బ్యాగ్‌లో సబ్బుంది. తీసుకుపోయి అక్కడ పెట్టు' అని కూడా చెప్పింది.

చంచలమ్మ కంటే ముందు తనే కదిలి ఎయిర్ బ్యాగ్ ఓపెన్ చేశాడు అతను. వెంటనే కనిపించిన సబ్బు, టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్ బయటికి తీశాడు.

'నువ్వు స్నానం చేసి రెడీ అయితే టిఫిన్ చేసి అలా ఊరెమ్మట తిరిగి వద్దాం. ఇంట్లో కూర్చుంటే ఏమీ తోచటం లేదు..' అంటూ కుర్చీలోంచి లేచింది ప్రణవి.

'ఎయిర్‌బ్యాగ్‌లో ఒక ఆయింట్‌మెంట్ ట్యూబ్ కూడా ఉంది. నీ ఒంటిమీది దెబ్బలకి మంచిగా పని చేస్తుంది' అని చెపుతూ ఆమెను అనుసరించి తాను కూడా వెలుపలికి వెళ్ళిపోయింది ప్రత్యూష.

తనకు ఆయింట్‌మెంట్‌తో చాలా అవసరం ఉన్నదని ఆమెకు ఎవరు చెప్పారో అతనికి కొంచెంగా కూడా అర్థం కాలేదు. బాత్‌రూమ్‌లోకి పోయి స్నానం చేయటానికి సిద్ధం అవుతూండగా అవగతం అయింది.

చందనం స్మగ్లర్లతో తలపట్లు పడుతున్నప్పుడు మొత్తం మూడుచోట్ల చీరుకుపోయాయి ముంజేతులు. ప్రమాదకరం కాకపోయినా, నెత్తురు చిమ్మి కొంచెం వికృతంగానే కనిపిస్తున్నాయి.

పిచ్చమ్మి గమనించలేదు ఆ గాయాల్ని. ఎదుట పడిన తర్వాత పెదవులు విప్పి ఒక్కమాట కూడా మాట్లాడని ఆమె చిటికెలో గమనించేసింది.

●●●

'ప్లేటువంక వట్టి చూపులు చూస్తూ ఎంతసేపు కూర్చుంటావు తల్లీ? వేడి చల్లారితే రుచి తగ్గిపోతుంది. త్వరగా తిను' ఒళ్ళో చేతులు పెట్టుకుని డైనింగ్ టేబిల్ ముందు విగ్రహం మాదిరి కూర్చున్న పిచ్చమ్మిని పలకరించింది పెద్దమ్మ.

'తను కూడా వస్తాడు కదా, వచ్చిన తర్వాత తింటాను' ముక్తసరిగా చెప్పింది పిచ్చమ్మి.

తన వెనుక నిలబడిన శంకరరెడ్డి వైపు ఆవేదనగా చూసింది పెద్దమ్మ.

'వాడు నాకు బిడ్డలాంటివాడు. అర్థం పర్థంలేని అనుమానాలతో తలలు పగలగొట్టుకోకండి' తల ఎత్తి వారివైపు చూడకుండానే గంభీరంగా అన్నది పిచ్చమ్మి.

'ఎంత బిడ్డలాంటి వాడైనా అదేపనిగా వెంటబెట్టుకు తిరిగితే నలుగురూ ఏమని అనుకుంటారో ఆలోచించావా? అడగలేక అడగలేక అడుగుతున్నట్టుగా అడిగింది పెద్దమ్మ.

'నా గురించి మాట్లాడుకునే వాళ్ళను గురించి నేను పట్టించుకోను. మీరు కూడా వదిలేయండి. ఇక ముందు జరగాల్సింది ఏమిటో చూడండి' అన్నది పిచ్చమ్మి.

'అడుగో వచ్చేస్తున్నాడు. నువ్వు తినటం మొదలు పెట్టవచ్చు తల్లీ' సడన్‌గా ఆ సంభాషణకు అడ్డు తగిలాడు శంకరరెడ్డి.

అప్పటికప్పుడు తెప్పించినా, ఖరీదైన దుస్తుల్నే తెప్పించాడు అతను. నిగనిగ మెరుస్తున్న జీన్స్

ప్యాంటులో, బైట్‌గా ఉన్న కాటన్ షర్టులో చాలా స్మార్ట్‌గా కనిపిస్తున్నాడు వెట్టి. చకచకా అడుగులు వేస్తూ లోపలికి వచ్చి పెద్దమ్మకు నమస్కారం చేశాడు.

'కూర్చో. ముందు టిఫిన్ చేయి' అందరికంటే ముందుగా అతనికి చెప్పింది పిచ్చమ్మి.

'కూర్చో అబ్బయ్యా. కూర్చో' అంటూ చంచలమ్మను పిలువబోయాడు శంకరరెడ్డి.

'అబ్బయ్య వస్తున్నాడని చిన్నమ్మ ఎప్పుడో చెప్పింది. నేను సిద్ధంగానే ఉన్నా' అంటూ అందమైన ప్లేటు తీసుకువచ్చి వెట్టి ముందు పెట్టింది చంచలమ్మ.

'టిఫిన్ చేసిన తర్వాత ఊరెమ్మట తిరిగొద్దామని ప్రణవి నీకు చెప్పిందా?' తన ప్లేటు మీది నుంచి దృష్టిని మరలించకుండా అడిగింది పిచ్చమ్మి.

'నీకు ఎలా తెలిసింది తల్లీ?' ఆశ్చర్యంగా అడిగాడు అతను.

'నీకు ఎప్పుడో చెప్పాను. నా చెవులు మహా షార్పు' అంటూ పల్వరుస బయటికి కనిపించేటట్లు నవ్వింది ఆమె. 'అది నా కూతురు. నీ దగ్గరికి వచ్చే ముందే ప్రత్యూషతో చెప్పింది. నేను విన్నాను' అన్నది.

'ఊరెమ్మట తిరగటాలు అవీ ఇప్పుడు వద్దు తల్లీ. ముందు ఆ కదిరి ప్రోగ్రాం పూర్తి చేసుకోవటం చాలా బాగుంటుంది' వెంటనే ఆ సంభాషణలో తల దూర్చాడు శంకరరెడ్డి.

'అందుకే ఇందాక అడిగాను. అడిగినప్పుడు మాట్లాడలేదు' అంటూ వెట్టివైపు చూసింది పిచ్చమ్మి. 'కదిరి వెళ్ళి రావాలి. సిద్ధంగా ఉండు. చిన్నతల్లిని జాగ్రత్తగా తీసుకుపోయి తీసుకురా' అని చెప్పింది.

'నేను తీసుకుపోయి తీసుకురావటం ఏమిటి తల్లీ. మీరు రావటం లేదా?' ఆశ్చర్యం, ఆందోళన నిండిన కంఠంతో అడిగాడు అతను.

'నేను రాను. శంకరరెడ్డి వస్తాడు'.

'అదేంటి తల్లీ. మిమ్మల్ని కూడా రమ్మనమని అక్కడినుంచి కబురు...' అంటూ సడన్‌గా మాట మింగేశాడు అతను.

తల ముందుకు వంచి ఆమె కోరగా చూడడం అందుకు కారణం. క్షణం కూడా ఆలస్యం చేయకుండా తల వంచి నమస్కారం చేస్తున్నట్టుగా కదిలించాడు.

'తల్లీ... నువ్వు కూడా వెళ్ళటం బాగుంటుంది' అన్నాడు శంకరరెడ్డి.

వెట్టి తలవంచి అభివాదం చేస్తున్నట్టు కదిలించే సరికి, తన భావాలను అదుపులో పెట్టుకోగలిగింది పిచ్చమ్మి.

'నేను వెళితే వ్యవహారం నాన్పటం కుదరదు. తప్పుకోవటమో, ఒప్పుకోక పోవటమో వెంటనే తేలిపోతుంది. అది మంచిది కాదు. నేను వెళ్ళకపోతే, ఆలోచించుకోవటానికి అవసరమైన టైము ఉంటుంది' ఓపికగా వివరించి చెప్పింది.

తన కుర్చీలో నుంచి చటుక్కున లేచి కూతురి దగ్గరికి పోయింది పెద్దమ్మ. బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకుంది. 'ఇన్ని తెలివితేటలున్నదానివి. ఉండుండి వేరేగా మాట్లాడతావు. నిన్ను అర్థం చేసుకోవటం చాలా కష్టమే తల్లీ' గద్గదస్వరంతో అన్నది.

'ఇప్పుడు చెప్పినవి నా మాటలు. నా సొంతం. వేరేగా మాట్లాడేవి నావి కాదు. నాగమ్మ తల్లివి! తను మాట్లాడించేవి!' అన్నది పిచ్చమ్మి.

జలజలా బుగ్గల మీదికి వచ్చేశాయి పెద్దమ్మకి కన్నీళ్ళు. పమిటె కొంగును నోటికి అడ్డం పెట్టుకుని పరిగెత్తుతున్నట్లుగా వెళ్ళిపోయింది తన గదిలోకి.

తలవంచుకుని ఆ గదిలో నుంచి బయటికి వెళ్ళిపోయాడు శంకరరెడ్డి.



•••

రాజభవనం వంటి పెద్ద బిల్డింగ్‌లోకి అడుగు పెట్టి, శివారెడ్డికి సంబంధించిన గదిలోకి తొంగి చూసిన మరుక్షణం అర్థం అయిపోయింది వెట్టికి, అతన్ని పట్టి పీడిస్తున్న వ్యాధి ఎటువంటిదో.

బెలూన్ మాదిరి ఉబ్బిపోయి ఉంది అతని శరీరం. ఒంట్లో రక్తమంతా మటుమాయం అయిపోయినట్లు తెల్లగా పాలిపోయి కనిపిస్తున్నాడు.

'కిడ్నీలు రెండూ కొట్టేసినయ్. ఎప్పటికప్పుడు నెత్తురు శుభ్రం చేస్తూ ఉండాలి. ఖర్చు ఒక లెక్కలోది కాకపోయినా, ఆ బాధ పగవాడికి కూడా రాకూడదు. నరకం చూస్తున్నాడు' వెట్టి వెనకాల నిలబడి చిన్న కంఠంతో చెప్పాడు, అతన్ని పరిచయం చేయటానికి వెంట వచ్చిన రమణయ్య పంతులు.

అందరికంటే ముందుగా లోపలికి వెళ్ళాడు శంకరయ్య. రెండే రెండు నిమిషాల్లో ప్రణవిని పిలిచాడు. ప్రత్యూష తన వెనుక నడుస్తూ ఉండగా లోపలికి పోయింది ఆమె.

'ఏరా... ఎలా ఉన్నావు? బాగా చదువుకుంటున్నావా?' గుసగుసలాడినట్టు చిన్న కంఠంతో ఆప్యాయంగా అడిగాడు, బెడ్‌మీద నాలుగు పిల్లోలకు ఆనుకుని కూర్చున్న శివారెడ్డి.

'నేను బాగానే చదువుకుంటున్నా. నీ ఆరోగ్యం ఎలా ఉందన్నా?' బెడ్ పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంటూ అడిగింది ఆమె.

'చూస్తున్నావు కదా. చాలా బాధగా ఉందిరా. భరించటం చాలా కష్టం. అమ్మ రాలేదేమిటి?' అడిగాడు అతను.

'మొన్న దుర్గన్నపల్లిలో ఉండే గుడికి వెళ్ళి వచ్చింది. వద్దు వద్దన్న కొద్దీ మా సబ్బిరెడ్డితో కలిసి అడవిలో చక్కర్లు కొట్టింది. ఒకటే జలుబు. అదే పనిగా తుమ్ములు. వాటన్నిటినీ నీకు అంటిస్తే ప్రమాదమని ఆగిపోయింది' తడుముకోకుండా, కనురెప్పలు కూడా కదిలించకుండా చెప్పింది ప్రణవి.

ఆ గది ద్వారం దగ్గర నిలబడి ఉన్న వెట్టి పక్కకు తిరిగి తనలో తను నవ్వుకున్నాడు. చూసి రమ్మంటే కాల్చి వచ్చే రకం ఆ ప్రణవి. ఎటువంటి ఇల్‌నెస్‌తో బాధపడుతున్న వారైనా, దగ్గు జలుబులతో బాధపడుతున్న వారిని తమ దగ్గరికి రానీయటం జరగదని చెప్పాడు తను ఆమెకు, అక్కడికి వస్తున్న సమయంలో. దగ్గు, జలుబులకు తుమ్ముల్ని కూడా కలిపేసింది తను. అవి రావటానికి కారణాన్ని చాలా కన్విన్సింగ్‌గా చెప్పింది.

'అయ్యో పాపం.. ప్రమాదకరం కాకపోయినా చాలా ఇబ్బందిగా ఉంటుంది' జాలిగా చూస్తూ చెప్పాడు శివారెడ్డి. 'దుర్గన్నపల్లి నుంచి ఎవర్నో వెంట బెట్టుకు వచ్చిందని తెలిసింది. ఎవరతను?' మాటలో మాటగా అడిగేశాడు.

పాదాల కింద ఉన్న ఫ్లోరింగ్ అటూ ఇటూ కదులుతున్న అనుభూతి కలిగింది వెట్టికి. తన గురించి ఎవరికీ తెలియకముందే తనంతట తానుగా అక్కడికి వచ్చి అటెండెన్స్ వేయించుకుంటే ఎటువంటి ప్రాబ్లం ఉండదని అనుకోవటం జరిగింది. ఆల్‌రెడీ తెలిసిపోయింది అతనికి, పాజిటివ్ గానో, నెగెటివ్ గానో-

మొఖం మీద ప్రత్యక్షమైన చెమట బిందువుల్ని, శంకరరెడ్డి తెప్పించి ఎయిర్‌బ్యాగ్‌లో పెట్టించిన హ్యాండ్‌కర్చీఫ్‌తో అద్దుకోవటం మొదలుపెట్టిన అతన్ని చూసి చిన్నగా నవ్వాడు రమణయ్య పంతులు.

'శంకరరెడ్డి నీ గురించి తనకు తెలిసినవన్నీ నాకు చెప్పేశాడు. చందనం స్మగ్లర్లను చావబాది నువ్వు సబ్బిరెడ్డికి హెల్ప్ చేసిన సంగతి నాకు బాగా నచ్చింది. ఆ మాటల్నే ఎందుకయినా మంచిదని నేను శివారెడ్డి చెవుల్లో ఊదా. నీ దమ్ము ఎటువంటిదో తెలిసిన సబ్బిరెడ్డి నిన్ను జయమ్మకి, చిన్నమ్మకి కాపలాగా వెంట పంపించాడని చెప్పాను' చకచకా చెప్పేశాడు.

గుండెలమీది నుంచి కొండంత బరువు దిగిపోయినట్టు తేలికగా నిట్టూర్చి నిదారుగా నిలుచున్నాడు వెట్టి.

'దుర్గన్నపల్లి నుంచి అమ్మ వెంట వచ్చినతను మన సబ్బిరెడ్డికి బంధువు అవుతాడన్న! నాకు అన్నయ్య వరసేనని అమ్మ చెప్పింది' శివారెడ్డి అడిగిన మాట విన్న వెంటనే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా, పూర్తి కాన్ఫిడెన్స్‌తో బుకాయించేసింది ప్రణవి. అంతటితో ఆగలేదు. పక్కకు తిరిగి చెయ్యి ఊపింది.

మరోసారి గుబగుబలాడుతున్న గుండెల్ని చిక్కబట్టుకుంటూ, గదిలోకి ఎంటర్ అయ్యాడు వెట్టి.

'ఎంతవరకూ చదువుకున్నావ్?' చూసీ చూడటంతోటే షార్ప్‌గా అడిగాడు శివారెడ్డి. తడుముకోకుండా ఉండటానికి విఫల ప్రయత్నం చేశాడు వెట్టి.

(ఇంకావుంది)

లలితా వైభవం!!

అరుణాం కరుణా తరంగితాక్షీం
ధృతపాశాంకుశ పుష్పబాణచాపాం
అణిమాదిభిరావృతాం మయూఖై
అహమిత్యేవ విభావయే భవానీం!

చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో, కుడివైపు లక్ష్మీదేవి, ఎడమవైపు సరస్వతీదేవి సేవలు చేస్తుండగా భక్తులను అనుగ్రహిస్తుంది లలితాదేవి. దుఃఖ దారిద్ర్యాలను తొలగించి సకల ఐశ్వర్యాభీష్టాలను సిద్ధింపజేస్తుంది. అమ్మ శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, లయ రూపిణి. ప్రతి ప్రాణిలో, ప్రతి క్షణంలో, ప్రతి కణంలో, ప్రతి కిరణంలో తల్లి శక్తి వ్యక్తమవుతుంది.

శ్రీలలితా పరమేశ్వరీదేవిని గూర్చి బ్రహ్మాండ పురాణం వివరించింది. జగన్మాత గొప్పదనం వర్ణిస్తూ హయగ్రీవుడు అగస్త్య మహర్షి కోరికపై లలితా నామాలను చెప్పాడు. అదే లలితా సహస్రం. వాటిని రహస్య నామ సహస్రం అన్నాడు. ఇందులో ప్రతి ఒక్క నామాన్ని నిశితంగా పరిశీలించి చూస్తే లలితాతత్వం తెలుస్తుంది. దేవీ నవరాత్రులలో ప్రతిరోజు లలితా సహస్రనామ పారాయణ చేయడంవల్ల ఆ తల్లి సంపూర్ణాను గ్రహం పొందగలుగుతాం.

స్తోత్ర ఆవిర్భావం

ఆ దేవీ నామాలలో ప్రతి ఒక్కటీ ఆ జగన్మాత సాధించిన విజయాలకు చిహ్నాలే. ఆ తల్లి సాధించిన విజయాలను, ఆ సందర్భాలను వివరించేదే ఈ స్తోత్రం. ఇదొక సమాధానం అయితే సాక్షాత్తూ లలితాదేవి అనుగ్రహం చేత ఆమె ఆజ్ఞచేత వశిన్యాది దేవతలు పలుకగా ప్రాచుర్యం పొందినదే ఈ స్తోత్రం. లలితా సహస్రనామ స్తోత్రం వ్యాసపోక్తం కాదు. శ్రీచక్రార్చన చేసినా, చేయకపోయినా మంత్రజపాదులు చేయగలిగినా చేయలేకపోయినా, సహస్రనామ స్తోత్రం సదా పఠించిన వారికి నిస్సంశయంగా కోరిన కోరికలు తీరుస్తానని 'సాక్షాత్తూ ఆ జగదాంబే పలికింది. స్వయంగా భక్తులందరినీ అనుగ్రహించదలిచిన శ్రీలలితాదేవి, వశిని, కామేశ్వరీ, మోదినీ, విమలా, అరుణా, జయినీ, కాళినీ, సర్వేశ్వరీ మొదలైన వాగ్దేవతలను పిలిపించి రచింపచేసిన స్తోత్రమిది. ఆ స్తోత్రాన్ని మహర్షి అగస్త్యుడు తనకు ఉపదేశించవలసిందిగా తన గురువు హయగ్రీవుణ్ణి అభ్యర్థించాడు. అలా ఆ దివ్య నామాలను పఠించి పరమ పదమొందిన మహనీయుడు అగస్త్యుడు. ఈ కథంతా బ్రహ్మాండపురాణం ఉత్తరఖండంలో ఉంది.

మనసుతో పలికితే చాలు

లలితా సహస్రనామ స్తోత్రం ఈ రోజుల్లో ఇంటింటా నిత్యపారాయణం. అయితే లలితా సహస్రనామ స్తోత్ర పఠనం అంటే నోటికి వచ్చినట్టు అప్పజెప్పేయడం కాదు. అమ్మవారి స్తోత్రం చదివేటప్పుడు, ఒక్కొక్కనామం ఉచ్ఛరిస్తున్నప్పుడు ఒక్కొక్క గుణం ప్రస్ఫుటమవుతుంది. అలా ప్రస్ఫుటమైన ఆ గుణాలు మన మనస్సును హత్తుకుపోవాలి. అమ్మవారి స్తోత్ర పారాయణం వల్ల కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు.

అమ్మవారి స్తోత్రాన్ని మనస్ఫూర్తిగా అనుసంపుటి చేస్తూ పఠించాలి. జ్వరపడ్డవాడి తలను స్పృశిస్తూ నామపారాయణ చేస్తే జ్వరం తగ్గుతుందట. భస్మాన్ని మంత్రిస్తూ నామావళి చెప్పి ఆ భస్మాన్ని ధరిస్తే వ్యాధులన్నీ తగ్గిపోతాయట. అలాగే నీటిని అభిమంత్రిస్తూ నామావళి చెప్పి ఆనీటితో స్నానం చేయిస్తే గ్రహ బాధలు తగ్గుతాయట. అమ్మవారు సుధా సాగరంలో ఉన్నట్లు భావిస్తూ నామ పారాయణ చేస్తే విషబాధ తొలగిపోతుంది అని పారాయణ ఫలశృతిలో చెప్పబడింది.

ఏ కష్టానికి ఏ నామం పరిష్కారం

అనుసంపుటి అంటే సహస్రనామ స్తోత్రంలో మొదటిశ్లోకం చదివి ఆ తర్వాత కోరికకు నిర్దేశించిన శ్లోకపాదం చదవాలి. ఆ తర్వాత మళ్లీ రెండవ శ్లోకం చదివి మళ్లీ నిర్దేశించిన శ్లోకపాదం పఠించాలి. ఇలా చేయడమే అనుసంపుటి. ఇలా అనుసంపుటి చేస్తూ పఠించినట్లయితే కోరిన కోరికలు ఈడేరుతాయి. ఏ కష్టానికి ఏ నామం పరి ష్కారం చూపుతుందో తెలుసుకుని మీరూ పఠించండి.

1. కుటుంబంలో తీవ్ర సమస్యలకి
   సంసార పంక నిర్మగ్న సముద్ధరణ పండితా
2. ఉన్నత చదువులకోసం, విద్యాభివృద్ధికి
   సరస్వతీ శాస్త్రమయీ గుహ్యాంబా గుహ్య రూపిణి
3. ధనం రావల్సింది రాకుంటే
   రాజ్యలక్ష్మీ కోశనాథా చతురంగ బలేశ్వరీ
4. ఉద్యోగం పొందడానికి
   సర్వార్థధాత్రీ సావిత్రీ సచ్చిదానంద రూపిణీ
5. బంధుత్వాలు, ముఖ్యంగా తల్లిదండ్రులు లాంటివారు దూరమైతే
   అనేకకోటి బ్రహ్మాండ జననీ దివ్యవిగ్రహా!
6. దాంపత్య అన్యోన్య జీవన విధానానికి
   శివకామేశ్వరాంకస్థా శివా స్వాధీన వల్లభా
7. ప్రాణాపాయాన్ని తప్పించడానికి
   అవ్యాజకరుణా మూర్తిః అజ్ఞాన ధ్వాంత దీపికా
8. వివాహానికి
   కామేశ బద్ధ మాంగళ్య సూత్ర శోభిత కంధరా

- ఆచార్య గోవిందరావు శర్మ

ఏకకాలంలో ఎన్నికలు సాధ్యమా?

రివ్యూ

- రాజశుక

లోక్‌సభ, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం దేశ ప్రజాస్వామ్యానికి మేలు చేకూరుస్తుందని రాష్ట్రపతి, ప్రధాని అభిప్రాయపడడంతో దీనిపై దేశవ్యాప్త చర్చ మొదలైంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై తన 'మై గవ్' వెబ్ పోర్టల్‌లో ఒక చర్చకు తెరతీసింది. ఉపాధ్యాయ దినోత్సవం రోజున రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పాఠశాల విద్యార్థులకు సంబంధించిన ఒక కార్యక్రమంలో పాల్గొంటూ దాదాపు ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం మంచిదన్న ఆలోచనకు ఆమోద ముద్ర వేశారు. ఏడాది పొడుగునా దేశంలో ఎక్కడో అక్కడ ఎన్నికలు జరుగుతుండడంతో, ఎన్నికల నియమావళి అమలు కారణంగా ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోతున్నాయని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "ఇటువంటి ప్రతిపాదన మీద రాజకీయ నాయకులు దృష్టి సారించాలి. రాజకీయ నాయకులంతా ఏకాభిప్రాయానికి వచ్చారంటే, మనం ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేయవచ్చు" అని ఆయన సూచించారు.

ఈ ఏడాది మార్చిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతూ, లోక్‌సభ, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం సమంజసంగా ఉంటుందని చెప్పారు. అప్పటి నుంచి దీని మీద సర్వత్రా చర్చ మొదలైంది. వివిధ స్థాయిల్లో చట్టసభలకు ఈ విధంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల, రాజకీయ, సామాజిక కార్యకర్తలు అట్టడుగు స్థాయిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి, వాటిని సకాలంలో పూర్తి చేయడానికి కూడా అవకాశం ఉంటుందని ప్రధాని తెలిపారు. ప్రధాని ఇటువంటి ప్రతిపాదన ప్రజల ముందుకు తీసుకురావడానికి కారణం బీజేపీ జాతీయస్థాయి పార్టీగా అధికారంలో ఉండడమేనని భావించడానికి అవకాశం ఉంది. అది నిజమే కావచ్చు కానీ, ఈ ఆలోచన మాత్రం ఆహ్వానించదగ్గదే. కానీ, బీజేపీ అఖిల భారత స్థాయి కాని సమయంలో కూడా ఎల్.కె. అద్వాణీ ఇటువంటి ప్రతిపాదన చేసిన సంగతి మరచిపోకూడదు. 1999లోనే లా కమిషన్ కూడా ఈ అంశంపై దృష్టి సారించి, దీర్ఘ కాలం చర్చించి, కొన్ని నిర్దిష్టమైన సిఫారసులు కూడా చేసింది.

స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి నాలుగు ఎన్నికలు - 1952, 1957, 1962, 1967 - ఏక కాలంలోనే జరిగాయన్న సంగతి మనం మరచిపోకూడదు. అంటే, ఆ సంవత్సరాల్లో లోక్‌సభకు, దేశంలోని శాసనసభలకు ఒకే సమయంలో ఎన్నికలు జరిగాయి. 1971లో ఇందిరాగాంధీ లోక్‌సభను రద్దు చేసి, లోక్‌సభ ఎన్నికలను ఏడాది ముందుగా నిర్వహించడంవల్ల ఈ ఏకకాల ఎన్నికలు చెదిరిపోయాయి. ఆ సమయంలో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ అస్థిర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దాంతో లోక్‌సభతో పాటు కొన్ని శాసనసభలను కూడా రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే, ఏటా ఏదో ఒక రాష్ట్రానికి ఎన్నికలు జరుగుతున్నాయి. అదృష్టం కొద్దీ ఈ రాష్ట్రాల శాసనసభలు స్థిరంగా కూడా ఉంటున్నాయి. 1994లో బొమ్మయ్ కేసులోనూ, ఇటీవల ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్ కేసుల్లోనూ రాష్ట్రపతి పాలన విధింపునకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేయడంవల్లే ఇది సాధ్యమైంది.

ఖజానాపై అదనపు భారం

దేశంలో ప్రతి ఏటా ఎన్నికలు జరగడం వల్ల దేశ ఖజానాకు తీరని నష్టం కలుగుతోంది. 1952లో మొదటి సారిగా లోక్‌సభ, శాసనసభలకు ఎన్నికలు జరిగినప్పుడు, ఎన్నికల సంఘం వివరాల ప్రకారం, కేవలం వీటి నిర్వహణకు పది కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయ్యాయి. ఆ తర్వాత 1957, 1962 సంవత్సరాల్లో ఎన్నికలు జరిగినప్పుడు వరుసగా ఆరు కోట్లు, ఏడున్నర కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. అంటే ఖర్చు తగ్గిందన్న మాట. ఐదు లేక పదేళ్ల తరువాత ఇలా ఖర్చు తగ్గడం ఊహించగల పరిణామమేనా? 1967లో ఎన్నికల వ్యయం 1952 సంవత్సరంతో సమానంగా జరిగింది. 1971 నాటికి కూడా స్వల్పంగా మాత్రమే ఈ ఖర్చు (రూ. 11.5 కోట్లు) పెరిగింది. 1977 నుంచి ఖర్చు విపరీతంగా పెరిగిపోవడం మొదలైంది. అప్పటికది రెట్టింపయి, 23 కోట్ల రూపాయలు దాటిపోయింది. 1980 ఎన్నికల్లో సుమారు 54 కోట్ల రూపాయలు ఖర్చయింది. 1989లో ఆ ఖర్చు 154 కోట్ల రూపాయల పైచిలుకుకు చేరుకుంది. రెండేళ్ల గడిచాయో లేదో ఆ ఖర్చు 359 కోట్లకు చేరింది.

ఆ ఖర్చు అక్కడితో ఆగలేదు. 1996లో ప్రభుత్వం మొత్తం మీద 600 కోట్ల రూపాయల పైచిలుకే ఖర్చు చేసింది. ఆ తరువాత మూడేళ్లకు ఎన్నికల నిర్వహణ ఖర్చు 880 కోట్ల రూపాయలు మించిపోయింది. 2004లో 1300 కోట్ల రూపాయలు దాటింది. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం దాదాపు 3500 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందంటే ఆశ్చర్యం వేస్తుంది. వీటితో పాటే రాష్ట్రాల శాసనసభల ఎన్నికల వ్యయం కూడా క్రమక్రమంగా పెరిగి

పోతోంది. బీహార్ శాసనసభ ఎన్నికల్లో అయిన ఖర్చు 300 కోట్ల రూపాయల పైమాటే. ఒక్క బీహార్ రాష్ట్రంలోనే ఎన్నికల నిర్వహణకు 300 కోట్లకు పైగా ఖర్చయితే, దేశంలోని మిగిలిన 28 రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? పెద్ద రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను కలుపుకుని ఆలోచిస్తే సుమారు 2500 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఓ అభివృద్ధి చెందుతున్న దేశం ఈ స్థాయి ఖర్చు తట్టుకోగలుగుతుందా అన్నది ఆలోచించాలి.

ఇలా పన్ను చెల్లింపుదారుల సొమ్ము కేవలం ఎన్నికల మీదే ఖర్చయిపోతుండడం, అది కూడా క్రమంగా పెరిగిపోతుండడం ఏమైనా సమంజసంగా కనిపిస్తోందా? ప్రభుత్వాలు పెట్టే ఖర్చుతో పాటు, ఎన్నికల సంఘం పెట్టే ఖర్చులు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ ఖర్చు చాలా వరకూ తగ్గిపోతుంది. ఈ వృథా ఖర్చు తగ్గించాలంటే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ప్రధాన మార్గంగా కనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్రాలను కలుపుకుని చేసే ఎన్నికల ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలెన్నిటినో చేపట్టవచ్చు. ఇతరత్రా సద్వినియోగం చేయొచ్చు. ఇది కాకుండా మానవ వనరులపై పడే భారం చాలావరకూ తగ్గించుకుని, ఇతరత్రా ఉపయోగించుకోవచ్చు.

పరిపాలనకు అవరోధాలు

ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు తప్పనిసరి. అయితే, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగా విడివిడిగా ఎన్నికలు నిర్వహించడంవల్ల దేశానికి ఉపయోగం కన్నా నష్టమే ఎక్కువగా జరుగుతోంది. ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహించడాన్ని, విడివిడిగా ఎన్నికలు నిర్వహించడాన్ని నివారిస్తే, ఖర్చు బాగా తగ్గి, ఇతరత్రా పాలనా సంబంధమైన సమస్యలు కూడా తొలగిపోయి, ప్రజాస్వామ్యం మరింత పటిష్ఠంగా మనుగడ సాగించడానికి అవకాశం ఏర్పడుతుంది. లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడంలోని ప్రయోజనాలను మదించిన ఎన్నికల సంఘం వీటిని ఏకకాలంలో నిర్వహించడానికి తమకేమీ అభ్యంతరం లేదని ఇప్పటికే కేంద్రానికి తెలియజేసింది. ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహించడం, విడివిడిగా ఎన్నికలు నిర్వహించడం అనేది రాను రానూ జటిలమైపోతోంది.

ఈ ప్రతిపాదనపై పార్లమెంట్ స్థాయీ సంఘం వివరంగా చర్చించింది. లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంలోని మంచి చెడులు, సాధ్యాసాధ్యాల గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేసిన స్థాయీ సంఘం 2015 డిసెంబర్ 17న పార్లమెంటుకు ఒక నివేదిక అందజేసింది. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంవల్ల, ఎన్నికల వ్యయం గణనీయంగా తగ్గుతుందని అది తేల్చి చెప్పింది. విడివిడిగా ఎన్నికలు నిర్వహించడం వల్ల ఏటా కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని, దేశ ఖజానా రాను రాను ఈ ఖర్చు భరించలేని స్థితికి చేరుకుంటోందని అది వివరించింది. ఏకకాలంలో ఎన్నికలు పూర్తిచేస్తే విడివిడిగా ఎన్నికలు నిర్వహించడం వల్ల అయ్యే ఖర్చులో సగం ఖర్చు కూడా ఉండదని తెలిపింది. ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం విధించే ఎన్నికల నియమావళి వల్ల విధానాలు, కార్యక్రమాల అమలు స్తంభించిపోతోందని, దీనివల్ల పాలన ఎక్కడిదక్కడ ఆగిపోతోందని, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఆ దుస్థితి తప్పిపోతుందని స్థాయీ సంఘం తెలిపింది.

అంతేకాక, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల అత్యవసర సేవల పంపిణీ, వినియోగానికి ఎటువంటి విఘాతమూ ఏర్పడదని కూడా అది సూచించింది. ఎన్నికల సమయంలో నియోగించే సిబ్బంది మీద బరువు పడదని అది

లోక్‌సభ అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపితే దేశ ప్రజాస్వామ్యానికి మేలు జరుగుతుందని రాష్ట్రపతి, ప్రధానమంత్రి అభిప్రాయపడటంతో దీనిపై దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభమైంది. ఇలా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలోని నాలుగు ఆర్టికల్స్‌కు సవరణలు తీసుకురావాలి. ఇలా చేయడం నిజంగా ఎవరికి లాభం? బి.జె.పి లబ్ధిపొందుతుందా? లా కమిషన్ ఏమని చెప్పింది?

తెలిపింది. ఎన్నికల సిబ్బంది, పోలీసులు (శాంతి భద్రతలు), భద్రతా సిబ్బంది, పరిశీలకులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది, ఏజెంట్లు వంటి వారందరిపైనా ఎన్నికల నిర్వహణ భారం పడుతుందని, ఏకకాలంలో నిర్వహించడం వల్ల ఈ భారం గణనీయంగా తగ్గుతుందని కూడా అది వివరించింది. విడి విడిగా ఎన్నికలు నిర్వహించడంలోని సమస్యలను వివరించిన స్థాయీ సంఘం కొన్ని ప్రత్యామ్నాయ సిఫార్సులు కూడా చేసింది. ఇందులో భాగంగా రెండు దశలుగా ఎన్నికలు నిర్వహించవచ్చని అది సూచించింది. లోక్‌సభ కాల పరిమితి మధ్యలో కొన్ని శాసనసభలకు ఎన్నికలు నిర్వహించాలి. లోక్‌సభ గడువు కాలం ముగుస్తుండగా మరో విడత శాసనసభలకు ఎన్నికలు నిర్వహించాలి.

ఎన్నికల కార్యక్రమం తీరు తెన్నుల గురించి కూడా అది సాకల్యంగా వివరించింది. ఎన్నికలకు ఇంకా ఆరు నెలలు గానీ, ఏడాది గానీ గడువున్న శాసనసభలకన్నిటికీ 2016 నవంబర్‌లో ఎన్నికలు నిర్వహించాలని, మిగిలిన రాష్ట్రాలకు 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగే సమయంలో ఎన్నికలు జరపాలని అది సిఫార్సు చేసింది. 2016 నవంబర్‌కు మొదటి దశ ఎన్నికలు నిర్వహించడం ఇప్పుడు సాధ్యమయ్యే పని కాదు. కానీ, అన్ని రాష్ట్రాలకు 2019 మేలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అవ కాశం ఉంటుంది. అయితే, జీఎస్‌టీ లాగే ఇలా ఎన్నికలు నిర్వహించడానికి కూడా ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఎందుకంటే, ఇలా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న పక్షంలో రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83, 85, 172, 174లకు తప్పని సరిగా సవరణలు తీసుకురావాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న తన సంకల్పం నెరవేరాలన్నట్లైతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివిధ రాజకీయ పక్షాల మధ్య ఏకాభిప్రాయం సాధించడానికి ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఆయన దేశ ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేసినవారవుతారు.



"పిల్ల నలుపేగాని, బంగారంరా. నువ్వు ఏడేడు పద్నాలుగు లోకాలు తిరిగినా అంతచక్కటి అమ్మాయి దొరకదు. నా మాటవిని ఆ పిల్లను చేసుకోరా పుర్రూ...!" అంది బామ్మ.

"ఛీ.. ఛీ... పుర్రూ ఏంటే పుర్రూ..? వింటూంటేనే వాంతయ్యేలా ఉంది. కోరి కోరి పురూరవ్ అని పేరు పెట్టుకున్నావ్ కదా, కనీసం ఆ పేరు పెట్టినందుకైనా పురూరవ్ అని పిలవకుండా, పుర్రూ పుర్రూ ఏంటే బామ్మా అసహ్యంగా!" చిరాగ్గా అన్నాడు మనవడు.

"ఇంకా నయం, అది మీ తాతగారి పేరు. ఆ పేరుతో పిలిస్తే ఇంకేమన్నా ఉందా? రౌరవాది నరకాలకు పోనూ?" చెంపలు వేసుకుంటూ "అయినా నేను మాట్లాడుతున్న విషయమేంటి? నువ్వు వాగుతున్న వాగుడేంటి? మాట మార్చకు మంగతాయారు మాణిక్యంరా నాన్నా" అంది నచ్చజెబుతున్నట్టు.

"అవునవును. మసిపూసిన మాణిక్యం" వ్యంగ్యంగా అన్నాడు పురూరవ్.

"కాదురా... మట్టిలో మాణిక్యం. నీకు అనుకూలంగా సాన పెట్టుకున్నా వనుకో అది మన ఇంటికే వెలుగుతెస్తుంది. నువ్వు సుఖపడతావు. నేనూ సుఖపడతాను. పైగా నువ్వంటే దానికి చచ్చేంత ఇష్టం. నీకోసం పడి చస్తుంది. నా మాట వినరా నాన్నా" బుజ్జగిస్తున్నట్టుగా అంది బామ్మ.

"ఇది మరీ బాగుందే బామ్మా. తనకు ఇష్టమైందని నన్ను కట్టబెట్టేస్తావా? నాకు ఇష్టం ఉండొద్దా. ఆ నల్లపిల్లను చేసుకోనుగాక చేసుకోను. ఇందుకోసమేనా హైదరాబాదు నుంచి అర్జంట్‌పని అని పిలిపించావు" అన్నాడు పురూరవ్.

"అది కాదురా పుర్రూ... చిన్నప్పట్నుంచి తెలిసినపిల్ల. పిల్ల కాస్త నలుపైనా.. ఆ మాటకు వస్తే నువ్వు మాత్రం పెద్ద ఏం రంగనీ, ఏదో పట్నంలో ఉన్నావు కాబట్టి కాస్త నునుపెక్కావు అంతే. ఇద్దరికీ ఈడూజోడూ బాగుంటుంది. మంచి కుటుంబంలోపిల్ల. నిజంగానే నువ్వు సుఖపడతావురా. నాక్కూడా నీ పెళ్ళి కళ్ళారా చూసేసి మీ తాతగారి దగ్గరకు వెళ్ళిపోవాలని ఉందిరా. బాబ్బాబు... నా మాట కాదనకు నాన్నా.." బ్రతిమాలుతున్నట్టు అంది బామ్మ.

"నువ్వలాంటి ఆశలు పెట్టుకోకే బామ్మ. నాకు కాబోయే భార్యను నేనే చూసుకుని నీ ఆశీర్వాదంకోసం తీసుకువస్తాను. అప్పుడు మా పెళ్ళి చేసేసి మునిమనవడో, మునిమనవరాలితోనో ముచ్చట్లాడుకుని హాయిగా తాతయ్య దగ్గరకు వెళ్ళిపోదువుగానీలే. మరినేవస్తా. ఆఫీస్‌లో ఆడిట్ ఉంది. అర్జంట్ అన్నావనీ ఆఘమేఘాలమీద వచ్చేశా" ప్రయాణానికి సిద్ధపడుతూ అన్నాడు పురూరవ్.

"అదికాదురా పుర్రూ..." ఏదో చెప్పబోయింది బామ్మ.

పురూరవ కల్యాణం

-మునునూరి సుబ్బయ్యచౌదరి

"బామ్మా.." గావుకేక పెట్టాడు పురూరవ్. "ఆ పుర్రూ అన్నమాట అనకే. వినలేక చస్తున్నా. అస్తమానం పుర్రూ... పుర్రూ అంటున్నావనే నేను రావడం కూడా తగ్గించేశా. బామ్మా... ప్లీజ్! ఆ పిలుపు మానెయ్యవే. వింటుంటే ఏదో గుర్తుకు వచ్చి కంపరంగా ఉంటోంది" దండంపెడుతూ అన్నాడు పురూరవ్.

"అలాగేలే.. మంగతాయారుకు ఏం చెప్పమంటావురా పుర్రూ.." అంది బామ్మ బ్యాగ్‌తో గడపబైట కాలు పెట్టిన మనవడితో.

"బామ్మా.." అని అరచి "ఈ ఈ" అని జుట్టు పీక్కుని "నువ్వు, ఆ మంగతాయారు కలిసి గంగలో దూకండి. నేను వెళుతున్నా" అని గబగబా బయటికి నడిచాడు పురూరవ్.

"పిచ్చిసన్నాసి. అంతావాళ్ళ తాతపోలికే. కోపం వస్తే ఉడికిపోయి అరిచేస్తాడు. అలా అరుస్తాడు గానీ తనంటే చచ్చేంత ప్రేమ" అని మనవణ్ణి తలుచుకుని మురిసిపోయింది బామ్మ.

పురూరవ్ తాత పురూరవరావు ఆ ఊరి కరణం. కరణీకంతో బాగానే సంపాదించాడు. ఊళ్ళోవాళ్ళు ఆయన్ను తలచుకుని ఇప్పటికీ భయపడుతుంటారు. ఆయన తలుచుకుంటే తిమ్మిని బమ్మి చేసేవాడు. తెల్లారేసరికి పొలంగట్లు కొలతలు మారిపోయేవి. ఆయన వద్దనుకున్నవాళ్ళకు ప్రభుత్వ రాయితీ వచ్చేదికాదు. ప్రతి ఏడూ పొలం పన్ను కట్టినా, మూడేళ్లుగా కట్టలేదని ఊళ్ళో బక్క

రైతులు, రైతుకూలీలు ఆయన ఇంటి ముందు నుంచి వెళ్ళాలంటే బిక్కుబిక్కుమంటూ వెళ్ళేవాళ్ళు అంతభయం ఆయనంటే. ప్రభుత్వాలు మారడంతో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దైంది. ఊళ్ళో పులిలా ఉండే ఆయన పిల్లిలా మారిపోయి ఆ బెంగతోనే చనిపోయాడు. ఆయన చనిపోయిన కొద్దిరోజులకే టైఫాయిడ్ జ్వరం వచ్చి కొడుకు చనిపోయాడు. కొడుకు మీద బెంగతో కోడలు ఈ నలుసుని తన చేతుల్లో పెట్టి చనిపోయింది.

ఒక్కసారిగా ఒకరివెంట ఒకరు పోవడంతో చీకటిగా మారిపోయిన తన జీవితానికి చిరుదివ్వెలా మిగిలాడు మనవడు. వాడికి పురూరవ్ అని భర్తపేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచి మంచి చదువు చెప్పించింది. మనవడు హైదరాబాద్‌లో మంచి ఉద్యోగంచేస్తూ తనని కూడా వచ్చేయమంటున్నా ఉన్నఊరు వదిలి వెళ్ళాలనిపించక ఆ పల్లెటూర్లోనే ఉండిపోయింది తను. మనవణ్ణి ఒక ఇంటివాణ్ణి చేసి కృష్ణా రామా.. అనుకుందామని ఆమె తాపత్రయం.

ఆ ప్రయత్నంలోనే పురూరవ్‌ని అర్జంట్‌గా రమ్మని కబురు పంపింది బామ్మ. "మంగతాయారు నలుపేగాని పెద్దపెద్ద కళ్ళతో చాలా అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. మంచి ఒడ్డు, పొడుగు, బారెడు జడకట్టు. మంగతాయారు తండ్రి సారంగపాణి. ఆ ఊరి ఎయిడెడ్ స్కూల్ టీచర్. ట్రాన్స్‌ఫర్లు ఉండవు కాబట్టి ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఆ ఊళ్ళోనే ఉంటున్నాడు. బామ్మగారి ఇంటికి రెండిళ్ళవతలే సారంగపాణి ఇల్లు. చిన్నప్పటి నుండి పురూరవ్‌కు మంగతాయారు తెలుసు. మిగిలిన పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఉండేవారు. మంగతాయారుకు పురూరవ్ అంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టం వయసుతోపాటు పెరిగింది. ఆ ఇష్టం బామ్మమీదకి కూడా మళ్ళింది. పనుల్లో ఆమెకు సాయపడుతూ, బామ్మ అభిమానం సంపాదించుకుంది. ఆ అమ్మాయిని చూస్తున్నకొద్దీ, దీన్ని చేసుకుంటే మా పుర్రూగాడు సుఖపడతాడు" అని మనసులో అనుకునేది. దానిఫలితమే ఇప్పుడీ ప్రయత్నం.

•••

పురూరవ్‌కి హైటెక్‌సిటీలో ఉద్యోగం. చందానగర్‌లో మకాం. అటు రైల్వేస్టేషన్‌కి, ఇటు బస్టాండ్‌కి దగ్గరలో ఉన్న కాలనీలో ఫ్రెండ్స్‌తో కలిసి ఉంటున్నాడు. వాళ్ళు ఉంటున్నది రెండంతస్తులు ఉన్న పెంట్‌హౌస్. కాబట్టి చుట్టు పక్కల ఇళ్ళు చాలావరకు కనిపిస్తుంటాయి. ఇంతవరకు అమ్మాయిల మీద పెద్దగా ఇంట్రెస్ట్ చూపించని పురూరవ్, ఆఫీసులోనూ, ఇంటిదగ్గరా అమ్మాయిలను పరిశీలనగా చూడటం మొదలుపెట్టాడు. చూడగా చూడగా ఆ వేటగాడి కళ్ళు ఓ అందమైన అమ్మాయిమీద నిలిచిపోయాయి. ఇక మిగిలిన వాళ్ళని చూడటం మానేసి పూర్తిగా ఆ అమ్మాయిమీదే కాన్సన్‌ట్రేషన్ చేశాడు.

ఆమె చాలా అందంగా ఉంటుంది. తెల్లని తెలుపు. గుండ్రటి మొహం. పెద్దకళ్ళు. చూడగానే కళ్ళను కట్టేస్తుంది. ఉండాల్సిన బరువులు, బిగువులు అలాగే చూడాలనిపించేట్టుగా ఉంటాయి. ఐదు అడుగుల నాలుగు అంగుళాల ఎత్తులో చూడముచ్చటగా ఉంటుంది. ఆ అమ్మాయిమీద దృష్టి నిలిపిన పురూరవ్‌ని, ఒకసారి ఎందుకో ఇటు చూసిన ఆ అమ్మాయి చిరాకుగా మొఖం తిప్పుకుని లోనికి పోయింది.

కానీ పురూరవ్ మాత్రం తన ప్రయత్నం మానలేదు. ఆఫీస్‌కు వెళ్ళే ముందు, వచ్చిన తరువాత పిట్టగోడదగ్గర నిలబడి, ఇంట్లో నుండి ఆమె ఎప్పుడు బయటకు వస్తుందా, ఎప్పుడు ఆమె అందమైన ముఖం చూద్దామా అని ఒకటే తాపత్రయం. చూడగా చూడగా ఆమె మెరుపులా బయటికి రావడం, పని చూసుకుని లోనికి వెళ్ళిపోవడం. ఆమెకి పనిధ్యాసతప్ప వేరే ఉన్నట్టు ఉండేది కాదు. కానీ ఎంత పనున్నా ఎప్పుడూ ఫ్రెష్‌గా ఉండేది. తలలో పూలు, ఆకర్షించే తలకట్టు, అందమైన వస్త్రధారణతో ఎప్పుడు కనిపించినా పురూరవ్ కళ్ళకు కనువిందు చేస్తుంది.

అలా పురూరవ్ చూపులవేట కొనసాగిస్తున్న వేళ మరోసారి ఆ అమ్మాయి ఎందుకో ఇటు చూసింది. పురూరవ్ ఆమె వంకే చూస్తున్నాడు. అతను తననే చూస్తున్నాడని గమనించింది. ఆరోజు నుండి ఆమె కూడా బయటకు వచ్చినప్పుడు పురూరవ్ తనకేసి చూస్తున్నాడా? లేదా? అని గమనిస్తూ ఉండేది. పురూరవ్ చూస్తూంటే కాసేపు చూపుకలిపి లోనికి వెళ్ళిపోయేది. ఆమె చూస్తున్నంతసేపు పురూరవ్‌కి మూడో పురుషార్థమే పులకరింపులు పులుముతుండేది.

కొన్ని రోజుల్లోనే వాళ్ళచూపుల పరిచయం చిరునవ్వులుగా మారి ఆపైన అవి కనుసైగలుగా, అవికాస్తా చే సైగలుగా మారాయి. పురూరవ్‌కి పిట్టగోడే పూలపాన్పుగా అమరిపోయింది. ఆ అమ్మాయి కనిపించినప్పుడల్లా ఆమని, క్రీగంట చూసినప్పుడు కోయిలగానం, చిరునవ్వు నవ్వినప్పుడు మల్లెల జల్లులు మొత్తంగా ప్రకృతి అంతా వసంతరాగం ఆలపిస్తున్నట్లు ఉండేది.

అకస్మాత్తుగా ఒకరోజు తను బైటకు వెళుతున్నట్టు పురూరవ్‌ని కూడా రమ్మన్నట్టుగా సైగచేసి

లోనికి వెళ్ళిపోయిందామె. పురూరవ్ ఎగిరిగంతేశాడు. ఈరోజు ఎలాగైనా ఆ అమ్మాయితో 'ఐ లవ్ యూ' చెప్పేయాలని, తను ఒప్పుకుంటే వాళ్ళపెద్ద వాళ్ళతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా బామ్మ ఆశీస్సులతో పెళ్ళిచేసుకుని తన తలపుల్లో తనకోసం ప్రత్యేకంగా తయారుచేసుకున్న పడకగదిలోని పూలపాన్పుపై ప్రణయ సామ్రాజ్యం స్థాపించాలని మనసులో ఉవ్విళ్ళూరసాగాడు.

గబగబా డ్రస్సయి, తపతపా స్ప్రే జల్లుకుని, టకటకా మెట్లుదిగి ఆమె వచ్చే మలుపు దారివైపు పదేపదే చూడసాగాడు. ఆమె కనిపించింది. పురూరవ్ కళ్ళు మిలమిల మెరిశాయి. ఆమె అతనివైపు చూసి చిరునవ్వు నవ్వి రైల్వే స్టేషన్‌వైపు నడక సాగించింది. పదడుగుల దూరం మెయిన్‌టైన్ చేస్తూ ఆమెనే అనుసరించసాగాడు. వెనుక నుండి చూస్తే ఆమె అందాలు ఇంకా మత్తెక్కిస్తున్నాయి. ఎత్తైన పిరుదులు ఆమె నడకకు అనుగుణంగా ఒంపులు తిరుగుతున్నాయి. పొడవైన ఆమెజడ వాటిమీద అటూ ఇటూ నాట్యమాడుతోంది. సన్నని నడుము నర్తిస్తున్నట్టుగా హొయలుపోతోంది. జాకెట్ పైన కింద ఆమె తెల్లని శరీరం నీరెండలో మిలమిలా మెరుస్తోంది. అర్జునుడికి పక్షి కనుగుడ్డే కనిపించినట్టు పురూరవ్‌కి ఆమెతప్ప ఇంకేం కనిపించడం లేదు.

రైల్వేస్టేషన్ కౌంటర్‌ముందు నిలబడింది ఆమె. పక్కగా నిలబడ్డాడు పురూరవ్. ఆమెనుండి వస్తున్న మల్లెలవాసన మత్తెక్కిస్తుంటే ఆమెనే చూస్తుండిపోయాడు. "రెండు నెక్లెస్‌రోడ్" అనిచెప్పి టికెట్లు తీసుకుంది. రెండు టికెట్లు మనకోసమే అన్నట్లుగా అతనికి చూపించి ముందుకు నడిచింది. మంత్రించిన మరబొమ్మలా ఆమె వెనకే నడుస్తున్నాడు పురూరవ్.

ట్రైన్ ప్లాట్‌ఫామ్‌మీదకి వచ్చి ఆగింది. ఎక్కి ఎదురెదురుగా కూచున్నారు. ఆమె పక్కనే సీటున్నా కూచోలేదు పురూరవ్. పక్కన కూచుంటే ఆమె అందమైన ముఖం చూడటం కుదరదని అతని ఊహ. తనకేసే తదేకంగా చూస్తున్న పురూరవ్‌ని చూసి నవ్వి, కిటికీలో నుండి బయటకు చూడసాగింది. అలా తిరిగినప్పుడు ఆమెపైట కొంచెం తొలగి నిండైనా అందాలు అతన్ని కనువిందు చేసి కవ్వించాయి. అతి ప్రయత్నం మీద తనసుతాను కంట్రోల్ చేసుకున్నాడు పురూరవ్.

ఇంతలో ఎవరోవచ్చి చనువుగా ఆమె పక్కన కూచున్నాడు. అతనితో నెమ్మదిగా నవ్వుతూ మాట్లాడింది. అతను ఏదో అన్నాడు. పురూరవ్‌ని చూపించి నవ్వింది. అతను పురూరవ్‌ని ఎగాదిగా చూసి సరేనన్నట్లు తలఊపి బోరబండ స్టేషన్‌లో దిగిపోయాడు. పురూరవ్‌కి కొద్దిగా అర్థమైంది. ఆమెకి తెలిసిన వాళ్ళెవరో వస్తే తనను కాబోయే వాడని పరిచయం చేసి ఉంటుందని ఆమె వంక చూసి నవ్వి సిగ్గుపడ్డాడు. సిగ్గుపడుతున్న అతన్ని చూసి నవ్విందామె.

నెక్లెస్‌రోడ్ వచ్చింది. ఇద్దరూ దిగారు. హుస్సేన్ సాగర్ ఒడ్డున పార్క్‌లోకి వెళ్ళింది. ఆమె వెనకాలే నడిచాడు పురూరవ్. జనం తక్కువగా ఉన్న చోటు చూసుకుని కూర్చుంది. ఆమె ఎదురుగా కూచోబోయాడు పురూరవ్. చనువుగా అతని చేయిపట్టుకుని లాగి తనపక్కన కూచోబెట్టుకుందామె. అంత చొరవగా చేయి పట్టుకున్నందుకు ఆశ్చర్యపోయాడు. బహుశా తనకంటే ఎక్కువ తమకం ఆమెకే ఉన్నట్టుందని సరిపెట్టుకున్నాడు. పక్కనే కూచున్నా ఎలా మాట్లాడాలో, దేంతో మొదలుపెట్టాలో అర్థంకాక గడ్డి పీకసాగాడు పురూరవ్.

అతన్నిచూసి నవ్వి "ఇందుకేనా మనం ఇక్కడికి వచ్చింది" నవ్వుతూ మధురంగా అడిగింది.

"కాదు...కాదు.. సరదాగా మాట్లాడుకోవడానికి" అన్నాడు పురూరవ్.

అతని చేయి తనచేతిలోకి తీసుకుని సుతారంగా నొక్కుతూ "మరి మాట్లాడండి" అందామె.

ఆమెచేతి స్పర్శకు, ఆమె సుతిమెత్తని నొక్కులకు పులకరించిపోతున్నాడా బ్రహ్మచారి మానవుడు. "ఏం మాట్లాడాలి. మీ పక్కన ఇలా కూచుంటానని, ఆ భాగ్యం ఇంతత్వరగా కలుగుతుందని కలలో కూడా అనుకోలేదు" అన్నాడు.

"మిమ్మల్ని కలుసుకోవాలని నాలుగురోజుల ముందే అనుకున్నాను. కానీ అవకాశం లేకపోయింది. ఈ నాలుగురోజులూ బిజీగా ఉన్నాను. ఈరోజు కేవలం మీకోసమే ఖాళీ చేసుకున్నాను మీ తాపత్రయం చూసి" అందామె.

"థాంక్యూ.. థాంక్యూ వెరీమచ్.. చెబితే నవ్వుతారుగానీ నాకు కలలో కూడా మీరే వచ్చి.." ఆపేశాడు పురూరవ్.

"ఆ.. వచ్చి... ఏం చేశాను?" అతన్ని ఆనుకుని కూచుని భుజం మీదుగా చేయివేసి దగ్గరగా లాక్కుంది. ఆమె నిశ్వాసాలు అతని చెంపల్ని వేడిగా తాకుతున్నాయి. ఆమె కుడివైపు ఎత్తులు అతన్ని తాకీతాకనట్టు తాకుతున్నాయి.

ఓపలేకపోతున్నాడు పురూరవ్. ఎంతో ఇదిగా ఉండే ఆమె ఇంత అడ్వాన్స్‌గా ఉంటుందని ఊహించలేదు. ఇంకాస్త గట్టిగా దగ్గరకు తీసుకుంటే బాగుండుననుకున్నాడు. అతని రోమాలు నిక్కబొడుస్తున్నాయి. శరీరం సన్నగా వణకసాగింది. వణుకుతున్న గొంతుతోనే "అచ్చం ఇలాగే చాలా అల్లరిచేస్తున్నారు. ఈరోజు ఇలా నిజమైంది. కాబట్టే నాకలాంటి కలలొచ్చాయి. నాకు మీరంటే ఎంతో ఇష్టం. ఎప్పుడూ మీరే గుర్తుకు వస్తున్నారు" అన్నాడు.

"అవునా...? నిజంగా నేనంటే అంతఇష్టమా" అంటూ అతని ఎడమ బుగ్గమీద తన పెదాలు ఆనించి గుసగుసగా అంది.

నరాలు జివ్వుమన్నాయి పురూరవ్‌కి. పెదాలు అదురుతున్నాయి. మాట సరిగ్గా రావడంలేదు. అతని మనస్సు ఎక్కడెక్కడికో వెళ్ళిపోతోంది. "నిజంగా.. నిజంగా మీరంటే ఎంతో ఇష్టం. ఇన్నాళ్ళూ మీరేమంటారోనని... నా మనసెంత కొట్టుకుపోయిందో తెలుసా" అన్నాడు.

"అయ్యో... అలా ఎదురుచూడటం ఎందుకు? అప్పుడే అడిగితే పోయేదికదా. మీ కోరిక నేను మాత్రం కాదంటానా? అసలు మీలాంటి నవయువకులు కావాలంటే మాత్రం దొరుకుతారా? అందుకే దొరికిందే చాన్స్ అని తెగించి ఇలా వచ్చేశా" అంటూ అతని ఒడిలో పడుకుని నవ్వుతోంది ఆమె. ఊపిరి తీస్తున్నప్పుడల్లా అందమైన ఆమె అవయవ సంపద ఎగిరెగిరి పడసాగింది.

తనఒడిలో పడుకున్న ఆమె తల నిమరటానికి అతని చేతులు వణుకుతున్నాయి. నెమ్మదిగా ఆమెను స్పర్శించాడు. ఏదో ఘనకార్యం సాధించినట్టు ఫీలయ్యాడు పురూరవ్. "థాంక్స్... నేను

కూడా మీకు నచ్చినందుకు. ఇక ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా.."

కిలకిలా నవ్విందామె "అబ్బా... అంత తొందరగా ఉందా? సరే ఇక మీదే ఆలస్యం. ముహూర్తం కుదిరిందిగా, వెన్యూ ఎక్కడ?" అందామె అతని ఎడమచేతిని తీసుకుని తన ఎదమీద సుతారంగా రాసుకుంటూ.

స్వర్గంలో ఉన్నట్టుంది పురూరవ్‌కి. తడబడుతూ "అప్పుడేనా.. పెద్దవాళ్ళున్నారుగా.." అమాయకంగా అన్నాడు పురూరవ్.

"మా పెద్దవాళ్ళు ఒప్పుకుంటేనేగా ఇక్కడికి వచ్చింది. చీకటి పడుతోంది. ఎక్కడికెళదాం. మీ రూంకా? హోటల్ రూంకా?" అంది అతని ఒడి నుండి లేస్తూ.

"రూమ్ ఏమిటి? ఇప్పుడు రూమ్‌కెందుకు?" అతనికేం అర్థంకాక అయోమయంగా అన్నాడు.

"ఆ... ఎందుకా? అందుకోసం" కన్ను గీటి అందామె.

"ఆ..." దిమ్మ తిరిగిపోయింది పురూరవ్‌కి. "ఏమిటి? ఏమంటున్నారు?" వినకూడనిమాట విన్నందుకు ఆశ్చర్యపోతూ, పొరపాటున విన్నానే మోనని కన్‌ఫాం చేసుకోవడానికి అడిగాడు.

"ఏం? ఆ మాట నా నోట మళ్ళీమళ్ళీ వినాలని సరదాగా ఉందా? ఉంటుందిలే. ఒక్కొక్కడికీ ఒక్కొక్క సరదా. ఇంక వెళదామా? ఇక్కడెందుకు మీకూ, నాకూ టైం వేస్ట్" మామూలుగానే అందామె.

"మీరేం మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతోందా? తప్పు, అలాంటి మాటలు మాట్లాడకూడదు" అన్నాడు పురూరవ్ ఏమనాలో అర్థం కాక.

"సరే అనను. ఇక్కడికి దగ్గరలో నాకుతెలిసిన వాళ్ళ గది ఉంది. వాళ్ళకో మూడొందలిస్తే సరిపోతుంది. లాస్ట్‌ట్రైన్‌కి తిరిగి మనం వెళ్ళిపోవచ్చు. పదండి వెళదాం. పురూరవ్ చేయిపట్టుకుని లాగుతూ అందామె. విషయం కొద్దికొద్దిగా అర్థమవుతోంది పురూరవ్‌కి. ఆమె 'వేశ్య'. ప్రాస్టిట్యూట్ అని తెలియక ఇన్నిరోజులు వెంపర్లాడినందుకు తనబుద్ధిని తనే తిట్టుకున్నాడు. తన తెలివితక్కువ తనానికి సిగ్గేసింది. నిభాయించుకుని "సారీ... నేను అలాంటివాడిని కాదు. మీరిలాంటి తిరుగుబోతు అని నాకు తెలియదు. నేనో పిచ్చిమాలోకంలా మీ గురించి ఏమేమో ఊహించుకున్నా. ఛ... ఛ... నా తెలివితక్కువ తనానికి బాగా బుద్ధి చెప్పారు. వస్తా" వెనుతిరిగాడు పురూరవ్.

"ఆగు..." అరిచిందామె. "ఏంటి వేళాకోళంగా ఉందా? ఇక్కడివరకూ నాకూడా కుక్కలావచ్చి, టైంపాస్‌చేసి ఇప్పుడు ఏమీ తెలియనట్లు నేనిలాంటివాడిని కాదని వెళ్ళిపోతే ఊరుకుంటాననుకున్నావా? నాకివ్వాల్సిన డబ్బు నాకిచ్చి కదులు" కటువుగా అందామె.

నివ్వెరపోయాడు పురూరవ్. "డబ్బా.. డబ్బేంటి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏంటి? ఆటగా ఉందా? ఈ పూట టైము నీకిచ్చాను. నువ్వు నాతో ఎంజాయ్ చేస్తావని, దాని ప్రతిఫలం ముట్టజెపుతావని వచ్చాను. నువ్వు నాతో పడుకున్నా, పడుకోకపోయినా డబ్బిచ్చి తీరవలసిందే. నువ్వు అమాయకుడివని తెలుస్తూనే ఉందిలే. అలాగని వదిలేసి ఖాళీ చేతులతో ఇంటికెళితే నా ఒంటిమీద బెల్టుదెబ్బలు వాతలు పడేట్టు కొడతాడు మా ఆయన. ఈ డబ్బుంటేనే తాగడానికి ఆయనకు మందు. నా పిల్లలకు చదువులు. కడుపునిండా తిండి. నీకర్థమైందా నా పరిస్థితి. డబ్బు... నా డబ్బు... నాకిచ్చేయ్... నన్ను అల్లరి పెట్టకు, నువ్వల్లరి పడకు. ఇచ్చేయ్... ఇచ్చేయ్" హిస్టీరిగ్గా అందామె.

ఇంతకుముందు ఎంతో అందంగా కనిపించిన ఆమె ముఖం ఇప్పుడతనికి పరమవికారంగా కనబడుతోంది. ప్రేమతో పులకరించిన అతని హృదయం ఇప్పుడు అసహ్యంతో నిండిపోయింది. కానీ మరుక్షణం ఆమె పరిస్థితికి జాలివేసింది. జేబులో నుంచి ఐదు వేయి రూపాయలనోట్లు తీసి ఆమె చేతిలో పెట్టాడు.

నిర్ఘాంతపోయిందామె. అతనంత డబ్బు ఇస్తాడని ఊహించలేదు. అంతడబ్బు ఊరకనే తీసుకోవడం ఇష్టంలేనట్టు... "మరి... మరి" బదులు తీర్చుకోమన్నట్టుగా నసిగిందామె.

విరక్తితో నవ్వి ఆమెకో నమస్కారం పెట్టి వెనుదిరిగాడు పురూరవ్. ఎలా రూమ్‌కి చేరుకున్నాడో తెలియదు. మంచంమీద అడ్డంగా పడుకుని మౌనంగా రోదించసాగాడు. తనమీదతనకే అసహ్యం వేస్తోందతనికి. తనెంత పనికి మాలినవాడో అర్థమైంది. ఇన్నిరోజులు ఒక వ్యభిచారి కోసం వెంపర్లాడినందుకు తనమీదతనకే చిరాకు పుట్టసాగింది. దూరంనుండి చూస్తే అందని అందాలు, దగ్గరగా చూస్తే ఎంత అందవికారంగా ఉంటాయో ప్రత్యక్షంగా తెలిసిందతనికి. ఇలాంటి ఎండమావుల కోసం వెతికే కంటే నల్లనిదైనా గానీ, చల్లగా సేదతీర్చే మంగతాయారు కోటిరెట్లు బెటర్ అనుకున్నాడు. వెంటనే బామ్మకు ఫోన్‌చేసి 'మంగతాయారుతో పెళ్ళికి ముహూర్తం నిర్ణయించు' అని చెప్పేశాడు.

●●●

ఫోన్ కబురు అందడం ఆలస్యం, ఆఘమేఘాలమీద పెళ్ళిఏర్పాట్లు చేయించింది బామ్మ. ఊరూ, వాడా ఏకమైనంతగా పెళ్ళి ఘనంగా జరిపించేసింది. తన కోరిక తీరినందుకు దేవుళ్ళందరికీ దండాలు పెట్టుకుంది. ఆ సంతోషం తన కోసంకాదు. మనవడు సుఖపడతాడని. పెళ్ళైన మరునాడే ఆలస్యం చేయకుండా మంచి ముహూర్తం నిర్ణయించి శోభనం కార్యక్రమం కూడా ఏర్పాటు చేసేసింది. ఆవేళ మధ్యాహ్నం మనవణ్ణి దగ్గరకు పిలిచి మంచి నేతితో చేసిన సున్నుండ చేతిలో పెట్టింది. కమ్మటి నేతివాసన వస్తున్న సున్నుండ కొంచెం కొంచెం కొరికి తినసాగాడు పురూరవ్.

"నాయనా పుర్రూ.. ఈవేళ్టిరోజున నేతితో చేసిన మినప సున్నుండలు ఎందుకు పెడతారో తెలుసా?" అంది బామ్మ చాటుగా నవ్వుకుంటూ.

"ఎందుకేమిటి? తినాలనిపిస్తే తినడానికి" తింటూనే అన్నాడు.

"నీ మొహం, ఏమీ కాదు. ఇవితింటే మంచి ధాతుపుష్టి కలుగుతుంది. తొందరగా అలసట రాదు. ఈరోజునుండీ యుద్ధంచేసే వీరుడివిగా! మరి యుద్ధంలో గెలవొద్దూ? అదే లేరా? మంచం మీద".

పక్షికి ఎగరడం నేర్పక్కరలేదన్నట్టుగానే భర్తను ముగ్గులోకి దించడం భార్యకు చెప్పాల్సిన అవసరం లేదని చాలామంది అనుకుంటారు. కానీ అది శుద్ధ తప్పు అంటున్నారు నిపుణులు.

ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నప్పుడు రాత్రి కూడా యాంత్రికంగా గడిచిపోతే ఇక వారికి

రాత్రంతా హాయి హాయిగా..!

థ్రిల్ ఏం ఉంటుంది? ఆ రకంగా చూస్తే భార్యాభర్తలకు దొరికే ప్రైవసీ తక్కువే. బెడ్రూమ్‌లో కనీసం ఏడు గంటల సమయం దొరికిందనుకుందాం. లిటరల్‌గా నిద్ర సమయం ఐదు గంటలే. అందుకే ఇప్పుడు సెక్స్‌కి కూడా ప్లానింగ్ ఉండాలి.

మనబోటి దేశాల్లో స్త్రీలు ఎంత చదువుకున్నా చొరవ చేయలేరు. అందుకే మన గుడ్ గాళ్స్‌కి చొరవ పెరగాలంటున్నారు నిపుణులు. బెడ్రూమ్‌లో శృంగార వాతావరణానికి ముందస్తు టిప్స్ చెబుతున్నారు.

మగవాళ్ళలో చాలామంది ఫోర్ ప్లేకి సిద్ధపడరు. నేరుగా తమకు కావాల్సింది తీసుకోవడానికే సిద్ధపడిపోతారు. అందుకే ఎక్కువ ఫోర్ ప్లే చేసేందుకు మన గుడ్ గాళ్స్ వారిని ప్రోత్సహించాలి. ఆ సమయంలో మాటలు గోముగా, మత్తుగా, గుసగుసగా వస్తాయి కాబట్టి, 'అసలు విషయం' కొంచెం ఆలస్యంగా మొదలెట్టేందుకు 'కాసేపు ఇలాగే చేద్దాం, ఇలాగే బాగుంది...ఊ...!' అంటూ ఊతమివ్వమంటున్నారు.

వారిలో కంగారు తగ్గించి, ఓర్పు పెంచడానికి సహకరిస్తే, మెల్లిగా శృంగారంలో ఇద్దరికీ సాఫ్ట్ స్కిల్స్ అలవడతాయట. రోజూ ఫోర్ ప్లే చేయడం వల్ల ఒకరి శరీరానికి మరొకరు బాగా అలవాటు పడతారు. శరీర స్పర్శ బాగా అలవాటైతే, ఎక్కువసేపు సెక్స్‌లో పాల్గొంటారు. క్రమంగా ఆ టైం పెంచుకుంటే అతడితో సమానంగా ఆమెకీ సంతృప్తి లభిస్తుంది. సెక్స్ పూర్తయ్యాక చెరోవైపు తిరిగి పడుకోవడం పెద్ద రాంగ్‌స్టెప్ అంటున్నారు నిపుణులు. ఫోర్‌ప్లే వల్ల ప్రేమానురాగాలు పెరుగుతాయి. కౌగిలి స్పర్శను ఎక్కువసేపు ఆస్వాదిస్తే మళ్ళీ రాత్రివరకు ఆగలుగుతారు. వీలైతే ఆ భంగిమలోనే నిద్రలోకి జారిపోవడం మరీమంచిది. దీనివల్ల నిత్యజీవితంలో, సంభాషణల్లో వారి మధ్య ప్రేమ రెట్టింపు అవుతుందట.

"పో బామ్మా... అంతా వేళాకోళం. వీరుడేంటి? యుద్ధం ఏంటి? గెలవడం ఏంటి? వాటికి ఈ సున్నుండకి సంబంధమేంటి?" అన్నాడు పురూరవ్.

"మరదేరా పిచ్చిసన్నాసి, నీకు తెలియదనేది. అసలు భార్యను గెలవాల్సింది అందరిముందు రంకెలేసి, తిట్టి, కొట్టి అవమానించి కాదురా? అసలు గెలుపు పడకగదిలో మంచంమీద గెలిచినప్పుడే! నీ ఆడది నీ గెలుపే కోరుకుంటుంది. నువ్వు ఎక్కడ ఉంటే అక్కడికి పరుగెత్తుకొస్తుంది. నిన్నువిడిచి ఒక్కక్షణం ఉండదు. అలాంటి గెలుపు గెలవాలంటే నీకెంత ఒడుపు ఉండాలి చెప్పు. ఆడదాన్ని లాలించాలి. బుజ్జగించాలి. నీకు కావాల్సినట్టు మలుచుకోవాలి. ఆపైన నీదే గెలుపురా పుర్రూ. ఏంటి అర్థమైందా?" నెమ్మదిగా అసలు విషయాలన్నీ విడమర్చి చెప్పేసింది బామ్మ.

బామ్మ చెప్తుంటే వింటూండిపోయిన పురూరవ్. "అమ్మ బామ్మో! నువ్వు తక్కువదానివేం కాదే. అసలు అందరూ సమరాల్నీ, స్వయంప్రకాశాల్నీ వాళ్ళనీ, వీళ్ళనీ అడుగుతుంటారుగానీ వాళ్ళందరి కంటే నువ్వుబాగా విడమర్చి చెబుతున్నావు. అర్థమైందిలే. నువ్వు చెప్పినట్లే చేస్తా. నేను నీ మనవణ్ణే?" అంటూ నవ్వి వెళ్ళిపోయాడు.

"పిచ్చి సన్నాసి. ముందుఅన్నీ అడ్డదిడ్డంగా మాట్లాడతాడుగానీ, తర్వాత అంతా నేను చెప్పినట్టే చేస్తాడు. నా బంగారుకొండ" వెళ్తున్న మనవడివైపే చూస్తూ రెండు చేతులు తలకు నొక్కుకుని మెటికలు విరిచింది బామ్మ.

•••

శోభనంగదిలో జీరోక్యాండిల్ బల్బ్ ప్రసరిస్తోంది. బామ్మటేస్ట్ ప్రకారం శోభనంగది ప్రత్యేకంగా అలంకరించారు. మంచానికి దగ్గరలో ఉన్న టీపాయ్ మీద రకరకాల పళ్ళు, స్వీట్స్ ఉన్నాయి. వాటన్నిటి మధ్య బామ్మచేసిన పెద్దపెద్ద సున్నుండలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. పళ్ళమీద గుచ్చి ఉన్న అగర్‌బత్తీల పొగ గదినిండా సువాసనలు నింపుతూ నెమ్మదిగా గాలిలో కలిసిపోతోంది. కానీ టీపాయ్‌మీద పెట్టిన పాలగ్లాసు మాత్రం ఖాళీగా కనబడుతోంది.

మంచం చుట్టూ కట్టిన విరిమాలలు నవనవలాడుతూ తావిని వ్యాపింపచేస్తున్నాయి. కానీ మంచంమీద మల్లెలు మాత్రం నలిగిపోయి రెక్కలు రెక్కలుగా విడిపోయాయి. పాపం వాటికి ఏదో బలమైన తాకిడి తగిలి ఉంటుంది. ఏ క్రీడ జరిగినా కిందున్నవి నలిగి నలిగి నుజ్జు కావాల్సిందే మరి. మంచం మీద ఉన్న క్రీడాకారుల మధ్య ఆ రాత్రి జరగాల్సిన బెస్టాఫ్ త్రీలో మొదటి మ్యాచ్ ముగిసినట్లుంది. అలసిన క్రీడాకారులు విశ్రాంతి తీసుకుంటున్నారు.

కనుచీకట్లో నల్లని మంగతాయారు ముఖంలోని తెల్లటికళ్ళు తనివితీరిన తృప్తితో కన్నీళ్ళు రాలుస్తున్నాయి. తాపంతో తపించిన తనువు తనివి తీరినట్లు చిరుకంపనలతో చల్లారుతోంది. తన కన్యత్వాన్ని కరిగించి అలరించిన పురూరవ్ మీద వల్లమాలిన ప్రేమ మరింత ముప్పిరి గొలిపి అతని జుత్తులో చేతులు జొనిపి లాలనగా నిమురుతోంది.

రసకేళిలో రమించి తమి తీర్చుకున్న పురూరవ్, చిరుస్వేదం చిందుతున్న శరీరంతో అలసటగా మంచం మీద వెల్లకిలా పరుండి కళ్ళు మూసుకుని ఉన్నాడు.

అతనిచేయి ఆమె నాభిప్రాంతం మీద మెల్ల మెల్లగా కదులుతోంది. తనకు సమఉజ్జీగా నిలిచి శృంగారంతో పూర్తిగా తృప్తి కలిగించేలా తనకు అనువుగా ప్రవర్తించిన మంగతాయారంటే అతనికిప్పుడు ప్రేమ పెరిగింది. అలసట తీరుతున్న ఆ శరీరానికి ఆ ప్రేమ ముప్పిరిగొని మళ్ళీ కోరికగా మారి అతని శరీరాంగాలకు ప్రేరణ కలిగిస్తోంది. ఇంతవరకూ యాంత్రికంగా కదిలిన అతని చేతివేళ్ళు ఆమె నాభిమీద ఇప్పుడు కవ్వింపుగా కదులుతున్నాయి.

ఇంతసేపూ తన నాభిచుట్టూ సుతారంగా తిరిగి గిలిగింతలు కలిగించిన చేయి ఇప్పుడు కవ్వింపుగా కదులుతుంటే ఆమెలోనూ పులకింతలు కలిగి భర్తకు దగ్గరగాజరిగి గోముగా మూలిగింది. శృంగారానికి తన సన్నద్ధత తెలియజేస్తూ పురూరవ్ చేతులు ఆమెను గట్టిగా హత్తుకున్నాయి. ఈ గాలేమిటి మా మధ్యలో దూరుతోంది అని అతన్ని మరింతమరింత దగ్గరగా హత్తుకుంది మంగతాయారు. బిగిసడలని ఆ గాఢ పరిష్వంగంలో శరీరాల రాపిడికి పుట్టిన కామాగ్ని వాళ్ళ వెచ్చని ఊపిరి రూపంలో బయటకు వస్తోంది. ఆ వేడికి ఇద్దరి కళ్ళూ తమకంతో మూతలు పడుతున్నాయి. తడి ఆరిన వాళ్ళ అధరాలు తృష్ణతో మరొకరి అధరాల సుధ కోసం వెంపర్లాడుతున్నాయి. అ సుధాపానమైకంలో ఆమె ఎద పొంగిపోతోంది. ఆ ఒత్తిడి భరించలేనట్టుగా ఆమె జాకెట్ హుక్స్ ఫట్‌ఫట్ మన్నాయి.

ఆనకట్ట తెగినప్పుడు ఒక్కసారిగా ఎగిసిపడే నీళ్ళలా ఆమె అందాలు బంధనాల్లోంచి బయటపడ్డాయి. అతనిచూపు ఆ అందాల మీద నిలిచిపోయింది. నేరేడుపండు రంగులో మిలమిలా మెరుస్తున్న ఆ అందాలు చూడగానే ఆగలేక తలను వాటిమధ్య పెట్టి అల్లరిగా కదిలాడు పురూరవ్. ఆ కదలిక విపరీతమైన గిలిగింతలు కలిగించడంతో కిలకిలమంటూ గట్టిగా నవ్వేసింది మంగతాయారు.

ఆ నవ్వు తరంగాల్లా వ్యాపించి గది చుట్టూ పడుకున్న ముత్తైదువుల వీనులకు విందు చేసింది. వాళ్ళంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకుని నవ్వుకున్నారు. వాళ్ళకి కూడా వాళ్ళ శోభనం ముచ్చట్లు గుర్తుకువచ్చి మనసు పులకించింది. అక్కడే ఉండి ఆత్రుతగా ఎదురుచూస్తున్న బామ్మగారు మంగతాయారు కిలకిల నవ్వులు విని తృప్తిగా నిద్రలోకి జారుకుంది.

సెల్:99499 41996

ఎవరేం అనుకుంటే నాకేంటి?

ఇటీవలి కాలంలో అనుష్క మీద వచ్చినన్ని గాసిప్పులు మరే హీరోయిన్ మీద వచ్చి ఉండవేమో! అవన్నీ పట్టించుకుంటే బాధపడుతూ కూర్చోవడం తప్ప సినిమాలు చేయడం కుదరదు. ఈ విషయాన్ని ఇక్కడికొచ్చిన కొత్తల్లోనే గ్రహించానంటోంది అనుష్క. నా మీద వచ్చే పుకార్ల గురించి ఎంత పట్టించుకోవద్దనుకున్నా కొన్ని బాధపెడతాయి. ఆ బాధ కూడా కొంత సేపే ఉంటుంది. ఆ తరువాత వాటిని మరిచిపోతాను. నా గురించి ఎవరేం అనుకుంటే నాకేంటి? అనుకున్నాను కాబట్టి ఇక్కడ సినిమాలు చేయగలుగుతున్నానని అంటోంది అనుష్క.

అతనికి 145 ఏళ్లు!

అతడికి నూట నలభై ఐదేళ్ళు! నమ్మశక్యంగా లేదు కదూ! ఇది నిజంగా నిజమే. ఎందుకంటే ఈ సూపర్ సీనియర్ సిటిజన్ వయసును ఇండోనేసియా ప్రభుత్వం ధృవీకరించింది. ఇతడి పేరు M G సెంట్రల్ జావాలోని S oగ్రామ నివాసి. ప్రభుత్వ అధికారులు గుర్తించిన అధికారిక డాక్యుమెంట్ల ప్రకారం 1870 డిసెంబరు 31వ తేదీన గొథో జన్మించాడు. అతని తోబుట్టువులు పదిమందీ మరణించారు. అతడి నలుగురు భార్యలూ మరణించారు. అతడి చివరి భార్య 1988లో మరణించింది. అతని కొడుకులు, కోడళ్ళు అందరూ మరణించారు. ఇప్పుడు గొథో తన మునిమనుమలు, మునిముని మనుమలతో కలిసి ఉంటున్నాడు. గొథో ఇప్పటికీ తన పనులు తానే చేసుకుంటాడు. అన్ని రకాల ఆహారం తింటాడు. ఇప్పటివరకూ జబ్బుపడిన పాపాన పోలేదు! హాయిగా నడుస్తాడు. కాకపోతే

నడుము కొంచెం ఒంగిపోయిందంతే! నడిచేటప్పుడు ఎవరి సహాయం అతనికి అవసరం లేకపోవడమే ఈ వృద్ధుడి ప్రత్యేకత. ఐతే వెరిఫికేషన్ లేకుండా చూస్తే, ఇతడికంటే వృద్ధులైన 171 ఏళ్ళ నైజీరియా వాసి జేమ్స్ ఓలో ఫింటుయి, ఇథియోపియాకి చెందిన 163 ఏళ్ళ ధాక్వాబో ఎబ్బా, 122 ఏళ్ళ ఫ్రెంచ్ మహిళ J సజీవంగానే ఉన్నారు.

సెప్టెంబరు 20వ తేదీన 'లిపుటన్ 6 టెలివిజన్ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, 'నేను చనిపోవాలనుకుంటున్నా, నా మునిమనుమలు, మునిముని మనుమలు అంతా పెద్దవారైపోయారు' అన్నాడు గొథో. ఆయన ఏం పెట్టినా తింటాడనీ, తమకు ఎలాంటి ఇబ్బందీ లేదనీ గొథో మునిమనుమడు సుర్యాంటో చెప్పాడు. 'మా ముత్తాత తన 122వ సంవత్సరం నుండి చనిపోవడానికి సిద్ధంగానే ఉంటున్నాడు, మరణం ఎప్పటికీ ఆయన చెంతకు రాదనే అనిపిస్తోంది' అంటున్నాడు సుర్యాంటో. 1992లోనే మా తాతల సమాధుల పక్కన ఒక సమాధి సిద్ధం చేసి ఉంచి ఇప్పటికి 24 సంవత్సరాలైంది' అంటున్నాడతను. ఇంతకాలం మీరు సజీవంగా ఉండటానికి కారణం ఏమిటి? ఆ రహస్యం ఏమిటి? అని టీవీ వాళ్ళు ప్రశ్నిస్తే, 'నా సహనమే నా మనుగడ రహస్యం' అన్నాడు గొథో!

నవ్య

పుస్తక సమీక్ష

జెన్ అండ్ సూఫీ కథలు
మల్లాది వెంకట కృష్ణమూర్తి
ధర: 145 రూపాయలు, పేజీలు: 140

అతీంద్రియ కథలు
(అనువాద కథలు)
మల్లాది వెంకట కృష్ణమూర్తి
ధర: 145 రూపాయలు, పేజీలు: 140
ప్రతులకు: ప్రిజమ్ బుక్స్, లిపి పబ్లికేషన్స్, గాంధీనగర్, హైదరాబాద్ -80.
ఫోన్: 040-27612928, సెల్: 98490 22344

తెలుగువారికి పరిచయం అవసరం లేని ప్రియమైన రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి. నలభై ఆరేళ్ళుగా ఆయన రాసిన 150 నవలల్లో 22 నవలలు పలు భాషల్లో సినిమాలుగా రూపొందాయి. జ్ఞానులైన గురువులు కథలుగా చెప్పిన సత్యబోధలే మల్లాది తాజా పుస్తకం 'జెన్ అండ్ సూఫీ కథలు. మరో పుస్తకంలో ఉన్న భయపెట్టని 19 అతీంద్రియ కథలు కొసమెరుపుతో 'భలే' అనిపించడమే కాదు, ఆలోచింపజేస్తాయి కూడా. ఈ తరహా కథలు ఇంతకుముందు తెలుగులో రాలేదు.

మండువా లోగిలి
సాహితీ స్వర్ణోత్సవ కథా సంపుటి
డా.మంతెన సూర్యనారాయణరాజు
ధర: 120 రూపాయలు, పేజీలు: 200
ప్రతులకు: విశాలాంధ్ర, నవచేతన, నవోదయ బుక్‌హౌస్‌లు

కథకుడు, కవి, నాటికల రచయిత సూర్యనారాయణరాజు. దేశీయత కొట్టొచ్చినట్టు కనిపించే 26 కథల సంపుటి ఇది. గ్రామీణ, మధ్యతరగతి కుటుంబాల ఇతివృత్తాలతో కూడిన కథలే ఇవన్నీ.

కవికొండల
వెంకటరావు కథలు
రెండవ సంపుటం
ధర: 270 రూపాయలు
పేజీలు: 414
ప్రతులకు: నవచేతన, విశాలాంధ్ర బుక్‌హౌస్‌లు

వందేళ్ళనాటి తొలితరం కథా రచయితలలో సుప్రసిద్ధులు కవికొండల వెంకటరావు. 300 పైచిలుకు కథలు రాశారు. వీటిల్లో దొరికిన 92 కథలను ఆయన కుమారుడు వెంకట సూర్యనారాయణ ఇలా ఒక సంకలనంగా తెచ్చారు. జీవిత సత్యాలు, సున్నిత హాస్యంతో కూడిన వ్యంగ్య ప్రధాన కథలివన్నీ.



కథానిక-పాఠాలు
కథా రచనలో మెళకువలు
అరసం సాహిత్య పాఠశాల
ధర: 100 రూపాయలు,
పేజీలు: 184
ప్రతులకు: విశాలాంధ్ర, నవచేతన బుక్‌హౌస్ బ్రాంచీలు

మానవీయ సాహిత్య సృజనను ప్రోత్సహించే లక్ష్యంతో గుంటూరు అరసం శాఖ వెలువరించిన పుస్తకమిది. కథానికా ప్రక్రియపై నిర్వహించిన పాఠశాలలోని పాఠాలతోపాటు 18 మంది ప్రసిద్ధుల వ్యాసాలు కూడా సేకరించి ఇలా సంకలనం చేశారు. ఇది ఒక కథానికా శాస్త్రం, కథానికా పాఠ్యగ్రంథం.

స్వీకారాలు

మరో ముఖం కవిత
డాక్టర్ ఎ.వి.వీరభద్రాచారి
ధర: 150 రూపాయలు,
పేజీలు: 134
ప్రతులకు: నవచేతన, విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవోదయ బుక్‌హౌస్‌లు, దిశ పుస్తక కేంద్రం, చిక్కడపల్లి, హైదరాబాద్.

ఆకాశం అందుతోంది కవిత
డి.కె.చదువులబాబు
ధర: 80 రూపాయలు, పేజీలు: 75
ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్‌లు

సీతాకోక చిలుక
బాల గేయాలు
డాక్టర్ కందేపి రాణీప్రసాద్
ధర: 70 రూపాయలు, పేజీలు: 106
ప్రతులకు: స్వాప్నిక్ పబ్లికేషన్స్, పాత బస్టాండ్ వద్ద, సిరిసిల్ల, అన్ని ప్రముఖ పుస్తక దుకాణాలు.

చింతన 4
లఘు వ్యాసాలు-కొన్ని కవితలు
డా.మల్లెమాల వేణుగోపాలరెడ్డి
ధర: 80 రూపాయలు
పేజీలు: 100 రూపాయలు
ప్రతులకు రచయిత, సర్జన్, శ్రీలక్ష్మీ క్లినిక్, సింహపురి కాలనీ, కడప-02.
సెల్: 99085 91998.

-లలితా త్రిపుర సుందరి

కదిలే కళ బాడీ ఆర్ట్

పచ్చబొట్టూ చెరిగిపోదులే... అనే పాత పాట వినే ఉంటారు కదా!

నిన్నమొన్నటివరకూ పచ్చబొట్టు వేసుకుంటే చెరిపేయడం చాలా కష్టం, సూదులతో పొడిపించుకోవాలి, చాలా కష్టం అనుకునేవారు. కానీ క్రమేణా ట్రెండ్ మారింది. ఇప్పుడు మీరు ఒళ్లంతా పచ్చబొట్టు వేసుకున్నా సరే తెల్లారేసరికి వాటిని ఎంచక్కా తుడిచేసుకోవచ్చు. పచ్చబొట్టే ఒళ్లంతా పాకి బాడీ పెయింటింగ్‌గా అవతరించింది. పాశ్చాత్య దేశాల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ బాడీ ఆర్ట్ ఇప్పుడిప్పుడే మనదేశంలోకి కూడా అడుగుపెట్టింది.

ఫొటోల్లో చూస్తున్నారుగా అవన్నీ మనుషులపైనే వేసిన పెయింటింగ్‌లండీ! ఈ బాడీ పెయింటింగ్ రూపురేఖలు ఓ భారీ వ్యాపారంగా సంతరించుకున్నాయంటే నమ్మక తప్పదు. బాడీ ఆర్ట్‌లో శిక్షణ ఇవ్వడానికి పలురకాల ఇనిస్టిట్యూట్‌లు మొదలుకొని బ్యూటీ క్లినిక్‌ల వరకు ఉన్నాయి. ఇదొక ప్రత్యేక వ్యాపార సూత్రంగా మారింది. బాడీ ఆర్ట్‌లో పాదాల నుంచి ముఖం వరకు శరీరంలో ఎక్కడైనా సరే ఏ డిజైన్ కావాలన్నా ప్రతిబింబించుకోవచ్చు.

అసలేంటీ బాడీ ఆర్ట్?

కాన్వాస్‌పైన వేయాల్సిన పెయింటింగ్స్ మనుషుల శరీరాలపై ఉండటమే బాడీ ఆర్ట్. తమ శరీరాన్నే ఒక కాన్వాస్‌గా మలుచుకుని ప్రదర్శించే కళే బాడీ ఆర్ట్. ఈ బాడీ ఆర్ట్‌లో శరీరంపై పెయింటింగ్ వేసుకోవడం, పచ్చబొట్టు పొడిపించుకోవడం, లిప్ ఆర్ట్, నెయిల్ ఆర్ట్ దగ్గర్నుండి ఆభరణాలు ధరించడం వరకూ ఉంటుంది. ఊహా చిత్రాల నుంచి తమ దేశీయ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాల వరకూ బాడీ ఆర్ట్‌తో ప్రదర్శించవచ్చు.

భారతీయుల సృష్టే బాడీ ఆర్ట్

మనదేశంలో పూర్వీకులు తమ చేతులపై దేవుడి బొమ్మలు, తమ పేరు వంటివి పచ్చబొట్టుగా పొడిపించుకునేవారు. మన గ్రామీణ ప్రాంత సంస్కృతిలో బాడీ ఆర్ట్ ఒక భాగం. కాలక్రమంలో ఈ పచ్చబొట్టే ప్రస్తుత నాగరిక నగర జీవితంలో టాటూగా రూపాంతరం చెందింది. తర్వాతి కాలంలో దేహమంతటా చిత్రీకరించే స్థాయికి ఎదిగి బాడీ ఆర్ట్‌గా నామకరణం చేసుకుంది.

యువతలో క్రేజ్

ప్రస్తుతం మన దేశంలో బాడీ ఆర్ట్ చాలా ప్రాచుర్యం పొందింది. సామాన్య యువతకు కూడా పచ్చబొట్టుపైన విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. అసలు నిజానికి ఈ బాడీ ఆర్ట్ పచ్చబొట్టు నుంచే ప్రారంభమైందని చెప్పుకోవచ్చు. పూర్వకాలంలో ఈజిప్ట్, చైనాలాంటి దేశాల్లో ప్రకృతి దేవతను ప్రసన్నం చేసుకోవడానికి తమ శరీరంపై దేవతా మూర్తుల రూపాలను టాటూలుగా చిత్రీకరించుకుని ప్రార్థనలు చేసేవారు. తనువు చాలించిన జీవుడి మోక్ష సాధనకు భౌతిక కాయంపై ఉన్న దేవతామూర్తుల రూపాలే ఆలంబనగా నిలుస్తాయని నమ్మేవారట. అలా క్రమంగా అభివృద్ధి చెందిన పచ్చబొట్లే టాటూలుగా, ఇప్పుడు బాడీ ఆర్ట్‌గా రూపాంతరం చెందాయి.

1965 సంవత్సరం నుంచి ఈ కళ ఎక్కువ అభివృద్ధి చెందినట్లు చెబుతారు. అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఇటలీలాంటి దేశాల్లో ప్రముఖులు ఈ టాటూలను స్టేటస్ సింబల్‌గా ఉపయోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ టాటూలకు ఎక్కడలేని గిరాకీ ఉంది. మన రాష్ట్రంలో ఏటా నలభై కోట్లకు పైబడిన వ్యాపారం జరుగుతుందని అంచనా.

ఆహార్యానికి తగిన విధంగా..

అయితే ఆ విధంగా దేహంపై బొమ్మల చిత్రీకరణ ఎంతోఖర్చుతో కూడుకున్నది. కాబట్టి ప్రారంభంలో ధనికులు మాత్రమే వేసుకునేవారు. టెక్నాలజీ పెరగడంతో అన్నిట్లోనూ అనేక అధునాతన పద్ధతులు వచ్చేశాయి, వాటిల్లో బాడీపెయింటింగ్ ఒకటి. వీటి ధరలు తగ్గడంతో సామాన్యులు కూడా బాడీ ఆర్ట్ పట్ల ఇప్పుడిప్పుడే ఆకర్షితులవుతున్నారు.

బాడీ పెయింటింగ్ ట్రెండ్ వెస్ట్రన్ కంట్రీస్‌లో ప్రారంభమైందని చెప్పుకోవచ్చు. అక్కడ టాటూస్ ట్రెండ్‌తో పాటు బాడీ పెయింటింగ్ ఫ్యాషన్‌గా మారింది. కాలక్రమేణా మనదేశంలో కూడా ప్రవేశించింది. ఇటీవల కొందరు ఈ విషయంలో మరీ శ్రుతిమించుతున్నారనే చెప్పవచ్చు. కొందరు యువతీయువకులు అర్ధనగ్నంగా బాడీ పెయింటింగ్స్ వేసుకుంటున్నారు. నిజానికి బాడీ పెయింటింగ్ ఒక కళ. కానీ ఈ ఆర్ట్ శ్రుతిమించితే మంచిది కాదు. పాశ్చాత్య దేశాల్లో మాదిరిగా యువతీయువకులు శరీరమంతా బాడీ పెయింటింగ్ వేసుకోవడం సభ్యత కాదు. మన బోటి సంప్రదాయక దేశంలో ఇటువంటివి అసభ్యకరంగా ఉంటాయి. మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ పెయింటింగ్స్ వేయించుకోవడమే సంస్కారవంతమైన పద్ధతి. అంతేకాదు ఒకవేళ అందులో వాడే పెయింటింగ్స్ శరీరానికి సరిపడకపోతే చర్మసంబంధ సమస్యలు కూడా వచ్చే అవకాశాలున్నాయి కాబట్టి మంచి పెయింటింగ్స్ వాడుతూ నిపుణుల సలహా పాటించాలి. అనుభవజ్ఞుల ద్వారా మాత్రమే బాడీ పెయింట్ వేసుకుంటే బాగుంటుంది.



లిప్ ఆర్ట్ తెలుసా!

ఇప్పటిదాకా నెయిల్‌ఆర్ట్ ఫ్యాషన్ ట్రెండ్ రాజ్యమేలింది. ఇప్పుడిక లిప్ ఆర్ట్‌దే హవా. పెదవులను బేస్ చేసుకుని వాటి చుట్టూ తమాషా బొమ్మలు గీయడమే లిప్ ఆర్ట్. లేటెస్ట్ ఫుడ్ అండ్ బ్యూటీని ఇష్టపడే కొందరు ఇన్‌స్టాగ్రామర్స్ తమ ఇష్టాన్ని లిప్ ఆర్ట్‌కూ అన్వయించేస్తున్నారు. బ్యూటీ గురు అమండా అయితే మరో అడుగు ముందుకేసి ఫుడ్ ఇన్‌స్పైర్డ్ లిప్ ఆర్ట్ అనే కొత్త సిరీస్‌నే రిలీజ్ చేసేసింది. పెదవులనే హాట్‌డాగ్‌గా, పిజ్జాగా రకరకాల ఫుడ్ ఐటమ్స్‌ని తలపించేలా మార్చేస్తోంది. ఇంకొందరు పెదవులనే కార్టూన్ క్యారెక్టర్లుగా మలిచేస్తున్నారు. ఈ వెరైటీ బ్యూటీ ట్రెండ్ ఎంత కాలం కంటిన్యూ అవుతుందోగాని, అమ్మాయిల అందమైన పెదవుల్ని అలాంటి విచిత్రమైన ఆకారాలతో చూసి ఇదేం వెర్రిరా బాబూ! అంటూ అబ్బాయిలు తలలు పట్టుకుంటున్నారు.

నెయిల్ ఆర్టూ ఉందండోయ్!

బాడీ ఆర్ట్‌లో ఒక భాగమే నెయిల్ ఆర్ట్. పురాతన పద్ధతుల్లో ఒకటి నెయిల్ ఆర్ట్. కానీ ఇప్పుడు ఇది మళ్లీ ఫ్యాషన్‌గా మారిపోయింది. చరిత్రలో చూస్తే, ఈజిప్షియన్స్ తమ గోళ్లకు బెర్రీ మొక్కల వర్ణాలు ఉపయోగించి అందంగా అలంకరించుకునేవారట. అదే క్రమంగా ఇప్పుడు నెయిల్ ఆర్ట్‌గా మారింది. నెయిల్ ఆర్ట్ అంటే నెయిల్‌పాలిష్ పెట్టుకోవడమే అనుకునేరు. ఇందులో మన గోరుపై డిఫరెంట్ డిజైన్స్ వేస్తారు. మన మూడ్‌ను బట్టి, అభిరుచిని బట్టి నెయిల్ ఆర్ట్ వివిధ పద్ధతుల్లో వేసుకోవచ్చు.

బాడీ పెయింటింగ్‌లో వరల్డ్ చాంపియన్‌షిప్

అవునండీ! బాడీ పెయింటింగ్‌లో వరల్డ్ చాంపియన్‌షిప్ కూడా ఉంది. ఈ పోటీల్లో బెస్ట్ బాడీ పెయింటర్‌గా పేరుగాంచిన వారు జోహన్నెస్ స్టోటెర్. ఈయన ఇటలీకి చెందినవాడు. అందమైన మోడల్స్‌ను అందమైన ప్రకృతి ప్రపంచంలోకి తీసుకెళ్ళి వారి రూపురేఖలను మార్చగలడు. ఈ పనిచేయడానికి గానూ జోహాకి ఎనిమిదిగంటల నుంచి కొన్ని నెలల సమయం పడుతుందట. అతను ఐదుగురు మోడల్స్‌ను తీసుకుని రూపొందించిన కప్ప రూపం మోస్ట్ ఇంప్రెసివ్ క్రియేషన్‌గా పేరు తెచ్చుకుంది. తొలిసారిగా 2000 సంవత్సరం నుంచి బాడీ పెయింటింగ్‌లో ప్రయోగాలు చేయడం ప్రారంభించాడు జోహా. చాలాకాలం వరకు ఈ పెయింటింగ్ ఒక అభిరుచిగానే ఉండేది. కాలక్రమేణా ఈ అభిరుచితోనే ఆదాయం సంపాదించవచ్చని తెలుసుకున్న జోహ తన పూర్తి సమయం బాడీ పెయింటింగ్ వేయడానికే వెచ్చించాడు. అతనిలో ఉన్న ఆసక్తే బాడీ పెయింటింగ్ వరల్డ్ చాంపియన్ షిప్ పొందడానికి కారణం అయిందంటాడు జోహా.

-సంతోషలక్ష్మి

ఆ రోజంతా వర్షం ఉధృతంగా కురుస్తూనే ఉంది. మాధురి, కౌశిక్ కోసం ఎదురు చూస్తోంది. ఫోన్ చేసింది. రెస్పాన్స్ లేదు. సాయంత్రం వరకూ బుక్స్‌తో కుస్తీ పట్టింది. కాసేపు పడుకుంది. మెలకువవచ్చి చూసేసరికి కాలానికెవరో కళ్ళాలేసినట్టు కుంటి నడక నడుస్తున్నట్టు అనిపించింది. కిటికీలోంచి కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని చూస్తూ కూచుంది.

"ఏమిటి మధూ! ఒంట్లో బాగోలేదా? డల్‌గా ఉన్నావు" అడిగింది లలిత.

"అదేం లేదమ్మా" తల తిప్పకుండానే బదులిచ్చింది.

"మరి ఆ మౌనం ఎందుకే...!" అంది లోపలికి వెళుతూ.

" ఇంట్లో ఎవరూ నా మౌనం భరించలేరేమో!" అనుకుంటూ లేచి ఇంటిముందు వరండాలోకి వచ్చింది. గాలితో మిళితమైన వర్షం పడుతోంది. అక్కడున్న కేన్‌ఛైర్‌లో కూచుని వర్షాన్ని ఆస్వాదిస్తుంటే ఫోన్ మోగింది.

"చెప్పు... రూపా! ఏంటి కొత్త నంబరా?"

"............ ...."

"వర్షం చూస్తూ కూచున్నా... నువ్వెక్కడ?"

"డ్యూటీలో ఉన్నా! ఈ వర్షంలో మలక్‌పేట వెళ్ళలేను. నువ్వొచ్చి నన్ను పికప్ చేసుకోవే... రాత్రికి మీ ఇంట్లో ఉంటా!"

"డ్యూటీ ఎప్పటిదాకా?"

"సిక్స్"

"ఫైవ్‌థర్టీ అవుతోందిప్పుడు. ఈ వర్షంలో నేను అక్కడికి వచ్చేకంటే, నువ్వే ఆటోలో వచ్చెయ్యొచ్చుగా!"

"అవును కదా!"

"త్వరగా వచ్చెయ్యవే... పొద్దుట్నుంచీ బోరుకొడుతోంది".

ఫోన్ ఆఫ్ చేసి పక్కకి తిరిగేసరికి, పక్కన చీపురు పట్టుకుని "అమ్మా! కూసంత లేస్తే చిమ్ముకుపోతానమ్మా" అంది పనిమనిషి గంగ.

"గంగా! మీ ఊళ్ళవేపు వరదలొస్తాయా?"

"ఈ వానలొస్తేనే... వరదలొస్తాయమ్మా! మా ఊళ్ళన్నీ మునిగిపోతాయ్. పోయినేడాది మా ఊరంతా వరదల్లో కొట్టుకుపోనాదమ్మా! వారం రోజులు కూడు, నీళ్ళు లేకుండా ఊళ్ళో జనమంతా డాబా సత్తెం గారింటి మీద, ఇస్కూలు బిల్డింగు మీద అల్లాడి పోయినామమ్మా!"

"ఏ జిల్లాలో ఉంది మీ ఊరు?"

"గోదారండీ" అంది చిమ్ముతూ.

మాధురి లేచి లోపలికెళ్ళబోతుంటే, కారు హారన్ విన్పించింది. ఆగి చూసింది. కారు దిగి వస్తున్న ముగ్గుర్నీ ఆశ్చర్యంగా చూస్తుంటే....

"ఏంటి మాధురీ! కొత్తవాళ్ళని చూసినట్టు చూస్తున్నావు" అన్నాడు భాస్కర్రావు.

"మీరంతా వెళ్ళిపోతే, ఉదయం నుండి బోరుతో అల్లాడిపోయాను".

"విచిత్రంగా చెప్పకు... పుస్తకాల పురుగువి. అడవిలో ఉన్నా హాయిగా పుస్తకాలతో గడిపేస్తావు" అన్నాడు కౌశిక్.

మాధురి కౌశిక్‌నే చూస్తోంది.

"ఏయ్! మ్యాడీ! నీకు కంపెనీ ఇవ్వడానికి రూప వస్తోందట.." అన్నాడు.

"ఫోన్ చేసిందా!?"

"నేనే ఫోన్ చేసి రమ్మన్నాను."

రాజశేఖరం లోపలికెళ్ళాడు. అక్కడే ఉన్న భాస్కర్రావుతో..

"ఎక్కడికెళ్ళారంకుల్?"

"ఆర్కిటెక్ట్ దగ్గరకెళ్ళాం. అక్కణ్ణుంచి సాఫ్ట్‌వేర్ కంపెనీ ఛైర్మన్ దగ్గరకి" అంటూ భాస్కర్రావు నడుస్తుంటే.. తండ్రికి కన్పించకుండా మాధురి చెయ్యి పుచ్చుకుని వెనక్కి లాగాడు కౌశిక్.

ఆగి... "ఏంటి?" అంది చేత్తో.

"ఆ ఇంటికి రా!"

"?"

"నీతో మాట్లాడాలి" అనెళ్ళిపోయాడు.

జరిగిన కథ

భాస్కరం, రాజశేఖరం బాల్యమిత్రులు. హైదరాబాద్‌లో పక్కపక్కనే ఇళ్ళుకట్టుకుని స్థిరపడ్డారు. వాళ్ళ పిల్లలే కౌశిక్, మాధురి. అతను బీటెక్, ఆమె మెడిసిన్ పూర్తిచేశారు. వీరిద్దరి మధ్యా లవ్ ట్రాక్. కానీ మాధురి స్నేహితురాలు రూప కౌశిక్‌ను దక్కించుకోవాలని ప్లాన్ చేసి అతన్ని తనతో షాపింగ్‌కి రప్పిస్తుంది. ఈ విషయం తెలిసి ఆలోచనలో పడుతుంది మాధురి.

ఆ తర్వాత.....

కౌశిక్ వెళ్ళగానే హాల్లోకి వచ్చింది మాధురి. వర్షోధృతి తగ్గలేదు. కిచెన్ నుండి ఘుమఘుమలు వస్తుంటే మాధురి అక్కడికెళ్ళింది.

"ఏం చేస్తున్నావమ్మా!" తల్లిని అడిగింది.

"మసాలా వడలు" అంది లలిత, బాండీలో పిండి వేస్తూ.

మాధురి ప్లేటులో ఉన్న వడ తింటూ, "గోవిందు వచ్చాడు గదమ్మా! నువ్వెందుకు చేస్తున్నావు? వాడు చేస్తాడుగా!"

"ఇవాళ రాత్రికి శారద మనల్నందర్నీ డిన్నర్‌కి పిలిచింది. వాడు అక్కడ వంట చేస్తున్నాడు. ఇవి తీసుకెళ్ళి మీ డాడీకి, అంకుల్‌కి ఇచ్చిరా".

"కౌశిక్‌ని కూడా పిలుస్తా! తనకి ఈ వడలంటే ఇష్టం" అని కౌశిక్‌కి ఫోన్ చేసి రమ్మంది.

హాల్లో భాస్కర్రావు, రాజశేఖరం మాట్లాడుకుంటున్నారు. మాధురి వడల ప్లేట్లు చెరొకటి ఇచ్చింది. భాస్కర్రావు తింటూ, "ఏం డాక్టరమ్మా! ఇవి ఎన్నైనా తినొచ్చా! చాలా టేస్ట్‌గా ఉన్నాయి" అన్నాడు.

"ఓన్లీ ఫోర్. ఇవి ఆయిల్‌తో చేసినవి. కొలెస్ట్రాల్ పెరుగుతుంది".

"అదలాగే చెప్తుందిలేండి అన్నయ్యా! వేడిగా తెచ్చాను. ఇవి తినండి" అని ప్లేటులో వేసింది లలిత.

"తినొచ్చా!" అన్నట్టు మాధురి వైపు చూశాడు.

మాధురి నవ్వింది, భాస్కర్రావు ఎక్స్‌ప్రెషన్ చూసి.

కాలింగ్‌బెల్ శబ్దం విని, మాధురెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా నిలబడ్డ రూపని చూసి... "రా!రా!... ఏంటే వానలో నడిచొచ్చినట్టు తడిసిపోయావ్. రా! లోపలికి" అని తన గదిలోకి తీసుకెళ్ళింది.

"అబ్బ! ఏం వానే బాబూ! ఆటో దొరకటమే కష్టమైంది" అంది రూప వణుకుతూ.

"ముందు తలతుడుచుకుని డ్రెస్ చేంజ్ చేసుకో. వేడిగా టీ తెస్తాను" అని కిందికొచ్చింది.

మాధురిసెల్‌కి "ఎంతసేపు బబ్లీ! తొందరగా రా!" అని మెసేజ్ పంపాడు కౌశిక్.

"నువ్వే రా!" అని రిప్లై పంపింది మాధురి. అంతే! మరు నిమిషంలో ప్రత్యక్షమయిన కౌశిక్, హాల్లో మాధురి కన్పించకపోయే సరికి, తిన్నగా ఆమె గదికి వెళ్ళాడు.

మాధురి ఇచ్చిన శారీ కట్టుకుని, అటువైపు తిరిగి తల తుడుచుకుంటున్న రూపని చూసి, మాధురి అనుకుని, వెనకనుండెళ్ళి చెయ్యి పట్టుకుని గుంజుతూ, "ఏంటి? బిజీ అని మెసేజ్ పంపి, జుట్టుకి మసాజ్ చేస్తున్నావు" అన్నాడు.

తలమీద నుండి టవల్ తప్పించి, ముందుకు తిరిగిన రూపని చూసి తడబడుతూ, “ఓ! మీరా! ఐయాం సారీ!” అంటూ ఆమె చెయ్యి వదిలి దూరంగా జరిగాడు.

రూప నవ్వుతూ... ‘నా ప్లేస్‌లో మాధురి ఉంటే ఫరవాలే.....దా?” అంది.

“నో! నో!... అదేం కాదు. మ్యాడ్రీ! మధూ” అని కౌషిక్ వెళ్ళబోతుంటే...

“నేనేమీ అనుకోను గానీ, వెళ్ళకండి.. కూచోండి” అంటూ కౌషిక్ చెయ్యిపుచ్చుకుని కూర్చోబెట్టి, దూరంగా ఉన్న కుర్చీలో తను కూర్చొని, కౌషిక్‌నే చూస్తూ..

“తాకినంత మాత్రాన తాళికట్టమని వెంటబడను లెండి. బిగుసుకుపోకుండా ఫ్రీగా కూచోండి” అంది ఓరకంట చూస్తూ.

అంతే! షార్ట్స్, బనీన్లో ఉన్న కౌషిక్ స్ప్రింగులా లేచి బయటికి పరిగెత్తాడు.

ప్లేట్లో వడలు, టీతో వస్తున్న మాధురి, పరిగెత్తుతున్న కౌషిక్‌ని చూసి “ఏయ్... కౌషిక్ ఎక్కడికి? రా?” పిలిచింది. ఆమె మాటలు విన్పించనట్టు వేగంగా వెళ్ళిపోయాడు.

గదిలోకి వచ్చి “కౌషిక్ వచ్చాడా?” అంది రూపకి వడల ప్లేటిస్తూ.

“ఇలా తొంగిచూసి, అలా పరిగెత్తాడు.”

“సర్లే! మళ్ళీ తనే వస్తాడ్లే... ఏంటి సంగతులు?”

“రొటీన్... ఈ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఎంత పన్జేసినా ఓ గుర్తింపు ఉండదు. ఇచ్చేది తక్కువ. పని ఎక్కువ. హాయిగా ఇద్దరం కలిసి ఓ క్లినిక్ ఆరంభిద్దాం.”

“మరందుకేగా... మావాళ్ళు హాస్పిటల్ కట్టించబోతున్నారు”.

“అవునా?”

“పి.జి. చెయ్యవా?”

“చేద్దామనే ఉంది! కానీ... మనకంటూ కావాలీ అని కోరుకునే ప్రత్యేకత పి.జితో వస్తుందంటావా?”

“అదేంటి?... మరేం చేస్తావు?”

“పి.జి. చేస్తే ఎన్నో వేలమంది స్పెషలిస్టుల్లో మనమూ ఒకళ్ళమవుతాం. మనకంటూ ఓ గుర్తింపు రావాలంటే ఈ పి.జి.లు, పి.హెచ్.డిలు చాలవు.”

“అసలు నీ ప్లానేంటి?”

“ఏం చేస్తానో ఇంకా క్లియర్‌స్కెచ్ కుదరటం లేదు. పి.జి. చెయ్యొచ్చు, స్పెషలిస్ట్ అవ్వొచ్చు. హాస్పిటల్ నడపొచ్చు. డబ్బు సంపాదించొచ్చు. లేకపోతే డాక్టరు వృత్తికే టాటా చెప్పొచ్చు. ఇంకా ఏదీ డిసైడ్ అవలేదు. ఆలోచనలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. యు.పి.ఎస్సీ ఎగ్జామ్స్ మాత్రం రాస్తాను”.

“ఆహా! దీనితిక్క చదువుతోనే ఆగలేదు. జీవితంలో కూడా తిక్కతిక్కగానే ఉంటుంది కాబోలు” మనసులో అనుకున్న రూప పైకి నవ్వుతూ,

“మాధురీ! యు ఆర్ సంథింగ్ స్పెషల్” అంది.

అప్పుడు... క్యాజువల్స్, స్వెట్టర్ వేసుకుని వెనగ్గా వచ్చి నిలబడ్డాడు కౌషిక్.

మాధురి అతన్ని చూసి “బఫూన్ వేషం బాగుంది గానీ ముందుకురా!” అంది.

“తీసుకోండి!” అని వడల ప్లేటు కౌషిక్ ముందుకు జరిపింది రూప.



"ఏంటి? ఆంటీ వడలు చేశారా? చెప్పవేం మ్యాడీ" అని రూపవైపు తిరిగి.

"మీరు తినండి. నేవెళ్లి తెచ్చుకుంటా" అని కిందికెళ్ళాడు.

"హియీజ్ డిఫరెంట్ కదూ" అంది రూప.

"డిఫరెంటా? నా బొంద! కామెడీ క్యారెక్టరు".

"కాదు.. మేల్‌నెస్.. అతని పర్సనాలిటీకి కామెడీ టచ్ ఎస్సెట్"

"ఏంటే కౌశిక్‌ని చూసి ట్రాన్స్‌లోకెళ్తున్నావు" అంది మాధురి గాభరాగా.

"భయపడకు.... ఊర్కోనే అన్నాను".

కౌశిక్ చేతిలో వడల ప్లేటు, మరో చేత్తో సాస్ బాటిల్‌తో వచ్చి కూచుని, "అరే! అప్పుడే తినేశారా? సాస్‌తో మళ్ళీ తినండి. బావుంటాయి" అని రూపకిచ్చాడు.

"ఏయ్! బబ్లీ! నువ్వూ తిను".

"నాకొద్దు. చాలాతిన్నాను. మీరిద్దరూ తింటుండండి. నేవెళ్ళి నీక్కూడా టీ తెస్తాను" అని మాధురి వెళ్ళబోతుంటే, కౌశిక్ ఆమె చెయ్యి పట్టుకుని ఆపి,

"ఆంటీ టీ పంపుతానన్నారు. నాకోసం ఈ ఒక్కటీ తిను" అని చేతికిచ్చాడు.

మాధురి వెళ్ళిపోతుందని రూప ఆశిస్తే, తనెళ్ళిపోతే 'ఎలా' అనుకున్నాడు కౌశిక్.

మాధురి కూచుని ఇద్దరి మొహాల్నీ చూస్తూ, "ఏంటి? ఇద్దరూ సడన్‌గా సైలెంటైపోయారు. ఏదైనా మాట్లాడండి" అంది.

"మాట్లాడించు.... మాట్లాడతాం" అన్నాడు కౌశిక్.

"ఛీ! ఇస్తా! ఇప్పుడు మాట్లాడు" అని చెవి పట్టుకుంది మాధురి.

"ఛీ! వదులు మాధురీ! ఎదురుగ్గా డాక్టరు ఉందన్న పై లేకుండా... ఏమిటీ సరసం... వేళాపాళాలేకుండా... అసహ్యంగానూ".

కౌశిక్ అంటున్న శ్లాంగ్‌కి రూప పకపకా నవ్వింది.

గంగ ముగ్గురికీ టీ తెచ్చిచ్చింది. టీ తాగుతూ టి.వి. ఆన్ చేసింది మాధురి.

ప్రతిపక్షాల పోరాటాలు, ప్రభుత్వ పథకాల స్తోత్కర్ష, పెరుగుతున్న పెట్రోధరలు వంటి దేశీయ, రాష్ట్రీయ, ప్రాదేశిక వార్తల అనంతరం సినిమాలు, క్రీడా విశేషాలు ముగిశాక వాతావరణ వార్తలు వస్తున్నాయి.

'ఒడిషా, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీవర్షాలకి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరద నీటితో గోదావరి నీటిమట్టం ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద ప్రమాదస్థాయికి చేరుకుంటోంది. గోదావరి మధ్యలో ఉండే లంక గ్రామాల్లో వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతోంది. రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ శాఖల అధికారులు అప్రమత్తమవుతున్నారు. సాధారణ లాంచీలతోబాటు అధిక సామర్థ్యం కల్గిన లాంచీలనూ అందుబాటులో ఉంచారు. రవాణా, సమాచార వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారటంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రవాణా సౌకర్యాలు పూర్తిగా కుంటుబడి, ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. గోదావరితో బాటు శబరీ నది పొంగి ప్రవహిస్తుండడంతో పలు మండలాల్లో ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ముఖ్యంగా ఏజెన్సీ మండలం పోలవరంలో జలదిగ్బంధానికి గురైన 29 గ్రామాల గిరిజనులు, ఇళ్ళల్లోకి వచ్చిచేరుతున్న వరదనీటిలో ఉండలేక నానా ఇక్కట్లుపడుతూ, బిక్కుబిక్కుమంటున్నారు. అధికారులు, స్వచ్ఛందసంస్థలు ఆయా గ్రామాల ప్రజలకు లాంచీల్లో ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వరదనీటిలో కొట్టుకొస్తున్న శవాలు, జంతు కళేబరాల్ని చూసి ప్రజలు ప్రాణ భయంతో ఆందోళనకి గురవుతున్నారు.

> **అతడికేసి కన్నార్పకుండా చూస్తోందామె. మంచి ఎత్తు, పర్సనాలిటీ, కండలు తిరిగి కవ్వించే శరీర దారుఢ్యం, అందం, ఆకర్షించే రంగు, ఉంగరాల జుత్తు...చూస్తున్నకొద్దీ చూడాలనిపిస్తోందామెకు. ఎన్నిళ్ళిలా నిన్ను చూస్తూ గడపాలి? నా భావాలు నీకెలా చెప్పాలి? నువ్వే నాక్కావాలి. నిన్ను ఎలాగైనా సొంతం చేసుకుంటాను...ఇలా ఆమె ఆలోచనలు సాగిపోతున్నాయి. అంతలో చల్లటి స్పర్శ ఆమెను తాకింది.**

జిల్లా కలెక్టర్ ఇతర సిబ్బందితోబాటు పలు ప్రాంతాల్ని సందర్శించి హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టి, ప్రజల్ని పునరావాస కేంద్రాలకి తరలిస్తున్నారు.

ఈ భారీవర్షాల ప్రభావానికి నాగావళి నదిలోకి నీరు వెల్లువలా వచ్చి చేరుతోంది. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో వరద నీరు ఉప్పెనలా వచ్చి చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

ఎగువ ప్రాంతాల నుండి తరలి వస్తున్న వరద నీటితో కృష్ణమ్మ ఉరకలేస్తూ పరవళ్ళు తొక్కుతోంది. జలాశయాల్లో భారీగా ఇన్‌ఫ్లో చేరడంతో, నాగార్జునసాగర్‌లో అన్ని గేట్లూ ఎత్తి, దిగువ ప్రాంతాలకి నీటిని విడుదల చేస్తున్నారు. సునామి ఉప్పెనలా వరదనీరు గ్రామాల్లోకి వచ్చి చేరుతుండడంతో, చేతికి అందివచ్చిన పంటంతా నీళ్ళలో కొట్టుకుపోతుంటే, రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రాణభయంతో ప్రజలు ఇళ్ళకప్పుల మీద, గుడిగోపురాల మీద, చెట్ల మీద తలదాచుకుంటున్నారు. ఆ దృశ్యాల్నీ, క్లిప్పింగ్స్‌నీ చూపుతుంటే, మాధురితో బాటు కౌశిక్, రూప మౌనంగా చూస్తున్నారు.

హాల్లో కూచుని టి.వి. చూస్తున్న గంగ మాత్రం తన వాళ్ళేమైపోయారోనని కన్నీళ్ళొత్తుకుంటోంది.

"ఒక్కరోజు వానకే ఇన్ని నీళ్ళొత్తాయా అమ్మగారూ!" అంది గంగ.

"ఇక్కడ ఒక్కరోజు.. వేరేచోట్ల చాలారోజుల్నుంచీ భారీగా వానలు కురుస్తున్నాయి. ఆ నీళ్ళన్నీ నదుల్లోకి వస్తుంటాయి" చెప్పింది లలిత.

"ఏం వానలో గానీ, ప్రతీ ఏడాదీ మా ఊళ్ళన్నీ మునిగిపోవటం, మనుషులు, పంటలు కొట్టుకుపోవటం, వానలు తగ్గినాక సంవత్సరమంతా రోగాలతో సచ్చిపోవటం" విచారంగా పనిలోకి వెళ్ళింది గంగ.

"ఇవన్నీ చూస్తుంటే మనసంతా వికలమైపోతోంది" అంది రూప.

"మీరసలు న్యూసే చూడరా!" అన్నాడు కౌశిక్.

"అని... కా...దూ"

"మా మ్యాడీ చూడండి. ఎంచక్కా మూడు పూటలా, వీలు చిక్కితే గంటకోసారి న్యూసే చూస్తూ ఉంటుంది. ఇలాంటి సమయాల్లో మరీ విచిత్రంగా వార్తలకే అతుక్కుపోతుంది. వార్తల్లో వార్తలా లేదూ.."

"సిల్లీ విషయాల్నీ, సీరియస్ విషయాల్నీ ఒకేలా భావించే నీలాంటి వాళ్ళకి 'నేను బావుంటే చాలు' అనే భావన ఉంటుంది. నా తర్వాత ప్రపంచం ప్రళయంలో కొట్టుకుపోయినా, నాకేం కాలేదు.. అనుకునే మనస్తత్వాలు.. ఏం చేస్తాం" అంది మాధురి కాస్త కరుకుగా.

"ఇలాంటి పరిస్థితుల్లో మనం మాత్రం ఏం చెయ్యగలం" అంది రూప.

"చెయ్యాలన్న ఆలోచన ఉంటే ఏదైనా చెయ్యొచ్చు. ఏమైనా చెయ్యొచ్చు".

"వామ్మో! వద్దు... ఇహ ఆపెయ్యండి. సంభాషణ సన్నని చినుకుతో మొదలై సునామితో ముగిసే వరకూ లాగించకండి. మీ ఇద్దరికీ చెరో వణక్కం" అన్నాడు కౌశిక్ నిలబడి.

"ఎక్కడి కెళ్తున్నావు.. కూచో" అంది మాధురి.

"మిమ్మల్నందర్నీ డిన్నర్‌కి పిలిచాంగదా! అతిథి మర్యాదల ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవద్దూ" అని రూపవైపు తిరిగి,

"టైము తొమ్మిదవుతోంది. ఇవాళ మా ఇంట్లో



అందరికీ డిన్నర్. మీరూ మధూతో కలిసిరండి" అని ఆహ్వానించి వెళ్ళాడు.

•••

భాస్కర్రావింట్లో పెద్ద డైనింగ్ టేబిల్ ముందు, రెండు కుటుంబాలు జోకులేసుకుంటూ, మాట్లాడుకుంటూ భోజనాలు చేస్తుంటే వాళ్ళమధ్య అన్యోన్యత ఆనందనాట్యం చేస్తున్నట్టనిపించింది రూపకి.

మాధురి, రూప పక్కపక్కనే కూచున్నారు.

"ఏమ్మా! డ్యూటీలెలా ఉన్నాయి" అని రాజశేఖరం రూపని అడిగాడు.

"రొటీన్ అంకుల్. ఎక్కువ నైట్ డ్యూటీలే చెయ్యాల్సొస్తోంది".

"ఇనీషియల్‌గా అలాగే ఉంటుంది. ఆ రోజుల్లో..." అంటూ మిల్ట్రీ ముచ్చట్లు చెప్పబోతుంటే,

"వద్దు...వద్దు... ఆపెయ్.. నువ్వు కాశ్మీర్‌లో పన్జేసేటప్పుడు... వినీవినీ చెవుల్లో రక్తం కారుతోంది. నేనా అమ్మాయికి క్లుప్తంగా తర్వాత చెప్తాను" అన్నాడు భాస్కర్రావు.

"అంకుల్! ఈరోజు మీ కోటా చాలా ఎక్కువైంది. అది పాయసం... మీకు పాయిజన్ లాంటిది. చెయ్యి తియ్యండి" అని భాస్కర్రావు ముందున్న పాయసం గిన్నె పక్కకి లాగింది మాధురి.

"పాయసం అంటే నాకు చాలా ఇష్టం మాధురీ. రెండే రెండు స్పూన్లు.."

"ఇవాళ ఉదయం గ్లూకోమీటర్‌లో షుగర్ లెవెల్స్ చూసుకున్నారా?"

"మర్చిపోయ్యాన్లే గానీ... రెండే.. రెండు స్పూన్లు" అన్నాడు చిన్నపిల్లాడిలా.

"స్వీట్లు కన్పించిన ప్రతిసారీ, ఈ ఒక్కసారే.. అంటూ.."

"నువ్వూర్కోరా! నా బాధ నీకేం తెలుస్తుంది?" అని గబగబా పాయసం తాగేస్తుంటే, శారద ముందుకొచ్చి రక్కున పాయసం గిన్నె దూరంగా లాగింది. భార్యవైపు కోపంగా చూశాడు భాస్కర్రావు.

"ఈ వెధవ షుగరు నాకే రావాలా?!" స్వీట్లంటే నాకెంత ఇష్టమో నీకు తెల్సుగదరా!"

"అందుకేరా నీకు స్వీటెస్ట్ వ్యాధి వచ్చింది" అన్నాడు రాజశేఖరం.

ఆ టాపిక్ డైవర్ట్ చెయ్యడానికి.... "గోవిందూ! ఉలవచారు పట్రా!" అన్నాడు కౌషిక్.

"నాక్కూడా" అంది రూప.

కౌషిక్ తనేసుకుని, రూపకి ఉలవచారు వేస్తుంటే మాధురి అతనివైపు చూసింది. ఆమెవైపు చూడకుండా కళ్ళు మూసుకుని వేస్తుంటే... "చాలు.. చాలు" అని రూప చెయ్యడ్డు పెట్టేసరికి, వేడివేడి ఉలవచారు ఆమె చేతిమీద పడింది.

"అబ్బా!" అని రూప అనేసరికి, కౌషిక్ కంగారుగా కళ్ళు తెరిచాడు. రూప చేతిని చూసి... "కాలిందండీ! మీరు మధ్యలో చేతిని అడ్డు పెడతారనుకోలేదు.. సారీ!" అన్నాడు.

మాధురి పక్కకి తిరిగి రూప చెయ్యి తుడిచి...

"మంట పుడుతోంది కదా!" అంది.

"ఏం లేదులే మధూ! కొంచెం... వేడిగా ఉందంతే"

"తాతులిద్దరూ... కౌషిక్‌ని ఓ లుక్కేశారు.

తెల్లగా ఉండే రూప చెయ్యి ఎర్రబడింది.

"నీకిది అవసరమా!" అన్నట్టు కౌషిక్‌ని తినేసేలా చూసింది మాధురి. తప్పుచేసిన వాడిలా తలొంచుకుంటాడనుకున్న కౌషిక్,

"ఏయ్! మధూ! నువ్వూ ఉలవచారు టేస్ట్ చెయ్యి. అదిరిపోయేలా చేశాడు గోవిందు" అన్నాడు.

రాజశేఖరం కౌషిక్ వైపు చూశాడు.

కౌషిక్ చూపు మార్చి సుందర్రామయ్యని చూసేసరికి... "హిట్లర్ చూస్తున్నాడు! ఓవరేక్షన్ చెయ్యకు" అన్చెప్పి మెల్లగా లేచాడు. అందరూ భోజనాలు ముగించి హాల్లో కూచుని కబుర్లు చెప్పుకుంటుంటే... రాజశేఖరం వెళ్ళిపోయాడు.

కిచెన్లో గోవిందు, గంగ అన్నం తింటున్నారు. వర్షం కురుస్తూనే ఉంది. సరిగ్గా ఆ సమయంలో రూప చేతికి ఆయింట్‌మెంట్ కోసం అల్మారా దగ్గర కొచ్చిన మాధురికి, కిచెన్ నుండి విన్పిస్తున్న మాటలు విని, నిశ్శబ్దంగా వెనక్కొచ్చింది.

అప్పటికే కౌషిక్ ఆయింట్‌మెంట్ తెచ్చి రూపకిచ్చి "ఐయాం సారీ" అన్నాడు.

"మీరేం కావాలని చెయ్యలేదుగా. మీరిలా ఫీలయితే ఇంకెప్పుడూ ఇక్కడికి రాను".

"అలా అనకండి. మాధురి ఫీలవుతుంది."

"మధ్యలో నా పేరెందుకు" అంది అక్కడి కొచ్చిన మాధురి.

"ఏదో తెలియక అన్నాను. క్షమించు" అని కౌషిక్ వెంటనే వెళ్ళిపోయాడు.

మాధురి, రూప... గదికి వెళ్ళారు.

మాట్లాడుతూనే నిద్రలోకి జారిపోయింది. మాధురి ఆలోచిస్తోంది. టైము ఒంటిగంట దాటింది. అప్పుడు మాధురి సెల్‌కి కౌషిక్ పంపిన మెసేజ్ వచ్చింది.

"Nvr xpln ur slf 2 any 1. Coz da prsn hu likes u doesn't need it n da prsn hv dislikes u won't b'live it".

చూసి నవ్వుకుంది మాధురి.

రెండు నిమిషాల్లో రూప సెల్‌కి మెసేజ్ వచ్చింది. కావాలనే కౌషిక్ మెసేజ్ పంపుంటాడని మాధురి అనుకుంది. రూప నిద్రపోతోంది. చూడటం మ్యానర్స్ కాదనుకుని, మాధురి కళ్ళు మూసుకుని బలవంతంగా నిద్రలోకి జారుకుంది. మళ్ళీ క్షణంలోనే మెలకువ వచ్చింది. ఆలోచనలు ఆమెని వదలటం లేదు.

"అసలు కౌషిక్‌ని తనెందుకు శాసించాలనుకుంటోంది. అతనిమీద తనకి ఏ అధికారం ఉందని అనుకుంటోంది. ఒకచోట కలిసి పెరిగినంత మాత్రాన భావాలు కలుస్తాయా? అతని ఆలోచనలు వేరు. పరిధులు వేరు. తను బలవంతంగా అతని పరిధిలోకి చొరబడి, అతని ఫీలింగ్స్‌ని హర్ట్ చేస్తూ, అతని ప్రైవసీకి అడ్డొస్తూ, సున్నితమైన అతని అల్లరికి అడ్డుకట్ట వేస్తుంటే, ఏమనుకుంటున్నాడో...! మళ్ళీ అంతలోనే..
ఆс ఏమనుకుంటే తనకేంటి? అతని మీద సర్వహక్కులు నావే. ఎందుకంటే... "ఎందుకూ...?" అని ప్రశ్నించింది మాధురి మనస్సు.

"ఎందుకంటే... మనసంతా కౌషిక్ ఆక్రమించుకున్నందుకు" ఎవరో ప్రశ్నించినట్టు తను జవాబు చెప్పుకుంది.

తమన్నా డ్యాన్స్ చూడడట!

వినడానికి కొద్దిగా వింతగా ఉంది కదా! నిజమే ఈ విషయాన్ని ఆ హీరోగారే స్వయంగా ఒప్పుకున్నారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే... తమన్నా డ్యాన్సు చూస్తే హీరో నానికి భయం వేస్తుందట! ఎందుకంటే తమన్నాలా తను డ్యాన్స్ చేయలేకపోవడమే ఆ భయానికి కారణం అంటున్నాడు. తమన్నా అంటే భయంతోనే ఆమె డ్యాన్స్ వీడియోలు కూడా చూడనని చెప్పుకొచ్చిన ఈ హీరో చివరకి తమన్నా సినిమా పాటల వీడియోని ఆవిష్కరించాడు. ఇంతకీ నాని నిజం చెప్పాడా? అబద్ధం చెప్పాడా? అన్న అనుమానాన్ని టాలీవుడ్ జనాలు వ్యక్తం చేస్తున్నారు.

"లవ్వా?" మళ్ళీ మనసు ప్రశ్నించింది.

"నిన్నగాక మొన్న పరిచయమైన రూప, అతని కోసం వెంపర్లాడుతుంటే, చిన్నప్పట్నుంచీ కలిసి పెరిగాం. వాణ్ణి నేనొదులుకుంటానా?"

"మరయితే కౌషిక్‌ని ప్రేమిస్తున్నానని ఒప్పుకో".

"యస్... ఐలవ్ హిమ్... కౌషిక్ నా వాడు" అనుకునేసరికి మాధురి మనసు గాల్లో దూది పింజలా తేలిపోతోంటే, ఆలోచనలు ఆగిపోయి మనసు ప్రశాంతంగా మారింది.

కౌషిక్ తన పక్కనుంటే ఓ ధైర్యం, ఓ రక్షణ, ఓ నిశ్చింత, ఇహ జీవితాంతం తోడుంటే... జీవిత మంతా 'మాధుర్యమే' అనుకుని నిశ్చింతగా కళ్ళు మూసుకున్న మాధురికి క్షణాల్లో నిద్రపట్టింది.

●●●

మర్నాడు మాధురి నిద్రలేచేసరికి ఎనిమిది అయింది. అప్పటికే రూపలేచి తయారయింది.

'గుడ్ మార్నింగ్ మధూ! అర్ధరాత్రి మన క్లాస్ మేట్ రాజేష్ మెసేజ్ పంపాడు. చూడు... అని చూపించింది.

"If u like a prsn showit. It will be sweeter than telling. But if you don't like a prsn just fell it. It will be less painful than showing it" Gud nite... Dr. Rajesh.

చదివి "బావుంది" అంది మాధురి.

"కదా!"

"అవునూ... అప్పుడే తయారయ్యావేంటి?"

"డ్యూటీకెళ్ళాలి"

"వర్షం తగ్గిందా?"

"ఎక్కువైంది?"

"ఎలా వెళ్తావు?"

"కౌషిక్‌ని రిక్వెస్ట్ చేశా... కార్లో డ్రాప్ చేస్తా నన్నాడు".

"వచ్చాడా?" అంది మంచం దిగుతూ.

"లేదు. నేనే మళ్ళీ ఫోన్ చేశాను. ఇప్పుడొస్తు న్నాడు" మాధురి బ్రష్ చేసుకొచ్చి, కాఫీ తాగుతుంటే...

"ఇద్దరికీ గుడ్మార్నింగ్" అన్నాడు కౌషిక్ లోపలి కొచ్చి.

"ఏంటి? పొద్దున్నే టిప్‌టాప్‌గా తయారయ్యావు" అంది మాధురి.

"తెలిసే ఎందుకడుగుతున్నావు బబ్లీ... అయినా నాకివ్వకుండానే కాఫీ తాగుతున్నావా?" అని మాధురి చేతిలో కాఫీ కప్పు లాక్కుని తాగబోయాడు. ఖాళీ కప్పు...

"హుఁ..." అని పక్కన పెట్టాడు.

"రండి! మనం బయల్దేరదాం" అని రూపతో చెప్పి బయల్దేరుతుంటే, మాధురి నవ్వుతూ ఇద్దరికీ 'బై' చెప్పింది.

●●●

కార్లో కూచున్న రూప కన్నార్పకుండా కౌషిక్‌నే చూస్తోంది.

మంచిఎత్తు, తగిన పర్సనాలిటీ, కండలు తిరిగి కవ్వించే శరీర దారుఢ్యం, అందం, ఆకర్షించే రంగు, ఉంగరాల జుట్టు, లైట్‌గా పెరిగిన గడ్డం... చూస్తున్న కొద్దీ చూడాలనిపించే అతని మగసిరికి దాసీ అయిన దానిలా ఊహల్లోకి వెళ్ళి...

"కౌషిక్... ఎన్నాళ్ళిలా నిన్ను చూస్తూ గడపను? నిన్ను చూస్తున్నకొద్దీ నీతోనే ఉండి పోవాలనిపి స్తోంది. నా భావాలన్నీ కళ్ళుతెరిచి నీకోసం కలలు కంటున్నాయి. ఇవన్నీ నీకెలా చెప్పాలి. ఒక్కోసారి అర్థమైనట్టు, మరు నిమిషంలో అర్థం కానట్టు పారిపోతున్నావు. అసలు మాధురి నీకు సరైన జోడీయేనా? పులిలా ఉండాల్సిన నువ్వు మాధురిని చూడగానే పిల్లిలా సరెండరైపోవటం చూస్తుంటే.. నీకోసం కొట్టుకునే నాగుండె తట్టుకోలేక పోతోంది. ఎలాగైనా నిన్ను నా సొంతం చేసుకుంటాను. నువ్వే నాక్కావాలి. నువ్వే నా రాకుమారుడివి!

తేలిపోతున్న రూప చేతిమీద చల్లగా తగిలే సరికి, ఉలిక్కిపడ్డట్టు తిరిగి చూసింది. కౌషిక్ ఆమె చేతిమీద మెల్లగా తట్టి,

"మీ హాస్పిటల్ వచ్చేసింది" అన్నాడు.

"ఐయాం సారీ! థాంక్యూ! థాంక్యూ వెరీమచ్" అని కారు దిగుతుంటే, "ఇదుగోండి అంబ్రెల్లా" అని ఇచ్చాడు.

"ఇది నాది కాదు."

"మా ఇంట్లో ఎక్స్‌ట్రా ఉంటే తెచ్చాను."

"థాంక్స్ ఫర్ యువర్ కేర్"

"మీరెంత కేర్ ఆస్పత్రిలో పనిజేస్తుంటే మాత్రం ప్రతి మాటకీ 'కేర్' అనక్కర్లా".

"కొన్ని పదాలు మాత్రమే ఎదుటివాళ్ళపై మన కున్న అభిమానాన్ని, మనకి ఎదుటివాళ్ళపై ఉన్న అనురాగాన్ని తెలియజేస్తాయి".

"ఆహాఁ...' అని ఒకలా భుజాలెగరేసి... కారు గేరు మార్చాడు.



●●●

జోరుగా వర్షం పడుతోంది. కౌషిక్ కారు నెమ్మ దిగా డ్రైవ్ చేస్తున్నాడు. సి.డి. ప్లేయర్ ఆన్ చేశాడు. వినిపిస్తున్న ముఖేష్ హిందీ పాటని ఆస్వాదిస్తూ తదనుగుణంగా స్టీరింగ్ మీద తాళం వేస్తున్నాడు.

పక్క సీట్లో పెట్టిన సెల్‌ఫోన్ వైబ్రేట్ అయింది. చూశాడు. మెసేజ్ వచ్చింది.

"Care is the Sweetest form of love. When someone says "Take Care" Really it means that you will stay in their Heart... till their last Breath... Rupa.

చదివిన కౌషిక్ వెంటనే...

"Rupa Garu... meru care lo pani chest-unnarani naku telusu. Nenu mee kosam Free Publicity Chestanu. Mallee 'Care, Care' ante kevvu... kekae" అని రిప్లై పంపాడు.

●●●

మాధురి పేపరు చదువుతోంది. కృష్ణానది ఉగ్రరూపం. ప్రమాదస్థాయికి చేరువలో గోదావరి. నీట మునిగిన కోనసీమ లంకభూములు. కాటన్ బ్యారేజీ నుండి 15 లక్షల క్యూసెక్కుల నీరు విడు దల. నిలిచిపోయిన విద్యుత్తు. స్తంభించిన రాక పోకలు. రెండు జిల్లాల్లో నలుగురు మృతి. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల సహాయక చర్యలు. జల దిగ్బం ధంలో లంక గ్రామాలు.

అంటువ్యాధులు ప్రబలకుండా ముంపు ప్రాంతా లకు ప్రత్యేక వైద్య బృందాలు పంపుతున్నట్టు జిల్లా కలెక్టరు తెలిపారు.

పునరావాస కేంద్రాల్లో ప్రజల ఆహారానికి, తాగు నీటికి అగచాట్లు పడుతున్నారు. ప్రత్యేక లాంచీల్లో స్వచ్ఛంద సంస్థలవారు వరద బాధితులకు ఆహారం, నీళ్ళు సరఫరా చేస్తున్నారు".

పేపరు చదువుతున్న మాధురి, కౌషిక్ రాక గమనించలేదు.

"చిన్నమ్మగారూ! అయ్యగారు పిలుస్తున్నారండీ!" అన్నాడు కౌషిక్, గోవిందు గొంతు అనుకరిస్తూ.

"ఏ... అయ్యగారు" అంది తలెత్తకుండా...

"మీ నాన్నగారండీ.. కాదు కాదండే.. ఆ... అయ్యగారు".

అంతే ఉలిక్కిపడి తలెత్తిచూసింది. ఎదురుగా, నిలబడున్న కౌషిక్‌ని చూసి నవ్వి,

"ఏ అయ్యగోరు..." అంది గంగ గొంతు ఇమి టేట్ చేస్తూ.

అప్పుడే అక్కడికొచ్చిన గోవిందు తనలా మాట్లాడు తున్న కౌషిక్‌ని చూసి "ఏంటి బాబూ! నా పేరు రిపేరు సేసేత్తన్నారు" అన్నాడు.

"ఏయ్! ఛీ! వెళ్ళి నీ పని చూసుకో పో" కసి రాడు కౌషిక్.

"అంకుల్ ఎందుకు రమ్మన్నారు?"

"అంకుల్‌కి గ్లూకోమీటర్ క్యాలిబ్రేట్ చెయ్యా లట. త్వరగా రా!" అన్నాడు మాధురి చెయ్యిపట్టు కుని లేపుతూ.

(ఇంకావుంది)

వంటలు

బెల్లం కేసరి

కావలసిన పదార్థాలు: సన్న రవ్వ - ఒక కప్పు, నెయ్యి లేదా వెన్న - మూడు టీ స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు, జీడిపప్పు, కిస్‌మిస్, బాదంపలుకులు - అరకప్పు(అన్నీ కలిపి), యాలకుల పొడి - అర టీ స్పూను, పసుపు లేదా ఎరుపు ఫుడ్ కలర్ - చిటికెడు, నీళ్ళు - రెండుంబావు కప్పులు.

తయారీ పద్ధతి: ముందుగా ఫ్రయింగ్ పాన్‌లో

కొద్దిగా నెయ్యి వేసి డ్రైఫ్రూట్స్ అన్నింటినీ తక్కువ మంట మీద వేయించుకోవాలి. వాటిని చిన్న బౌల్‌లోకి తీసుకుని పక్కన పెట్టుకుని చల్లారనివ్వాలి. తర్వాత పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి, వేడయ్యాక, రవ్వను కమ్మటి వాసన వచ్చేవరకూ వేయించుకుని తీసుకోవాలి. కలియబెడుతూ వేయించడం వల్ల రవ్వ బ్రౌన్ కలర్‌కు మారకుండా ఉంటుంది. ఇప్పుడు అదే పాన్‌లో చాలా కొద్దిగా నీళ్ళు తీసుకోవాలి. అందులో బెల్లం తురుము వేసి మంట తగ్గించాలి. బెల్లం కరిగాక దింపేయాలి.

మరో పాన్‌లో మిగిలిన నీళ్ళు తీసుకుని స్టవ్ మీద మరిగించాలి. నీరు మరుగుతున్నప్పుడు కొద్దిగా నెయ్యి, వేయించుకున్న రవ్వ వేసి మంట తగ్గించేయాలి. రవ్వ ఉడికాక బెల్లం కరిగించిన నీళ్ళు వేసి బాగా కలపాలి. మంట తగ్గించి మధ్య మధ్య కలుపుతుంటే కాసేపటికి కేసరి దగ్గరకు వస్తుంది. అప్పుడు మిగిలిన నెయ్యి, వేయించి పెట్టుకున్న జీడిపప్పు, కిస్‌మిస్, బాదం పలుకులు, యాలకుల పొడి వేసి కలపాలి. రెండు నిమిషాల తరువాత దింపేయాలి. అంతే బెల్లం కేసరి రెడీ. నవరాత్రి స్పెషల్‌గా దుర్గాదేవికి నైవేద్యం, మనకు ప్రసాదం.

బాదం పాయసం

కావలసిన పదార్థాలు: బాదం పప్పులు- ఒక కప్పు, పాలు - ఆరు కప్పులు, పంచదార - ఒక కప్పు, కుంకుమ పువ్వు - కొద్దిగా, నీళ్ళు - ఒక గ్లాసు

తయారీ పద్ధతి: ముందుగా బాదంపప్పులను వేడినీటిలో వేసి ఒక గంటపాటు నానని వ్వాలి. తరువాత నీటిని వంచి బాదం గింజలపై ఉండే పొట్టు తీసేయాలి. పొట్టు తీసేసిన బాదంపప్పులను మెత్తటి పేస్టులా గ్రైండ్ చేసుకోవాలి. అవసరం అయితే కొద్దిగా పాలు పోసుకుని మెత్తటి పేస్టులా చేయాలి. తరువాత బాదం పేస్టు పాన్‌లో వేసి ఐదు నుంచి పది నిమిషాలు కలుపుతూ వేయించుకోవాలి.

అందులో చక్కెర వేసి ఇంకొంచెంసేపు ఉంచాలి. మిశ్రమం చిక్కబడ్డాక, పాలు పోసి ఉడికించాలి. దీనిపైన కుంకుమ పువ్వుతో అలంకరించాలి. అంతే, రుచికరమైన బాదం పాయసం రెడీ.

తారాట్టిపాల్

కావలసిన పదార్థాలు: పాలు - అరలీటర్, బెల్లం - ఒక కప్పు, యాలకుల పొడి - ఒక టీ స్పూన్, నెయ్యి - ఒక టేబుల్ స్పూన్.

తయారీ: ముందుగా వెడల్పాటి గిన్నె స్టవ్ మీద పెట్టి అందులో పాలుపోసి సన్నని మంట మీద బాగా మరగనివ్వాలి. పాలు సగం అయ్యేవరకు వాటిని కలుపుతూ మరిగించాలి. దగ్గరగా అయిన తరువాత అందులో బెల్లం తురుముకుని వేసుకోవాలి. నెయ్యి కూడా వేసి గిన్నె అంచులకు అంటుకోకుండా కలుపుతూ ఉండాలి.

యాలకుల పొడి కూడా వేసి కలుపుకోవాలి. నెమ్మదిగా కలుపుతూ సన్నని మంట మీద బాగా దగ్గరగా అయ్యేవరకు ఉడికించాలి. నెయ్యి పాల నుంచి బయటికి వస్తున్నపుడు మరో అయిదు నిమిషాలు ఉడికించి తీసేయాలి. అంతే కమ్మనైన నైవేద్యం తారాట్టి పాల్ రెడీ.

అటుకుల దద్దోజనం

కావలసిన పదార్థాలు: పల్చని అటుకులు - ఒకకప్పు, చిక్కని పెరుగు - ఒకటిన్నర కప్పు, తాజా కొబ్బరి తురుము - రెండు టేబుల్ స్పూన్లు, అల్లం - చిన్న ముక్క, పచ్చిమిర్చి - మూడు, ఎండుమిర్చి - రెండు, కొత్తిమీర - కట్ట, కరివేపాకు రెబ్బలు - రెండు, శనగపప్పు - చెంచా, ఆవాలు - అర చెంచా, ఉప్పు - తగినంత, నెయ్యి - రెండు చెంచాలు

తయారీ: అటుకుల్ని నీళ్ళలో ఒకసారి కడిగి గట్టిగా పిండి గిన్నెలోకి తీసుకోవాలి. గిలక్కొట్టిన పెరుగులో ఈ అటుకులూ, అల్లం తరుగూ, పచ్చిమిర్చి ముక్కలూ, కొత్తిమీరా, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరి తురుమూ, తగినంత ఉప్పూ వేసి కలపాలి. ఇప్పుడు బాణలిని పొయ్యిమీద పెట్టి నెయ్యి కరిగించి ఎండుమిర్చి, శనగపప్పు, ఆవాలు వేసి, తాలింపు పెట్టుకుని, దద్దోజనంలో వేసి కలపాలి. దాంతో అటుకుల దద్దోజనం రెడీ.

కొబ్బరి వడలు

కావలసిన పదార్థాలు: కొబ్బరికాయ - 1, బియ్యం - పావుకిలో, నూనె - పావుకిలో, ఉల్లిపాయలు -2, పచ్చిమిర్చి - 6, కొత్తిమీర - 1 కట్ట, జీలకర్ర - ఒక టీస్పూన్, వంటసోడా - చిటికెడు, కరివేపాకు - రెండు రెబ్బలు, ఉప్పు - తగినంత.

తయారుచేసే పద్ధతి: కొబ్బరిని తురమాలి. కొత్తిమీర సన్నగా తరుక్కోవాలి. బియ్యం కడిగి నానబెట్టాలి. నీళ్ళు ఒడ్చి, కొబ్బరి తురుము కలిపి రుబ్బుకోవాలి. అల్లం, పచ్చిమిర్చి నూరి కలపాలి. వంటసోడా, ఉప్పు, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలుపుకోవాలి. బాణలిలో నూనె కాగనిచ్చి కలిపి ఉంచుకున్న పిండిని వడల్లా వత్తి ఎర్రగా వేయించుకోవాలి. అంతే, అమ్మవారికి నైవేద్యంగా క్రిస్పీ కొబ్బరి వడలు తయారైనట్టే.

అన్నదాతా దుఃఖీభవ

జొన్నలగడ్డ రామలక్ష్మి

రాత్రి తొమ్మిదైంది. మా ఆవిడ సుభద్రకి చెప్పాను, అవధాని గారింటికి వెడుతున్నానని.

"వెళుతున్నా కాదు. వెళ్ళొస్తా అనండి" అంది సుభద్ర.

నేనెప్పుడు బైటికెళ్లినా ఎక్కడికని అడగదు తను. కారణం, అడిగితే పని సానుకూలం కాదన్న భయం కాదు. అసలు నేను చెయ్యబోయే పనుల గురించి ఆలోచించదామె. తనకేం కావాలో చెబుతుంది. నేను బైటికెళ్ళి తిరిగొస్తే చాలు, పనైపోతుందని ఆమె నమ్మకం. ఎలాగవుతుందో ఆమెకి పట్టదు. అవకపోయినా నిరుత్సాహపడదు. మరో ప్రయత్నం చెయ్యొచ్చని సరిపెట్టుకుంటుంది.

ఆమెకి నా ఉనికి ముఖ్యం. తన జీవితాన్ని పూర్తిగా నా ఉనికితో ముడిపెట్టుకుంది. అందుకే నా నుంచి 'వెళుతున్నా' అనే పదం నిషిద్ధం ఆమెకి.



తిరిగి రానని తెలుసు. అయినా ఆమె తృప్తి కోసం, "వెళ్ళొస్తా" అన్నాను. ఆమె తృప్తిపడింది. ఆ తృప్తి చూస్తే నాకు జాలేసింది. జాలి పడుతూనే ముందడుగేశాను.

ఇంటి తలుపులు మూసుకున్నాయి. మళ్లీ తెరుచుకున్నప్పుడు, అవి నాకోసం మాత్రం కావని తెలుసు.

అడుగు ముందుకు వేస్తూ ఆలోచిస్తున్నాను.

దేశానికి వెన్నెముక రైతు. దేశానికి అన్నదాత రైతు అన్న మాటలు తరచు మీడియాలోనూ, నాయకుల నోటా వినిపిస్తుంటాయి. కానీ చేస్తున్నది వ్యవసాయమైనా, రైతునని చెప్పుకోను. రైతు అంటే మనిషని నాకు అనిపించదు. వ్యవసాయానికి మట్టిని నమ్ముకున్నాను కాబట్టి, మట్టి మనిషినని చెప్పుకోవడం నాకిష్టం. అలా మనిషిని అనిపించుకుంటున్నాను. కానీ మట్టి విషయమేమిటి? మన దేశంలో మట్టికి గౌరవముందా?

గురజాడ అంతటి మహాకవే 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్నాడు మరి. అయితే ఆయన ఉద్దేశం మట్టిని నిరసించడమని నాకనిపించదు. ఎందుకంటే మనిషే కాదు, ఏ జీవమైనా మట్టిలోంచే రావాలి. మట్టి లేనిదే మనిషికి మనుగడ లేదు. అలాంటప్పుడు దేశం మట్టి కాకుండా ఎలా పోతుంది?

హరి అంటే విష్ణువే కాదు - కప్ప, కోతి, చిలుక, పాము వగైరా ఏదైనా కావచ్చు. రాజు అంటే ఏలికే కాదు - చంద్రుడు, భర్త కూడా కావచ్చు. శ్రీ అంటే సంపదే కాదు, విషం కూడా. భాషమీద పట్టున్న మహాకవులు ఏ మాటన్నా, ఎన్నో అర్థాలుంటాయి. తెలియని చాలామంది మట్టిని నిరసిస్తూ, మట్టిలోంచి జీవమున్న తోటలకి బదులు, కాంక్రీటు భవంతులు కావాలంటున్నారు. మట్టిని చదివే బదులు, మట్టి అంటని చదువులు కావాలంటున్నారు. మట్టిని నమ్ముకున్నవారికి భావి లేకుండా చేసి, చావురేవుకి తరుముతున్నారు.

నా ఈ మాట రాజకీయాల్లోంచి కాదు, స్వానుభవంలోంచి పుట్టింది. నేనిప్పుడు చావురేవు వైపే పయనిస్తున్నాను. అబ్బాయి చైతన్య ఇంజనీరింగు రెండో సంవత్సరంలో ఉన్నాడు. అమ్మాయి రాశిని పురిటికి తీసుకురావాలి. కొన్నేళ్ళుగా నా ఆదాయానికి అవమానం. వ్యయానికి రాజపూజ్యం. ఆ పరిస్థితుల్లో గతేడాది తుఫానొచ్చి పంట పోయింది. ఈ ఏడు వానల్లేక దిగుబడి లేదు. దాంతో ఇంటిమీద అప్పు. పొలంమీద అప్పు. పెళ్లాం మెడలో నగలు తాకట్టు. అయినా ఒక్కేడు బాగుంటే చాలు, కొంత సర్దుకోగలను. కానీ ఇప్పుడు అప్పులవాళ్లు పీకలమీద కూర్చున్నారు. పొలం అమ్మమని ఒకరు, ఇల్లు వేలం వేస్తామని ఒకరు వేధిస్తున్నారు.

మామగార్ని చూస్తే, ఆయనా నాలాంటి మట్టిమనిషే. ముగ్గురు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేశాడు. కష్టమొస్తే కూతుర్ని ఇంటికి తీసుకెళ్లి ఇంత తిండిపెట్టగలడు కానీ, ఇలాంటి అవసరానికి నన్ను ఆదుకోగల స్తోమత కాదాయనది.

నాకున్నంతలో చాలామందిని చాలాసార్లు అవసరాల్లో ఆదుకున్నాను నేను. ఆ విషయం వాళ్లకి గుర్తుందనడానికి నిదర్శనంగా, వాళ్లంతా ఇప్పుడు మొహం చాటేస్తున్నారు.

అవసరాల్లో ఆదుకోవడం పాపమనుకునే వాళ్లు కొందరున్నారు. ఒకప్పుడు వాళ్లు నన్ను చూసి సిగ్గుపడేవారు. ఇప్పుడు, "ఉన్నప్పుడు ఒళ్ళు తెలియలేదు" అని పుండుమీద కారంలా జాలిని జల్లుతున్నారు.

నేను పరిస్థితులకి వెన్నొడ్డి పారిపోయే రకం కాను. సాటి మట్టిమనుషులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిసీ, నేనూ ఆ దారిలో వెళదామనుకోలేదు. జీవితాన్ని తపస్సు అనుకున్నాను. కానీ తపోభంగానికి ఓ మేనక వచ్చింది - ఇటీవల మీడియాలో ఓ నేతాజీ ప్రకటన రూపంలో.

ఇంతవరకూ ఆత్మహత్యలు చేసుకున్న రైతులకి మూడు లక్షలిస్తున్నారు. ఇకమీదట ఆరు లక్షలు ఇస్తారట!

బ్రతికి ఒక్కసారిగా ఆరులక్షలు సంపాదించడమనేది ఇప్పట్లో కల్ల. ఇప్పుడు కనుక నేను ఆత్మహత్య చేసుకుంటే, ఆరు లక్షలొస్తాయి. అప్పులు తీరుతాయి. నా భార్య పుట్టింటికెళ్లి ఉంటుంది. ఇల్లూ, పొలం అమ్మి ఆ డబ్బు బ్యాంకులో వేస్తే ఆ వచ్చే వడ్డీ వ్యవసాయం మీది రాబడి కంటే ఎక్కువే ఉంటుంది. వాన రాలేదన్న అదురుండదు. తుఫానొస్తుందన్న బెదురుండదు. సుభద్రకి స్థిరమైన ఆదాయముంటుంది. చైతన్య చదువు పూర్తయి జీవితంలో స్థిరపడతాడు. రాశికి పుట్టింటి ఆదరణ లభిస్తుంది.

పంటకి రాని గిట్టుబాటు ధర, చావుకి వస్తుంటే... ఎలా వదులుకోగలను? బతికి సాధించలేనిది చచ్చి సాధిస్తున్నప్పుడు నేను బ్రతికి ఏం ప్రయోజనం? చావాలన్న నిర్ణయం ఇంచుమించు అయిపోయింది.

ఆలోచనల్లో అవధానిగారి ఇల్లొచ్చేసింది. అప్పుడు అవధానిగారు ఇంటరుగుమీద కూర్చుని భద్రాచల రామదాసు కీర్తన 'మము బ్రోవమని చెప్పవే' పాడుతున్నాడు. ఆయన ముందు కొందరు శ్రోతలు కూర్చున్నారు.

ఆయనది మంచి గొంతు. ఆ పైన సంగీత జ్ఞానముంది. అప్పుడప్పుడిలా చిరు కచేరీలు చేసి సరదా తీర్చుకుంటాడు. నేను ఆగకుండా వెడుతుంటే, "రావయ్యా విశాలూ! నువ్వూ వచ్చి కూర్చో" అన్నాడాయన పాట ఆపి.

నేను ఆగి ఆయనకి నమస్కరించి, "పని మీద వెళుతున్నానండి" అన్నాను వినయంగా. ఆలస్యమైతే నా బుద్ధి మారిపోతుందని భయం.

"ఏ పనికైనా సీతమ్మ తల్లి ఉందిగా, వేరే ఎక్కడికో వెళ్ళడమెందుకయ్యా?" అన్నాడాయన.

"నా పని దేవుళ్ల వల్ల అయ్యేది కాదులెండి" అన్నాను నిరాసక్తంగా.

"నేను మాత్రం దేవుళ్ళ సంగతి చెప్పానా? సీతమ్మతల్లి ఎవరనుకున్నావ్. మనూరి ఆడపడుచు. మంత్రి రామ్మూర్తి భార్య. ఎల్లుండి మనూరొస్తోందయ్యా" అన్నాడాయన.

ఉలిక్కిపడ్డాను. "సీత..." అని ఆగి, "సీతమ్మ తల్లి మనూరొస్తోందా, ఎందుకు?" అన్నాను.

"మళ్ళీ ఎన్నికలొస్తున్నాయి కదా! వాళ్ళకేవో లక్ష వ్యవహారాలుంటాయి. అవన్నీ మనకెందుకు? అవకాశం ఉపయోగించుకుందుకు మనకి ఇదే సమయం" అన్నారు అవధానిగారు.

"తనేం మంత్రి కాదు కదా, మంత్రిగారి భార్య! తనవల్ల ఏమవుతుంది? మనమేమడిగినా, 'ఆయన్ని అడగండి' అంటుంది" అన్నాను ఇంకా నిరాసక్తంగానే.

"అందుకే ఈ కీర్తన వినిపిస్తుంట! పనులు తొందరగా అవ్వాలంటే, అమ్మవారి రికమెండేషనుకి తిరుగులేదని రామదాసు నిరూపించాడు. భక్తికీ లౌక్యముండాలి. మనం సీతమ్మతల్లికి చెప్పుకున్నామంటే, రామ్మూర్తిగారికి చెప్పినదాని కంటే ఎక్కువ ఫలితం. అందులోనూ సీతమ్మ మనూరి ఆడపడుచు అని మర్చిపోకు. అయినా నీకు ఇంతగా చెప్పాలా? చిన్నప్పుడు ఆవిడ మీ

పక్కింట్లోనేగా ఉండేది!” అన్నారు అవధానిగారు.

“అప్పట్లో ఓట్లడగడానికి మనూరు వచ్చినప్పుడు రామ్మూర్తిగారు కూడా, సీతమ్మ మనూరి ఆడపడుచని మరీ మరీ ప్రత్యేకంగా చెప్పి, మనకి బోలెడన్ని వాగ్దానాలు చేశాడుగా! ఇప్పుడవి సీతమ్మ తల్లికి గుర్తు చెయ్యాలి” అన్నాడు అరుగు మీద శ్రోతల్లో ఒకడు.

‘చిన్నప్పుడు సీతమ్మ మీ పక్కింట్లోనేగా ఉండేది!’ అన్నమాట ఒక్కసారిగా నా ఆలోచనల దారి మళ్లించాయి.

సీత మా పక్కింట్లో ఉండడమే కాదు, నన్నెంతో ఇష్టపడేది. ఆ ఇష్టం ఇప్పటికీ ఉంది. నాకోసం ఏమైనా చేస్తుందని నా నమ్మకం. మంత్రి భార్య కాబట్టి నా సమస్య ఎలాంటిదైనా తను పరిష్కరించగలదు కూడా.

చిన్నప్పుడు సీతకోసం చెరువు మధ్యకి ఈదుకెళ్లి కలువపూలు కోసి తెచ్చాను. తుమ్మచెట్టుకి గంట్లు పెట్టి జిగురు చేసిచ్చాను. తన గొబ్బెమ్మల్ని తొక్కేసిన వాడికి దేహశుద్ధి చేసి క్షమార్పణ చెప్పించాను.

ఇలా ఎన్నో చేశాను. ఎప్పుడూ ప్రతిఫలం అడగలేదు. అప్పుడామె కళ్ళలోని ఆనందమే నాకు గొప్ప ప్రతిఫలంలా అనిపించేది. ఇప్పుడూ తప్పనిసరై సాయమడగాలి తప్ప, ఎప్పుడో చేసిందానికి ప్రతిఫలంగా మాత్రం కాదు.

నేనుగా వెళ్ళి సీతను కలుసుకుని నా పరిస్థితి చెప్పుకుంటే, నా సమస్యలన్నీ పటాపంచలు కావూ?

వెనక్కి తిరిగాను. “వెళ్ళొస్తాను” అనమంది సుభద్ర. ఇంటికెడుతున్నాను. ఆమె సెంటిమెంటు ఫలించింది. ఇక సీతమీద నేను పెట్టుకున్న నమ్మకం ఫలించాలి.

ఇంటికెళ్ళి నడుం వాల్చాక, సీత గురించిన ఆలోచనలతో నాకో పట్టాన నిద్ర పట్టలేదు.

సీతంటే చెప్పలేనంత ఇష్టం నాకు. తనకీ నేనంటే అంత ఇష్టం.

తను నా కంటే రెండేళ్ళు చిన్నది. కలిసి కథలు చెప్పుకునేవాళ్ళం. ఆడుకునేవాళ్ళం. నాకు ఆరేళ్ళ వయసునుంచీ తనతో స్నేహం గుర్తుంది. తనకోసం నేను తుమ్మెంట, గచ్చకాయలు నేర్చుకున్నా. నాకోసం తను క్యారంబోర్డు, బచ్చాలు నేర్చుకుంది. తనతో అమ్మాయిల గుంపులో నేను, నాతో అబ్బాయిల గుంపులో తను చాలాసార్లు ఆటపాటల్లో కలిశాం. ఇంకా ఇద్దరం ఎన్నోమార్లు పులీమేకా ఆడాం. పులీమేకల్లాగే కొట్టుకున్నాం, తిట్టుకున్నాం. కానీ ఎప్పుడూ ఒకర్నొకరం ద్వేషించుకోలేదు. తనకి జ్వరమొస్తే నేను మా ఇంటి నుంచి కిలోమీటరుకి పైగా నడిచివెళ్ళి ఆచార్లు గారిని పిల్చుకొచ్చేవాణ్ణి. నాకు జ్వరమొచ్చి తగ్గి పథ్యం పెట్టినప్పుడు... మధ్యాహ్నాలు నేను నిద్రపోకుండా, తను పక్కనే కూర్చుని నాతో కబుర్లు చెప్పేది.

అలాగే పెరిగి పెద్దయ్యాం. ఒకరోజు సీత నాతో, “మనం పెళ్ళి చేసుకుందాం” అనేవరకూ మేమెంత పెద్దవాళ్ళమయ్యామో నాకు తెలియలేదు.

ఆ మాటన్నప్పుడు సీత సిగ్గుపడలేదు. మా పెరటి చెట్టునుంచి జామకాయ కోసిమ్మన్నట్లే అడిగింది.

నేనూ సిగ్గుపడలేదు కానీ ఆశ్చర్యపడ్డాను. “మనకి అప్పుడే పెళ్ళేమిటి?” అన్నాను.

“అలాగని ఊరుకుంటే, నాకింకెవరితోనో పెళ్ళైపోతుంది. అప్పుడు మనం ఇప్పటిలా కలుసుకోలేం, మాట్లాడుకోలేం” అంది సీత.

“నీకు మాత్రం అప్పుడే పెళ్ళేమిటి?” అన్నాను మరింత ఆశ్చర్యంగా.

ద్వారం దగ్గరకు వచ్చి నే వెళుతున్నా అన్నాడతను. వెళ్ళొస్తానని చెప్పండి అంటూ భార్య లోపలి నుంచి కేక పెట్టింది. ఆమె తృప్తి కోసం వెళ్ళొస్తా అని చెప్పాడు. కానీ ఈసారి మాత్రం తను తిరిగి ఇంటికి రాడు. ఈ విషయం తన భార్యకు తెలియదు అనుకుంటూ ముందుకు నడవడం ప్రారంభించాడు. అతణ్ణి ఆలోచనలు ముసురుకున్నాయి. ఇంతకూ ఎక్కడికి అతడి పయనం?

“నాకిప్పుడు పదిహేను నిండి పదహారేళ్ళు తెలుసా?” అంది సీత కళ్ళు పెద్దవి చేసి.

అప్పుడు ఆలోచిస్తే, సీత దూరమైతే బ్రతకలేననిపించింది. అమ్మకి చెప్పాను. అలా పెద్దలకి తెలిసింది - నాకు సీతంటేనూ, సీతకి నేనంటేనూ చాలా ఇష్టమని. వాళ్ళూ వాళ్ళూ మా పెళ్ళి విషయమై మాట్లాడుకున్నారు.

నాన్న రైతు. వ్యవసాయంలో కిటుకులన్నీ తెలిసినవాడని ఊళ్ళో పేరుంది. ఆయన మూలంగా చిన్నప్పట్నించీ నాకూ వ్యవసాయమంటే ఇష్టం ఏర్పడింది. బడికి వెళ్లరా అని ఆయనెంత పోరినా, చదువుమీద శ్రద్ధ పెట్టలేదు. అత్తెసరు మార్కులతో ఎలాగో టెన్త్ అయిందనిపించి పదహారేళ్ళకే నాన్నకి చేదోడయ్యాను.

అదే నా కొంప ముంచింది. నాకు పిల్లనివ్వడానికి సీత తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. చదువుకుని ఉద్యోగం చేసేవాడికే సీతనిస్తారట. తను ఈ ఊళ్ళో నాతోపాటు మట్టి పిసుక్కుంటూ బతకడం తమకిష్టం లేదన్నారట. ఇంతకీ వాళ్ళూ మట్టి పిసుక్కునే రైతులే. తమ వృత్తిమీద తమకే గౌరవం లేదు వాళ్ళకి - అని నేనంటాను.

సీత ఒప్పుకోదు. మీవాళ్ళు డబ్బు మనుషులు... బాగా కట్నం అడిగారంటుంది. అంత కట్నం ఇచ్చుకోలేక, ఆ మాట పైకి ఒప్పుకోలేక, తమ అహాన్ని తృప్తి పర్చుకుందుకు తనవాళ్ళు అలాగన్నారంటుంది.

మావాళ్ళు డబ్బు మనుషులే కావచ్చు. నేను వాళ్ళనే అనుసరించాను.

ఆమె వాళ్ళది అహం కావచ్చు. తను వాళ్ళనే అనుసరించింది.

నాకు ఇరవై ఏళ్ళొచ్చాక, నా పెళ్ళి చదువురాని మరో పల్లెటూరి అమ్మాయి సుభద్రతో జరిగింది. అంతకు రెండు నెలల ముందే సీత పెళ్ళి అయిపోయింది, డిగ్రీ చేసి పట్నంలో గుమస్తాగిరీ వెలగబెడుతున్న రామ్మూర్తితో. అప్పట్నించీ మేమిద్దరం ఒకరికొకరు పరాయివాళ్ళమైపోయాం.

నాన్న చేస్తున్నంతకాలం తెలియలేదు కానీ, పూర్తిగా వేలు పెట్టాక వ్యవసాయమంటే ఏమిటో అర్థమైంది నాకు. వానలు పడాలి. విత్తనాలు బాగుండాలి. సమయానికి కూలీలు దొరకాలి. అనుకున్న దిగుబడి రావాలి. తగిన ధర పలకాలి.

ఒక జలధార కోసం....!

ఆకాశమంత అల్లరిచేసే
చినుకు మొలిస్తే
మట్టిలోంచి మనిషి చివురిస్తాడు

చినుకు పూల కోసం
ఆకాశమంత దోసిళ్ళు చాచుకుంటాడు

నీటి జల్లులు
అవసరాలుగా వేలాడతాయి

ఒక తడి వేకువకోసం
విధ్వంసపు చూపులు రాలుతుంటాయి

ఎండకు నీరసించిన మొక్కలా
నీటి ఆశలు వాడిపోతూ
ఒక్కో ఆవేదన ఒక్కో గొంతై వినిపిస్తుంది

పెంచే మొక్కల్లో
జలధార దాగిఉన్నట్లు
రహస్యం బోధపడుతుంది

-గవిడి శ్రీనివాస్
సెల్:087227 84768

ఒకేడాది వచ్చిన లాభాన్ని మరుసటేడు కుంగదీస్తుంది.

పదెకరాల ఆసామిని కాబట్టి ఏదో తట్టుకుంటున్నా కానీ వ్యవసాయమో ఊబి. నేనందులో కూరుకుపోయాను.

సీత మొగుడు, ఆఫీసులో యూనియన్ లీడర్. లంచం తీసుకుంటూ పట్టుబడి ఉద్యోగంలోంచి సస్పెండయ్యాడు. అది యాజమాన్యం చేసిన కుట్రంటూ ఉద్యోగులందర్నీ కూడగట్టి సమ్మె చేయించాడు. సస్పెన్షన్ రద్దయింది. అతడికి కార్మిక నాయకుడిగా పేరొచ్చింది. క్రమంగా రాజకీయాల్లోకి దూరాడు. ఆ తర్వాత రెండేళ్ళకి సీత నుంచి ఓ శుభలేఖ వచ్చింది నాకు. పట్నంలో టూ బెడ్రూమ్ అపార్టుమెంటు కొన్నారట. గృహప్రవేశానికి ఆహ్వానం.

ఆ రోజుల్లో శుభలేఖ మొక్కుబడికిట. పిలుపంటే స్వయంగా చెప్పాలిట. కుదరకపోతే ఫోను ఉన్నవాళ్ళకి స్వయంగా ఫోన్ చేసి చెప్పాలిట. లేనివాళ్ళకి స్వయంగా వేరే ఉత్తరం రాయాలిట.

సీత విషయంలో నాకిలాంటి పట్టింపులు లేవు. అనవసరపు ఖర్చులెందుకని వెళ్ళలేదంతే!

ఆ తర్వాత సీత తల్లిదండ్రులు ఊళ్ళో పొలం అమ్మేసి పట్నానికి మకాం మార్చారు. ఇల్లు మాత్రం అద్దెకిచ్చారు.

అప్పుడప్పుడు సీత నాకు ఉత్తరాలు రాసేది. నేను బదులిచ్చేవాణ్ణి. ఓ ఉత్తరంలో 'ఇంట్లో ఫోనెట్టించుకోకూడదూ, సరదాగా మాట్లాడుకోవచ్చు' అని రాసింది. ఫోనెట్టుకుంటే, సీత ఒక్కదానితో సరిపోదు కదా! ఇంకా చాలామందితో మాట్లాడాలి. మామూలుగా ఎంత మాట్లాడుకున్నా ఫరవాలేదు కానీ, ఫోననేసరికి ఆ మాటలకి లెక్కకట్టి డబ్బిచ్చుకోవాలి. రైతుని.. నేనెక్కడ భరించగలను? అనుకొని ఊరుకున్నాను.

క్రమంగా నాకు సీతనుంచి ఉత్తరాలు ఆగిపోయాయి.

ఇట్టే ఏళ్ళు గడిచిపోయాయి. ఇప్పుడు అమ్మానాన్నా లేరు. నాకో కూతురు రాశి, కొడుకు చైతన్య.

నాదాకా వచ్చేసరికి కూతుర్ని మట్టి పిసుక్కునేవాడికివ్వాలని నాకూ అనిపించలేదు. నా తాహతుకి భారీ అనతగ్గ కట్నమిచ్చి శ్రీనాథ్ అనే ఉద్యోగస్థుడితో పెళ్ళి చేసి దూరంగా పంపాను. వాళ్ళు బాగానే ఉన్నారు కానీ, చిన్నవనుకుంటూ అప్పుడప్పుడు వాళ్ళడిగేవి నాకు గొంతెమ్మ కోరికల్లా అనిపిస్తున్నాయి.

చైతన్యకి వ్యవసాయమంటే మహా ఇష్టం. కానీ నేను వాణ్ణి చిన్నప్పట్నించీ రెసిడెన్షియల్ స్కూల్లో జేర్పించి చదివిస్తున్నాను. పదెకరాల ఆసామికి అది తలకి మించిన భారమవుతుందని అప్పుడనిపించలేదు. అప్పుడే కాదు, నాలుగేళ్ళ క్రితం కాబోలు, సీత ఇక్కడికొచ్చినప్పుడు కూడా అనిపించలేదు.

నేనప్పుడు తనని కలుసుకున్నాను. గొప్పింటి మనిషిలాగా హుందాగా ఉంది. మాట్లాడ్డానికి తడబడ్డాను. తను మాత్రం మామూలుగానే అభిమానంగా పలకరించింది. చిన్నప్పటి విశేషాలు గుర్తు చేసుకుంది. అన్నీ కలిపి మూడంటే మూడు నిమిషాలు. అంతకంటే నాకు ఎక్కువ టైమివ్వలేకపోయింది. నేనూ అడగలేకపోయాను.

అప్పుడు సీత ఓట్లకోసం వచ్చింది. నా చేతిలో ఉన్నవి రెండే ఓట్లు. అదే సర్పంచికీ, అలాంటి మరికొందరికీ అయితే వందలు, వేలలో ఓట్లున్నాయి. వాళ్ళామెని కలుసుకుందుకు ఎగబడుతుంటే, నాకు ఆమాత్రం అవకాశం రావడమే విశేషం! మరి ఇప్పుడు?

అప్పుడు స్నేహం. ఇప్పుడు అవసరం. ఆమెని సాయమడగ్గలనా? అసలామెని కలుసుకోగలనా?

●●●

మా ఊరికి సీత రాక మామూలు విశేషం కాదు.

ఊళ్ళో పెద్ద హడావుడి. సీతా వాళ్ళిల్లు పెళ్ళివారిల్లులా మారింది. ఇంటిముందు పెద్ద షామియానా. ఊళ్ళో సగం జనం అక్కడే ఉన్నారు. సీత హోదాని తెలియజేస్తూ ఆ ఇంటిచుట్టూ పోలీసులు...

ఉదయం వెళ్లాను సీత ఇంటికి. కానీ అక్కడి హడావుడి చూస్తే లోపలికెళ్ళడానికి భయమేసింది. ఎలాగో ధైర్యం తెచ్చుకుని అక్కడున్న ఓ పోలీసాయన్ని అడిగితే, లోపల మా సర్పంచి ఉన్నట్లు తెలిసింది. ఇంకా ఇతర గ్రామాల పెద్దమనుషులు కొందరొచ్చారట. నాకెప్పుడవకాశమొస్తుందో చెప్పలేనన్నాడు.

నేను హతాశుడినవలేదు. ఎంతసేపైనా ఓపికగా ఎదురు చూడాలనుకున్నాను.

కాసేపటికి మా సర్పంచి బైటకొచ్చాడు. ఆయన మొహం వెలిగిపోతోంది.

మా ఊరివాళ్ళు కొందరు ఆయన చుట్టూ మూగారు. "రామరాజ్యమంటే ఏం చెప్పిందయ్యా, మన సీతమ్మ! రాముడి భార్య సీత భూమిపుత్రికట. అంటే మట్టి మనిషి, మట్టిమనుషులందరూ ఆమెకి దగ్గర బంధువులేనట. అలా రైతులు అందరూ ఆమెకీ, తద్వారా రాముడికీ దగ్గర బంధువులట. రామరాజ్యమంటే రాజు రైతుల్ని దగ్గర బంధువుల్లా చూసే రాజ్యమట. రామరాజ్యాన్ని తేవడమే వాళ్ళ పార్టీ లక్ష్యమట. ఇక మన సమస్యలన్నీ పరిష్కారం అయిపోయాయనుకో" అన్నాడాయన ఉత్సాహంగా. ఆయనతోపాటు చాలామంది గ్రామస్థులు వెళ్ళిపోయారు.

టైం పదకొండయింది. పన్నెండయింది. ఒంటిగంట కావస్తోంది. నాకు అవకాశం రావడం లేదు. చివరికి పోలీసాయన వద్దకెళ్ళి, "సీతమ్మా, నేనూ చిన్ననాటి స్నేహితులం. నన్నింతసేపు బయట కూర్చోబెట్టినట్టు తెలిస్తే తనకి చెప్పలేనంత కోపమొస్తుంది. ఒక్కసారి నా పేరు చెప్పి చూడండి" అన్నాను.

ఏమనుకున్నాడో పోలీసాయన లోపలికెళ్ళాడు. మరుక్షణమే పరుగున వచ్చి నన్ను లోపలికి పంపాడు.

రణబీర్‌తో శృతి చక్కర్లు?

కత్రినాతో కటీఫ్ చెప్పేసిన తరువాత రణబీర్ ఫలానా వారితో తిరుగుతున్నాడన్న వార్తలు కోకొల్లలుగా వచ్చాయి. ఇప్పుడు తాజాగా లోకనాయకుడు తనయ శ్రుతితో జతకట్టాడన్న వార్తలు బాలీవుడ్‌లో తెగ షికారు చేస్తున్నాయి. వీరిద్దరూ ఇటీవల ఓ నైట్ క్లబ్‌లో జంటగా కనిపించడమే ఈ పుకార్లకు కారణం. అయితే దీని గురించి ఇద్దరూ నోరు మెదపడం లేదు.

ఆయన వినయం చూశాక అర్థమైంది, సీత నాకు అనుకున్నంత కంటే ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చిందని!

లోపల సీత కూర్చున్న గది ఒక్కరోజులో కల్యాణవేదికలా రూపుదిద్దుకుంది. గది మధ్యలో సోఫాలో మహారాణిలా, ఇదివరకటికంటే హుందాగా సీత...

నన్ను చూస్తూనే, "రా, కూర్చో!" అని పక్క నున్న సోఫా చూపించింది. బెదురుగానే వెళ్ళి అక్కడ కూర్చున్నాను. గిన్నెలుంచారు. మంచినీళ్ళ గ్లాసులు పెట్టారు. పదార్థాలన్నీ కొంచెం వడ్డించారు.

"మిగతా వడ్డన మేం చూసుకుంటాం. మళ్ళీ పిలిచేదాకా రావద్దు" అని ఆమె వారిని పంపే సింది.

"ఎవరింటికీ వచ్చే పరిస్థితి కాదు, ఎవర్నీ పిలిచే పరిస్థితీ కాదు. వచ్చినవాడివి సుభద్రని కూడా తీసుకు రావాల్సింది. ముగ్గురం కలిసి భోంచేసేవాళ్ళం" అంది సీత నాతో. బదులుగా నవ్వి ఊరుకున్నాను.



సీత మహారాణిలాగే ఉండొచ్చు. కానీ ఆత్మీయంగానూ ఉంది. నేను మొహమాటపడుతుంటే కొసరి కొసరి వడ్డించింది. ఆమెకి నా ఇష్టాఇష్టా లన్నీ ఇంకా గుర్తున్నాయి. ఆ పూట భోజనం నాకెంతో పసందుగా అనిపించింది.

ఆ సంగతే ఆమెకు చెప్పి, "నీకింకా నామీద ఎంత అభిమానం సీతా!" అన్నాను కృతజ్ఞతతో.

"నాకు నీమీద అభిమానమా? చెప్పలేనంత కోపంగా ఉంటే!" అంది సీత.

ఉలిక్కిపడి, "కోపమా, ఎందుకు?" అన్నాను.

"శివధనుస్సు విరవలేకపోయావుగా, అందుకు" అంది సీత.

తెల్లబోయాను. ఆమె మనోభావం అర్థమైంది. నేనే కనుక బాగా చదువుకుని ఉద్యోగానికి వెళ తానంటే ఆమె తల్లిదండ్రులు తనని నాకే ఇచ్చి చేసేవారు. మావాళ్ళు కట్నం భారీగా అడిగినప్పుడు వాళ్ళని ఎదిరించినా సీత నాకు దక్కేది.

"నీకు మహారాణి యోగముంది. అందుకే శివ ధనుస్సును విరవడం రాముడికే సాధ్యమైంది" అన్నాను.

"చాలాకాలంగా నేను రామాయణాన్ని శ్రద్ధగా పఠిస్తున్నాను. రాముడు శివధనుస్సుని విరవడమే సీతకి పెద్ద శాపం, తెలుసా?" అంది.

"అదెలా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"రామాయణకాలం నుంచీ పెళ్ళి విషయంలో ఆడదాని మనస్సుకి ప్రాధాన్యం లేదు. శివధ నుస్సు ఒక్కో కాలంలో ఒక్కో రూపంలో ఆమెకి వరుణ్ణి నిర్ణయిస్తోంది" అంది సీత నిట్టూర్చి.

ఆమె నన్ను ప్రేమించిందా? నేను తనకి దక్కలేదని బాధ పడుతోందా? నా మనసులో రవ్వంత గర్వం. కానీ ఆమె నిజంగా నన్ను పెళ్ళి చేసుకుని ఉంటే ఏమయ్యేదనుకునేసరికి, సుభద్ర గుర్తుకొచ్చింది.

"ఏదేమైతేనేం, రాముడు పురుషోత్తముడు. ఆయనలాంటి భర్త కావాలని ఆడపిల్లలు కలలు గంటారు" అన్నాను.

సీత నవ్వి, "పెళ్ళి చేసుకోగానే రాముడు సీతని వదిలి అడవికి బయల్దేరాడు. వదిలుండలేని సీతే అతడి వెంటబడి వెళ్ళింది. అడవినుంచి తిరిగొచ్చి రాజయ్యాక రాముడికిక సీత అవసరం కనబడ లేదు. చెబితే తనని కూడా రమ్మంటుందన్న భయంతో, చెప్పాచెయ్యకుండా అడవికి పంపే శాడు. ఆ రాముడిలాంటి భర్త కోసం ఆడపిల్లలు కలగంటారని నేననుకోను. అది వాల్మీకి కల్పన" అంది.

సీత మనసులో ఏదో బాధ ఉందని అర్థమైంది. కానీ ఇన్నేళ్ళ తర్వాత ఏం చెప్పుకుని ఏం లాభం?

"మరి ఆడపిల్లలు ఎలాంటి భర్తకోసం కలలు కంటారంటావ్?" అనడిగాను. మనసులో ఏదో మూల రవంత పురుషాహంకారం, ఆమె నా లక్ష ణాలు చెబుతుందేమోనని.

"ఆడపిల్లలు అల్పసంతోషులు. మహారాణి పద వులు వాళ్ళని సంతోషంగా ఉంచలేవు. వాళ్ళకి కావలసింది భర్త, పిల్లలతో కూడిన చిన్న ప్రపంచం" అంది సీత.

"ఆ విషయం నీకిప్పుడు తెలిసిందా, చిన్న ప్పుడే తెలిసిందా?" అన్నాను కుతూహలంగా.

"అబ్బాయిల సంగతేమో కానీ, తమకేం కావాలో అమ్మాయిలకి చిన్నప్పుడే తెలుస్తుంది. ఎటొచ్చీ వాళ్ళకి స్వేచ్ఛ ఉండదంతే!" అంది సీత.

పదహారో ఏటనే సీత నాతో పెళ్ళి ప్రస్తావన తేవడం గుర్తొచ్చింది. "స్వేచ్ఛ ఒకరిచ్చేదేమిటి? మనమే తీసుకోవాలి. ఇన్ని తెలిసినప్పుడు నువ్వు చిన్నప్పుడే ఏ మట్టిమనిషినో పెళ్ళి చేసుకుంటా నని మంకుపట్టు పట్టాల్సింది. పెద్దలు దిగొచ్చినట్లు దిగొచ్చేవారు" అన్నాను నెపం ఆమెపై పెడుతూ.

"మంకుపట్టు పట్టేదాన్నే. కానీ నాకు అన్నదాత దుఃఖీభవ అని కూడా తెలుసు మరి" అంది సీత చటుక్కున.

నాకు మాట రాలేదు. అది ఉన్నమాట కావ డంతో నా దగ్గర సరైన సమాధానం కూడా లేదు. ఆమె విసురుని నాకు అనుకూలంగా మార్చాలని, "ఔను సీతా! అన్నదాత గురించి నువ్వన్నది అక్ష రాలా నిజం. అయితే నువ్విప్పుడు అన్నదాతల్ని ఆదుకోగల స్థాయికి ఎదిగావు" అంటూ 'మము బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లీ' అన్న కీర్తనపై అవధానిగారి వ్యాఖ్యల్ని వినిపించాను.

అంతా విని, "నస్పెండైన ప్రభుత్వోద్యోగి రిక మెండేషను పాటి కూడా చెయ్యదు - కడుపుతో ఉండగా భర్తచేత అడవిలోకి గెంటించుకున్న సీతమ్మ తల్లి మాట. ఏమంటావ్!" అని నవ్వింది సీత.

సీత మాటలు వింటుంటే నాకో అనుమానం వచ్చింది, నాకు సాయపడ్డం ఇష్టం లేక తనిలా గంటోందా అని! అయినా పట్టు విడవకుండా, "మా సర్పంచి మహా సంబరపడిపోతున్నాడు 'మట్టి మనుషుల్ని ఆదరించి ఆదుకోవడమే రామరాజ్యం ఆశయమని నువ్వన్నావట కదా!" అన్నాను.

"నేనొకటి చెబితే ఆయనొకటనుకున్నాడు. రాముడి భార్య భూమిపుత్రి కాబట్టి, భూమిపుత్రులందరూ రాముడికి దగ్గర చుట్టాలని చెప్పా ఆయనకి. భూమిపుత్రిని రాముడేం చేశాడో తెలుసు కదా, అర్థం చేసుకుంటాడనుకున్నాను."

ఆమె ఆంతర్యం తెలియక నేను తెల్లమొహం వేసేసరికి, "ఇంకా అర్థమయ్యేలా చెబుతాను విను. సీతమ్మ గర్భవతి అని తెలిశాకే రాముడామెని అడవికి పంపాడు. కడుపులో బిడ్డ పడిన మరు క్షణం నుంచీ తల్లికి బిడ్డ ప్రాణసమానమని ఆయ నకి తెలుసు. ఆ బిడ్డలకోసమైనా తన ప్రాణాలు తీసుకోదని ఆయన నమ్మకం. బిడ్డల్ని కని పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేసి రాముడికి అప్ప జెప్పి అప్పుడు మట్టిలో కలిసింది సీత. అంటే రాముడికి సీత అక్కర్లేదు. తన బిడ్డలు కావాలి. ఆ బిడ్డలకూ తల్లి అక్కర్లేదు. తండ్రి అండ కావాలి. అదీ - మము బ్రోవమని చెప్పవే - అని అవధాని గారు ప్రార్థించమంటున్న భూమిపుత్రి సీత కథ" అని కాస్త వివరించి కూడా చెప్పింది.

ఆ మాటల్లో నాకు సీత జీవితమేమిటో అర్థ మయింది. దాంతోపాటే భూమిపుత్రుడినైన నా కర్తవ్యమూ తెలిసింది.

'అన్నదాతా దుఃఖీభవ' అనేవారికి 'అన్నదాన గ్రహీతా సుఖీభవ' అంటూ, చావుకి కిట్టుబాటు ధర వచ్చినా పట్టించుకోకుండా, బ్రతుకును కొన సాగించే మట్టిమనిషిలో మహాసాధ్వి సీతమ్మ తల్లిని దర్శించవచ్చునన్న ఆలోచన నాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

సెల్: 98856 20065

మాంత్రిక బావి!

వింతలు, విశేషాలకు మన భూగోళం ఓ తరగని గని.

కొన్ని మానవ మేధస్సుకి అంతుచిక్కేవి, మరికొన్ని అసలు అవి ఎందుకు జరుగుతున్నాయో, ఎలా జరుగుతున్నాయో కూడా తెలియనివి. మనిషికి తెలియని మిస్టరీలు ఈ ప్రపంచంలో ఎన్నో. అలాంటి ఒక మిస్టరీ గుర్చి ఇప్పుడు తెలుసుకుందాం!

ఎస్టోనియా దేశం తెలుసుకదా! ఉత్తర యూరప్‌లోని రిపబ్లిక్ ఆఫ్ ఎస్టోనియా. ఈ దేశంలో తుహాలా గ్రామం అనేక వింతలకు ప్రసిద్ధి. అక్కడ జరిగే కొన్ని వింతలు ఎందుకు జరుగుతున్నాయో, ఎలా జరుగుతున్నాయో ఇప్పటికీ ఎవరూ కనిపెట్టలేకపోతున్నారు. ఇంతకీ ఏంటా వింత అనుకుంటున్నారా? అయితే ఇంకెందుకు ఆలస్యం చదివేసేయండి!

అద్భుతమైన వింత

తుహాలా గ్రామంలో భూగర్భ బావులూ, నదులు అత్యధికం. అలా ఈ గ్రామంలో ఏర్పడినదే ఓ బావి. మూడువేల సంవత్సరాల చరిత్ర గల ఈ బావి ఇప్పటికీ అంతుబట్టని ప్రకృతి వింతే. ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకొకసారి బావిలో నుంచి నీరు పొంగుతుంది. అక్కడున్న మొత్తం ప్రాంతాన్ని వరదతో ముంచెత్తుతుంది. ఈ బావి లోతు కేవలం 2.5 మీటర్లు మాత్రమే ఉంటుంది. అంత చిన్నబావి చిన్న వర్షానికే నిండిపోవాలి కదా! కాని కొన్ని సార్లు తుఫానులు, పెద్ద వానలు వచ్చినా నీరు పైకి రాదు. మరికొన్ని సార్లు చిన్న వానకే బావిపొంగిపొర్లి వరద పోటెత్తి ఆ ప్రాంతాన్ని ముంచెత్తుతుందట. ఆ బావిలోంచి అసలు నీరు ఎప్పుడు పైకి ఉబికి వస్తుందో తెలియదు. దీంతో స్థానికులు ఈ బావికి మాంత్రిక బావి అని పేరు పెట్టేశారు.

ఆ బావిలో ఎప్పుడు నీరు వచ్చి పొంగుతుందో ఎవరికీ తెలియదట. వచ్చినప్పుడు మాత్రం రెండు, మూడు రోజుల వరకు నీరు పొంగుతూనే ఉంటుంది. తర్వాత దానికదే క్రమంగా ఆగిపోతుంది. చుట్టూ ఎన్నో బావులు ఉన్నా కేవలం ఆ ఒక్క బావి నుంచే నీరు పైకి ఉబికి వస్తుందట. ఇలా ఎందుకు జరుగుతుందో ఇప్పటి వరకు వెల్లడి కాలేదు. అధికారిక లెక్కల ప్రకారం 2008లో ఒకసారి 2010లో ఒకసారి ఇలా బావిలో నుంచి నీరు బయటకి వచ్చి వరదలు వచ్చాయట.

అన్నీ గుంతలే

తుహాలా గ్రామం మొత్తం చిన్న చిన్న రంధ్రాలతో నిండి ఉంటుంది. గ్రామంలో 15 భూగర్భ నదులు చిట్టడవిలో పారుతున్న శబ్దం ఎప్పుడూ వినబడుతూనే ఉంటుంది. కానీ ఆ నదులు ఇప్పటి వరకు ఎక్కడ ప్రవహిస్తున్నాయన్న విషయం ఎవరికీ తెలియలేదట. కళ్లకు కూడా కనిపించవట. పైగా గ్రామంలో ఉన్న చిన్నచిన్న రంధ్రాలు ఉన్నట్టుండి ఒక్కోసారి పెద్దవైపోతాయట. ఎంత పెద్దగా అంటే ఏనుగు కూడా అందులో ఇరుక్కుపోయేంతగా..! మళ్లీ వెంటనే కుచించుకుపోతాయట. ఇలా ఈ రంధ్రాలు ఎందుకు ఏర్పడుతున్నాయన్న దానిని కూడా ఇప్పటివరకు ఎవరూ గుర్తించలేదు.

రకరకాల కథనాలు..

తుహాలా గ్రామంలో నివసించేవారు ఈ బావి గురించి రకరకాల కథనాలను చెబుతున్నారు. మంత్రగాళ్ళు భూమి కింద యుద్ధం చేసుకోవడం వల్లనే ఇలా బావి నుంచి నీరు వచ్చి వరదగా ప్రవహిస్తోందని చెప్పుకుంటారు. ఈ గ్రామంలో ఉన్న ఆ మాంత్రిక బావి దగ్గర ఒకప్పుడు ప్రార్థనలు చేసేవారట. నేల మీదున్న రంధ్రాల నుంచి భూమాతకు కష్టాలు చెప్పుకునేవారట. అయితే యుద్ధాలు మొదలై గ్రామాన్ని వివిధ రకాల ప్రజలు ఆక్రమించుకున్న తర్వాత ఇక్కడున్న రంధ్రాలకు పూజచేయడం ఆగిపోయిందట. ఈ మాంత్రిక బావిలో నుంచి వచ్చే నీరు తాగితే జబ్బులు నయం అయిపోయి 100 సంవత్సరాలు బతుకుతారనేది అక్కడి ప్రజల విశ్వాసం.

ఎందుకిలా?

ఎన్నో వింతలు ఉన్న ఈ గ్రామంలో అతి ముఖ్యమైన వింతగా మాంత్రిక బావిని పేర్కొంటారు. వర్షాలు కురిసిన తర్వాత భూగర్భ నీరు ఒత్తిడిని తట్టుకోలేక పైకి అలా పొంగుకు వస్తోందని భూగర్భ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే చుట్టూ ఎన్నో బావులుండగా, గ్రామం మొత్తం రంధ్రాలు ఉండగా కేవలం ఆ ఒక్క బావిలో నుంచే ఎందుకు నీరు పైకి వస్తుంది? బావి లోతు 2.5 మీటర్లే.

భూగర్భ జలాలు అంతలోతు మాత్రమే ఇంకుతాయా ఒకవేళ నీళ్లు వచ్చినా ప్రతి యేడూ రావాలి కానీ రెండు లేదా మూడు సంవత్సరాలకొకసారి మాత్రమే ఇలా ఎందుకు జరుగుతోంది? ఒకవేళ శాస్త్రవేత్తలు చెప్పింది నిజమనే అనుకుంటే, ఏదీ? గ్రామం కింద పారుతున్న 15 నదులను చూపించమనండి అంటూ జియాలజిస్టులు చెప్పేవాటిని అక్కడి ప్రజలు కొట్టిపారేస్తున్నారు. వీటికి ఇప్పటివరకు ఎవరూ సమాధానాలు తేల్చలేదు. అది తేలేంత వరకూ ఈ మిస్టరీ వీడదు.

-నివేదిత

ఫేక్ ఫొటో

నగర శివారు అటవీప్రాంతంలో కుక్కలు మట్టితవ్వి మనిషి ఎముకలు వెలికితీశాయి. అవి ఒక యువతి ఎముకలని ఫోరెన్సిక్ నిపుణులు చెబుతున్నారు. ఏ వివరాలూ తెలియడంలేదు. కేసు జటిలంగా ఉంది. యువతుల మిస్సింగ్ కేసుల వివరాలు కూడా చూశారుగానీ, ఏ ఆధారాలు లభించడం లేదు. ఎటువెళ్ళినా ఈ కేసులో అంతా అగమ్యగోచరంగా ఉంది. దాంతో కేసు డిటెక్టివ్‌కు అప్పగించారు. మరి అతనేం చేశాడు?

'ఓ క్లిష్టమైన కేసు వచ్చింది' డిటెక్టివ్ శరత్ ఎదురుగా కూర్చుంటూ చెప్పాడు ఇన్‌స్పెక్టర్ విజయ్.

'అలాంటి కేసులు పరిష్కరించటంలోనే మనకు ఎక్కువ సంతృప్తి లభిస్తుంది' అన్నాడు శరత్.

'నగర పొలిమేర అటవీ ప్రాంతంలో ఎముకలు దొరికాయి. కుక్కలు మట్టితవ్వి ఎముకలు తీశాయి. ఒక యువతి శవాన్ని దహనం చేసి ఉంటారని ఫోరెన్సిక్ నిపుణులన్నారు. అమ్మాయి వివరాలు తెలియవు. మిస్సింగ్ రిపోర్టులు పరిశీలించా. ఏమీ తెలియటం లేదు'.

'దొరికిన ఎముకలు శరీరంలో ఏ భాగానివి?' అడిగాడు శరత్.

'కాళ్లు, చేతులు తల.. మొత్తం శరీరం ఎముకలు'

'గాజులు, రింగులు, మెట్టెలు లాంటివి దొరకలేదా?'

'ఆ ప్రాంతం చుట్టూ వెతికాం. ఏమీ లేవు'.

'ఎముకలపై గాయాల గుర్తులేమైనా..?'

'లేవు'

'ముందు ఫోరెన్సిక్ నిపుణుడితో మాట్లాడతా' అన్నాడు శరత్.

ఫోరెన్సిక్ రిపోర్టు ఫైలు శరత్‌కి ఇచ్చాడు విజయ్.

'ఎముకలు దొరికాయిగానీ చర్మం, మాంసం లేదు. ఎంత కాలం క్రితం మరణించింది? ఏ ప్రాంతం, తిండి అలవాట్లు, వయస్సు వంటి విషయాలు తెలుసుకోవటానికి మామూలు ఫోరెన్సిక్ నిపుణుడు సరిపోడు. 'ఫోరెన్సిక్ ఆంత్రోపాలజిస్టు' కావాలి. ఎముకల్లోంచి డిఎన్ఎ తీసి, ఐసోటోప్ పరీక్షల ద్వారా బోలెడంత సమాచారం సేకరించాలి' అన్నాడు శరత్.

•••

శరత్ చెప్పినదంతా శ్రద్ధగా విన్నాడు ఫోరెన్సిక్ ఆంత్రోపాలజిస్టు అమిత్. 'మన జీవనచరిత్ర గుట్టున్నీ తమలో దాచుకున్న డైరీలాంటివే ఎముకలు! మనిషి మనసులో విషయాలు, మెదడు ఆలోచనలు తప్ప శరీరంతో చేసిన ప్రతిచర్య చరిత్రనూ ఎముకల ద్వారా తెలుసుకోవచ్చు' చెప్పాడు అమిత్.

'దొరికిన ఎముకల ద్వారా అమ్మాయికి సంబంధించి ఎంత సమాచారం సేకరించగలమో అంతా ఇవ్వండి' చెప్పాడు శరత్.

'సమయం పడుతుంది'.

'టేక్ యువర్ ఓన్ టైమ్'.

•••

'గడ్డివాములో సూది వెదకటం, ఎడారిలో సూది వెతకటం కన్నా ఘోరం. వెలుతురుపడితే కనీసం సూది మెరుస్తుంది. ఎలాంటి ఆధారం లేనప్పుడు ఏం వెతుకుతాం?' ప్రశ్నించాడు అసిస్టెంట్ రాము.

'ఎముకలు ఇరవైఏళ్ళలోపు అమ్మాయివని చెప్పాడు కదా, ఆ ఏజ్ మిస్సింగ్ అమ్మాయిల ఎఫ్ఐఆర్ జాబితా పలు రాష్ట్రాల నుంచి తెప్పించాను. అమిత్ ఇచ్చిన వర్ణనకు దగ్గరగావున్న అమ్మాయిల జాబితా తయారుచేసి, దాన్నిబట్టి పరిశోధన కొనసాగించవచ్చు' చెప్పాడు శరత్.

'ఎముకల ద్వారా అమ్మాయి వయసు కూడా చెప్పవచ్చా?' ఆశ్చర్యపోయాడు రాము.

'ఆస్టియోబ్లాస్ట్స్ (Osteoblasts) అనే కోణాల కలయికవల్ల ఏర్పడ్డ మెత్తటిపదార్థం రానురాను గట్టి పడటంవల్ల ఏర్పడేవే ఎముకలు. ఇలా ఏర్పడటాన్ని ఒస్సిఫికేషన్ (Ossification) అంటారు. ఈ ప్రక్రియ 20 ఏళ్ళ వయసునాటికి ఉచ్ఛస్థాయికి చేరుతుంది. అంతవరకూ మెత్తటి పదార్థం జాడలు ఎముకల్లో కనిపిస్తాయి. వాటి ఆధారంగా, ఐసోటోప్ పరీక్ష చేస్తే ఎముకల వయసు తెలుస్తుంది' వివరించాడు శరత్.

'బాస్... ఈ మిస్సింగ్ కేసులు ఇరవై రాష్ట్రాలలో రెండు వందల పైగా ఉన్నాయి' రాము ప్రశ్న పూర్తయ్యేలోపే అమిత్ ఫోను చేశాడు. అమిత్ చెప్పిందివిని రామువైపు చూసి నవ్వాడు శరత్ 'అమ్మాయిది బహుశా ఉత్తర భారతం కావచ్చు నంటున్నాడు అమిత్. చాలా ధనవంతురాలై ఉంటుందట' చెప్పాడు.

'అయితే మిగిలిన జాబితా పక్కనపెట్టనా?' అడిగాడు రాము.

'నార్త్ అమ్మాయి కావచ్చు, వేరే రాష్ట్రంలో ఉంటూ ఉండొచ్చుకదా? అన్నీ పరిశీలిద్దాం' అన్నాడు శరత్.

•••

ఆ లిస్టులో ఉన్నవాళ్ళ బంధువులకు ఫోన్ చేసి, అమ్మాయి ఫొటోలు, ఇతర వివరాలు సేకరించి పోల్చిచూస్తూ, పోలికలేనివి డిలీట్ చేస్తున్నారు శరత్, రాము.

ఇంతలో విజయ్ ఫోన్ చేశాడు.

'మన దగ్గరున్న సమాచారం అని రాష్ట్రాలకూ పంపించా. అస్సాం నుంచి నా ఫ్రెండు అబీర్ ఫోన్ చేశాడు. సుశాంత్ అనే యువకుడు తన ప్రేయసి సమాచారం తెలియటంలేదని మాటల్లో చెప్పాడు. కంప్లయింట్ ఇవ్వలేదట. ఓసారి పరిశీలిస్తావా?' అని అడిగాడు.

'సరే, ఫోన్ నెంబరు ఇతర వివరాలు ఇవ్వు' అన్నాడు శరత్.

•••

'అదంతా పెద్ద కథ. మీకు మొదటినుంచీ చెబితే, నేను కంప్లయింట్ ఎందుకివ్వలేదో మీకే అర్థమవుతుంది' అన్నాడు సుశాంత్.

'చెప్పండి' అన్నాడు శరత్.

'మా నాన్నపేరు ఆదర్శ్ శ్రీవాస్తవ. నేను మొదటి భార్య సంతానం. నా పదోఏటే అమ్మ పోయింది. కొన్నేళ్ళక్రితం నాన్నకు ప్రియాంక తారసపడింది. భర్తకు విడాకులిచ్చింది. ఆమె కూతురు సంజన. మా మధ్య స్నేహం పెరిగింది. మేము ప్రేమించుకున్నాం. కానీ నాన్న, ప్రియాంక ఆశ్చర్యపోయారు. మమ్మల్ని అసహ్యించుకున్నారు. మావైపు నుంచి ఆలోచించండి. మాది రక్తసంబంధం కాదు. సరిగ్గా ఇద్దరం యవ్వనంలో ఉండగా మా కలయిక జరిగింది. నాన్న, ప్రియాంక పెళ్ళి చేసుకున్నంత మాత్రాన నేను సంజనను అలా భావించగలనా? సంజన కూడా ఒప్పుకోలేదు. వాళ్ళని కాదని పెళ్ళి చేసుకుందామనుకున్నాం. కానీ సంజనని కట్టడి చేశారు. నేను దూరంగా వచ్చేశా. కొన్నాళ్ళు వాట్సప్‌లో కాంటాక్ట్‌లో ఉండేది. తరువాత ఎంత ప్రయత్నించినా మాట్లాడటం కుదరలేదు. అప్పుడే నా ఫ్రెండ్ అబీర్‌కి ఈ విషయం చెబితే, సంజనను వేరే దేశం పంపించేశారని చెప్పాడు.

'ఆమె వెంట మీ నాన్న, ప్రియాంక వెళ్ళారా?' శరత్ అడిగాడు.

'లేదు'

'మరి ఆమె మిమ్మల్ని ఎందుకు కాంటాక్ట్ చేయలేదు? ఈ-మెయిల్ పంపవచ్చు కదా. అడ్డంకి ఏముంది?'

'నాకూ అదే తెలియటం లేదు'.

'చివరిసారి ఆమె మెసేజ్ ఎప్పుడు అందుకున్నారు?'

'సంవత్సరం దాటి ఉంటుంది' సుశాంత్ ఆలోచిస్తూ చెప్పాడు.

'ఆమె ఫోన్ నెంబరు, ఫొటో, మీ వాళ్ల వివరాలు ఇవ్వండి'

'ఎందుకు?'

'ఓసారి ఆమెను కలుద్దాం. ప్రేమించే అవకాశం ఉండి కూడా ఎందుకు మిమ్మల్ని కలిసే ప్రయత్నం చెయ్యలేదో తెలుసుకుందాం' చెప్పాడు శరత్.

●●●

'ఎందుకు?' సూటిగా అడిగింది ప్రియాంక.

'నా కూతురు సంజన క్లాస్‌మేట్. అమెరికా వెళ్తోంది. అక్కడ సంజనను కలుసుకుంటుంది' చెప్పాడు శరత్.

'సారీ! సంజన ఎవ్వరితోనూ మాట్లాడదు' నిక్కచ్చిగా చెప్పింది ప్రియాంక.

'ఎందుకని?'

'నాకు మీటింగులున్నాయి. మరోసారి ఈ వైపు రాకండి. వాచ్‌మన్, ఇలాంటి వాళ్ళని ఇంకోసారి లోపలకు రానిస్తే నీ ఉద్యోగం పోతుంది' అంటూ విసవిస వెళ్ళిపోయింది ప్రియాంక.

●●●

'నీ డౌటు కరెక్టే బాస్. గత మూడేళ్ళలో సంజన దేశం వదిలి వెళ్ళలేదు. మారుపేరుతో వెళ్ళిందేమో చెప్పలేం' చెప్పాడు రాము.

'ఓ పనిచెయ్యి. రెండేళ్ళుగా వీళ్ళు ఎక్కడెక్కడ ప్రయాణాలు చేశారో తెలుసుకో'

'యెస్ బాస్' అంటూ లేచాడు రాము.

●●●

'బాస్.. ప్రియాంకకు ఇంతకు ముందు రెండు పెళ్ళిళ్ళు అయ్యాయి. సంజన మొదటిభర్త కూతురు. రెండవ భర్త మరణించాడు. ఇప్పుడు ఆదర్శ మూడవ భర్త'.

'నేర నిరూపణకు ఈ సమాచారం ఉపయోగపడదు. సంజన డిఎన్ఎతో పోల్చటానికి ఏదైనా సాక్ష్యం కావాలి. అప్పుడే ఓ నిర్ధారణకు రావచ్చు' చెప్పాడు శరత్.

'బాస్... వాళ్ళు ముగ్గురూ మూడేళ్ళ క్రితం హైదరాబాద్ వచ్చారు'.

'ఎవరు ముగ్గురు?'

'ప్రియాంక, సంజన, ఆదర్శ'

దిగ్గున లేచాడు శరత్. 'పద. ఆదర్శను కలుద్దాం' అని ఆగి 'సుశాంత్‌కు ఫోను చేశాడు.

'సంజన ఉంగరాలు పెట్టుకునేదా?' అడిగాడు.

'గొలుసులు, చెవిరింగుల పిచ్చి ఉండేది' చెప్పాడు సుశాంత్. 'అవి పెట్టుకుని ఉన్న ఫొటోలు వాట్సప్‌లో పంపుతావా?' అడిగాడు శరత్.

●●●

ఆదర్శ గదిలోకి వెళ్ళబోతుంటే రాము శరత్‌తో చెప్పాడు. 'బాస్... సంజన నంబరు మనుగడలో లేదు అని వస్తోంది'.

తలూపి ఆదర్శ గదిలోకి వెళ్ళాడు శరత్.

'నేను చాలా బిజీ. ఏదైనా ఒక్క ముక్కలో చెప్పండి' గబగబా అన్నాడు ఆదర్శ శ్రీ వాత్సవ.

'సంజన గురించి'

ఆదర్శ ముఖంలో రంగులు మారాయి. 'ఆ.. ఏమిటి?'

'సంజనకు సెల్ఫీలు తీసుకునే అలవాటు ఉండేది.'

'అయితే?'

'తన చివరి ప్రయాణంలో మీతో, మీ భార్య ప్రియాంకతో దిగిన సెల్ఫీ సుశాంత్‌కి పంపింది'.

శరత్‌వైపు నిర్భావంగా చూశాడు ఆదర్శ.

'నేను ఆమె ఫ్రెండ్స్ అందరినీ ప్రశ్నించాను. హైదరాబాద్ వెళ్ళాక ఆమెనుంచి ఎలాంటి మెసేజ్‌లు అందలేదనీ, తర్వాత తమను కలవలేదనీ వాళ్ళంతా చెబుతున్నారు'.

'అయితే?'

'సంజన బ్రతికే ఉందని మీరు నిరూపించాలి. విదేశాల్లో ఉంటే అడ్రసు, మెయిల్ ఐడి ఇవ్వండి. స్కైప్‌లో మాట్లాడించండి' అడిగాడు శరత్.

'నువ్వెవరు అడగటానికి?'

'డిటెక్టివ్ శరత్. సంజన అదృశ్యం అయ్యిందన్న ఫిర్యాదుపై పరిశోధిస్తున్నా'.

'ఫిర్యాదు చేసిందెవరు?'

'మీ అబ్బాయి సుశాంత్'.

'ఈడియట్.. సంజనను వదిలేయమన్నాను'.

'అతడు సంజనను వదలడు. ఆమె అతన్ని వదలదు. అందుకే సంజనను హత్యచేశారు మీరు.'

శరత్‌వైపు కోపంగా చూశాడు ఆదర్శ. 'ఆధారాలు లేకుండా ఆరోపణ చేస్తే పరువునష్టం దావా వేస్తా'.

'అందుకేనా సంజనను చంపింది?'

'సంజన బ్రతికే ఉంది'.

'అయితే మాట్లాడించండి'

..................?

'మీరు మాట్లాడించలేరు. ఎందుకంటే ఆమెను చంపి శవాన్ని హైదరాబాద్ శివారు అడవుల్లో పారేశారు. ఎవ్వరూ గుర్తు పట్టలేరనుకున్నారు. శవం దొరికింది. శవం మీద ఈ ఫొటోలోని రింగులు దొరికాయి'.

ఫొటోచూసిన ఆదర్శ ముఖంలో రంగులు మారాయి.

'ఇది మీతో సంజన దిగిన సెల్ఫీ'. తరువాతే ఆమె శవంగా మారింది. ఇంతకీ ఆమె గొంతు నులిమింది మీరా? ప్రియాంకనా?'

'నేను కారు డ్రైవ్ చేశా. నాకేం తెలియదు. సంజన తండ్రిది హైదరాబాద్. అతడితో బుద్ధి చెప్పిస్తానంది ప్రియాంక. అందుకే హైదరాబాద్ వెళ్ళాం. వాళ్ళు వెనకాల కూర్చుని సంజనతో మాట్లాడుతుంటే నేను డ్రైవ్ చేశాను అంతే. కాసేపటికి వాదన పెరిగింది. ఆగ్రహంతో నా కళ్ళ ముందే అతడు, ప్రియాంక అమ్మాయి గొంతు నొక్కి చంపేశారు. శవం మీద ఎలాంటి గుర్తులు లేకుండా అన్నీ తీసేశాం అన్నారు. మరి రింగులు ఎలా వదిలేశారో? ఇందులో నా పాత్ర లేదు'.

'నేరం జరిగిందని చెప్పకపోవటమూ నేరమే' చెప్పాడు శరత్.

నేరస్థులు అరెస్టై పోలీసు వ్యాను ఎక్కుతుంటే, శరత్‌ని అడిగాడు రాము.

'బాస్...ఈ సెల్ఫీ ఎక్కడిది?'

'టెక్నాలజీ! ఫేక్‌ఫోటో... (Fake Photo) Morphed Image' అంటూ దాన్నిచింపి డస్ట్‌బిన్‌లో పారేశాడు శరత్.

-కస్తూరి మురళీకృష్ణ

సెల్: 98496 17392



ధనమదంతో అకృత్యాలు చేసే అనేకమంది బడాబాబులు ఈరోజుల్లో చాలా సులభంగా తప్పించుకుంటున్నారు. కానీ నా దృష్టిలోపడిన ఇలాంటివాళ్ళెవ్వరూ తప్పించుకోకూడదని నిర్ణయించుకున్నాను. అందుకే రవీంద్రవర్మను హవేలీలో కట్టి పడేశాను.

అవకాశం దొరికినప్పుడల్లా అతని స్నేహితులను ఒక్కొక్కరిని కిడ్నాప్‌చేసి, ఇక్కడికి తెచ్చి, అతని చేతే మట్టుబెట్టించాను.

నా ఉద్దేశంలో డ్రగ్స్‌కు బానిసై జీవితాలు నాశనం చేసుకునే వాళ్ళది కేవలం వాళ్ళ స్వయం కృతం. కానీ, అభం శుభం తెలియని అమాయకులైన ఆడపిల్లల జీవితాలు నాశనం చేసిన వాళ్ళను ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించగూడదు. ఈ విషయంలో రవీంద్రవర్మను ఎలాగూ అంతం చెయ్యాలనుకున్నాను. అతనికి సహకరించిన అతని స్నేహితులు అందరినీ మిగల్చకుండా అంతం చెయ్యాలన్నదే నా సంకల్పం. వాళ్ళెవరో నాకు స్పష్టంగా గుర్తు. ఇప్పటికీ నా ఉద్దేశం, సంకల్పం కేవలం ఆడపిల్లల జీవితాలు నాశనం చేసిన వాళ్ళను కడతేర్చడం మాత్రమే. నా సంకల్పం నిన్న రాత్రే నెరవేరింది.

ఈ కేసును రమణమూర్తి చూస్తున్నంత కాలం స్వేచ్ఛగా నా పనులు నేను పూర్తిచేసుకునేవాణ్ణి. కేసును తిరిగి గోపాలరావుకు మార్చడమే కాక, సిఐడి నుంచి మరో వ్యక్తి కూడా ఈ కేసు విచారణ పర్యవేక్షిస్తున్నాడని తెలిశాక, ఇక ఎక్కువకాలం కేసు నిలవదని అనిపించింది. అయితే ఈ మార్పువెనుక ఉన్న రహస్యం మాత్రం పసిగట్టలేక పోయాను.

కేసు చేతులు మారడంతో బంగారమ్మ గ్రూప్‌లో మంతనాలు అధికమయ్యాయి. నిజానికి బంగారమ్మ అందరికంటే ఎక్కువగా రవీంద్రవర్మను నమ్మాడు కాబట్టి, అతని ద్వారానే తన పనులు చక్కబెట్టుకునేవాడు.

ఇతరత్రా రవీంద్రవర్మ స్నేహితులుగా పిలవబడే వాళ్ళందరూ వ్యాపారంలోని తన ప్రత్యర్థుల సంతానమే అవడం మూలాన నేను చేస్తున్న కిడ్నాపింగ్ అతనికి ఉభయతారకంగా లాభించింది. అయితే రవీంద్రవర్మ ఆచూకి తెలియకపోవడం అతనిక్కూడా కంటగింపుగానే ఉండేది.

అది అతని వ్యాపారానికి పెద్ద అవరోధంగా ఉండేది. కిడ్నాప్‌కి గురైన వాళ్ళంతా హవేలీలోనే ఉన్నారన్న విషయం ఆ స్నేహితుల ద్వారానే బంగారమ్మకు తెలిసింది. దాన్ని ఆసరాగా తీసుకుని తాను అందరినీ విడిపించగలననీ, వ్యాపారంలో తనకు ఏకచ్ఛత్రాధిపత్యమిస్తే వాళ్ళందర్నీ విడిపిస్తానని ప్రగల్భాలు పలికాడు.

హవేలీ గురించిన రహస్యాలు విజయేంద్రవర్మ తరువాత నాకుతప్ప మరెవరికీ తెలియవు. లోపల నాలుగు రహస్య మందిరాలున్నాయి. వాటికి దార్లు విజయేంద్రవర్మ తరువాత కేవలం నాకు ఒక్కడికే తెలుసు. వాటిల్లోని ఒక మందిరంలో రవీంద్రవర్మను ఉంచి అవసరమైనప్పుడు అతన్ని బయటికి తెచ్చేవాణ్ణి. వాళ్ళలో ఒకడైన దివాకర్ రెడ్డి ద్వారా నిన్న ఉదయమే వాళ్ళు హవేలీకి వెళ్ళబోతున్నారన్న సమాచారం నాకందింది.

అందువల్ల సాయంత్రం సుమారు ఆరు గంటల ప్రాంతానికి హవేలీకి వెళ్ళి అందులో ప్రవేశించిన వాళ్ళు మళ్ళీ బయటికి రాలేని విధంగా సన్నాహాలు చేసి వచ్చాను. ఆ రహస్యాలు కేవలం నాకే తెలుసు. దాంతో గంపగుత్తగా అందరూ నాకు దొరికిపోయారు.

అయితే కిడ్నాప్ చెయ్యబడ్డ అతని స్నేహితుల్లో ఎవరైతే ఆడపిల్లల జీవితాలు నాశనం చేశారో, కేవలం వాళ్ళనే రవీంద్రవర్మ చేతుల మీదుగా హతమార్చాను. వాళ్ళందరినీ చంపడం వల్ల వాళ్ళ బారినపడి కడుపుకోత అనుభవించిన తల్లుల మనసులు కచ్చితంగా సంతోషిస్తాయి. మిగతా అందరూ హవేలీలోనే ఇంకా బందీలుగా ఉన్నారు. ఇంతచేస్తూ రవీంద్రవర్మ బతికున్న సమాచారం

జరిగిన కథ

రత్నగిరి సంస్థాన రాచమహలు హావేలీ ప్యాలెస్. రాజా విజయేంద్రవర్మ ఆ ప్రాంతవాసులను కన్నబిడ్డల్లా చూసుకుంటూ ఉంటాడు. దుర్మార్గుల సావాసాలు పట్టి, చెడిపోయిన ఆయన కుమారుడు రవీంద్రవర్మ రాజావారిని హతమారుస్తాడు. ఎంతోమంది ఆడపిల్లల్ని చెరుస్తాడు. దీన్ని జీర్ణించుకోలేక పగతో రగిలిపోతాడు రాజావారి ఆంతరంగికుడు వీరయ్య. ప్యాలెస్‌లో పనివాడిగా బతుకుతున్న వీరయ్య తన అవతారం చాలించి చనిపోయిన పోలీసు అధికారి గోపాలరావుగా అవతరించి పోలీసు శాఖలో పనిచేస్తూ ఉంటాడు. రవీంద్రవర్మను ప్యాలెస్‌లో రహస్యంగా బంధిస్తాడు. అతడిని వెన్నంటి ఉన్న సంఘ వ్యతిరేక శక్తులను ఒక్కొక్కరినీ ప్యాలెస్‌కు రప్పించి రవీంద్రవర్మతోనే కాల్చి చంపిస్తూ ఉంటాడు.

ఆ తర్వాత.....

మాత్రం తెలియకుండా జాగ్రత్తపడ్డాను. అందుకే ఆత్మలపేరు చెప్పి హావేలీ వైపు ప్రజలెవరూ రాకుండా చూసుకున్నాను.

ఈ ఊరి ప్రజలకు తెలిసినంతవరకూ హావేలీలో ఏవో ఆత్మలు సంచరిస్తున్నాయి. అవి దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తాయి. రవీంద్రవర్మను కూడా నిర్మూలించగలిగి ఉంటే మరింత సంతోషించేవాణ్ణి. విధి వక్రించి ఇవాళ మీకు దొరికిపోయాను.

ఇప్పుడు కూడా ఇక్కణ్నుంచి తప్పించుకోవాలనే మేమిద్దరం బయలుదేరాం. అయితే ఇతను కూడా మాతోటే రావడంతో వీలు కాలేదు. ఇప్పటి వరకూ నేను చేసిన దాంట్లో నా మనవరాలి ప్రమేయం ఏమీలేదు. నాకు తోడుగా ఉంటూ రవీంద్రవర్మను ప్రాణాలతో ఉంచేందుకుగానూ నేనక్కడికి వెళ్ళినప్పుడల్లా భోజనం తీసుకువచ్చేది.

ఈనాటి వరకూ నేను చేసిన పనికి ఏ మాత్రం చింతించడం లేదు. చేసినంతవరకూ తృప్తిగానే ఉంది. చట్టం నాకే శిక్ష విధిస్తుందో తెలియదు. నేరస్థులను సరిదిద్దడానికే శిక్షలు విధింపబడతాయని భారతీయ శిక్షాస్మృతిని ఔపోసనపట్టిన న్యాయకోవిదులు పలు సందర్భాల్లో చెప్పడం మనందరికీ తెలుసు. కానీ ఇటువంటి కీచకులు, రాబందులు ఉన్నంతకాలం, వీళ్ళకు శిక్షలు పడనంత కాలం నాలాంటివాళ్ళకు జీవితఖైదు విధించినా నిరుపయోగమే. ఒకవేళ మరణశిక్ష విధించినా, చనిపోయాక మా ఆత్మలు వీళ్ళను పీక్కుతినేస్తాయి" అంటూ ఆపాడు వీరయ్య.

ఆ ప్రదేశంలో భయంకరమైన నిశ్శబ్దం అలుముకుంది.

ఏదో సినిమా చూసిన అనుభూతి కలిగింది అక్కడున్న వాళ్ళందరికీ.

అతను చెప్పిందంతా అక్కడే వీడియో రికార్డింగ్ చేశాడు. తరువాత గ్రామ ప్రజలనుద్దేశించి "జరిగిందంతా విన్నారుగా. ఎవరూ మమ్మల్ని అడ్డుకోవద్దు. వీరయ్యకు సాధ్యమైనంత తక్కువ శిక్ష పడేట్టూ, అదే సమయంలో మిగతా వాళ్ళకు కఠినశిక్ష పడేట్టూ నేను చూస్తాను" అన్నాడు విష్ణు ఉరఫ్ గోవర్ధన్.

అయితే వాళ్ళను చుట్టుముట్టిన ప్రజలు ఒక్క అంగుళం కూడా కదల్లేదు. కాసేపటికి వీరయ్య కంటిసైగతో ప్రజలు అడ్డు తప్పుకున్నారు.

●●●

"కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ గోవర్ధన్. ఈ కేసు ఇంత సులభంగా చిక్కుముడి వీడుతుందనుకోలేదు. అర్ధాంతరంగా మూసేయాల్సి వస్తుందేమోననిపించింది. బట్ యూ డిడ్ ఎ గ్రేట్ జాబ్. మీ ఐడియా ఫలించింది. కేసును గోపాలరావుకు మార్చడంతో క్షణాల మీద రిజల్ట్ వచ్చింది" కమీషనర్ హేమచంద్ర కరచాలనం చేశాడు.

16

హావేలీ

-ఎస్. ఘటికాచలరావు సెల్:90031 41474

"థాంక్యూ సర్" అన్నాడు వినమ్రంగా.

"కేసు ప్రారంభమై ఇంతకాలమైనా ప్రోగ్రెస్ లేదు. హఠాత్తుగా కేసే ముగించేశారు. అసలు క్లూ ఎలా దొరికింది మీకు?"

"అసలు కేసుకు మూలం గోపాలరావే సర్. మీరు నాకు కేసు ఓరల్‌గా చెప్పగానే విష్ణు రూపంలో అరకు వెళ్ళి, అంతకుముందు ఇక్కడున్న స్టాఫ్, కొత్తగా వచ్చిన స్టాఫ్ అందరి పూర్వాపరాలూ ఆరాతీశాను. ఆ సమయంలోనే గోపాలరావు గురించి ఒక విచిత్రమైన సమాచారం తెలిసింది. కేసును ముందుగా డీల్ చేసింది అతనేనని, ఆ కేసు విషయమై రత్నగిరికి వెళ్ళి వచ్చాక అతని ప్రవర్తనలో ఏదో మార్పు కనిపించిందని అతని కొలీగ్స్, ఇంకా కిందిస్థాయి వాళ్ళు చెప్పారు. అప్పట్నుంచీ అతనిపై కన్నేశాను.

అయితే కేసు చేతికి తీసుకున్నాక విష్ణులా కాక గోవర్ధన్ లాగానే అరకు వెళ్ళాను. గోపాలరావు విషయంలో మాత్రం నేనడిగిన వాళ్ళందరూ ఒకే విధమైన సమాధానం చెప్పడంతో అతన్ని కాస్త నిశితంగానే పరిశీలించాలనుకున్నాను.

వెంటనే అతని గురించి వివరాలు సేకరించాను. అతని ఉద్యోగం ఇక్కడైనా కుటుంబం వైజాగ్‌లో ఉండేది. సాధారణంగా ప్రతి నెలా జీతం తీసుకోగానే క్రమం తప్పకుండా ఊరికి వెళ్ళే అతను ఇప్పుడలా కాకుండా, రెండు నెలలకు ఒకసారి వెళ్తున్నాడని చెప్పారు. కొద్దిగా అనుమానించిన నేను వైజాగ్ వెళ్ళి వివరాలు సేకరించాను. పని ఒత్తిడివల్ల అతనలా ఉంటున్నాడనీ, ప్రస్తుతం అతను చూస్తున్న కేసు వల్ల అతనికి ఏదో ప్రమాదం ఉందనీ, అందువల్ల ఇప్పటికి రెండుసార్లు ఇల్లు కూడా మారామనీ అతని భార్య చెప్పింది. అంటీ ముట్టనట్టుగా ఉంటున్నాడనీ జవాబిచ్చింది.

పైగా హవేలీ సంఘటనల గురించిన వివరాలు సేకరించడానికి వెళ్ళి, తాను తెచ్చిన వివరాలేవీ మన ఫైల్లో పెట్టలేదు. ఏదో కారణంగానే అతనిలా చేస్తున్నాడనిపించి, అతని భార్యవద్ద అతని బంధువుల గురించి మరిన్ని విషయాలు సేకరించాను.

అప్పుడు మా అమ్మనే అతని బంధుగణంలో అతని పెద్దమ్మ కూతురుగా చెప్పి, పరీక్షలన్న నెపంతో వాళ్ళింట్లో దిగాను. గోపాలరావు కుటుంబం వివరాలు మాత్రమే వీరయ్య సేకరించాడుగానీ బంధువుల వివరాలు సేకరించలేదు. కాబట్టి నేను తన అక్క కొడుకును కాదంటే ఎక్కడ తన గుట్టు బయటపడుతుందోనన్న ఆలోచనతో, నేను చెప్పిన అబద్ధాన్ని నిజమని నన్నే నమ్మించేందుకు విశ్వ ప్రయత్నం చేశాడు. నన్ను పుష్కరం క్రితం చూశానన్నాడు. మళ్ళీ ఇప్పుడే కలవడమన్నాడు. అవన్నీ అతను గోపాలరావు కాదనేందుకు ఆధారాలుగా నిలిచాయి.

దాంతో అతనెవరన్న కోణంలో పరిశోధన ప్రారంభించాను.

అప్పుడు ఒకరోజు రాత్రి వాళ్ళిద్దరూ నా గదిలోకి వచ్చి బ్యాగ్ మొత్తం చెక్‌చేసి చూడడం నా అనుమానానికి మరింత బలాన్ని సమకూర్చింది. అయితే నేను నాతోబాటుగా తెచ్చుకున్న సరంజామా, పరికరాలన్నీ ఎప్పుడూ నా ఒంటిమీదే ఉంటాయన్న సంగతి వాళ్ళకు తెలీదు. బ్యాగ్‌లో ఏమీ దొరక్క పోవడంతో వాళ్ళకు నామీద అనుమానం తీరినట్టనిపించింది. మరునాడు రాత్రి వాళ్ళు ఇంట్లోలేని సమయంలో సుమారు ఐదారు మైక్రో కెమేరాలు నాకు అవసరమనిపించిన చోటల్లా అమర్చాను.

హవేలీలో జరిగే హత్యలన్నింటికీ వీరయ్యే కారణం. నిజానికి రాజావారి కుమారుడు మరణించలేదు. అమాయకులైన ఆడపిల్లల్ని చెరిచి, వారిని హతమార్చిన గ్యాంగ్ వివరాలన్నీ వీరయ్యే సేకరించాడు. వాళ్ళందరినీ ప్యాలెస్‌కు రప్పించి రాజావారి కుమారునితోనే చంపించేవాడు. కానీ ఈ కేసులో వీరయ్యే నేరస్థుడని ప్రత్యేక దర్యాప్తు అధికారి ఎలా పసిగట్టాడు? మరి అతడు నేరస్థుడని రుజువుచెయ్యడానికి సాక్ష్యాధారాలున్నాయా?

ఊరి నుంచి ఫోన్ వచ్చిందన్న నెపంతో మరునాడే ఆ ఇంటినుంచి బయటపడి ఆ రాత్రే హవేలీ లోపలికి ప్రవేశించాను.

రవీంద్రవర్మకు రాత్రిపూట భోజనం అమర్చడం వాళ్ళ దినచర్యలో భాగమన్న సంగతి ఆ రాత్రే తెలిసింది. ఆరోజు రాత్రే మరికొన్ని మైక్రో కెమేరాలు, మైక్రోఫోన్లు హవేలీలో అమర్చాను. నేనమర్చిన ఆ కెమేరాలు, మైక్రోఫోన్ల ద్వారా వాళ్ళింట్లోనూ, హవేలీలోనూ జరిగే కార్యకలాపాలన్నీ రికార్డయ్యాయి. అయితే రాత్రిపూట చీకటి మూలంగా హవేలీలో జరిగినవేవీ స్పష్టంగా రికార్డు కాలేదు. దాంతో నాకు ఆధారాలు దొరికినట్టే దొరికి చేజారిపోయాయి. రెండోసారి రికార్డు చేసినవి కూడా పని చెయ్యలేదు.

ప్రత్యామ్నాయంగా వేరే ఏదైనా చెయ్యాలన్న ఉద్దేశంతో నాలుగు రోజుల క్రితం అరకు వెళ్ళి, నన్ను నేను అతనికి పరిచయం చేసుకుని, నా విజిటింగ్ కార్డు ఇచ్చాను.

అది కేవలం విజిటింగ్ కార్డ్ కాదనీ, పౌడర్ పూసిన కార్డనీ అతనికి తెలియదు. కార్డు అచ్చు తప్పులున్నట్టుగా నటించి రెండు మూడు కార్డులు మార్చిమార్చి ఇచ్చి అతని వేలిముద్రలు సేకరించగలిగాను. సేకరించిన వేలిముద్రలను అతని సర్వీస్ రిజిస్టర్‌లోని వేలిముద్రలతో పోల్చి చూడ్డంతో అతను గోపాలరావు కాదన్నది పూర్తిగా నిర్ధారించ

రాధిక కావాలనే మాట్లాడుతోందా?

ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలిచే హీరోయిన్ ఎవరంటే టక్కున రాధికా ఆప్టే పేరే ముందు గుర్తుకొస్తుంది. అలాంటి రాధిక తాజాగా టాలీవుడ్‌లో ఓ స్టార్ హీరో తనను వేధింపులకి గురి చేశాడని చెబుతోంది. ఆమె మాటలతో ఉత్తరాది, దక్షిణాది సినీ రంగాలు ఒక్కసారి షాక్‌కి గురయ్యాయి. ఓ హీరోయిన్ బహిరంగంగా ఇలా ఆరోపించడం దాదాపు ఇదే మొదటిసారంటున్నారు.

అయితే రాధిక మాటల మీద కొందరు అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. నిజంగా ఆమె వేధింపులకు గురి అయి ఉంటే ఆ హీరోగారి పేరు చెప్పవచ్చు కదా? ఓ స్టార్ హీరో అనడం ఎందుకు? అంటున్నారు టాలీవుడ్ జనాలు. ఇటీవల రాధిక న్యూడ్ వీడియోల వ్యవహారం బాగా చర్చనీయాంశమైంది. దీని నుంచి జనాల దృష్టి మరల్చడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తోందనేది చాలా మంది అభిప్రాయం.

బడింది.

ఇక అతనికి సహాయపడే ఆడమనిషి అతని మనవరాలు కల్పన తప్ప మరొక వ్యక్తి అయ్యేందుకు ఆస్కారం లేదు. పైగా మైక్రోఫోన్‌లో నుంచి వచ్చిన మాటల ఆధారంగా కూడా ఆ అమ్మాయి కల్పన అని తెలిసింది. తాతామనవరాళ్ళు, తండ్రీ కూతుళ్ళుగా మారి మొత్తం కథ నడిపించారు.

రవీంద్రవర్మ పాపంలో భాగం పంచుకుని, అతను తరచూ కలిసి తిరిగే స్నేహితుల అడ్రస్సులు సేకరించాడు వీరయ్య. ఒకరొకరిగా, వాళ్ళను కిడ్నాప్‌చేసి కళ్ళకు గంతలు కట్టి తెచ్చి రవీంద్రవర్మ ముందు నిలబెట్టేవాడు. తరువాత అతని చేతికి సైలెన్సర్ అమర్చిన రివాల్వర్ ఇచ్చి అతని ద్వారానే కాల్పించేవాడు. ఆ సమయంలో కల్పన అక్కడ ఉండేది కాదు. ఈ విషయాలన్నీ కూడా మైక్రో కెమేరాల ద్వారా రికార్డు చేశాను. అయితే వెలుతురులేని కారణంగా వాళ్ళ ముఖాలు స్పష్టంగా కనబడలేదు.

ఎలాగైనా వాళ్ళ గురించిన ఆధారాలు సేకరించాలని ప్రయత్నిస్తుండగా అదృష్టం టార్చ్ లైట్ రూపంలో కలిసొచ్చింది. మూడోసారి వెళ్ళేటప్పుడు ప్రత్యేకమైన టార్చ్‌లైట్ తీసుకెళ్ళాను. అందులోనే మైక్రో స్పై కెమేరా అమర్చి ఉంటుంది. టార్చ్‌లైట్ పని చేస్తూండగానే ఆటోమేటిగ్గా అక్కడ జరిగేదంతా రికార్డవుతుంది. ముందురోజు రాత్రి అతను ఎలాగైనా హవేలీకి వెళ్ళాలనే పట్టుదలతో ఉన్నాడు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో టార్చ్‌కోసం ప్రయత్నించిన అతనికి తనవద్ద ఉన్న టార్చ్ పనిచెయ్యక పోవడంతో, నా టార్చ్ అతనికి ఇచ్చాను.

నేను ఉపయోగించాలనుకున్నది అతనే ఉపయోగించాడు. అందులో కెమేరా ఉన్న సంగతి అతనికి తెలీదు. ఈ వీడియో చూడండి. తన పథకాన్ని ఎలా అమలు చేసేవాడో మీకు తెలుస్తుంది" అంటూ గోవర్ధన్ ఒక వీడియో ఫైల్ కంప్యూటర్‌లో ప్లే చేశాడు.

అవన్నీ అంతక్రితం రాత్రి టార్చ్‌లైట్‌లోని మైక్రో కెమేరా ద్వారా రికార్డ్ చేయబడినవి. అతను ప్యాలెస్ నుండి తిరిగొచ్చి టార్చ్‌లైట్ తిరిగిచ్చాక అందులో నుంచి మెమొరీ కార్డ్ తీసి తన ల్యాప్ టాప్‌లో వేసుకుని చూశాడు.

అందులో చేతులు వెనక్కువిరిచి కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి, కళ్ళకు గంతలుకట్టిన ఒక వ్యక్తిని తోసుకుంటూ హవేలీలోనికి వచ్చిన వీరయ్య అతన్ని నేలమీదికి తోశాడు. అక్కడ గోడవారగా మరో నలుగురైదుగురు వరసగా నిలబడి ఉన్నారు. అందరి కళ్ళకూ గంతలు కట్టి ఉన్నాయి. వీరయ్య మరో గదిలోకి వెళ్ళి అక్కడ స్తంభానికి కట్టేయబడి ఉన్న రవీంద్రవర్మ కళ్ళకు కూడా గంతలు కట్టి, నోట్లో గుడ్డలుకుక్కి, కట్లువిప్పి ఇవతలి గది లోనికి లాక్కొచ్చి, అతనిచేతిలో సైలెన్సర్ అమర్చిన రివాల్వర్ ఉంచి, వాళ్ళల్లో ఒక్కణ్ణి తెచ్చి పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో నిలబెట్టి "ఊ, కాల్చు" అన్నాడు. తల అడ్డంగా ఊపాడు రవీంద్రవర్మ. వెంటనే తన చేతిలోని కత్తిని అతని భుజం మీద గుచ్చాడు. విపరీతమైన బాధతో, నోట్లో గుడ్డలు కుక్కి ఉన్న కారణంగా అరవలేక విలవిల లాడాడు రవీంద్రవర్మ.

"ఇంతకుముందే చెప్పాను, ఎలాగూ నా చేతిలో నీచావు తప్పదని. ఇదివరకే ఒకణ్ణి చంపావు. మిగతా వాళ్ళందరూ ఇప్పుడు వరసగా ఉన్నారు. ఒక్కొక్కళ్ళుగా అందర్నీ కాల్చు" అంటూ అరిచాడు. ఈసారి కత్తి అతని కాలిలో దిగబడింది.

మరుక్షణం అతని చేతిలోని తుపాకి నిశ్శబ్దంగా బుల్లెట్ కక్కింది. ఎదురుగా నిలబడి ఉన్న అతని స్నేహితుడు కుప్పకూలిపోయాడు. అక్కడికి వీడియోను ఆపాడు విష్ణు.

"జరిగిన నేరాలలో కల్పన పాత్ర ఏమీ లేదని ఆ వీడియోల ద్వారా నాకర్థమైంది. ఆమె కేవలం రోజూ తన తాతయ్యకు తోడుగా వెళ్ళి రవీంద్రవర్మకు భోజనం పెట్టేదని, ఆ విధంగా రవీంద్రవర్మ బతికుండేందుకు సహకరించేదని రుజువైంది. ఆ వీడియోలు చూసిన తరువాతే రవీంద్రవర్మ ఇంకా బతికే ఉన్నాడన్నది స్పష్టమైంది. అతన్ని బతికించి ఉంచింది అతని ద్వారానే తమ

మనమీదేనర్రోయ్!

సరసి



రెజీనాను భరించడం కష్టం

ఈ మాట అన్నది టాలీవుడ్‌లోని ఓ హీరో. ఆ హీరోగారు ఆల్‌రెడీ రెజీనాతో ఓ సినిమా చేసేశాడు. ఇప్పుడు తీరిగ్గా రెజీనా తెలివితేటల గురించి చెప్పుకొచ్చాడు ఆ హీరో. రెజీనాలాంటి తెలివైన హీరోయిన్ని చూస్తే తనకు భయం అంటున్నాడు నాగశౌర్య. తెలివైన అమ్మాయిలను రీల్ లైఫ్‌లో భరించవచ్చు కానీ, రియల్ లైఫ్‌లో భరించడం కష్టం అని చెప్పుకొచ్చాడు. 'జ్యో అచ్యుతానంద'లో రెజీనా క్యారెక్టర్‌లాంటి అమ్మాయి తనకు నిజజీవితంలో వద్దని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో రెజీనా అద్భుతంగా నటించిందనీ, ఆమెతో పోటీ పడడానికి తాను కూడా అదే స్థాయిలో నటించానని చెప్పాడు.

కార్యం సాధించుకోవడానికని అర్థం చేసుకున్నాను. రికార్డైన వీడియోలన్నీ భద్రంగా ఉంచాను. అవన్నీ వీరయ్య నేరాలకు ఆధారాలని వాటన్నింటినీ పరిశీలిస్తే మీకర్థమవుతుంది. ఒక విషయం మనం గమనించాలి. ఇంతకాలం మనకు దొరకని డ్రగ్ మాఫియాను వీరయ్య ఒక్కడే వలపన్ని మూకుమ్మడిగా పట్టిచ్చాడు. అతను చేసిన నేరం కిడ్నాపింగ్ ఒకటే. తన చేతులతో తాను ఎవరినీ చంపలేదు.

అది కూడా అమాయకులైన ఆడపిల్లల జీవితాలను నాశనం చేశారన్న బాధతో మనసు రగిలి చేశాడు. ఏ మనిషీ భావావేశాలకు అతీతుడు కాదు. తన వాళ్ళకోసమే కాక మనుషులందరూ ఒక్కటే అన్న మానవతా దృష్టితోనే అతను అలా చేశాడు. మరోసారి ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలించండి" అంటూ ఆపాడు గోవర్ధన్.

హేమచంద్ర సాంతం విని "మిస్టర్ గోవర్ధన్, అతను వాళ్ళందరినీ చంపేస్తాడన్న విషయం తెలిసీ దాన్ని ఆపేందుకు ఎందుకు ప్రయత్నించలేదు? దిసీజ్ నాట్ ఫేర్" అన్నాడు అసహనంగా.

"అతను చంపిందెవర్ని సార్? అమాయకులైన ఆడపిల్లలనా? లేక అభం శుభం తెలియని యువకులనా? మానవత్వం విలువ తెలియని మృగాలనే కదా! అందుకు మనం సంతోషించాలి. ఒకవేళ వీళ్ళను విచారించేందుకు సిద్ధమైతే తిమ్మిని బమ్మి చేసి కేసునుంచి వీళ్ళందరూ తప్పించుకోరన్న గ్యారంటీ ఏమిటి?"

హేమచంద్ర మౌనం వహించాడు. మౌనం వహించాల్సి వచ్చింది.

త్వరితగతిన కేసును విచారించిన తరువాత రవీంద్రవర్మ, అతని స్నేహితులు కలిసి చేసిన నేరాలు రుజువయ్యాయి. వీరయ్య, రవీంద్రవర్మ చేత అతని స్నేహితుల్లోని ఆరుగురినీ చంపించాడు. రవీంద్రవర్మతో సహా మిగిలిన వాళ్ళందరికీ జీవితఖైదు విధించారు. వీరయ్య చేసిన నేరాలు కేవలం కిడ్నాపులు మాత్రమే. అది స్వచ్ఛందంగా ఒప్పుకున్నాడు. పరిస్థితులే వీరయ్యను ప్రేరేపించాయన్న కారణాన అతనికి ఐదేళ్ళ కారాగార శిక్ష విధించారు.

కోర్టు ఆవరణలో "బాబూ, అవడానికి నువ్వు పై అధికారివైనా, నా మటుకు నువ్వు విష్ణువే. తెలిసో తెలియకో నువ్వు మా అక్క కొడుకునని మా ఇంట్లో ప్రవేశించావు. అంటే ఆ లెక్కన మా అమ్మాయికి వరసవుతావు. అంతమాత్రాన మా అమ్మాయిని పెళ్ళాడమని నిన్ను కోరలేను. నేను తిరిగి వచ్చేవరకూ ఆమెను నీ సంరక్షణలో ఉంచుకోమని మాత్రం అర్థిస్తున్నాను. నేను చేసిన తప్పులకు మా అమ్మాయిని ఒంటరిని చెయ్యొద్దు" అన్నాడు వీరయ్య, విష్ణు చేతులు పట్టుకుని. కల్పన కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

"అంకుల్! ఈ రవీంద్రవర్మలాంటి వాళ్ళు సమాజంలో చాలామంది ఉంటారు. ఇటువంటి వాళ్ళను నిర్మూలించాలన్న మీ ఆలోచన, ఆశయం మంచిదే. కానీ అది మనం చేస్తే నేరం. తమకున్న పలుకుబడి, ధనబలంతో వీళ్ళు శిక్ష తప్పించుకుంటారని మీరన్న వాదనలోనూ న్యాయం ఉంది. కానీ అది అన్నివేళలా సరికాదు. ఇప్పుడు చూడండి. వీళ్ళందరికీ శిక్ష పడిందా లేదా?

ఇక మీ అమ్మాయి గురించిన దిగులు వదిలేయండి. మీరు వచ్చేంతవరకూ ఆమెకు ఏలోటూ రాకుండా చూసుకుంటాను. ఆమెకు అంగీకారమైతే ఏదైనా ఒక మంచి ఉద్యోగం కూడా ఇప్పిస్తాను" అన్నాడు.

వీరయ్య నిష్క్రమించాడు. పక్కనే ఉన్న కల్పన విష్ణువైపు బేలగా చూసింది.

"దిగులు పడకండి. శిక్ష అనేది నేరస్థులను సరిదిద్దడానికే. స్వతహాగా అంకుల్ చెడ్డవారు కాదు. కాబట్టి తప్పకుండా ఆయనకు శిక్ష తగ్గుతుంది. రెండేళ్ళలోనే విడుదలైనా ఆశ్చర్యపోనక్కరలేదు. అప్పటివరకూ మీకెక్కడ ఉండాలనిపిస్తే అక్కడే ఉండొచ్చు. ఇక్కడే ఉంటారా? లేక నాతోబాటు వైజాగ్‌లోనా?"

మాట్లాడుతూనే ఇద్దరూ బయటికి నడిచారు. కల్పన ఇంకా మామూలు స్థితికి రాలేకపోతోంది. ముభావంగా మారిపోయింది.

"చెప్పండి. మీ నిర్ణయం పైనే నా నిర్ణయం ఉంటుంది. నా ఉద్దేశంలో మీరు కల్పన కాదు. నేనిప్పుడు మాట్లాడేది రాధతోనే. ఇప్పుడు చెప్పండి".

అతనివైపు ప్రసన్నంగా చూస్తూ పెదవి విప్పింది రాధ.

"ఈ గ్రామం నాకు బాగా నచ్చింది. విజయేంద్ర వర్మగారి వీలునామాలోని సారాంశం ప్రకారం ఈ హవేలీ, భూములన్నీ ఇక్కడి ప్రజలకే ధారాదత్తమై పోయాయి. ఆ విధంగా ఇవి మా సొంత భూములే. కానీ, తాతయ్య తోడు లేకుండా ఇక్కడ ఒంటరిగా ఉండలేను. తాతయ్య చెప్పినట్టు మీరెక్కడుంటే నేనూ అక్కడే" అన్నది తల దించుకుని. ఆ నిర్ణయం అతనికి సంతోషాన్నిచ్చింది.

ప్రసన్నంగా ఆమెవైపు చూసిన విష్ణు "తాతయ్య వచ్చేంతవరకేనా... లేక జీవితాంతం ఉంటారా?" అనడిగాడు చిరునవ్వుతో మెల్లగా.

కేవలం రెండు నిమిషాలు ఆలోచించిన తరువాత అతని ప్రశ్నకు జవాబుగా నునుసిగ్గుతో అతని చేతినందుకుంది కల్పన.

(అయిపోయింది)

మిట్టమధ్యాహ్నం కునుకు తప్పేదెలా?



మధ్యాహ్నం హాయిగా కడుపునిండా భోజనం చేసిన తర్వాత నిద్రాదేవి రా రమ్మని ఆహ్వానిస్తుంది చాలామందిని. ఇంట్లో ఉంటే కాసేపు కునుకు తీసినా పర్వాలేదు కానీ ఆఫీసు, కాలేజీ, స్కూళ్ళకు వెళ్లే వారికి ఈ అలవాటు ఇబ్బందే. పని ప్రదేశాల్లో ఉన్నప్పుడు సంభాషణ చేస్తూ, పనిచేస్తూ ఆవలింతలు తీయడం బాగోదు కదా...

కొందరైతే బలవంతంగా నిద్ర ఆపుకుంటారు, కానీ పనిమీద సరిగ్గా దృష్టి పెట్టలేరు. నివారణగా కాఫీ, టీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తారు. భోజనం చేసి, వెంటనే కాఫీ, టీ తాగడం మంచి పద్ధతి కాదు. మరి మధ్యాహ్నం నిద్ర రాకుండా ఉండాలంటే ఇంకేంచేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నారా! అయితే ఈ పద్ధతులు పాటించండి మరి!!

ఎక్కువ సేపు నిద్ర వద్దు

ఒకవేళ ఇంట్లో ఉన్నా సరే మధ్యాహ్న సమయంలో ఎక్కువసేపు నిద్రపోవద్దంటారు. ఓచిన్న పాటి కునుకు మంచిదే గానీ ఎక్కువసేపు పడుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం కునుకు 30 నిమిషాలకు మించి ఉండకూడదు. 40 నిమిషాలకు మించి నిద్రపోయే వారిలో అధిక రక్తపోటు, గుండెజబ్బులు, స్థూలకాయం సమస్యలు తలెత్తే అవకాశాలు చాలా ఎక్కువ. ఇటీవల నిర్వహించిన ఓ పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. మధ్యాహ్నం మొద్దునిద్ర పోయే వారిలో మెటబాలిజం సిండ్రోమ్‌కు దారితీసే అవకాశాలు 50 శాతం వరకూ ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

అంతేకాదు వారి జీవక్రియల్లో కూడా మార్పులు సంభవిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఏరోబిక్ వ్యాయామాలు

మధ్యాహ్నం నిద్ర తర్వాత బద్ధకంగా ఉండటం, ఏపనీ చేయలేకపోవటం, కొన్నిసార్లు ఒత్తిడి, ఆందోళనకు గురవుతారనీ, వీటిని తప్పించుకోవాలంటే ఏరోబిక్ వ్యాయామాలు చేయాలనీ నిపుణులు అంటున్నారు. ఈ విషయం మీద 17 నుంచి 20 సంవత్సరాల లోపు ఉన్న యువతులపై జరిపిన పరిశోధనలో కొన్ని విషయాలు తెలిశాయి. రెండుమూడుసార్లు ఏరోబిక్ వ్యాయామాలు చేస్తే మధ్యాహ్న నిద్ర దరిచేరదని తెలిసింది. అంతేకాక పగటి సమయంలో నిద్ర లేకపోవటం వలన రాత్రి సమయంలో గాఢ నిద్ర పడుతుంది.

కాయగూరల సలాడ్

కొన్ని రకాల ఆహార పదార్థాల వల్ల కూడా మధ్యాహ్నం నిద్ర తగ్గించుకోవచ్చు. చిక్కుడు కాయలు, క్యారెట్, కీరా లాంటి కాయగూరల్లో శరీరానికి అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అటువంటి కాయగూరలను ఉడికిస్తే అందులోని పోషకాలు నశించే అవకాశం ఉంటుంది. అందుకే మధ్యాహ్నం తినే ఆహారంలో పచ్చి కాయగూరలు భాగం చేసుకోవటం వల్ల కేవలం పోషకాలు అందడమే కాదు. మధ్యాహ్న సమయంలో నిద్ర కూడా రాదు.

మొలకెత్తిన గింజలు

మొలకెత్తిన గింజల్లో ప్రోటీన్లు, విటమిన్లు, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇవి తక్కువ క్యాలరీలు కలిగి ఉంటాయి. జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. మరీ పచ్చివి తినలేం అనుకుంటే ఉడికించి నూనెలేకుండా చాట్‌లాగా చేసుకుని తినవచ్చు. ఇది రుచికరం, ఆరోగ్యకరం కూడా.

అలాగే బ్రెడ్ స్లైసెస్ మధ్య పచ్చి కాయగూరలుపెట్టి చేసుకునే ట్యూనా శాండ్‌విచ్ మధ్యాహ్నం ఆహారం సమయంలో తీసుకుంటే నిద్ర మనదరికి చేరదు. అలాగే డ్రైఫ్రూట్స్ కొద్ది కొద్దిగా తింటూ ఉండాలి. అదీ కొంచెంగా మాత్రమే. మరీ ఎక్కువైతే శరీరంలో అదనపు క్యాలరీలు చేరవచ్చు. విటమిన్ సి ఉండే పండ్లు తినడం వల్ల కూడా మధ్యాహ్నం నిద్ర తగ్గించుకోవచ్చు. అన్నింటికన్నా ముఖ్యమైనది నీరు తాగడం. రోజుకు కనీసం రెండు లీటర్ల నీరు తాగితే జీవక్రియలన్నీ సక్రమంగా జరుగుతాయి. అప్పుడే పగటిపూట వచ్చే నిద్రని సాధ్యమైనంత వరకు అదుపులో పెట్టుకోవచ్చు.

- విజేత

లక్ష్మణుణ్ణి సజీవుణ్ణి చెయ్యాలి. అందుకు హిమాలయాల్లో ఋషభగిరిపై గల విశల్య, సంధాన, సంజీవకరణ మూలికలు కావాలి. వాటిని తెచ్చేందుకు వాయువేగంతో ప్రయాణించాడు హనుమ. క్షణాల్లో చేరుకున్నాడక్కడికి. కావాల్సిన మూలికల్ని గుర్తించలేక మథనపడ్డాడు. ఆలస్యం చేస్తే లక్ష్మణునికి హాని తలపెట్టినవాడవుతాడు. అందుకని గిరిని పెకలించి, దానిని అరచేతిలో ఉంచుకుని వాయువేగంతో బయల్దేరాడు హనుమ. వచ్చి వానరులను సమీపించాడు.

రామరావణ యుద్ధం:సారథి సమన్వయం

అరచేతిలో గిరిని ఉంచుకుని నిలుచున్న హనుమను చూశాడు సుషేణుడు. అభినందించాడతన్ని. గిరి మీది ఓషధుల్ని వెలికితీశాడు. వాటిని లక్ష్మణునికి వాసన చూపాడు. ఓషధుల వాసనతో స్వస్థపడ్డాడు లక్ష్మణుడు. ఉల్లాసంగా లేచి కూర్చున్నాడు. లక్ష్మణుడు అలా తేరుకోవడంతో రామ సుగ్రీవులూ, వానరనాయకులూ సుషేణ హనుమలను వేనోళ్ళ పొగిడారు. లక్ష్మణుణ్ణి దగ్గరగా తీసుకుని కౌగలించుకున్నాడు రాముడు.

"లక్ష్మణా! ఈరోజు జీవితంలో మరచిపోలేనయ్యా! మృత్యుకుహరంలో ఉన్న నిన్ను, మళ్ళీ చూస్తాననుకోలేదు. చూశాను, ఆనందంగా ఉంది." అన్నాడు రాముడు.

ఆనందించాడు లక్ష్మణుడు.

"తమ్ముడూ! నువ్వేగనక లేకపోతే నేను రావణుణ్ణి చంపను. సీతను విడిపించను. నేను...నేను బతికి ఉండే అవకాశం కూడా లేదు. చచ్చిపోదామనుకున్నాను."

"అన్నయ్యా"

"నిజం తమ్ముడూ"

"ఏం మాటలన్నయ్యా ఇవి? నీలాంటి వీరుడు మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? నాకోసం, వదినను వదులుకుంటావా? రావణుణ్ణి చంపడం మానుకుంటావా? తప్పు అన్నయ్యా! చాలా తప్పు. రావణుణ్ణి చంపి, విభీషణునికి రాజ్యాభిషేకం చేస్తానన్నావు. ఆ మాట మరచిపోయావా?"

లేదు లేదన్నట్టుగా తలూపాడు రాముడు.

"అయితే విజృంభించు. సూర్యాస్తమయంలోగా రావణుణ్ణి సంహరించు." అన్నాడు లక్ష్మణుడు. పక్కన ఉన్న ధనుస్సును అందుకుని, దానిని రామునికి అందించాడు. ధనుస్సును పిడికిట పట్టి గుండె నిండుగా గాలి పీల్చి వదిలాడు రాముడు. ఉత్తేజితుడయ్యాడు. పెద్దపెద్దగా అడుగులు వేసి, ముందుకు నడిచాడు. రణరంగంలో నిల్చున్నాడు. రావణుడు కూడా సరిగ్గా అప్పుడే యుద్ధరంగంలోనికి ప్రవేశించాడు. కొత్తరథం మీద వచ్చాడతను. రథం నిండా ఆయుధాలు పేర్చుకుని మరీ వచ్చాడు. వస్తూనే రామునితో తలపడ్డాడు. అతనిపై శరవర్షం కురిపించాడు. పైన పడుతున్న ప్రతి శరాన్నీ ఎదుర్కొన్నాడు రాముడు. వాటిని ముక్కలు చేశాడు. రావణుణ్ణి కూడా తీవ్రంగా గాయపరిచాడు. అతని దేహాన్ని రక్తమయం చేశాడు.

రామ రావణయుద్ధాన్ని ఆకాశం నుంచి చూస్తున్న ఇంద్రుడు, ఋషిసమూహాలు ఒకటి గమనించాయి. రావణుడేమో రథం మీద నుంచి యుద్ధం చేస్తున్నాడు. రాముడేమో నేలపై నిలబడి యుద్ధం చేస్తున్నాడు. అది ఎంతమాత్రమూ సమయుద్ధం కాదనిపించింది. దేవతలూ, ఋషులూ ఆ విషయమై బాగా చర్చించి, రామునికి సహకరించాల్సిందిగా ఇంద్రుణ్ణి అర్థించారు. అంగీకరించాడు ఇంద్రుడు. సారథి మాతలిని పిలిచి చెప్పాడిలా.

"సర్వ ఆయుధాలతో కూడిన నా రథాన్ని తీసుకుని వెళ్ళు. ఆ రథాన్ని అధిరోహించి రాముణ్ణి యుద్ధం చెయ్యమను. నువ్వు అతనికి సారథివై సేవలందించు."

"తప్పకుండా" అన్నాడు మాతలి. బయల్దేరాడక్కణ్ణుంచి.

> **లక్ష్మణుడిచ్చిన స్ఫూర్తితో ఉత్తేజితుడై యుద్ధరంగానికి కదిలాడు రాముడు. రావణుడితో హోరాహోరీగా పోరాడాడు. ఇంద్రుడు పంపిన రథాన్ని అధిరోహించి మరింత విజృంభించాడు. సమస్త అస్త్రాలనూ ఆవాహన చేశాడు. నివ్వెరపోయాడు రావణుడు. ఎదురుగా మృత్యుదేవత నిలిచినట్టనిపించింది. ప్రేతకళ సంతరించుకున్నాడు. గమనించాడది సారథి. అప్పుడతనేం చేశాడు?**

క్షణాల్లో దేవేంద్రరథంతో రాముని ముందు నిలిచాడతను. బంగారురంగులో మెరిసిపోతోంది రథం. నూరుగంటలు ఉన్నాయి దానికి. తెల్లని గొడుగులు కూడా అలంకరించి ఉన్నాయి. దివ్యాశ్వాలు పూన్చి ఉన్నాయి. వాటి నడకల్ని సరిజేస్తూ రామునితో సారథి మాతలి అన్నాడిలా.

"రామా! నీ విజయం కోరి ఇంద్రుడు ఈ రథాన్నీ, స్వర్ణకవచాన్నీ, అమోఘమైన శక్తినీ, మహాధనుస్సునూ, అమ్ములనూ పంపాడు. ఈ సాధనాలు స్వీకరించి, నువ్వు రథాన్ని అధిరోహించు. నా సారథ్యంలో ఆ రావణుణ్ణి సంహరించు."

"ధన్యుణ్ణి" అన్నాడు రాముడు. మాతలి అందించిన సాధనాలు స్వీకరించాడు. ధరించాడు వాటిని. రథానికి ప్రదక్షిణ చేశాడు. అధిరోహించాడు దాన్ని. పోరాడసాగాడు.

నేలమీద నిలబడి పోరాడితేనే రాముణ్ణి తట్టుకోలేకపోయాడు తను. ఇప్పుడు ఇంద్రుని రథాన్ని అధిరోహించి రాముడు పోరాడుతున్నాడు. భరించలేకపోయాడు రావణుడు. కసిగా కింది పెదవి కొరుక్కున్నాడు. రాముడి మీద గంధర్వ మానవాస్త్రాలను ప్రయోగించాడు. రాముడూ అవే అస్త్రాలు ప్రయోగించి సరైన జవాబు చెప్పాడు. రావణుడు ఈసారి రాక్షసాస్త్రాన్ని ప్రయోగించాడు. ఆ అస్త్రం అనేకబాణాలను వెలువరించసాగింది. వెలువడిన ప్రతిబాణం సర్పాలరూపంలో మంటలను వ్యాపింపసాగింది. దానిని నిరోధించేందుకు గరుడాస్త్రాన్ని ప్రయోగించాడు రాముడు. ఆ అస్త్రంతో రాక్షసాస్త్రం అణిగిపోయింది. అది చూసి, తోకతొక్కిన తాచయ్యాడు రావణుడు. భయంకరబాణాలను వరుసగా ప్రయోగించాడు. ఆ బాణాలతో మాతలిని నొప్పించాడు. పతాకను కూల్చాడు. అశ్వాల వేగాన్ని అడ్డుకున్నాడు. స్థిరంగా నిలిచి విజృంభిస్తున్నాడు రావణుడు. రాముడు అలసిపోయాడేమో! వేగాన్ని పుంజుకోలేకపోతున్నాడు. గమనించారది సుగ్రీవ విభీషణాదులు. దేవ గంధర్వ సిద్ధచారణ మహర్షులు కూడా అది గమనించి, పాపాత్ముడు రావణుడే గెలుస్తాడా? అనుకున్నారు. కలవరపడ్డారు. ఆ వైపరీత్యానికి సాగరుడు క్షోభించాడు. సముద్రం అల్లకల్లోలం అయింది. కెరటాలు ఆకాశానికి ఎగిశాయి. సూర్యుడు తేజస్సు కోల్పోయాడు. పొగ కప్పినట్టుగా అయిపోయాడు. నీలం రంగులో కానవచ్చాడు. చంద్రుడు భార్య రోహిణిని, బుధుడు ఆక్రమించాడు.

అలసట తీరిందేమో! తల విదిల్చాడు రాముడు. చుట్టూ పరికించి చూశాడు. పరిస్థితి గుర్తించాడు. బొమముడి వేశాడు. కళ్ళెర్రజేశాడు. రావణుణ్ణి చూశాడు. ఆ చూపుకే రావణుడు దహించుకుపోయేట్టుగా ఉన్నాడు.

రాముని చూపుకి పర్వతాలూ, సముద్రాలూ, భూతజాలంసహా భూమండలం అంతా గజగజా వణికింది. మేఘాలు పిడుగుల్ని కురిపించాయి. రాముని రౌద్రాకారాన్ని చూసి రావణుడు భయపడ్డాడు. సన్నగా వణకాడు. అంతలోనే ధైర్యాన్ని చిక్కబట్టుకున్నాడు. సీతను సొంతం చేసుకోవాలి. రాముణ్ణి చంపాలి అనుకున్నాడు. సమస్త ప్రకృతినీ మట్టుబెట్టే భయంకర శూలాన్ని ధరించి గర్జించాడిలా.

"రామా! ధైర్యంగా ఒక్క క్షణంపాటు నిలబడు. వజ్రసమానమైన ఈ శూలంతో నిన్నూ, నీకు వెన్నుదన్నుగా నిలిచే నీ తమ్ముణ్ణీ ఇద్దరినీ పైలోకాలకు పంపుతాను."

చేతిలో శూలాన్ని గురి చూసి విసిరాడు రావణుడు. మెరుపులు మెరిపిస్తూ, గంటలు మోగించుకుంటూ రాసాగింది శూలం. దానిని తుత్తునియలు చేసేందుకు అనేక బాణాలు ప్రయోగించాడు రాముడు. ఏ బాణమూ, ఆ శూలాన్ని ఎదిరించలేకపోయింది. అన్నీ వ్యర్థమయ్యాయి. అప్పుడు ఇంద్రుడు ఇచ్చిన శక్తిని ప్రయోగించాడు రాముడు. ఆ శక్తి, శూలాన్ని ముక్కలు చేసి, భూమిలోనికి ప్రవేశించింది. అది చూసి వానరులు హర్షధ్వానాలు చేశారు.

అదే అవకాశంగా రాముడు, రావణుని గుర్రాలను నిరోధించాడు. బాణాలు నాటి వాటిని పరుగుదీయకుండా చేశాడు. కదలని రథం మీద కదలకుండా నిల్చున్న రావణునిపై వరుసగా బాణాలు ప్రయోగించాడు. అతని రొమ్ము చీల్చాడు. మూడు బాణాలు నుదుటన నాటి, నొప్పి కలిగించాడు. బాణాలు తొలగించి చూశాడు రావణుడు. అలాగే కాలువకట్టి రొమ్ము నుండి ప్రవహిస్తున్న రక్తాన్ని చూశాడు. ఖిన్నుడయ్యాడు. అంతలోనే తేరుకున్నాడు. కార్చిచ్చులాంటి బాణాలను రామునిపై ప్రయోగించసాగాడు. అతని బాణాలను నడిమార్గంలోనే ముక్కలు చేయసాగాడు రాముడు. అయినా తప్పించుకుని వచ్చిన బాణాలు రాముణ్ణి గాయాలపాలు చేశాయి. నెత్తురోడసాగాడు. రామరావణులిద్దరూ నెత్తుటిస్నానం చేసి నిల్చున్నట్టుగా కనిపించసాగారు.

ప్రాణాలు పోతున్నట్టనిపిస్తున్నా ఇద్దరికిద్దరూ యుద్ధం మానలేదు. శరసంధానం చేస్తూనే ఉన్నారు. బాణాలతో యుద్ధరంగం మూసుకుపోయింది. చీకట్లు ఆవరించాయి. ఆ చీకట్లలో రామరావణులిద్దరూ కనిపించకుండాపోయారు.

రావణుణ్ణి తీక్షణంగా చూశాడు రాముడు. అన్నాడిలా.

"యుద్ధం అంటే నేను లేని వేళ ఒంటరిగా ఉన్న సీతను అపహరించడం కాదు. యుద్ధం అంటే ధైర్యం. యుద్ధం అంటే ప్రాణాలను పణం పెట్టడం. రా! దమ్ముంటే నన్నెదుర్కో! కుబేరుడికి సోదరుడివై ఉండి లోకమర్యాదలు మంటగలిపావు.

మూర్ఖుడా! సీతను అపహరించడంతోనే నీ పాపం పండింది. క్షణకాలం స్థిరంగా నిలబడు. నీ తలలు కూల్చి కాకులకీ, గద్దలకీ విందు చేస్తాను."

సమస్త అస్త్రాలనూ ఆవాహన చేశాడు రాముడు. వచ్చి నిలిచాయవి. అస్త్రాలలా వచ్చి నిలవడంతో శుభశకునాలు గోచరించాయి. ఆనందించాడు రాముడు. ఉత్సాహాన్ని పొందాడు. బాణాలు ప్రయోగించసాగాడు. రామబాణాలు దశదిశలా చెలరేగడంతో వానరులు సంతోషించారు. పెద్దగా అరవసాగారు.

రాముని విజృంభణకి రావణుడు నివ్వెరపోయాడు. గుండె నిబ్బరం కోల్పోయాడు. వానరుల అరుపులకి అతని శౌర్యం సన్నగిల్లింది. ధనుస్సును పట్టలేకపోయాడు. నారి బిగించలేకపోయాడు. వచ్చి పడుతున్న బాణాలను మళ్ళించలేకపోయాడు. మృత్యుదేవత ఎదురుగా నిలిచినట్టనిపించి, ప్రేతకళ సంతరించుకున్నాడు. గమనించాడది సారథి. యుద్ధభూమిలో ఇంకా రథాన్ని ఉంచిన పక్షంలో రావణునికి మరణం తప్పదనుకున్నాడు. తెలివిగా ప్రవర్తించాడు. రథాన్ని యుద్ధభూమికి దూరంగా తరలించాడు.

అరుపులూ కేకలూ లేవు. రోదనలూ ఆర్తనాదాలూ లేవు. గుర్రాల సకిలింపులూ, ఏనుగుల ఘీంకారాలూ లేవు. అంతా...అంతటా నిశ్శబ్దంగా ఉంది. ఆసరికి తేరుకున్నాడు రావణుడు. తనెక్కడ ఉన్నదీ కళ్ళు తెరచి చూశాడు. యుద్ధభూమికి దూరంగా ఉన్నాడు. అందుకు కారణం సారథే! అనుమానం లేదనుకున్నాడు. అతనిపై కోపించాడిలా.

"నికృష్టుడా! ఎంత పని చేశావురా? నా అనుమతి లేకుండా యుద్ధరంగం నుండి నన్నెందుకు ఇక్కడికి తరలించావు? శత్రువు ముందు నవ్వులపాలు చేశావు కదరా! రావణుడు మహావీరుడు, రణరంగంలో వెనుకంజ వేయడని ఖ్యాతి. ఆ ఖ్యాతిని మంటగలిపావు కదరా! ఛీ"

సమాధానం లేదు సారథి నుంచి. తల వంచుకుని ఉన్నాడతను.

"ఎన్నడూ లేనిది ఈనాడు నువ్విలా ప్రవర్తించావంటే నీకు ప్రాణభయం కలిగి ఉండాలి. లేదంటే నా శత్రువు నీకేదో ఇచ్చి ఉండాలి. చెప్పు, రాముడు నీకేమిచ్చాడు?" గద్దించాడు రావణుడు.

జవాబు లేదు సారథి నుంచి. అతను అలాగే తల వంచుకునే ఉన్నాడు.

"నువ్వు నిజంగా నా శత్రువు ఎంగిలి ముట్టని పక్షంలో, నువ్వింకా నా సేవకుడివే అయిన పక్షంలో తీసుకెళ్ళు, నన్ను వెంటనే యుద్ధరంగానికి తీసుకెళ్ళు." ఆజ్ఞాపించాడు రావణుడు.

అప్పుడు తలెత్తి చూశాడు సారథి. కళ్ళు చెమర్చుకుని ఉన్నాడతను. దుఃఖిస్తున్నాడు.

"ప్రభూ! అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ నేను నీ సేవకుణ్ణే! నువ్వు ఉండగా నాకు ప్రాణభయం ఏమిటిస్వామీ? లేదు, ఉండదు. రాముడు నాకేమీ ఇవ్వలేదు ప్రభూ! కేవలం నీ శ్రేయస్సు కోరే నిన్నిక్కడకు నేను తరలించాను. యుద్ధం చేసి చేసి నువ్వు బాగా అలసిపోయావు. రాముణ్ణి ఎదిరించలేకపోతున్నావు. గుర్రాలు కూడా అలసిపోయి, చెమటలు కక్కుతున్నాయి. సారథిగా నా కర్తవ్యం నేను నిర్వర్తించాలి. ఇటు నీకూ, అటు గుర్రాలకూ విశ్రాంతి కలిగించాలి. అందుకే రథాన్ని ఇక్కడకు తీసుకువచ్చాను. తప్పయితే క్షమించు ప్రభూ." అన్నాడు సారథి.

చలించిపోయాడు రావణుడు. తప్పు చేశానను కున్నాడు. తలదించుకున్నాడు.

"యుద్ధరంగానికి తరలించమని గట్టిగా చెప్పు ప్రభూ! ఈ క్షణమే ఆఘమేఘాల మీద నిన్నక్కడికి తరలిస్తాను." అన్నాడు సారథి.

తలెత్తి చూశాడు రావణుడు. తబ్బిబ్బు అయ్యాడు. సారథిని దగ్గరగా రమ్మన్నాడు. వచ్చాడతను. రావణుడు అతన్ని కౌగిలించుకున్నాడు. ముంజేతికంకణాన్ని తీసి బహూకరించాడతనికి.

"ఆవేశంతో నేనన్న మాటలు పట్టించుకోకు. పద, యుద్ధరంగానికి నన్ను తీసుకెళ్ళు." గట్టిగా చెప్పాడు రావణుడు.

రథాన్ని మళ్ళించాడు సారథి. గుర్రాలను పరుగెత్తించాడు. దుమ్మురేపుకుంటూ రావణుని రథం యుద్ధభూమి వైపు దూసుకుపోసాగింది.

-అరణి

సౌభాగ్య చక్రం

అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 11 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

దీర్ఘకాలిక పెట్టుబడులు, భాగస్వామ్యాలు, వేడుకలు, షాపింగ్‌లకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం సన్నిహితుల ఆరోగ్యం కలవర పెడుతుంది. 6,7 తేదీల్లో బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి. 8,9,10 తేదీల్లో పెద్దల కారణంగా చికాకులు ఎదుర్కొంటారు. గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. వివాహ నిర్ణయాల్లో తొందరపాటు తగదు. 11న బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, వృత్తి, వ్యాపారాలు, ఆర్థికపరమైన వ్యూహాలకు ఈ వారం అనుకూలం. బుధవారం భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 6,7 తేదీల్లో కృషి రంగంలో ఆర్థికంగా ప్రోత్సాహకరం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. 8,9,10 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. బంధుమిత్రులతో విందుల్లో పాల్గొంటారు. 11న ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, ప్రేమానుబంధాలు, ఆరోగ్యం, సమావేశాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. 6,7 తేదీల్లో వేడుకల్లో పాల్గొంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. 8,9,10 తేదీల్లో ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ప్రియతముల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి. 11న విద్యార్థులకు శుభప్రదం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, వేడుకలు, బదిలీలు, ఆర్థిక లావాదేవీలకు ఈ వారం అనుకూలం. బుధవారం ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. 6,7 తేదీల్లో హోటల్, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం. బదిలీలు, మార్పులకు అనుకూలం. 8,9,10 తేదీల్లో శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురవుతాయి. బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. 11న ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన చర్చలు, వేడుకలు, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం రిజిస్ట్రేషన్లు, అగ్రిమెంట్లకు అనుకూలం. బదిలీకి సంబంధించిన సమాచారం అందుకుంటారు. 6,7 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. శుభవార్త అందుకుంటారు. 8,9,10 తేదీల్లో సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురయ్యే అవకాశం ఉంది. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. 11న సమావేశాల్లో, వేడుకల్లో పాల్గొంటారు. ప్రియతములతో సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

స్పెక్యులేషన్లు, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం విలువైన పత్రాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 6,7 తేదీల్లో రియల్ ఎస్టేట్, నిర్మాణరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. 8,9,10 తేదీల్లో పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఫీజులు, బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. 11న వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

విద్య, వృత్తి, వ్యాపారాలు, కొత్త ప్రాజెక్టులు, వేడుకలు, ఆర్థిక వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం పెట్టుబడులు లాభిస్తాయి. డబ్బుకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. 6,7 తేదీల్లో కీలక సమాచారం, విలువైన పత్రాలు అందుకుంటారు. 8,9,10 తేదీల్లో బదిలీలు, మార్పులు. చేర్పుల కారణంగా అసౌకర్యానికి గురవుతారు. కుటుంబ వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారు జాగ్రత్తలు పాటించాలి. 11న వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, చిన్నారుల విషయాలు, జనసంబంధాలకు ఈ వారం ప్రాధాన్యం ఇస్తారు. బుధవారం గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. 6,7 తేదీల్లో దానధర్మాలకు ఖర్చు చేస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. 8,9,10 తేదీల్లో ఒక సమాచారం నిరాశ కలిగిస్తుంది. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. 11న వేడుకల్లో పాల్గొంటారు. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి అనుకూలం.



ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

రియల్ ఎస్టేట్, బదిలీలు, విద్య, వృత్తి, వ్యాపారాలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. 6,7 తేదీల్లో ఆర్థిక విషయాల్లో సన్నిహితులు సహకరిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. 8,9,10 తేదీల్లో ఆర్థిక విషయాల్లో నిరుత్సాహంగా ఉంటుంది. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఖర్చులు అంచనాలు మించుతాయి. 11న సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

ఇంటర్వ్యూలు, పెద్దలతో సమావేశాలు, కుటుంబ వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం యూనియన్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో ప్రముఖుల్ని కలుసుకుంటారు. 6,7 తేదీల్లో రాజకీయ, సినీరంగాల వారికి శుభప్రదం. గౌరవ పదవులు అందుకుంటారు. 8,9,10 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో కొత్త పనుల ప్రారంభానికి తగిన సమయం కాదు. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 11న ఆర్థిక విషయాల్లో పెద్దల ప్రోత్సాహం లభిస్తుంది. విందులు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన సమావేశాలు, ప్రయాణాలు, విద్య, బదిలీలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. 6,7 తేదీల్లో బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సమావేశాల్లో పాల్గొంటారు. 8,9,10 తేదీల్లో రాజకీయ, సినీ, బోధన, పర్యటన రంగాల వారి అంచనాలు తల్లకిందులయ్యే అవకాశం ఉంది. సమా వేశాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి. 11న బంధుమిత్రులను కలుసుకుంటారు. కీలక సమాచారం అందుకుంటారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం ప్రయాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారు. సమావేశాలు లాభిస్తాయి. 6,7 తేదీల్లో పెద్దల ఆరోగ్యం మెరుగవుతుంది. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బోనస్, ఇంక్రిమెంట్లు అందుకుంటారు. 8,9,10 తేదీల్లో సమావేశాలు, వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం. 11న రాజకీయ, సినీరంగాల వారికి అనుకూలం. సంస్మరణలు, వేడుకల్లో పాల్గొంటారు. గత స్మృతులు నెమరువేసుకుంటారు.



'కబాలి' మీద కోర్టులో కేసు?

ఈ సినిమా వచ్చింది.. పోయింది. నిర్మాతలు లాభాలు కళ్ళజూశారు. ఈ సినిమా ఎలాంటి గొడవలు లేకుండా సాఫీగా రిలీజైంది. మంచి వసూళ్ళు సాధించిందని చిత్ర యూనిట్ సంతోషిస్తుంటే... వారికి ఊహించని షాక్ ఎదురైంది. 'కబాలి' సినిమాకి వినోదపు పన్ను రాయితీని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు అదే సమస్యగా మారింది అంటున్నారు సినీ జనాలు. హింస, అశ్లీలానికి తావులేని సినిమాలకే తమిళనాడులో పన్ను రాయితీ లభిస్తోంది. అలాంటప్పుడు ఈ సినిమాకి పన్ను రాయితీ ఎలా ఇస్తారనీ, పన్ను రాయితీ పేరుతో పొందిన లాభాన్నంతా ఆ చిత్ర నిర్మాత తిరిగి చెల్లించాలంటూ కోర్టులో పిటీషన్ దాఖలైందట! వివాదాల్లో చిక్కుకోని సినిమా ఒక్క 'కబాలి' మాత్రమే అని రజనీకాంత్ అభిమానులు సంబరపడుతుంటే వారి సంతోషం మీద నీళ్ళు చల్లినట్లు కోర్టులో పిటీషన్ దాఖలు కావడం కోలీవుడ్‌లో చర్చనీయాంశం అయిందట!

చనిపోయిన నటుడితో సినిమా?

అదే గ్రాఫిక్ మాయాజాలం! ఆ మాయాజాలంతో ఎప్పుడో చనిపోయిన వ్యక్తిని ఇప్పుడు వెండి తెర మీద హీరోగా చూపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు కోడి రామకృష్ణ. ఈ దర్శకుడు తీసిన సినిమా 'నాగాభరణం' పేరుతో తెలుగులో విడుదల కాబోతోంది. మామూలు గ్రాఫిక్స్ గురించి అయితే చెప్పుకోనక్కర్లేదు. అందరు దర్శకులు వాటిని తమతమ రేంజ్‌లో వాడేస్తున్నారు. కానీ కోడి రామకృష్ణ మాత్రం ఏడు సంవత్సరాల క్రితం చనిపోయిన కన్నడ హీరో విష్ణువర్ధన్‌ను తాజాగా హీరోగా గ్రాఫిక్ మాయాజాలంతో వెండితెర మీద చూపించబోతున్నాడు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. సినిమా విడుదలైన తరువాత కానీ కోడి రామకృష్ణ ఎంత వరకూ సఫలీకృతుడయ్యాడు అన్నది చెప్పడం కష్టం అంటున్నారు టాలీవుడ్ జనాలు. ఈ సినిమాలో మరొక విశేషం ఏమిటంటే...'బాహుబలి' సినిమాలో గ్రాఫిక్స్‌కి పెట్టిన దానికన్నా తక్కువ ఖర్చుతో ఈ సినిమా తీశారట! మొత్తానికి గ్రాఫిక్స్ వాడుకోవడంలో కోడి రామకృష్ణ గొప్పవాడా? లేక రాజమౌళి గొప్పవాడా? అన్నదాని గురించి చాలా మంది చర్చించుకుంటున్నారు.

స్నేహ ఓపెన్‌గా ఒప్పుకుంది

హోమ్లీ హీరోయిన్‌గా స్నేహకు బోలెడంత పేరు ఉంది. పెళ్ళి తరువాత సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న స్నేహకు ఓ హీరో అంటే ఇష్టం అట! అతగాడు ఎవరో కాదు విజయ్ సేతుపతి అట! అతని నటన అన్నా, డైలాగ్ డెలివరీ అన్నా స్నేహకు చాలా ఇష్టం. ఇదే విషయాన్ని అతగాడికి చెప్పేసిందట కూడా! మామూలుగా హీరోయిన్లు తమ మనసులో మాటను అంత తొందరగా బయట పెట్టరు. కానీ స్నేహ మాత్రం అడగ్గానే చెప్పిందంటే ఆ హీరో అంటే స్నేహకు ఎంత అభిమానమో తెలిసిపోతుందని కోలీవుడ్ తంబీలు అంటున్నారు.

చియాన్ తిండి కష్టాలు

చియాన్, అదేనండి కోలీవుడ్ హీరో విక్రమ్ తిండికి కష్టాలు పడుతున్నాడట! అంతపెద్ద హీరో అయి ఉండి తిండికి కష్టాలా? అనే అనుమానం రావచ్చు. 'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా ఎంత డబ్బున్నా ఇప్పుడు తను ఎక్కువగా తినడానికి లేదని విక్రమ్ వాపోతున్నాడు. గత పదిహేను సంవత్సరాలుగా విపరీతమైన డైటింగ్ చేయడంతో ఇప్పుడు తను ఒకటి లేదా రెండుచపాతీలు, రెండు ఇడ్లీల కన్నా ఎక్కువ తినలేకపోతున్నాడట! ఆశపడి తిన్నా అరగక ఇబ్బంది పడాల్సి వస్తుందట! గతంలో అంటే పదిహేను సంవత్సరాలకి పూర్వం ఓ 20 చపాతీలు, లేదా 20 ఇడ్లీలు ఏకబిగిన లాగించేసేవాడట! హీరో అయ్యాక ఫిజిక్ కోసం నోరు కట్టేసుకోవడంతో ఇప్పుడు తిన్నా అరగని పరిస్థితి అంటూ వాపోతున్నాడు. ఏమైనా విక్రమ్‌వి సినీ కష్టాలే అంటున్నారు జనాలు.

కొరటాలకు బహుమతిగా విల్లా?

తమకు భారీ సక్సెస్ అందించిన దర్శకులకు ఖరీదైన బహుమానాలు ఇవ్వడం ఇటీవలి కాలంలో హీరోలకు ఓ ఆచారంగా మారింది. గతంలో మహేష్ బాబు కొరటాలకి ఓ ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వగా ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ వంతు వచ్చినట్టుంది. తనకు 'జనతా గ్యారేజ్' రూపంలో భారీ సక్సెస్ అందించిన కొరటాలకి జూనియర్ ఓ ఖరీదైన బహుమతి ఇచ్చే ఉద్దేశంలో ఉన్నాడని టాలీవుడ్ జనాలు అంటున్నారు. కొరటాలకి హైదరాబాద్‌లో ఇంత వరకూ సొంత ఇల్లు లేదట! అందువలన ఓ విల్లాను గిఫ్ట్‌గా ఇస్తే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనలో జూనియర్ ఉన్నాడని సినీజనాలు అంటున్నారు.

కాజల్... టాలీవుడ్ ప్రేక్షకుల కలల రాణి. 'లక్ష్మీకల్యాణం' అంటూ ప్రేక్షకుల హృదయాల్ని దోచింది. 'మగధీర'తో వారి మనసుల్లో తిష్ఠ వేసుకుంది. చందమామ అప్పుడప్పుడు మబ్బుల మాటున దాగి కనుమరుగు కావచ్చేమో కానీ ఈ 'టాలీవుడ్ చందమామ' మాత్రం తొమ్మిది సంవత్సరాలుగా పలు భాషల్లో సినిమాలు చేస్తున్నా ఎన్నడూ తెరమరుగైంది లేదు. కాజల్ పని అయిపోయిందన్నప్పుడల్లా... పడిలేచే కెరటంలా ఎప్పటికప్పుడు సత్తా చాటుతూనే ఉంది. హీరోయిన్‌గా చేసి మెప్పించినా...ఐటెంసాంగు (కాజల్ మాటల్లో ప్రత్యేక గీతం)లో ప్రేక్షకుల చేత చిందులేయించినా అది కాజల్‌కి మాత్రమే సొంతం. చూడ్డానికి బుద్ధిమంతురాలిలా కనిపిస్తాను కానీ, ఎంతో అల్లరి అమ్మాయిని అంటున్న కాజల్‌తో...

ప్లీజ్.. అలా అనొద్దు

-కాజల్ అగర్వాల్

'జనతా గ్యారేజ్' తరువాత ఐటెంసాంగ్స్‌కి ఒప్పుకుంటున్నట్టు లేదు?

ప్లీజ్, అలా అనకండి. అది ఐటెంసాంగ్ కాదు. స్పెషల్ సాంగ్. అలాంటి పాటలు చేయమని చాలామంది అడుగుతున్నారు. కానీ చేయడం నాకే ఇష్టం లేదు. ఆ సాంగ్ మాత్రం ఎన్టీఆర్‌తో ఉన్న స్నేహంతో చేశాను. నేను ఊహించిన దాని కన్నా చాలా మంచి పేరొచ్చింది. ఆ పేరు అలా నిలవాలంటే మరో సాంగ్ చేయకూడదు.

వినాయక్‌గారు అలాంటి సాంగ్స్ చేయవద్దని చెప్పారట నిజమేనా?

నాకు ఎవరూ ఏమీ చెప్పలేదు. ఆ పాట గురించి వినాయక్‌గారు నాతో అసలు చర్చించలేదు. ఇక మీదట స్పెషల్ సాంగ్స్ చేయకూడదని నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమే. ఈ విషయం నా సన్నిహితులు కొందరిని బాధపెట్టినా కూడా నేను పట్టించుకోకూడదనుకున్నాను.

తిరిగి సినిమాల్లో బిజీ అయినట్టున్నారు?

నేనెప్పుడూ ఖాళీగా లేను. ఇప్పటివరకూ చాలా పాత్రలు చేశాను. చాలావరకూ రొటీన్ పాత్రలే వచ్చాయి. ఇక నుంచి కాస్త వెరైటీ పాత్రలు చేయాలన్న ఉద్దేశంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాను. ఆ గ్యాప్ నాకు బాగా కలిసొచ్చింది. చిరంజీవిగారితో చేసే అవకాశాన్ని ఇప్పించింది. కోలీవుడ్‌లో కూడా నాలుగైదు సినిమాలకు ఓకే చెప్పాను. బాలీవుడ్‌లో ఓ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. ఇన్ని ప్రాజెక్టులు చేతిలో ఉన్నపుడు నేను ఖాళీగా ఉన్నానని ఎలా అంటారు?

సినిమాల ఎంపికలో పాటించే సూత్రం?

కథల ఎంపికలో నా మనసు చెప్పిందే వింటాను తప్ప వేరే వారి మాటలు పట్టించుకోను. వారు చెప్పే దాంట్లో నాకు లాభం ఉంటుందన్న విషయాలు మాత్రమే తీసుకుంటాను, అంతే! ఆచరించాలనుకోను. నటిగా నన్ను నేను నిరూపించుకునే పాత్రలంటే చాలా ఇష్టం. అందుకే బాలీవుడ్‌లో అంధురాలి పాత్రలో నటించాను. ఆ సినిమాలో చేసే ముందు చాలా మంది 'సాహసం చేస్తున్నావంటూ' నన్ను భయపెట్టారు. వారి మాటలు పట్టించుకోలేదు. అసలు జయాపజయాల గురించి పట్టించుకోను. బాధపడను.

పెళ్ళి తరువాత నటించనని అన్నారు కదా?

ఇప్పటికీ అదే మాట మీద ఉంటాను. నన్ను అర్థం చేసుకున్నవాడు, నన్ను ప్రేమించేవాడు కావాలి తప్ప రాకుమారుడు అక్కర్లేదు. అలాగే భార్యను గౌరవించే వ్యక్తిగా ఉండాలి. భార్యను వంటింటికి పరిమితం చేసే వారంటే నాకు ఇష్టం ఉండదు. పెళ్ళి తరువాత భార్యగా కుటుంబ బాధ్యతలకు పరిమితం కావాలన్నది నా కోరిక. అందుకే సినిమాలు చేయకూడదని అనుకున్నాను. కుటుంబ బంధాల మీద నాకు అపారమైన నమ్మకం ఉంది. వాటిని తేలిగ్గా తీసుకోను.

ఇంట్లో కాజల్ ఎలా ఉంటుంది?

నా రోజువారీ కార్యక్రమాలు స్నేహితుల మెసేజ్‌లు చూడటంతో ప్రారంభమవుతుంది. ఇంట్లో ఉంటే మాత్రం అల్లరల్లరి చేస్తూ ఉంటాను. ఏదో ఒకటి చేసి పెట్టమంటూ మా అమ్మను తెగ విసిగించేస్తుంటాను. బయట ఫుడ్ తినీ తినీ విసుగొచ్చేస్తుంటుంది. కారం కారంగా చేసి పెట్ట

మని గొడవ పెట్టేస్తూంటాను. హైదరాబాద్ బిర్యానీ అంటే మాత్రం చాలా ఇష్టం. కొన్నిసార్లు స్నానం చేయడానికి కూడా బద్ధకించేస్తుంటాను. ఇంట్లో ఉంటే సినిమాలు ఎక్కువ చూస్తుంటాను. క్రికెట్ ఉంటే మాత్రం టీవీకి అతుక్కుపోతాను.

మీ తోటి హీరోయిన్లు తెలుగు నేర్చుకుంటున్నారు. మరి మీరెప్పుడు నేర్చుకుంటారు?

నాకు తెలుగు రాదని ఎవరన్నారు? తెలుగు అర్థమవుతుంది. చిన్న చిన్న పదాలు కూడా మాట్లాడగలను. పూర్తి స్థాయిలో రాలేదు అంతే!

ఇష్టంగా వేసుకునే డ్రెస్సులు..?

అందరిలాగే రకరకాల డ్రస్‌లు వేసుకోవాలని ఉంటుంది. పైగా నేనున్నది గ్లామర్ ప్రపంచంలో కాబట్టి లేటెస్ట్ ఫ్యాషన్లు ఫాలో అవుతుంటాను. ఎక్కువగా మోడ్రన్ డ్రస్సులే వేసుకుంటాను. అవే నాకు సౌకర్యవంతంగా అనిపిస్తాయి. ఇక పార్టీలకు వెళ్ళేటప్పుడయితే టీషర్ట్, జీన్స్ ప్యాంట్ తప్పనిసరి. 'ఇది నీ పార్టీ డ్రస్ కోడా?' అంటూ నా స్నేహితులు అప్పుడప్పుడు ఆట పట్టిస్తుంటారు కూడా! కానీ ఎందుకో టీషర్ట్, జీన్స్ చాలా కంఫర్టబుల్‌గా ఫీలవుతాను. శుభకార్యాలకు మాత్రం చీర తప్పనిసరి. డ్రస్సుల్లో కన్నా చీరలోనే అందంగా ఉంటానని మా అమ్మ ఎప్పుడూ అంటూంటుంది. నా అభిమానుల నుంచి కూడా ఇదే కాంప్లిమెంట్ అందుకున్నాను. ఇంట్లో ఉంటే మాత్రం చుడీదార్లు వేసుకోవడానికే ఇష్టపడతాను.

మీ అందం గురించి...

అందం అనేది సహజసిద్ధంగా వచ్చేది. అది అందరిలోనూ ఉంటుంది. దీన్ని ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. కాకపోతే కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే చాలు. ఎవరైనా...ఎప్పుడైనా సరే అందంగా కనిపించవచ్చు. ముఖ్యంగా వాతావరణ కాలుష్యం ముఖ సౌందర్యాన్ని, చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తుంది. దాని నుంచి తప్పించుకోగలిగితే చక్కటి సౌందర్యాన్ని సొంతం చేసుకోవచ్చు. షూటింగ్ లేకపోతే మేకప్ జోలికి అస్సలు పోను.

ఇన్ని సంవత్సరాలలో మరచిపోలేని సంఘటన?

ఓ సంఘటన ఇప్పటికీ నాకు గుర్తుకు వస్తూనే ఉంటుంది. 'లక్ష్మీకల్యాణం' సమయంలో నేను ఏడ్చే సన్నివేశం ఒకటుంది. అప్పట్లో సినిమాలు నాకు కొత్త. గ్లిజరిన్ లేకుండా ఎలా ఏడవాలో కూడా నాకు తెలియదు. చాలా టేకులు తీసుకున్నాను. దాంతో దర్శకుడు తేజగారు గట్టిగా కేకలేశారు. దాంతో ఏడుపు ఆగలేదు. ఏడ్చేశాను. ఇప్పుడంటే సన్నివేశానికి తగినట్టు కన్నీళ్ళు వాటంతట అవే వచ్చేస్తుంటాయి. అప్పటి ఆ సన్నివేశం ఇప్పుడు తలుచుకుంటే భలే నవ్వొస్తుంది.

మరిచిపోలేని జ్ఞాపకాలు...

చదువుకునే రోజుల్లో క్లాసులు ఎగ్గొట్టి మరీ సినిమాలకు వెళ్ళేదాన్ని. ఇంట్లో తెలిసి చివాట్లు పెట్టేవారు. ఒకటి రెండు రోజులు బుద్ధిగా ఉండేదాన్ని. తిరిగి మళ్ళీ మామూలే! ఎంత అల్లరి చేసినా చదువును మాత్రం నిర్లక్ష్యం చేసేదాన్ని కాదు. అందుకే స్కూల్లో నా అల్లరి గురించి మా ఇంట్లో తెలిసినా పెద్దగా సీరియస్ అయ్యేవారు కాదు.

స్నేహితుల గురించి...

నాకు మొట్టమొదటి స్నేహితురాలు నా చెల్లెలు నిషానే! ఈ రంగంలోకి వచ్చిన తరువాత తమన్నా బాగా దగ్గరైంది. దాదాపు హీరోయిన్లు అందరూ స్నేహంగానే ఉంటారు. కాకపోతే ఎవరి బిజీలో వారుంటారు కాబట్టి తరచూ కలుసుకోవడం కుదరదు.

బాగా ఇష్టపడే ప్రదేశం?

ఇష్టాలనేవి కాలానుగుణంగా మారుతూ ఉంటాయి. ఒకప్పుడు గోవా, కేరళ అంటే ఇష్టం. ఆ తరువాత మారిషస్ అంటే ఇష్టం. ఇప్పుడేమో కొత్త కొత్త ప్రదేశాలు చూడాలన్న కోరిక కలుగుతోంది.

దేవుడి మీద నమ్మకం?

చాలా ఉంది. మనకు తెలియకుండానే మనల్ని నడిపించే శక్తి ఉందని నమ్ముతాను. ఇంట్లో జరిగే పూజలకు, వ్రతాలకు తప్పకుండా హాజరవుతాను. షూటింగ్‌లో ఉన్నా వీలు చూసుకుని మరీ హాజరవుతా!

తెలుగులో 'ఖైదీ నంబర్ 150' తరువాత చేస్తున్న సినిమా?

కొన్ని కథలు నచ్చాయి. వాటికి ఓకే చెప్పలేదు. ఒప్పుకున్న వెంటనే వాటి వివరాలు చెబుతాను.

-చిన్ని

ఇంటర్వ్యూ

అక్షరశిల్పుల వైభవానికి ఢోకా లేదు

–పెమ్మరాజు రవికిషోర్
ఈ-మెయిల్: artistravikishore@gmail.com
సెల్: 91 80080 08790

అక్షరం మనిషిని నాగరికునిగా తీర్చిదిద్దింది. ఎన్నో ఆలోచనలకు, ఆవిష్కరణలకు అక్షరమే స్ఫూర్తి. సమాజానికి ఆలంబన అదే! అందమైన అక్షరాలే ఎందరికో జీవితమార్గం. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో అక్షరం మరిన్ని అందాలతో అలరిస్తోంది.

అంతటి ప్రాధాన్యమున్న అక్షరాన్ని అందంగా ఆవిష్కరించిన లలితకళాప్రియులు ఎందరో! అలాంటి నిష్ణాతులలో ఒకరు పెమ్మరాజు రవికిషోర్. ముద్రణారంగంలో అక్షరశిల్పిగా నాలుగు దశాబ్దాలు సేవలు అందించిన కళాప్రియుడు, సినీ విజ్ఞానఖని, సంగీత ప్రియుడు. భాష ఉన్నంతకాలం అక్షరశిల్పుల వైభవం తగ్గదంటున్న రవికిషోర్ ఇంటర్వ్యూ.....

మా ఊరు పశ్చిమగోదావరిజిల్లా అత్తిలి. తండ్రిగారు పెమ్మరాజు గంగరాజు. భూస్వామి. తల్లి సూర్యప్రకాశమ్మ. మేం ముగ్గురు అన్నదమ్ములం. ముగ్గురు అక్కచెల్లెళ్ళు. బాల్యం నుంచీ లలిత కళలపైనే నా ఆసక్తి. అమ్మకు సంగీతం వచ్చు. నాన్నగారు, అన్నయ్య బొమ్మలు వేసేవారు. వాళ్ళ రైటింగ్ ఎంతో అందంగా ఉండేది. సినిమాలు బాగాచూసే మా పెద్దక్క కమల, నన్ను తోడు తీసుకెళ్ళేది. అలా ఇంట్లో అందరి హాబీలు జీర్ణించుకోవడంతో నాలో అక్షరకళ, చిత్రకళ, సినీ పాండిత్యం, సంగీతంపట్ల మక్కువ వృద్ధి చెందాయి.

ఎలిమెంటరీ చదువులో మాస్టారి దయవల్ల అక్షరాలు కుదురుగా రాయడం అలవాటైంది. అలా నేర్చుకున్న అందమైన చేతివ్రాతే చివరకు నా బతుకుతెరువుకు ఉపయోగపడింది.

సినీ స్లైడ్స్‌తో అభ్యాసం

మా అన్న శ్రీకాంత్ మద్రాసులో ప్రముఖ పబ్లిసిటీ ఆర్టిస్టు కేతా దగ్గర పనిచేసేవాడు. పబ్లిసిటీ డిజైన్స్, లెటరింగ్ ప్రాముఖ్యం గురించి నాకు చెబుతూ ఉండేవాడు. అప్పట్లో ప్రతిపోస్టరూ చేత్తో రాసేవారు. అక్షరానికే ప్రాధాన్యం. ఈశ్వర్‌గారి సోదరుడు బ్రహ్మంగారి అక్షరాల్ని బాగా పరిశీలించమనేవాడు. అందుకే నా మీద ఆయన ప్రభావం ఎక్కువ.

హైస్కూల్లో సైన్స్ బొమ్మలు బాగా వేసేవాణ్ణి. కానీ మా డ్రాయింగ్ మాస్టారు బొమ్మలు నేర్పించకుండా కథలు చెప్పేవారు. ఏ కళకైనా గురుముఖతః నేర్చుకుంటేనే విద్య రాణిస్తుంది. గురువు లేకపోవడం నా జీవితంలో పెద్ద లోటు. ఎవరి ప్రోత్సాహం ఉండేదికాదు. మా తమ్ముడు మురళి ఒక్కడే పక్కన ఉంటూ ప్రోత్సహిస్తూ ఉండేవాడు. పొగతాగరాదు, ముందుసీట్లపై కాళ్ళు పెట్టరాదు, నిశ్శబ్దం...లాంటి సినిమా స్లైడ్స్ రాస్తూ, ఫ్రీగా సినిమాలు చూసేవాణ్ణి. ఆ అభ్యాసం నా ఎదుగుదలకు ఎంతో దోహదం చేసింది.

ఇంటర్మీడియట్ నాటికి ఆర్ట్‌పైన మక్కువ పెరిగి అందరి వర్క్స్ పరిశీలించేవాణ్ణి. స్లైడ్స్ రాయడంలో మెళకువలు నేర్పిన ప్రముఖ ఆర్టిస్టు శ్రీమూర్తిగారు (నర్సాపురం) నాకు ప్రాతఃస్మరణీయుడు. మా బంధువు సూచనతో మద్రాసులో వి.ఎస్.రాజగోపాలన్ రేడియో టీవీ ఇనిస్టిట్యూట్‌లో రెండేళ్ళు చదివి డిప్లొమా సంపాదించాను. చక్రవర్తి, రమేష్‌నాయుడు, రాజేశ్వరరావు మొదలైన సంగీత దర్శకుల దగ్గర పనిచేసే నరహరి అనే పెద్దాయన నన్ను చేరదీసి రికార్డింగ్‌లకు తీసుకెళ్ళేవారు. ఎన్నో గంటలు అలా లైవ్ రికార్డింగ్స్ చూస్తూ ఉండిపోయేవాణ్ణి. 'జ్యోతి' సినిమాలో సిరిమల్లె పువ్వల్లె నవ్వు.....రికార్డింగ్ నాకు మరచిపోలేని జ్ఞాపకం.

నేను ఆర్టిస్టుగా మారడం అమ్మకు ఇష్టం లేదు. బ్యాంకు ఉద్యోగం చెయ్యాలని, నికరంగా జీతం సంపాదించాలని అమ్మ కోరుకునేది. అలా 'మా అమ్మగారి స్క్రీన్ ప్లే' వల్ల నేను మా పెద్దబావ

కొచ్చర్లకోట రామచంద్రరావుగారి దగ్గరకు వెళ్లాల్సి వచ్చింది. ఆయన కరీంనగర్ జిల్లా, మెట్‌పల్లిలో పిడబ్ల్యుడిలో ఇంజనీరు. ఆయన డిపార్ట్‌మెంటులో ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ మూర్తిగారికి నన్ను అప్ప గించారు. నా జీతం మా నాన్నగారికి పంపిస్తూ నన్ను తనదగ్గరే ఉంచుకున్నారు తండ్రిలాంటి బావ.

నన్ను ఆర్టిస్టును చేసిన పకోడీపొట్లం!

మా బావగారికి హైదరాబాద్ బదిలీ అయిన పుడు ఫేర్‌వెల్ పార్టీకి పకోడీలు కట్టి తెచ్చిన పేపరులో ఒక ప్రకటన కనిపించింది. హైదరాబాద్ 'ఈనాడు' గ్రూప్ 'సితార' సినీ పత్రికకు ఆర్టిస్టులు కావాలి. ఆ ప్రకటన చూసి దరఖాస్తు చేశాను. అలా 1977 సెప్టెంబరు 14న లే అవుట్ ఆర్టిస్టు ఉద్యోగంలో చేరాను. అప్పటికి ఆర్టిస్టు అవ్వాలనే కోరిక నెరవేరింది.

అప్పుడు దినపత్రిక అక్షరాలు పరిమిత సైజులో ఉండేవి. ఆ రోజుల్లో ఎక్కువ ఫాంట్స్ లేవు. పత్రి కకు ప్రత్యేకత తెచ్చేందుకు అక్షరాలు ఆర్టిస్టుల చేత రాయించేవారు. లెటరింగ్‌కి, లే అవుట్‌కి వాళ్ళు ప్రాధాన్యమివ్వడంవల్ల నా నైపుణ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. దివిసీమ ఉప్పెన సమ యంలో, ఆ ఫోటోల్ని ఒక దృశ్యరూపంలో మేళ వించి హృదయాన్ని కదిలించేలా వేశాను. దాంతో రామోజీరావుగారు నన్ను పిలిచి ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు. ఆ మెచ్చుకోలు, ఆ ప్రోత్సాహం నన్ను రిటైరయ్యేవరకు, 38 ఏళ్ళు ఆ సంస్థకే కట్టుబడేలా చేసింది.

అందమైన శీర్షికలు

నేను నా మిత్రబృందం ఈనాడు గ్రూపు పత్రి కలకు ఎన్నో మెరుగులు దిద్దాం. ఇప్పుడు హైద రాబాద్‌లో గొప్ప ఆర్టిస్టులుగా ఉన్న చాలామంది నాతోపాటు పని చేసినవారే! వారిలో అక్షరబ్రహ్మ దాకోజు శివప్రసాద్, బహుముఖ ప్రజ్ఞాశీలి ఎస్.వి. ప్రభాకర్ నాకు బాగా ఇష్టులు. 'ఇదీ సంగతి', పెళ్ళిపందిరి, ఉషాకిరణ్ మూవీస్ తొలి సినిమా 'శ్రీవారికి ప్రేమలేఖ', ఈ టీవీ లోగోకు తొలిరూపం, జైకిసాన్, సఖి, పాడుతా తీయగా, వసుంధర లాంటి ఎన్నో శీర్షికలతోపాటు విధి, అంతరంగాలు లాంటి సీరియల్స్ టైటిల్స్ నా ఆలోచనల క్రియే షనే! టిడిపి గెలిచినపుడు 'తెలుగుదేశం సూపర్

చిత్రకళా పిపాసి

రవికిషోర్‌తో నా పరిచయం ఫోన్లోనే! 2006లో స్వయంగా చెన్నై వచ్చి కలిశారు.

పబ్లిసిటీ రంగంలో నేను చేసిన ప్రయోగాలు, నా పనితనం గురించి వివరించారు. నేను చేసిన వర్క్స్ సి.డి తెచ్చి చూపించి, పబ్లి సిటీ తీరుతెన్నులపై పుస్తకం తీసుకు రావాలని కోరారు. ఆ పుస్తకంలోని మేలైన నా డిజైన్లను ఆయనే నాకు అందించారు. 'సినిమా పోస్టర్' అనే ఈ పుస్తకం విడుదలై బహుళ జనాదరణ పొంది నాకు 'నంది అవార్డు' కూడా తెచ్చిపెట్టింది. నా మీద ఆయనకున్న అభిమా నానికీ, గురుభావానికీ ఇదో నిదర్శనం. అప్పటి నుండీ తను మా కుటుంబంలో సభ్యుడై పోయారు.

ప్రతి చిత్రకారుని పని తనాన్ని సునిశితంగా పరిశీలించి అవగాహన చేసుకునే స్వభావం గల రవికిషోర్ చిత్రకారులే కాదు, చిత్రకళా సద్విమర్శకులు కూడా. నాకు ఏకలవ్య శిష్యు డుగా కొనసాగుతూ నేటికీ నన్ను మనసారా 'గురువుగారూ' అని పిలుస్తూ ఉంటారు. మా ఇద్దరి మధ్య కళానుబంధం కలకాలం నిలిచిపోవాలని మనసారా కోరు కుంటున్నాను.

-ఈశ్వర్, సినీ పబ్లిసిటీ డిజైనర్, చెన్నై.



సినీ విజ్ఞాని

సినిమా రంగ విజ్ఞానం తెలిసిన అక్షర కళాకారుడు రవికిషోర్. ముప్పై నలభై యేళ్ళనాటి సినిమాల్లో సన్నివేశాలు, పాత్రలు, పాటలు, మాటలు, కథాసారాంశాన్ని కూడా క్షుణ్ణంగా చెప్పగల దిట్ట. స్వయంగా పాటలు పాడతారు. ఎంత పూర్వకాలం నటుడైనా ఫోటో గుర్తుపట్టి వివరాలన్నీ తప్పులు లేకుండా చూడటం అంద రికీ సాధ్యంకాదు. హిట్ కాని సినిమాల గురించి కూడా చెప్పగల విశేష జ్ఞాపకశక్తి ఉన్నవారు. ఒకసారి మా దంపతుల పాత ఫోటో నాకు బహుమతిగా ఇచ్చి తన పరిచయం చేసుకు న్నారు. ఆ పరిచయం ఎంతో దగ్గరైంది. అప్పటి నుంచీ ఎన్నో సినీ కబుర్లు చెప్పుకుంటున్నాం. ఆ సాన్నిహిత్యం మా సాహిత్య సంగీత సమాఖ్యలో ఆయన్ను ముఖ్యుడిగా నిలబెట్టింది. మా స్నేహం ఎప్పటికీ విడదీయరాని బంధం.

-రావికొండలరావు, నటుడు, రచయిత

హిట్ అనే నా బ్యానర్ హెడ్డింగ్ పాఠకులను ఎంతగానో ఆకర్షించింది.

సినీ పరిజ్ఞానం

సినిమాలు ఎక్కువగా చూడటం వల్ల సినిమా పరిజ్ఞానం అబ్బింది. ముఖ్యంగా ఎన్టీఆర్ సినిమాలు, అక్కినేని సోషల్ మూవీస్ చూసేవాణ్ణి. ఆ సీన్లు, కథలు మిత్రులకు చెప్పేవాణ్ణి. ఇప్పటికీ అవన్నీ బాగా గుర్తు. ఎవరికైనా సందేహాలొస్తే తీర్చడానికి ఆ జ్ఞాపకాలు పనికొస్తున్నాయి. వృత్తిలో ఉండగా, ఎన్నో పాత కొత్త సినిమాలకు సంబంధించిన నటులు, సాంకేతిక నిపుణుల ఫోటోలు పెట్టాల్సి వచ్చేది. అవగాహన ఉందిగనుక ఎలాంటి పొరపాట్లులేని ఖచ్చితమైన సినీ విశేషాలు, ఫోటోలు చక్కగా అమర్చేవాణ్ణి. నా బాల్యమిత్రులు ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి నిర్మించిన మాయలోడు, యమలీల, ఘటోత్కచుడు, వినోదం సినిమాలకు నేను రూపొందించిన లోగోలు నాకు మంచి జ్ఞాపకాలు.

కుటుంబం

నా జీవితభాగస్వామి జ్యోతి. ఆమె సహకారం నా కెరియర్‌కి ఎంతో దోహదపడింది. మా అబ్బాయి రవి కిరణ్. ఫోటోగ్రాఫర్‌గా రాణిస్తున్నాడు. మా కోడలు సునీతశేషమ్మ. ఆర్కిటెక్ట్. ఒక కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. మా అమ్మాయి శాంతి. ఎంబిఎ. అల్లుడు గణేష్‌కుమార్, అమెరికా టెక్సాస్‌లోని టీసీఎస్‌లో పనిచేస్తారు.

వైభవం తగ్గదు

డిజిటలైజేషన్ వల్ల 'అక్షర శిల్పుల' వైభవం ఏ మాత్రం తగ్గదు. కంప్యూటర్‌పైన కూడా ఎన్నో క్రియేషన్స్ చేయవచ్చు. మనం చేసే డిజైన్ సరిగా రాకపోయినాగానీ సులభంగా దిద్దుకోవడానికి, ఎక్కువ సృజనాత్మకత, వినూత్నతకు డిజిటలైజేషన్‌లో అవకాశం ఉంది. గ్రాఫిక్స్, యానిమేషన్స్. ఇవన్నీ లలితకళల్లో వచ్చిన కంప్యూటర్ విప్లవమే! ఈ రంగంలో గొప్ప గొప్ప ఆర్టిస్టులు ఎందరో విదేశాల్లో ఉన్నారు.

నిత్య విద్యార్థినే!

అక్షరంపైనే నా దృష్టి. ఇప్పుడు ప్రముఖులకు పోర్ట్రైట్స్ వేస్తూ, డిజిటల్ పెయింటింగ్ చేస్తున్నాను.

రిటైర్‌మెంట్ జీవితాన్ని కూడా ఆఫీసు జీవితంలానే సోమరితనం లేకుండా మెయిన్‌టైన్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నాను.

-రామ్మోహన్

సుధామ పదగారడి-282

సెల్: 98492 97958



ఆధారాలు

అడ్డం

1. సముద్రం (3)
3. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ధర్మపత్ని (4)
6. ఇల్లు, భవంతి (3)
8. అవివాహిత (2)
10. మౌనంగానే ఎదగమని నీకు చెప్పేది! (2)
11. గుడారం (2)
12. చెడు తలంపు (3)
14. ఆడసింహం (3)
16. గాంధీ హంతకుడు (2)
18. కత్తిని పట్టుకునే భాగం (2)
19. కూతురు (2)
21. పల్లకి (3)
23. మహర్నవమి ముందురోజు (4)
24. కుండ (3)

నిలువు

1. తెలంగాణ పూలపండగ (4)
2. కొద్ది దినములుండుటకై కుదుర్చుకున్న ఇల్లు (2)
4. శమీవృక్షం అంటే ఈ చెట్టు (2)
5. సారలక్క తోడిది (3)
7. శరన్నవరాత్రుల పర్వం (3)
9. పెళ్లిలో బంధుమిత్రులకు ఇచ్చేది(2)
10. ముస్లింల పర్వం (3)
13. బంగారం (3)
15. పిండిమర (2)
16. ఖరము (3)
17. వేడుక ఉత్సాహమునకు దగ్గరగా (4)
18. నితంబము (3)
20. ఎనిమిది (2)
22. దాటు (2)

పదగారడి-281 సమాధానాలు

Printed and Published by VEMURI RADHAKRISHNA, Managing Director, on behalf of Aamoda Publications Pvt. Ltd., Plot No.76, Aswani Layout, Huda Heights, Jubilee Hills, Hyderabad-500 033. Ph.(040) 23558233/44, Fax No.23558288. Printed at Aamoda Press, R.S.No.191/3, Ward No.43, Donka Road, Patamata, Vijayawada 520 010, Reg.No.: APTEL/2004/12594. Editor: A.N.JAGANNADHA SARMA

వారి గురించి ఆలోచించను

-కీర్తి సురేష్

పేరులోనే కీర్తిని దాచుకున్న హీరోయిన్ కీర్తి సురేష్. హీరోయిన్లు మామూలుగా ఒక భాషలో బాగా పేరు సంపాదించిన తరువాత మరో భాష వైపు చూస్తారు. కానీ కీర్తి సురేష్ అలా కాదు. ఏకంగా మూడు భాషలలో హీరోయిన్‌గా సత్తా చాటుతూ ముందుకు సాగిపోతోంది. తాజాగా మెగా క్యాంపులోనూ అడుగుపెట్టబోతోంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్‌తో...

అల్లు అర్జున్‌తో చేయబోతున్నారట?

అవును. నేను ఇంకా షూటింగ్‌లో పాల్గొనలేదు. అల్లు అర్జున్‌గారితో సినిమా అనగానే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పేశాను. షూటింగ్‌లో ఎప్పుడు జాయిన్ అవుతానా? అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నాను.

'నేను లోకల్' గురించి...

నాని గురించి వినడమే కానీ, ఆయన్ని సెట్‌లోనే చూడడం జరిగింది. సెట్లో అందరితో జోవియల్‌గా ఉంటారు. తోటి హీరోయిన్లకి చాలా హెల్ప్ చేస్తారు. ఇక సినిమా గురించి అంటారా? దాదాపు పూర్తి అయిపోయింది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ఇలాంటప్పుడు నేను సినిమా గురించి చెప్పడం కన్నా మీరు థియేటర్లో చూస్తేనే మజాగా ఉంటుంది.

మిమ్మల్ని లక్కీ హీరోయిన్ అంటుంటే ఎలా ఉంటుంది?

సహజంగానే ఆనందంగా అనిపిస్తుంది. ఆ తరువాత భయం వేస్తుంది. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాల్లో కొన్ని మంచి విజయం సాధించగా, మరి కొన్ని మామూలుగా ఆడాయి. అంతే తప్ప ఫ్లాప్‌లు అంటూ రాలేదు. దాంతో నామీద లక్కీ హీరోయిన్ అన్న ముద్ర వేసేశారు. ఒక్క సినిమా బాగా ఆడకపోయినా వెంటనే ఐరన్ లెగ్ అంటారు. ఇలాంటి మాటలు శాశ్వతం కావు. సందర్భానుసారంగా వాడుతూ ఉంటారు. వాటికి పొంగిపోయి పొగరు తలకెక్కించుకోవడం మంచిది కాదు.

ఇంతవరకూ గ్లామరువైపు దృష్టి పెట్టనట్టున్నారు?

గతంలో ఈ ప్రశ్నకు చాలా సార్లు సమాధానం చెప్పాను. మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. నా శరీరాకృతికి గ్లామర్ సరిపడదు. అసలు ఇంతవరకూ నన్ను గ్లామర్‌గా కనిపించమని ఎవరూ చెప్పలేదు. రాబోయే సినిమాల్లో కూడా నా మీద అలాంటి ఒత్తిడి ఉండదనే అనుకుంటున్నాను.

పారితోషికం పెంచారంటున్నారు నిజమేనా?

ప్రత్యేకించి నేను పెంచవలసిన అవసరం లేదు. నా సక్సెస్ రేట్ ఎక్కువగా ఉంటే డిమాండ్ దానంతట అదే వస్తుంది. డిమాండ్‌తో పాటే పారితోషికం కూడా పెరుగుతూ ఉంటుంది. ఇక్కడ ఇది చాలా సహజం. నేనైతే ఇప్పటి వరకూ నా రెమ్యునరేషన్ పెంచలేదు. ఆ విషయాలన్నీ మా మదర్ చూసుకుంటారు. వాటి గురించి నేను ఆలోచించను కూడా ఆలోచించను.

సినిమా జయాపజయాల గురించి...

నేను ఈ రంగంలోకి వస్తానని కానీ, నటిని అవుతానని కానీ, ఇంత మంది అభిమానులను సంపాదించుకుంటానని కానీ అనుకోలేదు. అనుకోకుండానే హీరోయిన్ అయ్యాను. ఇప్పటి వరకూ విజయాలనే చవిచూశాను. ఒకవేళ ఫ్లాప్‌లు ఎదురైనా వాటికి కుంగిపోను. పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగుతాను.

ఇప్పుడున్న పోటీ ఎలా తట్టుకుంటున్నారు?

నేను మా మదర్ బ్యాక్‌గ్రౌండ్‌తో సినిమాల్లోకి వచ్చినా, తరువాత నా ప్రతిభను నమ్ముకుని సినిమాలు చేస్తున్నాను. నాలో సత్తా ఉంటే నాకు ఎవరూ పోటీ అనిపించరు.

నాకు నేనే పోటీగా ఫీలవుతాను. సినిమా రంగం ఓ పుష్పక విమానం లాంటిది. ఎంత మంది వచ్చినా అవకాశాలకు కొదవ ఉండదు. అందుకే కొత్తగా వచ్చే వారి గురించీ, ఆల్రెడీ ఉన్న వారి గురించీ నేను పెద్దగా ఆలోచించను, బాధ పడను.

కోలీవుడ్‌లో చేస్తున్న సినిమాల గురించి...

ప్రస్తుతం విజయ్ సేతుపతిగారితో, ఇళయదళపతి విజయ్‌గారితో ఓ సినిమా చేస్తున్నాను. శివకార్తికేయన్‌తో నటించిన ఓ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. మరో రెండు సినిమాలకు ఓకే చెప్పవలసి ఉంది.

-దేవి

ULTRA

Perfectly made

పరిచయం చేస్తున్నాం

diet cooker

అధికమైన స్టార్చ్‌ని తొలగించి
మీకు **ఆరోగ్యకరమైన 'వార్చిన అన్నం'**
అందించే భారతదేశపు తొలి
మరియు ఏకైక కుక్కర్.

ఏళ్ళతరబడి, త్వరగా వండాలనె తపనలో మనం సంప్రదాయ వంటలు చేసే విధానంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోయాము. ఇకపై అలా జరగదు. పరిచయం చేస్తున్నాం, ఒక పూట భోజనానికి* 30 కేలరీలు తగ్గిస్తూ మీ కోసం స్టార్చ్‌ను తొలగించి 'వార్చిన అన్నాన్ని' అందించే వినూత్నమైన కుక్కర్. దీని ఫలితంగా మీరు ఆధునిక సాంకేతికత ప్రయోజనాలను కోల్పోకుండా, సంప్రదాయ వంటల ద్వారా లభించే ఆరోగ్యకరమైన లాభాలను పొందవచ్చును.

- త్వరగా, సమంగా ఉడకడానికి అధిక ఇంపాక్ట్ బాండెడ్ కంపోసిట్ అడుగు భాగం
- AISI 304 తుప్పు రహిత ఫుడ్ గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మాడెల్
- డయట్ కుక్కర్ 3L మరియు 5.5L సైజ్‌లలో లభ్యం
- అధిక స్టార్చ్‌ని తొలగించి ఒక పూట భోజనానికి* 30 కేలరీలు తగ్గిస్తూ ప్రత్యేకంగా డిజైన్ చేయబడిన కంటైనర్ ('వార్చిన అన్నం' లాగా)
- అల్ట్రా ఎండ్యురా+ హ్యాండీ & ఎబనీ ప్రెషర్ కుక్కర్ లాంటి ప్రత్యేక మాడెళ్ళలో స్టార్చిని తొలగించే ఒక ప్రత్యేక పరికరం

*400 గ్రాం వండిన అన్నానికి. స్టార్చ్ నీటిని
కెలోరిమీటర్ పరీక్షించినట్లు ఫలితాలు.

అన్నాన్ని ఆరోగ్యకరం చేస్తుంది. మీకు ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది.

డెమో విడియోను చూడడానికి అల్ట్రా ఫేస్‌బుక్ పేజ్‌కు వెళ్ళండి

www.elgiultra.com | /ultraappliances | /ultraappliances

Elgi Ultra Industries Ltd., India House, 1443/1, Trichy Road, Coimbatore - 641 018.
For Sales Enquiries: AP - 99494 71047 | Telengana - 98665 34477. Customer Care No: 1800 102 2040 (Toll Free).

www.mohanpublications.com

మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు
పుస్తకముల పట్టిక
(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్** పేజ్ లైక్ చేయండి.

Like us to follow :
MOHAN PUBLICATIONS
Rajamahendravaram

0883 - 246 2565
903 246 2565

MOHAN PUBLICATIONS

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మి - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
